ఆంధ్రభూమి

సచిత్ర మాస పత్రిక

శ్రీమతి జి. భవాని కృష్ణమూర్తి
పెద్ద నవల
'వసంతాగమనం'


సెప్టెంబరు 83

3 రూ




ఛాయా చిత్రం
61


UNDER OUR H.P. INSTALMENT SCHEME
"GET ANY ITEM ON"
Rs. 20
per month instalments
(Hire-Purchase System)
SPRINGFIELD®
REGD. TRADE MARK
C.S.T. EXTRA
GUARANTEE BENEFITS
★ Ten (10) Days Free Trial-amount refunded if unsatisfied
★ Free replacement during 3 months
★ One year guaranteed free service
No Interest on instalments - Local collection facility available
SPRINGFIELD AGENCIES (REGD.)
E-32 GURU NANAK PURA, JAIL ROAD,
JANAKPURI, NEW DELHI-110058
LICENCE FREE
.22 AIR RIFLE
7
6
2-SPEED MIXER
PRICE Rs 300/-
8
H.D. 3 SPEED MIXER
4
AMPLISPEAKER
PRICE Rs. 250/-
TAPERECORDER
2
PRICE Rs. 750/-
3
TWO-IN-ONE
PRICE Rs. 1050/-
5
RECORD PLAYER
PRICE Rs. 350/-
1
PRESSURE COOKER
5 LITRES
PRICE Rs. 220/-
Half Price
ORDER COUPON
POST TODAY
THE MANAGER
SPRINGFIELD AGENCIES (REGD.) NEW DELHI-110058
TME B
1 PRESSURE COOKER 2 TAPERECORDER 3 RADIO CASSETTE RECORDER
4 AMPLISPEAKER 5 RECORD PLAYER 6 2-SPEED MIXER 7 AIR RIFLE
8 H.D. 3-SPEED MIXER Half Hour Rating TICK YOUR CHOISE ITEM NO.
Dear Sir,
Please send me one piece of above ticked item on Rs 20/- per month instalment (H.P. System) alongwith all documents, for possession. As per your instalments system, I agree to pay the instalments regularly.
NAME AGE YEARS
ADDRESS
POST OFFICE PIN DISTT
NEAREST RLY. STN./LORRY STAND
OCCUPATION SIGN
FILL THIS FORM IN ENGLISH IN BLOCK LETTERS ● DO NOT SEND ANY ADVANCE WITH THIS ORDER. ● THIS COUPON IS VALID FOR ONE ITEM ONLY.
APSARA SA 8707
WRITE YOUR CLEAR ADDRESS IN ENGLISH ON WHITE PLAIN PAPER INDICATING YOUR CHOICE ARTICLE.



ఉత్తరాలు

ఆకర్షణ

ఏకాంతం ముఖచిత్రంతో వెలువడిన ఆగస్టు నెల మాసపత్రిక ఎంతో ఆకర్షణీయంగా వుంది. కొత్త సీరియల్ ఎంతగానో ఆకట్టుకుంది. ప్రారంభం లోనే చక్కగా చదివించింది. పొట్టినవల విధిబలీయం ఆద్యంతం బావుంది. పిచ్చిది కథ వెరైటీగావుంది. పత్రిక ఆసక్తిదాయకంగా తీర్చిదిద్దుతున్న మీకు కృతజ్ఞతలు.

-కె. శివరామలింగం, కాకినాడ

సైకాలజీ

ఒప్పులతో ఎక్కిన తర్వాత ఎన్నో విషయాలని గుర్తు చేసుకుంటాం. -డి వాళ్ళనుకునేభావనని అణచిపెట్టి బ్రతుకుతెరువు కోసం ఆత్మాభిమానాన్ని చంపుకుంటున్నాం. దాన్ని ఆసరాగా తీసుకుని ఎవరి పిచ్చివేషాలు వాళ్ళు వేస్తుంటారు ఈ సైకాలజీని చక్కగా చెప్పారు సైకియాట్రిస్ట్ చెప్పే కథల్లో.

-సి విరళ (హైద్రాబాద్)

ఋణం

అగస్టు సంచికతో ప్రారంభం అయిన మమతల మాలిక' కొత్త సీరియల్ ఆదిలోనే ఆకట్టుకుంది శీర్షికల ద్వారా పాఠకులకు మీరు చేస్తున్న మేలు ఎంతో ప్రసంశనీయం. చెప్పుకోలేక బాధపడుతున్న నా సమస్యకు పరిష్కారం లభించింది కామశాస్త్రం శీర్షిక ద్వారా మీ ఋణం ఎలా తీర్చుకోవాలో అర్థం కావడంలేదు

-ఆర్. భాస్కర్ (తిరుపతి)

సందేశం

చక్కని కథ చక్కని కల్పన అంతకన్నా చక్కని వివరణ మొత్తంమీద అందించే మంచి సందేశం. ఎంతో ఆసక్తిదాయకంగా వున్నాయి కవులు చెప్పిన కథలు పొట్టినవల విధిబలీయం చక్కగా చదివించింది

-పి వి లత (విశాఖపట్నం)

థాంక్స్

పొట్టినవల విధిబలీయం ఇతివృత్తం బావుంది. బోర కొట్టకుండా అందించిన రచయిత్రికి ధన్యవాదాలు ఎంత ఫార్వర్డ్‌గా వుందామనుకున్నా స్త్రీ పురుషుల సాంప్రదాయ మనస్తత్వాలు ఒకటే ఎంతో చక్కగా చెపుతున్నారు మల్లాది 'నాతిచరామి' సీరియల్ ద్వారా. మరో మంచి సీరియల్ అందించినందుకు థాంక్స్.

-ఎ పుండరీకాక్షయ్య తెనాలి)

మనమే

ప్రేమ భావాలు అమితంగా పెంచుకుని వాపుకునేదేమి లేమ ప్రేమంతా మనుషులు.

చివరికి చెప్పిందెవరంటే మనమే. గుండెకు హత్తుకునేలా ఎంత చక్కగా చెప్పారు రచయిత్రి. చాలా చాలా బావుంది పిచ్చిది కథ.

-యం. వి. రాధ (సత్తెనపల్లి)

కాలక్షేపం

అంకెలగారడీ అద్భుతంగా వుంది ఇంటిల్లపాదికీ భలే కాలక్షేపం అయింది లెండి. ఆడదాని విషయంలో మగవాడి నీచబుద్ధి ఎలా ప్రవర్తిస్తుందో సూటిగా చెప్పిన కథ గాజుల గలగల. విజ్ఞానాన్ని అందించే శీర్షికలు, వినోదాన్నిచ్చే కథలు ఆకర్షణీయంగా వుంది ఆగస్టు సంచిక.

- హెచ్. లక్ష్మీప్రియ (కర్నూలు)

అనుభూతి

ఈ నెల లేపాక్షి సందర్శించాను. ఎంతో ఖర్చు కాలేదు లెండి. మూడు రూపాయలే. కళ్ళకు కట్టినట్టు అందించారు లేపాక్షి విషయాలు. ఆ అద్భుత శిల్పాల వెనుక చరిత్ర ఎంతో ఆసక్తికరంగా వుంది. చూచి వచ్చిన అనుభూతి కలిగింది.

- జి. వీరభద్రరావు (కావాలి)

విముక్తి

ఇలా మీకు కృతజ్ఞత చెప్పడం తప్ప ఇంకేమీ చెయ్యలేను. నా భర్త వలన నేను పడుతున్న అవస్థ ఎవరితో చెప్పుకోలేక, ఏ పని చెయ్యాలన్నా ధైర్యం చాలక అలాగే బాధని అనుభవిస్తూ బ్రతుకుతున్న నాకు విముక్తి ప్రసాదించింది నేరము చట్టము

రచయిత(త్రు)లకు

మనవి

రచయిత(త్రు)లు ఈ క్రింది సూచనలు తప్పనిసరిగా పాటించి సహకరించ గోర్తాము

* స్వీకరించని కథలను తిప్పి పంపించడానికి వీలుగా కథతో పాటు స్వంత చిరునామా రాసి స్టాంపులు అంటించిన కవరు విధిగా జతపర్చాలి లేకపోతే తిప్పి పంపించడం సాధ్యం కాదు
* మాస పత్రికకు పంపినవి వారపత్రికలో కూడా ప్రచురించే హక్కు మాకు వుంటుంది
* రచనతోపాటు తమ స్వంత రచనగా హామీపత్రం తప్పకుండా జతచెయ్యాలి
* ప్రచురణ విషయం వీలునంత త్వరలో తెలియజేస్తాము ఈ విషయంలో ఉత్తర ప్రత్యుత్తరాలకు అవకాశం లేదు
* ఆంధ్రభూమి మాస పత్రికలో ప్రచురించే కథకి పారితోషికం రూ॥ 100.

దీక్షిత. మరోసారి మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను.

-ఆర్. యస్. భాగ్యలక్ష్మి (హైదరాబాద్)

కనువిప్పు

ఆడది ఎంతగా అభివృద్ధి చెందినా ఈ పెద్దవాళ్ళ మూలంగా ఎన్నో అనర్థాలు జరిగిపోతున్నాయి. అత్త హోదాలో ఆడది ఆడదాన్నే హింసిస్తున్న నేటి స్త్రీ సమాజానికి కనువిప్పు కలిగించే కథ కొత్తకోడలు

-యల్. నాగరత్నమ్మ

రిలీఫ్

ప్రశాంతం ముఖచిత్రం పత్రికకే ఎంతో రిలీఫ్‌ని యిస్తుంది. కొత్త సీరియల్ మమతల మాలిక బావుంది. మిగిలిన సీరియల్స్ కూడా ఎంతో ఇంట్రెస్టింగ్‌గా వున్నాయి. పోటీనవల విధిబలీయం ఆసక్తిదాయకంగా వుంది కథలన్నీ దేనికదే ప్రత్యేకతలని సంతరించుకున్నాయి.

-ఎ. రామలింగం (జగిత్యాల)

నవ్వు

సైకాలజీ ఆవిష్కారాలతో మీరు అందిస్తున్న సైకియాట్రిస్ట్ చెప్పే కథలు చాలా బావుంటున్నాయి. కార్టూన్ మినీకథ కలిసి నవ్వు తెప్పించింది. నాతిచరామి సీరియల్ చాలా ఇంట్రెస్టింగ్‌గా వుంది

-సి. రామరాజు (జగ్గయ్యపేట) *

జోడుమాళ్ళ కార్టూన్

(పక్క పేజీ చూడండి)



ముఖచిత్రం ముచ్చట్లు

విఘ్నరాజు


ఏ పనికయినా ఎటువంటి విఘ్నాలు కలగకూడదని ప్రారంభంలోనే గణపతిని పూజించుకుంటారు హిందువులు. మరో దేవుడి పూజ అయినా ముందు వినాయకుడ్ని పూజించనిదే ప్రారంభించరు. అంతటి ప్రాముఖ్యత గల దేవుడు వినాయకుడు రూపంలో, స్థాయిలో మిగిలిన దేవుళ్ళందరి కంటే ఓ ప్రత్యేకత వుంది వినాయకుడికి. ఎంతో వేడుకగా జరుపుకుంటారు వినాయక చవితి. ఆరోజు సాయంత్రం కథ చెప్పుకుని, చంద్రుడ్ని చూడకుండా వుంటారు. వినాయక చవితి సందర్భంగా అందించిన ప్రత్యేక ముఖచిత్రం చిత్రకారుడు గోలి శంకరరావు.

బ్యాక్ కవర్ : జయప్రద 'అమరజీవి'


ఫొటో: బి. కె. రమేష్

జోకు గుళిక కార్టూన్ — శోభ









సంపుటి 5 సెప్టెంబర్

ఎడిటర్

కందనాటి చెన్నారెడ్డి

డెప్యూటీ ఎడిటర్

సి. కనకాంబరరాజు

ప్రింటర్ అండ్ పబ్లిషర్

టి. చంద్రశేఖరరెడ్డి

అడ్రసు

36, సరోజినీదేవి రోడ్,

సికిందరాబాదు—500003

ఫోన్: 76343

ఆంధ్రభూమి
సచిత్ర మాస పత్రిక

ఈ నెల

1983 సంచిక 12

వచ్చే నెల

కొన్ని ఆకర్షణలు

* చావా శివకోటి
  పొట్టినవల

* చందు సోంబాబు
  'డేగ హత్య'

* పంతుల జోగారావు
  'గురు దక్షిణ'

* కందుకూరు
  వెంకట మహాలక్ష్మి
  'రష్యన్ సీత'

* సైకియాట్రి చెప్పిన
  మరో కథ

* పజిల్ ఫలితం

డియర్ రీడర్స్

ఎవరికోసం ఈ బడ్జెట్ ?

ఏ బడ్జెట్ చూసినా ఏమున్నది గర్వకారణం ?

తెలుగు దేశం ప్రభుత్వం బడ్జెట్ లో సామాన్యజనానికయినా కొన్ని సౌకర్యాలు కలుగుతాయేమోనని, నిరుద్యోగ సమస్యకి ఒక మార్గం కనిపిస్తుందేమోనని, దారిద్ర్య నిర్మూలనకు ఒక దారి కనిపిస్తుందని ఎదురు చూశాం.

ఏం ప్రయోజనం? బడ్జెట్ అంటే ప్రజలతో సంబంధంలేనిదని ఉపయోగపడనిదని తెలుగుదేశం ప్రభుత్వంకూడా తెలియజెప్పింది.

ఎన్నికలముందు తెలుగుదేశం ప్రజలకిచ్చిన వాగ్దానాలన్నింటినీ మరచిపోయిందని ఈ బడ్జెట్ వల్ల ప్రజలకు అర్థమైపోయింది.

ఈ బడ్జెట్ కేవలం ప్రభుత్వ ఖజానా నింపుకోడానికేగాని ప్రజలకు సహాయపడడానికి కాదని రుజువైపోయింది.

సామాన్య ప్రజ, సాధారణ పౌరుడు అనేవి తెలుగుదేశం ప్రభుత్వం ఉపన్యాసాల్లో పదాలేగాని, వాటికి అర్థంలేదని వారి గురించి పట్టించుకోవడంలేదని చెప్పడానికి ఈ బడ్జెట్ కంటే ప్రత్యక్ష సాక్ష్యం ఏంకావాలి ?

మామూలుగావున్న పథకాలే ఈబడ్జెట్ లో కూడా సూచించారు. కొత్త పథకాలు బొత్తిగాలేవు.

కనీసం నిరుద్యోగ సమస్య పరిష్కారానికి నామమాత్రంగా అయినా ఈ బడ్జెట్ లో సూచనలు లేవు.

రాష్ట్రంలో వరదలవల్ల, కరువు కాటకాలవల్ల దారిద్ర్యం నానాటికీ పెరుకుపోతున్నది.

ఉన్నవారికి ఉద్యోగాలు పూడ బెరిగి నిరుద్యోగ సమస్యను మరింత ఉధృతం చేసింది తప్పితే తెలుగు దేశం ప్రభుత్వం పొరగబెట్టింది ఏమీ లేదు. ప్రభుత్వంమీద, 'అన్న' అని అభిమానంతో పిలుచుకునే ఎన్టీఆర్ పైనా ఎన్నో ఆశలు పెట్టుకున్న యువతరం నిరాశా నిస్పృహలకు గురిఅై ఏమి చెయ్యాలో తెలియని అయోమయంలో పడిపోయారు.

చదువుకున్న పిల్లలకు ఉద్యోగాలు రాకుండానే తండ్రులు, సంరక్షకులు రిటయిరయిపోయారు. యువతరం పరిస్థితి తాడూ బొంగరంలేనట్టుగా తయారయింది.

రిటయిరయినవాళ్ళస్థానాలను భర్తీచేసినా ఈ సమస్య ఇంతగా వుండివుండేదికాదు కొత్తగా ఉద్యోగాలకు ఎలాగూ అవకాశంలేదు. వున్నస్థానాలను భర్తీచెయ్యడానికి పొదుపు ఉద్యమం అడ్డువస్తున్నది.

రిటయిరయినవారికి నిరుద్యోగ సమస్యలేదు. వచ్చిన డబ్బుతో సుఖంగా కాలక్షేపం చెయ్యగలుతారు అనే ప్రచారం కూడా లేకపోలేదు. రిటయిర్మెంటు తర్వాత వచ్చే డబ్బుకోసం చేసుకున్న అప్పుల సంగతిగాని, ఖర్చుల సంగతిగాని ప్రభుత్వానికి తెలియదంటే కారణం ముఖ్యమంత్రి సంపన్నుడుకావడమే. ఉద్యోగులకు వుండే యీతిబాధలు ఆయనకు బొత్తిగా తెలియవనే అనుకోవలసి వస్తుంది.

మధ్యాహ్న భోజన పథకం బ్రెడ్డూపాలూగా మారి మళ్ళీ పప్పు భోజనంగా అయింది. కేవలం కొన్ని జాతులవారికి మాత్రమే ఆ భోజనాన్ని పరిమితంచేసి కొంతమంది విద్యార్థులను వెలివేస్తున్న పథకం ఇది.

ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు గారు వేషాలు మార్చడానికి తీసుకుంటున్న శ్రద్ధ తనకు అధికారం కట్టబెట్టిన ప్రజలమీద ఇసుమంతయినా చూపించలేకపోతున్నారు.

భారీఎత్తున ఖర్చుపెట్టిన ముఖ్యమంత్రి సన్యాసాశ్రమం ఆయన పొదుపు ఉద్యమానికి మాయని మచ్చ. ముఖ్యమంత్రి ఎన్టీ రామారావుగారు నిజంగా దీనజనరక్షకులు పూనుకోవాలనుకుంటే పూరి గుడిసెలోవుండవచ్చు. లేదా,వున్న యింటిలోనేవుండవచ్చు. సన్యాసాశ్రమం వ్యయంలో కొన్ని పేద కుటుంబాలు నిలబడివుండేవికాదా?

కొండవాలి వెన్నారెడ్డి



దేవిరెడ్డి మాధవరెడ్డి

మేషం

సన్నిహితుల ఆరోగ్య విషయంలో ఆసక్తి చూపిస్తారు. విద్యా విషయాలకు అనుకూల మాసం. అధికారులతో జరిపే చర్చలు ఫలిస్తాయి. ఇంట్లో శుభసంఘటనలు జరుగుతాయి. విలువైన వస్తువులు సమకూర్చుకోవాలనే మీ వాంఛ నెరవేరుతుంది. వృత్తి వ్యాపార రంగాలలో ఉన్నవారికి లావాదేవీలు, క్రయ విక్రయాలు ఫలిస్తాయి. నూతన బాధ్యతలు మీ కార్యభారాన్ని అధికం చేస్తాయి. మాసాంతంలో ఈ విషయాలలో మార్పులు రావచ్చు. ఆర్థిక పరిస్థితిని మెరుగుపరచుకునే ప్రయత్నాలు నెరవేరుతాయి. ఆత్మీయులవలన కొన్ని ఇబ్బందులు ఎదుర్కొంటారు.

వృషభం

ఉన్నతస్థాయిలో ఉన్న వ్యక్తులు పెద్దలు – ప్రముఖులు మీకు సన్నిహితులౌతారు. వారివలన మీకు ఆర్థిక లాభం పొందుతారు. వివాహ ప్రయత్నాలు ఫలిస్తాయి. వ్యాపార విస్తరణకు అనుకూల మాసం. కృషి రంగంలో పరిణామాలు అనుకూలిస్తాయి. పెద్దల వ్యవహారాలు మరి ఆందోళన కలిగిస్తాయి. స్వవిషయాలలో కొన్ని మార్పులు జరుగుతాయి. పిల్లల వ్యవహారాలు అనుకూలంగా పరిష్కారమవుతాయి. దైవకార్యాలు నెరవేరుతాయి. మీ గౌరవానికి భంగం కలిగించే ప్రయత్నాలు జరుగుతాయి. స్థానచలనం కారణంగా ఊహించని చిక్కులు ఏర్పడతాయి. మిత్రులు మోసం చేస్తారు.

మిథునం

ఈ కాలంలో మీ అభిరుచులకు అనువర్త్యాలకు సదవకాశాలు లభిస్తాయి. దూరపు వ్యక్తులు బంధువులు ధనసహాయం చేస్తారు. భావికార్యక్రమాలకు పునాదులు వేస్తారు. ఎంతో కాలంగా అసంపూర్ణంగా ఉండిపోయిన పనులు పూర్తిచేస్తారు. ఉద్యోగాలలోను పదవులలోను స్థిరపడే అవకాశాలు గలవు. ధైర్యసాహసాలతో దృఢసంకల్పంతో మీ ధ్యేయాలను సాధిస్తారు. సాంఘిక కార్యక్రమాలలో పాల్గొంటారు. నూతన యంత్రస్థాపనకు విద్యుత్పరికరాలను అమర్చడానికి మీరు చేసే కృషి

ఫలిస్తుంది. వాటి నిర్వహణలో కొన్ని ఇక్కట్లును ఎదుర్కొంటారు విద్యార్థులు వినోద యాత్రలు చేస్తారు

కర్కాటకం

విందు, వినోదాలపై అధిక వ్యయం చేస్తారు స్వవిషయాలపై ఆసక్తి కనబరుస్తారు ప్రస్తుత వాతావరణంలో మార్పుగాని ప్రయాణంగాని సంభవించవచ్చు. ఉద్రిక్తత తొందరపాటు ఆవేశాలకు లోనయ్యే ప్రమాదం లేకపోలేదు కొన్ని సాహస చర్యలు తలపెడతారు ఫలితంగా కష్టనష్టాలకు గురికాగలరు నిదానంగా వ్యవహరించటం మంచిది. అధికారులతో అప్రమత్తతతో వ్యవహరించగలరు నూతన కార్యక్రమాలవల్ల అదనపు బాధ్యత స్వీకరించవలసి వస్తుంది

సింహం

ఈ మాసంలో స్నేహ, వాణిజ్య, సాంఘిక, రాజకీయ సంబంధాలకు అధిక ప్రాధాన్యమిస్తారు. కొన్ని ముఖ్యనిర్ణయాలు తీసుకుంటారు. దీర్ఘకాలిక ప్రయోజనాలగల పనులు చేపట్టడానికి ప్రయత్నాలు చేస్తారు. పెద్దలతో సన్నిహితత్వం ఏర్పడుతుంది. విద్యాసారస్వత, క్రీడారంగాలవారికి ఈనెల ప్రోత్సాహ జనకంగా ఉంటుంది. ఉద్యోగ ప్రయత్నాలు ఫలిస్తాయి. రాబడికన్నా ఖర్చు అధికం అవుతుంది. గృహ, వృత్తి రంగాలలో ఒక ముఖ్య సన్నివేశం జరుగుతుంది. పిల్లల విషయాలలో శ్రద్ధ కనబరుస్తారు

కన్య

దూర ప్రయాణాలపై అధిక వ్యయం



చేస్తారు. అలసట, చికాకు, మనశ్శాంతి లోపిస్తుంది. ఉద్యోగాలకు ప్రమోషన్లకు, ట్రాన్స్‌ఫర్లకు అవకాశం లేదు. పిల్లల వ్యవహారాలు అనుకూలంగా పరిష్కారమవుతాయి. స్వవిషయాలపై ఆందోళన పెరుగుతుంది. స్పెక్యులేషన్ అంచనాలు కొంతవరకు అనుకూలించి లాభించవచ్చు. వివాహ ప్రయత్నాలు వాయిదా వేయడం మంచిది. సాంఘిక, సాంస్కృతిక రంగాలలో ఉన్నవారితో సంబంధాలు మెరుగుపడతాయి.

తుల

విద్యా సారస్వత రంగాలలో ప్రోత్సాహం లభిస్తుంది. సాహిత్యాభిలాష పెరుగుతుంది. దూర ప్రయాణాలు ఫలిస్తాయి. దూరపు వ్యక్తులు సన్నిహితులౌతారు. యాత్రాస్థలాలను, పుణ్యస్థలాలను సందర్శిస్తారు. పత్రికా ప్రకటనలకు పుస్తక ప్రచురణకు ఇది అనుకూల సమయం. కళాకారుల ప్రతిభా నైపుణ్యాలకు రాణింపు లభిస్తుంది. ఆధ్యాత్మిక విషయాలలో ఆసక్తి పెరుగుతుంది. ఆత్మీయులతో ప్రసంగాలు ఫలిస్తాయి. మాసాంతంలో డబ్బు సమస్యలు సర్దుబాటు కాక ఇబ్బందులు ఎదుర్కొనవలసి ఉంటుంది.

వృశ్చికం

వృత్తి వ్యాపారాలు మధ్యస్థాయిలో సాగుతాయి. కుటుంబంలో శుభకార్యాలు ఫలిస్తాయి. విందు వినోదాలపై అధిక వ్యయం చేస్తారు. విలువైన వాహనాలు కొనుగోలు చేస్తారు. పిల్లల ఆరోగ్య విషయం ఆందోళన కలిగిస్తుంది. కోర్టు వ్యవహారాలు పరిష్కరిస్తాయి. ఉన్నత స్థాయిలో ఉన్న వారితో సమర్థతతో మెలగవలెను. ఒకటే ప్రత్యర్థులుగా మారి కొన్ని ఇబ్బందులను సృష్టి చేస్తారు కాని మీరు ధైర్య సాహసాలతో అన్ని ఇబ్బందులను సునాయాసంగా ఎదుర్కొంటారు. బంధువుల రాకపోకలు ఆనందాన్ని కల్గిస్తాయి.

ధనుస్సు

దూరపు బంధువులు సన్నిహితులౌతారు. దూర ప్రయాణాలు ఫలిస్తాయి. కాని కార్యక్రమాలకి ముందు ఏర్పాట్లు చేయడంలో అధిక శ్రద్ధ చూపిస్తారు. సాహిత్యాభిలాష పెంపొందుతాయి. ఈ మాసంలో విద్యా సారస్వత రాజకీయ, ఆధ్యాత్మిక కార్యక్రమాలు అనుకూలిస్తాయి. మాసం మధ్యలో కొన్ని ముఖ్య సంఘటనలు ఏర్పడనున్నవి. కళాకారులకు ఉత్సాహంగా ఉంటుంది. విద్యార్థులు నూతన యోచనలు చేస్తారు. ప్రయాణాలు వాయిదా వేయడం మంచిది. వివాహ సంకల్పం నెరవేరుతుంది.

మకరం

భాగస్వాములతో కలిసి పెట్టే పెట్టుబడులు అనుకూలించవచ్చు. నిరుద్యోగులకు ఉద్యోగ ప్రయత్నాలు ఫలిస్తాయి. సన్నిహితుల ఆరోగ్యం ఆందోళనను కలిగిస్తుంది. చాలాకాలంగా వాయిదా వేస్తున్న పనులు కార్యరూపం ధరిస్తాయి. రాజకీయ రంగంలో ఉన్నవారి ప్రయత్నాలు ఫలిస్తాయి. ప్రయాణాలలో జాగ్రత్త వహించడం మంచిది. కుటుంబంలో సంతోష

వార్తలు వింటారు. ఉన్నతాధికారులతో మీ పనులు ఫలిస్తాయి. స్త్రీలకు ఆర్థిక ప్రోత్సాహం కనిపిస్తుంది. కోర్టు వ్యవహారాలు అనుకూలంగా పరిష్కారమవుతాయి. దూరపు బంధువులను కలుసుకుంటారు.


కుంభం

రావలసిన పెద్ద మొత్తాలు సమయానికి అందగలవు. సాంఘిక సంబంధాలు దృఢపడతాయి. కొన్ని నిర్బంధాలకు, ఒత్తిడులకు గురి అవుతారు. వృత్తిరీత్యా, ఉద్యోగరీత్యా అభివృద్ధి సాధిస్తారు. స్వవిషయాలపై ఆసక్తి కనబరుస్తారు. ప్రథమార్థం సానుకూలంగా ఉన్నప్పటికి మాసాంతంలో ఆర్థిక ఇబ్బందుల ఒత్తిడి పెరుగుతుంది. ఉన్నతులతో సంప్రదింపులు ప్రతికూలిస్తాయి. వైద్య వృత్తిలో ఉన్నవారు విధినిర్వహణలో మెలకువగా ఉండగలరు. ఆరోగ్యం ఆహార, విహార విషయంలో శ్రద్ధ వహించడం మంచిది. దైవకార్యాలు అనుకూలిస్తాయి.

మీనం

రాజకీయులకు గ్రహస్థితి అనుకూలంగా ఉంటుంది. మీ సమర్థతకు రాణింపు లభిస్తుంది. విద్యార్థులకు చదువు చురుకుగా సాగుతుంది. మీకు ఆనందం, సౌకర్యం చేకూర్చే వస్తువులు సమకూర్చుకుంటారు. ఆర్థిక పరిస్థితి సంతృప్తికరంగా ఉంటుంది. ఋణప్రయత్నాలు ఫలిస్తాయి. మీకు రావలసిన స్థిర, చర ఆస్తులలో కొంత జాప్యం జరుగుతుంది. ఇందు నిమిత్తమై కొన్ని ఇబ్బందులను ఎదుర్కొంటారు. వాటికి సంబంధించి కోర్టు వ్యవహారాలు అనుకూలిస్తాయి. ఆరోగ్య విషయంలో శ్రద్ధ అవసరం. కుటుంబ శుభకార్యాలకు, అతిథులకోసం అదనంగా ఖర్చు చేయవలసి వస్తుంది. పిల్లల విషయాలలో శ్రద్ధ వహిస్తారు.

*



రేటు

హోటల్ కెళ్ళాడు హరిబాబు.

"ఇదుగో సర్వరూ కాఫీ ఎంత?" అడిగాడు

"కప్పు యాభై పైసలండి" టకీమని జవాబు చెప్పాడు సర్వరు

"అడిగింది కప్పురేటు కాదయ్యా. కాఫీరేటు"

వెంటనే చురాకు పద్దాడు హరిబాబు

—సి. నటరాజన్ (ఇరువారం)

తనెంత
గొప్పవాడయినా
ఎదుటివాడు
చెప్తేగానీ
తృప్తిపడని
అతని మనస్తత్వం ?



మబ్బుల్లో మహారాజు

సైకిల్‌కి తాళం వేసి ముద్దుగా దాన్నొకసారి నిమిరి చూసుకున్నాను. ఈ సైకిల్ కొనడానికి తీసుకున్న లోన్, నేను పడ్డ అవస్థ. కట్ అవుతున్న జీతం, గుర్తు వస్తుంటే, ఎవరయినా దీన్ని కొట్టేస్తారేమోనని భయం. ఇంకొంచెం ఎక్కువవుతుంటుంది.

తాపీగా సిగరెట్ వెలిగించి పాన్ షాపులో రహీం నన్ను చూడగానే కట్టి ఇచ్చిన మీఠా పాన్ బుగ్గన దట్టించి ఆఫీసు వైపు నడిచాను

అసలే ఆఫీసుల టైమేమో రోడ్డు మహా బిజీగా వుంది. వచ్చేపోయే కార్లు. బస్సుల రొదతో. మా ఆఫీసు ఈ బిల్డింగ్ మూడవ అంతస్థులో వుంది లిఫ్ట్ వుందన్న మాటేకాని, అదెప్పుడు బిజీనే. దానికోసం ఎదురు చూసే బదులు మెట్లెక్కి వెళ్ళడం హాయి. అదొక రకమయిన ఎక్సర్‌సైజ్ కూడా

అందుకే. మా జానకి "పెళ్ళయి ఆరేళ్ళవుతున్నా, మీరు మాత్రం బాలకుమారుడిలా వుంటారు" అంటూ వుడుక్కుంటుంటే, నేను మాత్రం నా మెట్ల ఎక్సర్‌సైజ్ రహస్యం తల్చుకుని నవ్వుకుంటాను.

ఇంకా పది కాలేదు కనక మా 'యముడు' వచ్చినట్లు లేదు

మా వాళ్ళందరూ ఎవరి ఫ్రెండ్స్‌తో వాళ్ళు హస్కు కొడ్తున్నారు.

టైపిస్ట్ వనజ కొత్తగా కొన్న చీరేమో! తన చీరని వూర్కే సర్దుకుంటూ. లేడీ క్లర్క్ మోహిని చూసిందో, లేదో



కన్నట్లు ఓరచూపులు చూస్తోంది. మోహిని ఆదేమీ పట్టనట్లు ఆంధ్రభూమి వీక్లీ చదవడంలో, సీరియస్‌గా నిమగ్నమయిపోయింది

నన్ను చూడగానే-

"హలో! ప్రభాకరం. రా రా. నీ గురించే అనుకుంటున్నాను. ఏదీ నీ సైకిల్ కొన్నందుకు పార్టీ ఇంకా ఇవ్వనే లేదు ఎప్పుడిస్తావ్?"

టీ పార్టీల పిచ్చి రమణారావ్ అన్నాడు.

వీడికి ఇదొక తెగులు, వచ్చే జీతం ఏం చేస్తాడో తెలియదు చిన్న సందు దొరికితే చాలు పార్టీ, పార్టీ అంటూ ఎవరు దొరికితే వాళ్ళ వెంటపడతాడు. కొంచెం నవ్విస్తాడనుకో మా ఆఫీసు ప్యూన్ దానయ్యని పిలిచి, తనేదో అందరికీ పార్టీ ఇస్తున్నట్లు స్వీటు హాటు, టీ, పాన్‌లతో సహా తెప్పించేసి తీరా బిల్లుకి మాత్రం ఆ రోజు తన టార్గెట్ ఎవరో వాళ్ళని చూపిస్తాడు. వెధవ. ఒళ్ళు మండు తుంది!

అందరం క్లర్కుగాళ్ళమే. అందు లోనూ ఈ ప్రయివేట్ కంపెనీ జీతాలు చెప్పేదేముంది? గొర్రె తోక చప్పున బెత్తెడే ఉన్నట్టుంటాయి

మొహానికి చిరునవ్వు పులుముకొని-

"ఇస్తాలేవోయ్ పార్టీదేముంది, ఫస్ట్ రానియ్" అన్నాను.

సీనియర్ క్లర్క్ రామబ్రహ్మం తన ఫైల్స్‌లో మునిగిపోయున్నాడు ఆయనకి ఆయిదుగురూ ఆడపిల్లలే. కొడుకు, కొడుకు అంటూ ప్రభుత్వంవారు ప్రతి రోజు ప్రొద్దున లేచింది మొదలు రాత్రి నిద్రపోయే వరకు పేపర్లలో, రేడియోల్లో, సినిమాల్లో, వాల్ పోస్టర్ల మీద హోరెత్తిం చేస్తున్న ఫామిలీ ప్లానింగ్ పెడ చెవిన పెట్టాడు

ఫలితం! అయిదుగురు ఆడపిల్లలు! ఇంకా ఆగిపోలేదు

అందుకే నేను మా నాని తర్వాత ఆపరేషన్ చేయించుకుంటానంటే మా ఆవిడ మాత్రం ఇంకొక్క ఆడపిల్ల ఇంకొక్క ఆడపిల్ల అంటుంది

ఆయన భార్యకి ఎప్పుడూ ఏదో రోగమే. పూర్తిగా అప్పులు ఇంటికింటి గుడి వదలని అప్పులు, పిల్లలుండేంత ఎక్కువసేపు ఆఫీసులోనే గడిపేసి మా బాస్ (నర) 'సింహాని'కి కుడి భుజంలా మారిపోయాడు ఆఫీసుకి రాగానే మా హెడ్ క్లర్క్‌తో కాస్సేపు భేటీ వెయ్యందే మా బాస్‌కి గడవదేమో అనిపిస్తుంది. వాళ్ళిద్దరూ ఏ విషయం గూర్చి మాట్లాడు కుంటారు అనేదే మిస్టరీ మాకు

అసలు మా బాస్ పేరు లక్ష్మీ నర సింహం. మేము మాత్రం ముద్దుగా 'యముడు' లేదా 'సింహం' అని పిల్చు కుంటుంటాము

చూడటానికి నల్లగా, పీలగా, బాలా పొడుగ్గా వుంటాడు. కాని ఆయన పేరు చెప్తేనే హడల్ మాకు అంత భయపెడు తుంటాడు మనిషి.

చేసే పని పెద్దగా ఏమీ లేకపోయినా చుట్టూ రెండు ఫోన్లతో, ఆ రివాల్వింగ్ చెయిర్‌లో గంభీరంగా, కూర్చుని తనని

కల్పుకోవడానికి వచ్చిన మనిషి వున్నకనే గుర్తించనట్టు ఫైల్ను సీరియస్‌గా చదివే స్తున్నట్టు ఫోజు కొడ్తూంటాడు. ఆయన మాట తీసుకూడ అంతే. తనే లేకపోతే మా ఉద్యోగాలు అనేవి వుండవనే ఆయన ఉద్దేశ్యం.

ఆయన గుమ్మం దగ్గర కాపలా వున్న మా దానయ్య వున్నట్టుండి లోపలికి వచ్చి గెత్తిచ్చి, బోలెడంత శ్రద్ధగా కుర్చీలు బల్లలు దులిపేయటం మొదలుపెట్టాడు.

అదే సిగ్నల్ మాకు.

గుండు దెబ్బ తిన్న పక్షుల్లాగ ఎవరి సీట్లకి వాళ్ళు వచ్చేశారు.

మాధవి గబాలున పిక్చర్ మ్యాగజిన్ సొరుగులో పడేసి ఫైలు ముందుకి లాక్కుంది. ఇక వసంత సరోజ సీరియస్‌గా టైపు మిషన్ టక్. టక్. లాడించేస్తోంది.

అంతవరకు వచ్చిన కబుర్లు విశేషాల కోసం ఆ చుట్టు ప్రక్కల వచ్చేవాలు చేస్తున్న మా సహోద్యోగి ఒక్క గంతులో సీటు దగ్గరికొచ్చి పడ్డాడు.

నేను ఫైలు ముందుకి లాక్కొని పనిలోపడ్డాను.

మా సింహం లోపలికి రాగానే ఒక్కసారి మేమందరం మా సీట్లలో కూచుని శ్రద్ధగా పని చేసుకోవడం గమనించి అంతలో తన ప్రతిభేనన్నట్టు తృప్తిపడుతున్నాడు.

రామబ్రహ్మం సీటు దగ్గర నిలబడి బల్ల మీద ఒకసారి వేళ్ళతో టక. టక మంటూ శబ్దం చేశాడు.

తల వంచుకొని ఫైల్స్ రాస్తున్న రామబ్రహ్మం తల ఎత్తి చూసి వులిక్కి పడినట్టు లేచి నుంచోని

"ఏం సార్?" అన్నాడు.

"ఏం లేదోయ్, అంతవ సంతకాలు చేసేసావుగా? రిజిస్టర్ తీసుకొని లోపలికి ఒకసారి రా"

అని లోపలికి తన రూమ్‌లోకి

కొడితేనే భర్త!



మన సమాజంలో పొరపాటున ఓ భర్త తన భార్యని కొడితే అతడిని మనమెంతో హీనంగా చూస్తాం! కాని దక్షిణ అమెరికాకు చెందిన 'యానోమామో' జాతికి చెందిన స్త్రీలు మాత్రం తమ మొగుడు కొడితే ఎంతగానో సంతోషిస్తారట! ప్రతిరోజూ ఎక్కువసార్లు కొట్టగలిగిన వాడే బాగా మంచి భర్తగా భార్యలలో పేరు తెచ్చుకుంటాడు. మరి మీరు కూడా మీ భార్యతో ఈ విషయాన్ని చెప్పి, ఆమె రియాక్షన్ ఎలా ఉంటుందో గమనించి చూడండి. బెస్టాఫ్ లక్!

—జూపిటర్

నడిచాడు.

పులి వాత బడ్డ మేకలా వుంది మా రామబ్రహ్మం మొఖం.

సూర్యం దగ్గుతున్నట్లు సకిలించి-

"గరుడు ఇక బుట్టలో పడ్డట్టే" అంటూ నాకు వినిపించేటట్లు గొణిగాడు

అటు వెళ్ళడ వెళ్ళడం అరగంటకి గాని బయటపడ్డాడు కాదు. ఇంచుమించు రెండు రోజులకొకసారి ఇలా జరుగుతూనే వున్నా. మా కందరికీ క్యూరియాసిటీ.

"ఏమంటున్నాడు సార్ మన యముడు?" అంటే, ఆయన మాత్రం-

"ఏముందోయ్, ఏవో. ఆఫీసు విషయాలు' అనేస్తాడు

పోనీ మా దానయ్యని అడుగుదామంటే చేతికి 'గీస్' అంటేతే కాని నోరు విప్పడు.

అందుకే ఈ మధ్య మేమందరం వాడిని లంచ్ టైమ్‌లో పట్టుకొని వాడికి సుష్టుగా కాఫీ టిఫెన్ పెట్టించాము

నేను పరుగెత్తుకుంటూ వెళ్ళి తెచ్చిన రహీం పాన్ బుగ్గన దట్టించి, వాడిచ్చిన సమాధానమేమిటయ్యా? అంటే-

"ఏం లేదుసార్, పెద్దొర ఎంతసేపు తన గొప్పలు తనెంత తెలివికలవాడు, తన పరపతి. అంటు చెప్తుంటాడు"

అంటూ తుస్సుమనిపించాడు

"కొంపదీసి. మన బాస్ హోమో సెక్సువల్ కాదుగదా?"

అన్న మా సూర్యం వూహ తలక్రిందులయ్యింది

రామబ్రహ్మం నిరసంగా కుర్చీలో కూలబడి-

"దానయ్యా ఒక కాఫీ పట్రావోయ్" అని గట్టిగా చెప్పి నా వైపు తిరిగి-

"ఏవోయ్ ప్రభాకరం మొన్నటి ఫైలు చూసావా? అది పూర్తిచేసి బాస్ తీసుకురమ్మన్నారు" అన్నాడు.

మౌనంగా, ఆ ఫైలు తీసుకొని బాస్ రూమ్ వైపు నడిచాను

ప్రొద్దున వస్తుంటే జానకి చెప్పిన విషయం బుర్రలో మెదలుతూనే వుంది. కాని దానికి మార్గమే కనిపించటంలేదు

మా నానికి మూడో ఏడు నడిచింది. వాడిని ఎలాను ఈ సంవత్సరం స్కూల్‌లో జాయిన్ చేయాలి

చేర్పించేదేదో మంచి స్కూల్‌లో చేర్పిస్తే కనీసం కె జి క్లాసు నుంచి పదవ తరగతి వరకు ఢోకా వుండదని నా ఆశ. మాకూ వున్నది ఒక్కడే!

ఆశలయితే బాగానే వున్నాయి కాని ఆ స్కూల్ ప్రిన్సిపాల్ నిన్న సాయంత్రం ఎంతో నాజుగ్గా నవ్వుతూ-

"మా బిల్డింగ్ ఫండ్‌కి మీరెంత అఫర్ చేయగలరూ'?

అంటూ అడిగిన ప్రశ్నే నా ముందు భూతంలా నిలుచుంది

సైకిల్‌కి తీసుకున్న లోన్ కట్ కావడం మొదలయి ఆరునెలలయినా కాలేదు. కనీసం బిల్డింగ్ ఫండ్ 500 అయినా కట్టందే వాళ్ళు చేర్చుకోరు

యూనిఫారమ్. బూట్లు. సాక్స్ చదివేది కె.జి. క్లాసే అయినా మోసుకువెళ్లాల్సిన బండెడు పుస్తకాలు, వీడికి వాటిని మోయడానికి వాడికొక రిక్షా!

ఎంత లేదన్నా ఖర్చు. వెయ్యి అయ్యే

టిట్టంది.

అందరూ నాలాంటి బాపతే అయినా, వీలయినంతవరకు అందరినీ అడుక్కుంటే ఒక మూడువందలు సర్దగలరు.

మామగారు 200 ఇస్తాడేమో? మిగిలిన 500 ల మాటేమిటి?

"పోనీ మళ్లీ అడగండి" అంటూ తేలికగా అనేసింది జానకి

తనకేం తెలుసూ? ప్రయివేట్ కంపెనీలో. అదీ నరసింహంలాంటి బాస్ దగ్గర్నుంచి లోన్ సాంక్షన్ కావడం ఎంత కష్టమో!

అయితే అదే అవుతుంది మనస్సు గట్టి చేసుకొని అడిగి తీరాల్సిందేనని నిశ్చయించుకున్నాను.

స్ప్రింగ్ డోర్ తోసి లోపలికి నడిచాను

"గుడ్ మార్నింగ్ సార్"

అన్నాను ఎంతో వినయంగా.

"ఆ! ఏమయ్యా ప్రభాకరు. హెడ్డాఫీసుకి ఆ కాగితాలు పంపమని, ఆ టైపిస్ట్ వనజతో మొన్ననగా చెప్పాను. ఆవిడేమో నువ్వు ఆ కాగితాలు ఇంకా తనకి ఇవ్వలేదంటుంది ఏమిటయ్యా నీ వుద్దేశ్యం? వుద్యోగం చెయ్యాలని లేదా? ఏదో ఈ ఆఫీసు ఇలా నడుస్తుంది మీరంతా ఇలా వుంటున్నారంటే అదంతా నా చలవే నేనే గాని లేకపోతే మీరూ, మీ వుద్యోగాలు నిమిషంలో వూడిపోతాయ్ జాగ్రత్త తన వలనే ఈ దేశమంత ఉద్ధరింపబడుతుంది అన్నంత గర్వంగా టై సర్దుకున్నాడు

ఆయన మూడ్ బాగులేదని తెలిసినా, అవసరం నన్ను ముందుకి త్రోసింది

పైన ఫాన్ తిరుగుతూనే వున్నా, చెమ



టితో పర్సు తడిసిపోతుంది.

మెల్లగా గొణుగుతూ: "ఈ రోజు ఆ కాగితాలు తప్పకుండా మిస్ వనజాకి ఇచ్చి చెప్పి చేయించి పంపేస్తాను సార్ మీరే లేకపోతే. మీరు ప్రతిదినం కన్న తండ్రిలా ఆదుకోకపోతే, మా ఉద్యోగాలు ఇంకా నిలిచి వుండేవా సార్? ఏదో కన్న తండ్రిలా మీరు ఆదుకుంటున్నారు."

నా మాటలను మధ్యలోనే కట్ చేస్తూ-

"అదేనోయ్ నా గొప్పతనం. ఏవో మీరు ఎన్ని తప్పులు చేసినా నేను వుండబట్టి సరిపోతుంది అసలు. చిన్నప్పుడు నా తెలివి తేటలను చూసి మా వాళ్ళందరు ఎంత మెచ్చుకునేవారో తెలుసా? పెద్దప్పటికయినా దేశాలు ఏలగలిగేంతటి తెలివి గలవాడు అనేవారు. ఇప్పుడయినా మించిపోలేదులే నేను తల్చుకున్నానంటే ఈ బోడి ఉద్యోగానికి రిజైన్ ఇచ్చేసి పాలిటిక్స్‌లోకి దిగానంటే నా తెలివికి, నా జిత్తులకి ఎదురెవరూ? అవును, నీకు క్రుశ్చేవ్ తెలుసునోయ్?" తెలుసన్నట్లు బుర్ర వూపాను. తప్పదు అవసరం కోసం ఈయన పిచ్చి మాటలని భరించాలిరా భగవంతుడా! అనుకుంటూ

"ఆఁ ఆ క్రుశ్చేవ్ మొదట్లో సామాన్య పొలిట్ బ్యూరో సభ్యుడు. ఆ తరువాత? ఎంత పెద్ద దేశానికి అధిపతి అయ్యాడు? ఆయనే నా ఆదర్శం. అట్లా నేను తల్చుకుంటే ఏ పని అయినా నిముషాల్లో సాధించగలను"

"సార్" అంటూ నెమ్మదిగా పిలిచాను కళ్ళు మూసుకొని ఏవో లోకాలలో విహరిస్తున్న ఆయన్ని.

"ఏమిటి ప్రకాశరావ్? ఏమిటో నసుగుడు?"

"ఏం లేదుసార్ నాకొక 500 లోన్ కావాలి" అన్నాను.

ఇంకేముంది, బాంబ్ ప్రేలింది "ఏమయ్యా లోన్, లోన్, అంటావు? సైకిల్‌ది తీరలేదు. మళ్లీ లోనేమిటి? ఇక్కడేమయినా డబ్బు చెట్టుకి కాస్తుందనుకుంటున్నావా? హెడ్డాఫీసు అప్రూవ్ చేస్తుందా? లోన్ లేదూ ఏమీ లేదూ వెళ్ళు వెళ్ళు"

కోపంగా, ముష్టివాడికి విదిలించినట్లు విదిలించి పారేశాడు.

నా అభిమానం దెబ్బతింది. అయినా సగటు మనిషిని. చావలేక బ్రతుకుతున్న గుమాస్తాని. అవసరం నానోరు మూయించింది.

డోర్ తెరచి ఇవతలికి రాబోయాను ఇంతలో-

"ప్రకాశరావ్" లోన్ దొరకదు కానీ, ఇదిగో ఇప్పుడు నా దగ్గరున్న ఈ 200 తీసుకో, రెండు, మూడు రోజుల్లో మిగిలినది సర్దుతాను" అంటూ ఎంతో ప్రేమగా డబ్బు అందించాడు.

నా కళ్ళు ఆనందంతో మెరిశాయి ఇది కలో, నిజమో తెలియలేదు. ఆ క్షణాన్న ఆయనకి కృతజ్ఞతలు ఎలా చెప్పుకోవాలో తెలియలేదు.

ఆయన ముఖం చూస్తుంటే నా దగ్గర్నుంచి పొగడ్త ఆశిస్తున్నట్టుగానే వుంది.

"థాంక్యూ సార్ నిజంగా మీ ఋణం ఈ జన్మలో తీర్చుకోలేను" గబ గబా, అన్నాను.

ఇంటికి తెచ్చి నా కుర్చీలో కూచు న్నాను

ఎంతసేపు లోపల గడిపి రావడం. విచిత్రమే నని మావాళ్ళు కూడా ఆశ్చర్యంగా చూస్తున్నారు

సూర్యం అయితే కుతూహలాన్ని ఆపుకోలేక -

"ఏమిటి కథ. యముడి దగ్గర ఇంత సేపు గడిపావు?" అంటూ పరుగెత్తుకు వచ్చాడు

నేను లోపల అడగడం ఆయన నన్ను కాదనీ చెప్పాననీ తరువాత నేను వచ్చేస్తుంటే తన డబ్బు తీసి ఇవ్వడం మిగిలిన డబ్బు కూడా మూడు రోజులలో ఇస్తాననడం అంతా వివరంగా చెప్పాను

"ఏమిటో విచిత్రంగా వుంది ఆయన ప్రవర్తన తన గొప్పతనం నిరూపించుకోడానికి కాకపోతే తన జేబులో డబ్బెందుకు తీసి ఇస్తాడూ? బోడి గొప్పలూ. వీడూనూ" సూర్యం వ్యంగ్యంగా అన్నాడు

సూర్యం అలా ఆయన్ని తీసిపారేసినట్లు మాట్లాడినందుకు ఒక్క క్షణం నా మనస్సు చివుక్కుమన్నా ఆ మాటలు ఆలోచిస్తే, నిజమే అనిపించింది ఆయన మనస్తత్వం విచిత్రంగా వుంది.

"అది ఏ రకమైనా కోవాలి? ఏమైనా మన ప్రధానం లక్కీ ఫెలో, డబుల్ పార్టీ ఇవ్వాలండోయ్" అన్నాడు టీ పార్టీల పిచ్చి రఘురావు

ఎప్పుడెప్పుడు సాయంత్రమవుతుందా, ఎప్పుడు ఇంటికి వెళ్ళి జానకికి ఈ న్యూస్ చెప్పుదామా అని వుంది

అయిదు గంటలు కాగానే గబగబా ఫైలు మూసేసి ఆఘమేఘాలమీద ఇంటికి వెళ్ళి జానకీకి ఆ విషయం చెప్పేశాను


ఇక కేముంది అసలే ఆడవాళ్ళ నోట్లో నువ్వుగింజ నానదు అన్నట్లు

"వుండండి. వుండండి, ఈ సంగతి పక్కింటి పార్వతితో చెప్పివస్తాను వాళ్ళ అబ్బాయే మంచి స్కూల్లో చదువుతున్నాడని గర్వం" అంటూ తుర్రుమంది నాకు కాఫీ అయినా ఇవ్వకుండా

ఇంక చేసేదేముంది?

పడక కుర్చీలో కూర్చుని మా నానీ అప్పుడే స్కూలుకి వెళ్తున్నట్లు, ఆ స్కూలు డ్రస్సులో వాడిని వూహించుకొని మురిసి పోయాను ఆ రాత్రంతా మాకు అవే కలలు

మరునాటి రోజు మామూలుగానే ఆఫీసుకి వెళ్ళాను. మానవ మనస్తత్వం ఎంత



నమ్మకం

"అతి వినయం ధూర్తుడి లక్షణం అన్నారు పెద్దలు. నీ ప్రవర్తన చూస్తుంటే నాకేదో అనుమానంగా వుందోయ్" అన్నాడు కామేశం భీమారావుతో

వెంటనే భీమారావ్ కామేశం చెంప ఛెళ్ళుమనిపించి "ఇప్పటికయినా నామీద నమ్మకం కుదిరిందా?" అనడిగాడు

—శ్రీమతి యం రాధ (ఖమ్మం)

విచిత్రం!

నన్ను బాస్ లోన్ ఇస్తారో లేదోననే భయంతో దిగులుగా వున్న నాకు ఈనాటికి ఎంతో తేడా!

బాస్ రాగానే రోజుకంటె వుత్సాహంతో విష్ చేశాను. అవును మరి ఆయన నాకు డబ్బు ఇచ్చి ఆదుకున్నాడు మే!

రామబ్రహ్మం ఫైల్సు తీసుకొని ఆయన వెనకే రూమ్‌లోకి నడిచాడు.

ఎవరిదారిన వాళ్ళం పని చూసుకుంటున్నాము. ఇంతలో వున్నట్టుండి బాస్ రూమ్ లోంచి పెద్ద పెద్ద కేకలు వినిపించాయి.

అందరం విషయమేమిటో తెలియక ఒక్క వుదుటున లేచి రూమ్‌వైపు పరిగెత్తాం.

మన సింహం మొహం నిండా చెమటలతో తడిసిపోతుండగా, వణికిపోతున్నట్లు పెద్ద పెద్దగా అరుస్తున్నాడు. రామబ్రహ్మం తన సన్నని గొంతుతో ఆయన్ని శాంతపర్చడానికి ప్రయత్నిస్తున్నాడు.

"ఏం సార్ ఏమయ్యింది" సూర్యం ముందుకి నడిచి అడిగాడు.

"ఏమోనయ్యా ఇంతవరకు బాగానే వున్నారు. ఆయన విషయం తెల్సిందే కదా? ఆయన మాటలు వింటున్నాను ఇంతలో వున్నట్లుండి గొంతు పెద్దది చేసి, అర్థం లేకుండా మాట్లాడడం మొదలు పెట్టారు. మీరు కాస్త చూస్తూ వుండండి, నేనిప్పుడే ఆయన ఫామిలీ డాక్టర్‌కి ఫోన్ చేసి రమ్మంటాను" ఆదుర్దాగా ఓటూ ఫోన్ చేయడాన్కి నడిచాడు రామబ్రహ్మం.

నేనుంతా ఆయన్ని శాంతపర్చడానికి ప్రయత్నించసాగాము. సూర్యం నేనూ ఆయన్ని గట్టిగా పట్టుకొని కుర్చీలో కూచోబెట్టాం, రమణారావు గ్లాసుతో నీళ్ళు తెచ్చి తాగించాడు.

కాని, ఏమిటో ఆయన అరుపులు, కేకలు తగ్గనేలేదు. ఏమి మాట్లాడుతున్నారో అర్థంకానంత గజిబిజిగా వున్నాయి ఆయన మాటలు.

ఇంతలో రామబ్రహ్మం ఫోన్‌లో మాట్లాడడం ఆపి మా దగ్గరికి వచ్చాడు.

"ఏ సార్ డాక్టర్ వున్నాడా?" అందరం కంగారుగా అడిగాము.

"లేదయ్యా ఇది నా కేసు కాదు. ఆయన చాలా రోజుల్నుంచి సైకియాట్రి ట్రీట్‌మెంట్ తీసుకుంటున్నారు. నేను, ఆ సైకియాట్రిస్ట్‌కి ఫోన్ చేసి తీసుకువస్తాను. మీరంతవరకు జాగ్రత్తగా చూస్తుండండి" అన్నాడు.

చెమటలు తుడుచుకుంటూ అన్నాడు. పులిలాంటి మా బాస్ వెనకగల రహస్యం ఇదని తెలియగానే నా మనస్సంతా చేదు తిన్నట్లుగా అయిపోయింది.

పైన మీరు చదివిన కేసుకి "గ్రాండియోజ్ అయిడియాస్" అంటారు. అంటే తమ వ్యక్తిత్వాన్ని తమకి తామే గొప్పగా చిత్రించుకోవడం. ఇందులోనే 'గ్రాండియోజ్ డెల్యూషన్స్' వస్తాయి. ఎంత ఎట్టి పరిస్థితులలోను. ఎదుటివాడు ఎంత సహేతుకంగా వివరించి చెప్పినప్పటికి తమ గొప్పతనం గూర్చి సడలని దృఢమయిన నమ్మకం.

ఇక్కడ మీకు చూస్తున్న వ్యక్తి 'నరసింహం', తనగూర్చి తాను గొప్పగా వూహించుకోవడం నిజంగా తను అంత గొప్పవాడిననే బలమయిన నమ్మకంగల వాడు ఈ రకమయిన 'డెల్యూషన్స్' చాలా మానసిక వ్యాధులలో తరచుగా కనిపిస్తుంటాయి.

*


పొదుపు
చూడు రాజ్యం! ధరలు పెరిగిపోతున్నాయి – జీతాలు పెరగటం లేదు!
మనం పొదుపుగా ఉంటేనే గానీ బతకలేం!
అంటే ఎలా??
రెండ్రోజులకోసారి స్నానం చేస్తే సబ్బులు ఆదా! ఖరీదులు పెరిగాయి స్నోపౌడర్లు మానేద్దాం! కచ్చికతో పళ్ళుతోమితే పేస్టు ఆదా!
వారానికి మూడొన్నాలుగు సార్లు చుట్టాలింటికెళ్తే భోజనం ఖర్చు కల్సొస్తుంది –
పక్కవాళ్ళ రేడియో టీవీ వాడుకుంటే కరెంటు ఖర్చు తగ్గుతుంది – పనిమనిషి చాకలీ అవసరం లేదు – మానిపించేయ్
ఇంకో పొదుపు మార్గం నేనూ. మా పుట్టింటికి. పోతున్నా ఓ మనిషి ఖర్చు ఆదా అవుతుంది.



వేణు

పేరుకి మాత్రం ఫోను

రోజురోజుకీ టెలిఫోన్లు పెరిగిపోతున్నాయి కాని వాటి సేవలు మాత్రం గజిబిజీగా తయారయింది. కావాల్సిన నంబరు కనీసం మూడుసార్లు త్రిప్పితేగానీ దొరకదు. మొదటిసారి దొరికిందో నలుగురికీ స్వీట్లు పంచాల్సినంత శుభఘడియ అనుకోవచ్చు. టెలిఫోన్ శాఖ పరిస్థితి కూడా ఇలాగే వున్నట్టుంది పాపం!

ఫోన్‌కోసం అప్లయి చేసిన వారి ఓపిక నశించి అల్లరిపెట్టి వాళ్ళని ఓదార్చడం కోసమో! ఇంట్లో ఫోను పెట్టక పోయినా డైరక్టరీలో మాత్రం ఫోను నంబరు ఇచ్చేస్తున్నారు. బొంబాయి టెలిఫోన్స్ వారికి జయంత్ ఫోన్‌కోసం దరఖా



స్తు పెట్టుకున్నాడు. ఫోను ఇంట్లో పెట్టక పోయినా అతని ఫోను నెంబరు ఆ పేరుతో సహా డైరెక్టరీలో ప్రచురించారు. ఎక్కడ వేలు వేసుకోవాలో తెలియనంత ఆశ్చర్యంలో మునిగి తేలుతున్న జయంత్‌కి అర్నెల్లకి సరిపడా 800 రూపాయిల పైన బిల్లు కూడా వచ్చేసరికి మూర్ఛవచ్చినంత పనయింది.

చచ్చినా తప్పదు

మోజు తీర్చుకోడానికి సత్తువ వుంది కదాని శృంగారాన్ని ఒక పెళ్ళాంతో సరి పుచ్చుకోలేక సంఖ్యను పెంచితే వాళ్ళిచ్చే సుఖం సంగతి ఎలావున్నా, వాళ్ళ సిగ పట్లకు రాజీ కుదర్చలేక నెత్తిన చేతులు పెట్టుకోవాల్సిందే! అంతవరకూ బాగానే వుందిగానీ ప్రాణంపోయిన తర్వాత కూడా

దాభరుండి తప్పు చున్కోలేకపోయాడు డాయన నెంటన్ సొమిరాథన్ అనే ...రయిన ప్రభుత్వ డ్రయివర్. మద్ర... మూతో పెళ్ళాం ఇద్దో కన్న గారిక ఇద్దరు పెళ్ళాల మొగుడు పువనుక గుండుపోటుతో జరిగిందని ... పెళ్ళాం మొగుడు... తో ఆ



పోలీసులు శవ్యం చేయలేక తప్పుకొను పోస్టుమార్టమ్ అయిన తర్వాత వ్యాన్‌లో శవాన్ని మూడో భార్య ఇంటికి చేరద్దామని ఆలోచించేసరికి ఇద్దరి భార్యల మధ్య హోరాహోరీ పోట్లాట ప్రారంభమయింది. జుట్లు పట్టుకొని వ్యాన్ ముందుకి వచ్చి పడ్డారు ఇద్దరూ. శవాన్ని పీక్క తిస్తే దహనం చెయ్యకుండా పీక్కుతినేట్టున్నారని గ్రహించి తామే స్వయంగా అంత్యక్రియలు జరిపించేశారు పోలీసులు. క్రిష్ణంపేటలోని అక్కశాలవాటికి ఇద్దరు భార్యలకు సంబంధించి తలా అయిదు మందిని ఆనుమతించారు.

ఏనుగు కోపం

బస్సు డ్రయివర్లు జీతం దృష్ట్యా తియ్యాల్సివస్తాయి పాపం యాత్రికులే అయినా వెంటనే డ్రయివర్ని తక్కువ గురూ కలిసి బస్సును తగలబెట్టేయడం ఈ మధ్య తరచుగా సాగుతోంది. బస్సుకు ఆ సొంత వాహనం మనుషులకు బదులు ఏనుగులకూడా ప్రారంభిస్తుంది. మద్రాసు మీనంబాకం దగ్గర తను నడుపుతున్న బస్సుని మీనా అనే ఏనుగు దాష్ ఇచ్చాడు ఒక రాజ్. అతడు తప్పిపోయిన మీనా బస్సు ముట్టి ఓ ప్రదక్షిణం చేసి తొండంతో ముందు భాగాన్ని నాశనం చేసింది. ఆపై డ్రయివర్ ఒక



రాజ్ కిటికీ దగ్గరగా వెళ్ళి గట్టిగా ఘీంకరించి గొడవ చేయడం ప్రారంభించింది.

"డ్రయివరిని చంపిగాని పోనంటోందండీ" అంటూ ఆ ఘీంకారానికి అనువదించాడు మావటివాడు. ప్రయాణీకులంతా క్రిందకి దిగి బస్సు చుట్టూ అల్లుకుపోయ్యారు. పదిహేను నిముషాల తర్వాత శాంతించింది ఏనుగు. అదను చూసుకొని పోతున్న లారీ ద్వారా తప్పించుకున్న బల్‌రాజ్‌ని తర్వాత అరెస్టు చేశారు పోలీసులు.

కోతికి బుద్ధొచ్చింది

ఈ సృష్టిలో ఒక జీవితో మరో జీవికి ఎప్పుడు ఎలాంటి అవసరం వస్తుందో




చెప్పలేం కాబట్టి ఎవర్నీ తక్కువభావంతో చూసి అల్లరి పెట్టకూడదు. ఈ జ్ఞానం లోకజ్ఞానం మనిషికుంటే సరేగాని మర్కటానికెక్కడిది. అందుకే జమ్మూ ప్రదేశంలోని కోతిమూకలు జనాల్ని తెగ అల్లరిపెడుతున్నాయట. ఆరేసిన బట్టల్ని ఎత్తుకుపోవడం తినే పదార్థాల్ని పాడుచేసి దొంగిలించి కిచకిచమని నవ్వుకోవడం పిల్లల్ని బెదిరించి భయంగున మీదికి దూకి పారిపోవడం చేస్తున్నాయి. సహనం చచ్చిపోయిన జమ్మూ జనులు మన పూర్వీకులే కదా అని పట్టించుకోవడం మానేశారు. [illegible] పరిస్థితి తారుమారయింది. తుఫాను వచ్చింది కుంభవృష్టి. పెద్ద వడగళ్ళు నెత్తిన టంగున మొట్టుతున్నాయి. అందరూ తలుపులు వేసుకుని ఇళ్లల్లో కూచుంటే వానరాలు మాత్రం వీధిలో దిక్కుమొహం వేసుకుని కూచున్నాయి. తలపైన వడగళ్ళ దెబ్బలు మూసి వున్న యిళ్ళ తలుపులు చూసి చేసిన దానికి పశ్చాత్తాపంతో కుమిలిపోయాయి. తలుపులు తెరిచిన గృహిణులకి సిగ్గుతో తలలు వంచుకుని వర్షంలో తడుస్తూ వణుకుతున్న కోతులు కనిపించాయి. పప్పు ఉప్పు అవచేసి పారిపోయిన కోతులు బుద్ధిగా ఇళ్లల్లోకి వచ్చి కూచున్నాయి మూతులమీద చేతులేసుకుని. వర్షం తగ్గగానే తలుపులు తెరవడంతో కృతజ్ఞతగా అందరికీ చేతులు వూపి వెళ్ళిపోయాయి. ❋

కకుర్త

యంవి కిషన్



నీకేక్సిడెంటైందని విని నేనెంత కలత చెందానో ఆ భగవంతుడికే తెలుసు!
నీ ప్రాణాలు కాపాడమని తెలిసిన దేవుళ్ళందర్నీ ప్రార్థించాను!
అలాగా... నేనంటే నీకెంత అభిమానం గురూ! నిజంగా నీలాంటి మంచి మిత్రుడు దొరకటం నా అదృష్టం!
ఏడిశావులే గాని నా బాకీ వెంటనే కకుర... మళ్ళీ ఏ లారీ కిందో పడ్డావంటే అనవసరంగా నేనన్యాయం ఐపోతాను!



సెక్సు రోగం గ్రాన్యులోమ

డా॥ వందనపు వెంకటేశ్వర్లు

ఈ వ్యాధిని 1882వ సంవత్సరంలో ఇండియాలో మొదట మెక్‌లియోడ్ విశదీకరించటం జరిగింది. చాలావరకు వ్యాధి నల్లజాతి వారిలో అందులోను ఉష్ణమండల దేశాల్లోను కనబడుతుంది. వ్యాధికి కారణమైన సూక్ష్మక్రిమి "డోనోవానియా గ్రాన్యులోమేటిస్"ని 1905వ సంవత్సరంలో డోనోవాన్‌గారు వర్ణించారు. వ్యాధి అంతగా అంటువ్యాధి కాదు. రతి సమయంలో ఒకరినుండి ఒకరికి సోకుతుంది.

లక్షణాలు

వ్యాధి సోకినది మొదలు దాని ప్రథమ లక్షణాలు అగుపడటానికి ఎనిమిదిరోజుల వరకు పట్టవచ్చు. మొదట జననేంద్రియాల మీద, తొడలమీద గజ్జల్లో, ముద్దిముట్టా పిరలమైన బొడిపెలని పొక్కుల్లా ఏర్పడుతాయి. ఇవి త్వరలోనే పుండ్లుగా మారి రక్తం కారటం మొదలెడతాయి. గజ్జల్లో వాపులు బయలుదేరుతాయి. ఇవి లింఫు గ్రంధులు వాపు మటుకు ఏమాత్రము కాదు. "సూడో బ్యూబోస్" అంటారు. పుండ్లనుండి పల్చటి ద్రవం వెలువడుతుంది. ఇతర సూక్ష్మజీవులు చేరటంమూలాన ద్రవం దుర్గంధపూరితంగా వుంటుంది. రోగికి చలి జ్వరం తలనొప్పి కడుపులో తిప్పటం మొ॥ లక్షణాలు వుంటాయి. తర్వాత పుండ్లు

మాని పోయి మచ్చలు పడి చర్మం రంగు తేలి పోతుంది. ఒక్కోసారి జననేంద్రియాలు వుబ్బి కూడా వుంటాయి. కొన్ని సందర్భాల్లో వ్యాధి లక్షణాలు నోటిలో, ఉదర ప్రదేశాల్లో కనబడతాయి. జననేంద్రియాల్లో వుండిపోయే దీర్ఘకాలపు పుండ్లలో కేన్సరు వ్యాధి బయలుదేరవచ్చు

చికిత్స

పుండ్లని సలయిన్‌తో శుభ్రపరిస్తే మంచిది. యిదవరలో ఎంటిమోనీ మందులు వాడేవారు. సల్ఫా మరియు పెన్సిలిన్ మందులు వ్యాధి చికిత్సకి తగిన మందులు కాకపోయినా ఇతర సూక్ష్మజీవులు చేరకుండా కాపాడుతాయి. టెట్రాసైక్లిన్ లేదా ఆక్సీటెట్రాసైక్లిన్ 500 మిగ్రా. ప్రతి ఆరుగంటలకి చొప్పున 20 రోజులు బాగా పనిచేస్తుంది. ఇరిత్రోమైసిన్ యిదే మోతాదులో చికిత్సకి వుపయోగించవచ్చు. స్ట్రెప్టోమైసిన్ ఇంజక్షన్ రోజుకి రెండు నుంచి నాలుగు గ్రాముల చొప్పున ఐదు నుంచి పదిరోజులు యివ్వవచ్చు. క్లోరాంఫెనికాల్ పనిచేస్తుంది. కాని దీనివల్ల యితర బాధలున్నాయి. దీనికంటే మంచి మందులు భద్రతతో కూడుకున్నవై మందులున్నప్పుడు యిది వాడటం అనవసరం. సంతృప్తికరమైన పూర్తి చికిత్స తర్వాత కొన్నినెలల పిమ్మట వ్యాధి తిరగబెట్టే అవకాశం వుంది. అందుకే రోగి ఫాలో అప్ (నిర్ణీత సమయంలో తిరిగి పరీక్ష) అవసరం. చికిత్సకి డాక్టర్ పర్యవేక్షణ అవసరం.

❋

నూనెగింజల కథ



రోజురోజుకీ వంట నూనెల ధరలు విపరీతంగా పెరిగిపోతున్నాయి. ఇంకొన్నాళ్ళకు వంటనూనెల్ని కొనడం చాలామంది మానివేసినా మనం ఆశ్చర్యపోనవసరం లేదు. అయితే దురదృష్టకరమైన విషయం ఏమిటంటే... అడవులలో లభించే ఎన్నోరకాలైన నూనెగింజల్ని మనం అసలు పట్టించుకోవటం లేదు. సంవత్సరానికి దాదాపు అరమిలియన్ల టన్నుల నూనెగింజలు వృధాఅయిపోతున్నాయి. అందులో నాలుగు లక్షల టన్నుల నూనెగింజల్ని మాత్రమే మనం ఏదో ఒకరకంగా ఉపయోగించుకొంటున్నాం. ఒకవేళ అడవుల్లో వృధాగా పాడైపోతున్న నూనెగింజల్ని మనం ఉపయోగించుకోగల్గితే వంటనూనెల ధర దానంతట అదే తగ్గిపోతుంది. ఈ విషయంలో ప్రభుత్వం ముందు చొరవ తీసుకోవాల్సి ఉంటుంది.

— జూపిటర్



అధికారం ఇల్లాలి పైనా?

రోజంతా ఇంటి పనిలో మునిగి అదే రొటీన్ కార్యక్రమం, రొటీన్ ప్రదేశంలో గడుపుతూ ఓ విధమయిన నిస్సత్తువకి లోనయ్యే గృహిణిని చిన్నచూపు చూడడం, చిరాకుపడ్డం భర్తలకి భావ్యమా చెప్పండి? అధికారం ఇంటి ఇల్లాలిపై కాదు, అవసరమయిన చోట చూపించాలి. ఇటువంటి బలహీన క్షణాలే సంసారంలో చిచ్చుకు కారణాలవుతాయి. వంటింటిలోనుంచి బయటపడి ఎన్నో ప్రగతి కార్యక్రమాల్లో పాల్గొంటోంది స్త్రీ ఇటువంటి అభ్యుదయ సమాజం స్థితిలో ఇంకా స్త్రీని తక్కువచేసి పురుషుడు ఆడిపోసుకోవడం తనను తాను కించపరచుకోవడమే అవుతుంది. స్త్రీ గౌరవంపై జాతి గౌరవం ఆధారపడి వుందనే తరతరాల సూక్తిని మరచిపోకూడదు. సరిగ్గా అర్థం చేసుకున్ననాడు స్త్రీద్వారా అతడు సర్వసుఖాలని అనుభవించగలడని తెలుసుకోవాలి పురుషుడు.

—శ్రీమతి నాగమణిదేవి (ధర్మవరం)

అబల కాదు !

ఉద్యోగం చేస్తున్న స్త్రీనే పెళ్ళి చేసుకోవడానికి యిష్టపడుతున్న నేటిమగవాడు అదే స్త్రీని పెళ్ళి చేసుకున్న తర్వాత తనతో సమానంగా భావించడానికి మాత్రం యిష్టపడడు

స్త్రీ ఉద్యోగం చేస్తూ డబ్బు సంపాదించాలి తర్వాత యింటికి వచ్చి యింటి పనంతా చూడాలి. పిల్లల్ని పోషించాలి. ఈ విషయంలో మాత్రం పురుషులు ఏ విధంగా కల్పించుకోరు సహాయపడరు. అసలు తనతోపాటు స్త్రీ సంపాదిస్తున్నప్పుడు వంట విషయంలో, పిల్లల విషయంలో కూడా స్త్రీకి పురుషుడు ఎందుకు సహాయపడకూడదు? పురుషుడికి బాధ్యత లేదా? ఈ కాలంలో ఆర్థిక స్వాతంత్ర్యం వున్న స్త్రీ అబలకాదు సబల ఏవిధంగానూ పురుషుడు అన్యాయం చేసినా ధైర్యంగా జీవించగలిగే ఆత్మస్థైర్యం స్త్రీకి వుంది అని పురుషుడు గుర్తించాలి. ఇది వారందరికీ ఓ హెచ్చరికలాంటిది.

—సుమిత్రార్జున్ (హైదాబాద్)

సెక్స్ స్వేచ్ఛ

సెక్స్ విషయంలో స్త్రీపై పురుషుడి ఆధిక్యత నశించాలి. నిజం చెప్పాలంటే ఓ విధంగా పురుషుడు స్త్రీని ఈ విషయంలో దోపిడీ చేస్తున్నాడనే చెప్పాలి. సెక్స్ విషయంలో స్త్రీకి సంపూర్ణ స్వేచ్ఛ వుంటే మిగిలిన అన్ని విషయాలలో కూడా స్వేచ్ఛ దానంతటదే వస్తుంది. పెళ్ళి చేసుకున్న నేరానికి తన ఇష్టాయిష్టాలతో పనిలేకుండా భర్త కోరికను ఎప్పుడు పడితే అప్పుడు తీర్చవలసి రావడం నిజంగా దౌర్భాగ్యం. అనుభవంలో, ఆసక్తితో స్త్రీకి పూర్తిగా స్వేచ్ఛ వుండాలి. తన సెక్స్ వాంఛని తన కిష్టమైన సమయంలో తీర్చుకునే పరిస్థితులు సమాజంలో కలగాలి. ప్రస్తుత స్థితిలో సెక్స్ అనేది ఎంత ప్రాముఖ్యత వహిస్తోంది. అటువంటి విషయంలో స్త్రీ పరిపూర్ణ స్వేచ్ఛ లభించడం ఎంతయినా అవసరం.

—శ్రీమతి పెండ్రు రాజారెడ్డి (కూనారం)

స్త్రీకే నష్టం

ఆడదాన్ని అల్లరి పెట్టడం మగవాడికి ఆనందమే కావచ్చు. కానీ శృతిమించిన అల్లరి ఎన్నో ఘోరాలకి దారితీస్తోంది. సాధారణంగా ఇటువంటి పరిస్థితులలో స్త్రీ మానసికస్థితి ఎంతో సంఘర్షణను అనుభవిస్తుంది. ఏమీ చేయలేక ఏమీ అనలేక వూరుకోవలసి వస్తోంది. స్త్రీ దాన్నే బలహీనతగా చేసుకుని స్త్రీపై దౌర్జన్యాలు పెచ్చుమీరిపోతున్నాయి. ముఖ్యంగా ఎక్కువ జనం వున్న ప్రాంతాలలో అంటే సంతల్లో, తిరనాళ్ళలో, ఎగ్జిబిషన్లలో ఇటువంటి అల్లర్లు ఎక్కువగా వుంటాయి. వీలయితే తాకరాని ప్రదేశాలలో తాకి అసభ్యంగా ప్రవర్తిస్తుంటారు. ఈ విచ్చలవిడితనం నానాటికి పెరిగిపోతోంది. ఈ అవమానాలకు గురయి ప్రాణాలు తీసుకున్న సంఘటనలు కూడా లేకపోలేదు.

ఈ మధ్య మాకు దగ్గర వూరిలో తిరునాళ్ళు జరిగాయి. అందులో ఎంతో జనం. కొనేవాళ్ళు, అమ్మేవాళ్ళు, చూసేవాళ్ళు ఇలా హడావిడిగా వుంది. ఓ 18 ఏళ్ళ అమ్మాయి అరటిపళ్ళు కొంటోంది. వంగే సరికి ఓ యువకుడు వచ్చి అసభ్యంగా ప్రవర్తించాడు. వెంటనే ఆ అమ్మాయి చెప్పుతీసి చెంపమీద ఒక్కటిచ్చుకుంది. అక్కడికక్కడే ఆ కుర్రాడు పడిపోయాడు. ఇంటికి పోగా జరిగింది అన్నయ్యతో చెప్పుకుంది. ఆ వెన్నంటే అతడు వచ్చి ఆ యువకుడ్ని మందలించాడు. కోపంతో ఆ యువకుడు ఆ అమ్మాయి అన్నని చితకబాదాడు. పరిస్థితి ఆసుపత్రి వరకూ వెళ్ళింది. ఆ తరువాత ఆ యువకుడిపై కేసు పెట్టించి శిక్ష పడేట్టు చేశారు. కాని ఆ అమ్మాయి మాత్రం నలుగురి దృష్టిలో ఇలా పడినందుకు ఎంతగానో నలిగిపోతోంది. వూరుకుంటే ఒక రకమైన బాధ. ఎదురుతిరిగితే ఇదిగో ఇటువంటి అవమానం. ఏ విధంగానయినా నష్టపోవలసింది స్త్రీయే.

—ఎ. సుజన (బండారులంక) ✻

పెళ్ళికిముందే
ప్రేమించిన వాడికి
లొంగిపోయిందంటే
ఆమె
అపవిత్రురాలా?



మృగతృష్ణ

అప్పుడే కాలేజి నుంచి వచ్చిన వసంతకి చాలా సిగ్గుగా అటుటుగా వుంది.

దానికి తోడు తల్లి చెప్పున్న మాటలు వినేసరికి ఆ విసుగు రెట్టింపు అయ్యింది.

కోపాన్నంతా చేతిలోని కాఫీ కప్పు మీద చూపిస్తూ 'ధవీల్'మని శబ్దం అయ్యేలా డైనింగ్ టేబిల్‌మీద పెట్టి విసురుగా కుర్చీలోంచి లేచింది.

"అలా కప్పు పగలకొడితే ఏమవుతుంది? నా మాటమీద నమ్మకం లేకపోతే డ్రాయింగ్ రూమ్‌లో ఉత్తరం వుంది చదువుకో" అంది సీతమ్మ కూతురికేసి కలవరంగా చూస్తూ.

వసంత సుడిగాలిలా డ్రాయింగ్ రూమ్‌లోకి వచ్చి స్వరుస టేబిల్ సొరుగు లాగింది.

మడత పెట్టివున్న ఇన్‌లాండ్ కవరుని ఆత్రంగా చేతుల్లోకి తీసుకుంది.

ఆమె కళ్ళు చకచగ్గా అక్షరాల వెంట కదిలాయి.

చదువుతున్న కొలది వసంతకి మతి పోయినంత పని అయ్యింది.

* * *

".........."

సీత వదినా! నాకు ఇలా వ్రాయటానికి మనసు ఒప్పుకోవటం లేదు. కాని నాకు నువ్వు ప్రాణమిత్రురాలివి. నా పరిస్థితిని సహృదయంతో అర్థం చేసుకుంటావన్న ఆశతో. ధైర్యం చేస్తున్నాను...

...ఈ పదిరోజుల్లో శ్రీకాంత్ ఎందుకో చాలా మారిపోయ్యాడు. ఎంత చెప్పినా వసంతని చేసుకుందుకు ఒప్పుకోవటము


SANJAY '83

లేదు. కారణం తెలీదు వాడు తనకిగా తను వసంతని పెళ్ళి చేసుకుంటానని చెప్పేనే కదా... మనము మాట్లాడుతున్నాము. కాని తీరా తాంబూలాలు పుచ్చుకునే సమయానికి "నాకీ పెళ్ళి ఇష్టంలేదు" అంటున్నాడు

కారణం ఏమిటో ఎంత అడిగినా చెప్పటం లేదు

సీత! నువ్వు నన్ను దయచేసి అపార్థం చేసుకోవద్దు శ్రీకాంత్ నాకు కొడుకే కావచ్చు తల్లిగా నాకు వాని మీద స్వార్థాకారాలు వున్నాయి. కాని వాడి మనసుకి నచ్చని పెళ్ళి చేసేశక్తి మాత్రం నాకు లేదు

ఎందుకంటావా?

ఆడ్డాలనాడే బిడ్డలు. పాతికేళ్ళు వచ్చి, స్వాస్వతంత్రుడైన కొడుకుని పెళ్ళి విషయంలో నిర్బంధించే హక్కు ఎవరికి లేదు.

వసంత మీద నీకు ఎంత ప్రేమ వుందో నాకూ అంతే మమకారం వుంది. ఆ సంగతి నీకూ తెలుసు దాని చిన్నప్పుడు నీకు ఆరోగ్యం పూర్తిగా దెబ్బతింటే కొన్ని నెలలపాటు దాని నేను పెంచాను

శ్రీకాంత్ చాలా పొరపాటు చేస్తున్నాడు వసంత విషయంలో తనకిగా తను ఆశలు కల్పించి ఇప్పుడు కాదంటున్నాడు. వాడి తరఫున నేను క్షమాపణలు చెప్పుకుంటున్నాను.

ఏ బావిలోనో దూకుతానని వాడ్ని బెదిరించి వసంత మెళ్లో తాళి కట్టించినా దాన్ని ప్రేమించేలా చెయ్యలేను కదా? వాళ్ళిద్దరూ బ్రతుకంతా ఎడమొగం పెడమొగంగా వుంటే ఆ పెళ్ళి అన్న మాటకి అసలు అర్థం వుండదు కదా?

శ్రీకాంత్ కాకుంటే లోకం గొడ్డుపోదు. వేరే మంచి వరుడ్ని చూసి దానికి పెళ్ళి చేద్దాము ఈ క్షణం నుంచి దాని వివాహ బాధ్యత నీకెంత వుందో నాకూ అంతే వుంది.

మనము ఎన్నో సంబంధాలు చూస్తాము అన్నీ కుదురుతాయా? పీటలవరకూ వచ్చిన పెళ్ళిళ్ళు ఆగిపోతున్న రోజులు ఇందుకని......"

* * *

అంతే!

వసంత కళ్ళు క్రోధంతో పదునెక్కాయి.

ఇంక ఆ పైన ఆ లేఖని చదవలేక పోయింది!

తామసంగా వుత్తరాన్ని డ్రాయర్ సొరుగులోకి విసిరి బలంగా సొరుగు మూసింది

ఆ ధాటికి టేబిల్ మీద వస్తువులు స్వల్పంగా స్థానభ్రంశం చెందాయి.

అసహనంగా మంచంలో వాలి కళ్ళు మూసుకుంది.

మనసంతా అనిర్వచనీయమైన సన్నని వేదన హృదయంలో ఒక భాగం కాలుతున్నట్లు అంతు తెలియని బాధ...

ఆలోచిస్తున్న కొద్దీ మనసు కలిసిపోతోంది వుత్తరంలోని వాక్యాలే పదే పదే మనసులోకి వస్తున్నాయి.

"శ్రీకాంత్ ఎందుకో వసంతని చేసుకుందుకు ఒప్పుకోవటము లేదు.

అసహనంగా తల విదుల్చుకుంది.

"ఊహూ... కాదు శ్రీకాంత్ ఒక్క

ఒప్పుకోక పోవడం ఏమిటి! తనంతగా నను కోరుకున్న మనిషి వద్దంటున్నాడంటే ఎలా నమ్మటం? కాదు. వాళ్ళంతే ఏదో కుట్ర పన్నుతున్నారు. అతని చుట్టూ వుచ్చులు బిగిస్తున్నారు.

అవతలి వేరే ఎవరయినా ఇంకా ఎక్కువ ఆస్తి ఎరచూపి వుండవచ్చు

దాంపత్యం స్నేహం కంటే డబ్బు [illegible] కదా? అందుకే నెమ్మదిగా వాడుకు మభ్య పెడుతున్నారు. కాని నన్ను మాత్రం మభ్య పెట్టలేరు!

"ఊహూ... శ్రీకాంత్ వసంతని చేసుకుందుకు ఒప్పుకోవటము లేదా!"

అహాఁ... ఎంత అందమైన అబద్ధం? ఎంత అతకని వాక్యం?

వస్తువు కాదు వసంత.


"శ్రీకాంత్ అనే యువకుని ప్రీతి పాత్రమైన అమ్మాయి! "వసంత" అంటే కాలేజి బ్యూటీ! అలాంటి బ్యూటీని మగవాడు వద్దంటాడా?" అనుకుంది గర్వంగా.

అలా అనుకోగానే అశాంతి దూరం అయ్యింది. మనసు పూలకొమ్మలా పులకించింది. అతని తియ్యని తలపులతో కన్నులు అరమూసింది. ఆమె మనో నేత్రం ముందు శ్రీకాంత్ అందమైనరూపం చిరునవ్వుతో నిలిచింది.

* * *

శ్రీకాంత్‌తో వసంతకి పరిచయం ఏడు ఎనిమిది నెల్ల క్రితం జరిగింది.

అతను ఉద్యోగ ప్రయత్నంలో తిరి[illegible]



విజయవాడనుంచి హైదరాబాద్‌కి వచ్చినప్పుడల్లా తమ ఇంట్లోనే దిగేవాడు.

కారణం అతని తల్లి వసుంధర, వసంత తల్లి సీతమ్మ ప్రియమిత్రురాళ్ళు. ఎక్కడో దూరపు బంధుత్వం కంటె చిన్ననాటి స్నేహమే వాళ్ళిద్దరి మధ్యన ఎక్కువ.

శ్రీకాంత్, వసంత చిన్నపిల్లలుగా వున్నప్పుడు స్నేహితురాళ్ళిద్దరూ ప్రక్క ప్రక్క ఇళ్ళల్లోనే వుండేవారు.

శ్రీకాంత్ వసంత కంటె ఐదు సంవత్సరాలు పెద్దవాడు. చిన్నప్పుడు "అత్తా! అత్తా!" అంటూ సీతమ్మ వెంట వుండేవాడు.

సీతమ్మకి వసంత ఒక్కతే కూతురు. శ్రీకాంత్ వసుంధరకి ఒక్కడే కొడుకు.

అయితే మధ్యలో దాదాపు పది సంవత్సరాలు భర్తల ఉద్యోగరీత్యా స్నేహితురాళ్ళిద్దరూ విడిపోయినా తిరిగి ఒక పెళ్ళిలో కల్సుకోవటంతో మరుగున పడ్డ స్నేహం తిరిగి మారాకు వేసింది. రాకపోకలు మొదలయ్యాయి.

అదిగో... ఆ పరిచయంతోనే శ్రీకాంత్ ఉద్యోగ ప్రయత్నాల్లో హైదరాబాద్‌కి వచ్చినప్పుడల్లా సీతమ్మ ఇంట్లోనే దిగేవాడు.

దాదాపు పది సంవత్సరాల ప్రౌఢ యవ్వనంతో అందంగా హుషారుగావున్న శ్రీకాంత్‌ని చూసిన సీతమ్మ హృదయం వాత్సల్యంతో పొంగింది. ఒక్క చక్కటి ఆలోచన కూడా ఆవిడ మనసులో మెదిలింది.

"వసంతకి శ్రీకాంత్‌కి మంచి జోడి. నిజమే. చిన్నప్పుడు వసుంధరా తనూ ఎంతో సన్నిహితంగా వుండేవారు. ఒక్క తల్లి పిల్లల్లాగ పెరిగారు. పెద్దయ్యాక పెళ్ళిళ్ళయి బాధ్యతలవల్ల తాత్కాలికంగా దూరం అయ్యారు. కాని ఇప్పుడు తిరిగి ఆ స్నేహాన్ని బాంధవ్యంగా మార్చుకోవచ్చు కదా! తమ స్నేహాన్ని శాశ్వతం చేసుకోవచ్చు కదా!" అనుకుంది.

ఆ ఆలోచన వచ్చాక శ్రీకాంత్‌పట్ల శ్రద్ధ ప్రేమ మరింత పెరిగాయి.

శ్రీకాంత్ ఉద్యోగరీత్యా తరచూ అంటే ఈ ఏడు ఎనిమిది నెలల కాలంలోనూ నాల్గుసార్లు హైదరాబాద్‌కి రావటం జరిగింది.

సీతమ్మతో పాటు నారాయణరావ్ కూడా శ్రీకాంత్‌ని ఎంతో ఆదరించి ఆతిథ్యం ఇచ్చాడు.

కొత్తలో వసంత అతనితో ఎక్కువగా మాట్లాడేది కాదు.

అతను అందమైన విగ్రహం పట్ల ఆకర్షణ కలిగినా బిడియంగా వుండిపోయేది.

కాని శ్రీకాంత్ చాలా చొరవగల మనిషి. తనుగా తను మాటలు కలిపి ఆమెతో స్నేహం చేసుకున్నాడు.

పనిగట్టుకుని ఆమె గదిలోకి వచ్చేవాడు. దీక్షగా చదువుకుంటున్న వసంత కంగారు పడేది.

శ్రీకాంత్ చిత్రంగా కనుబొమలు ముడిచి—

"ఏమిటి? నన్ను చూసి అలా బెదిరిపోతున్నారు? మీ కంటికి నేనో రాక్షసుడిలా కనిపిస్తున్నానా?" అనేవాడు తమాషాగా నవ్వుతూ.

"రాక్షసుడు" అన్న చోట రాను

మామూలుగా" మార్పు చేసుకునేది వసంత!

* * *

ఒకరోజు వసంత కాలేజి నుంచి వస్తూంటే దార్లోనే కాపేశాడు బలవంతంగా ఆమెని దగ్గర్లోనే వున్న పార్కుకి తీసుకెళ్ళాడు

"మీతో కొద్దిగా మాట్లాడాలి. దయచేసి కూర్చోండి" అన్నాడు అభ్యర్థనగా.

ఒకటి జరీ బార్డర్‌తో చిలకాకు పచ్చ రంగు పట్టు పరికిణీ, లేత గులాబి రంగు జార్జెట్ ఓణి, నల్లటి జాకెట్టు సన్నగా పొడవుగా వున్న రెండు జడల్లో ఒకటి భుజం మీదుగా ముందుకి వాలి ఒళ్ళో మెలికలు తిరిగింది. భయంతో పల్చగా అదిరే ఎర్రని లేత పెదాలు. ముక్కు కొసన సంధ్యా వెలుగుపడి మెరుస్తున్న బంగారు స్టడ్. సిగ్గుల దొంతరలలో బరువెక్కిన కనురెప్పలు...

[illegible] ఆ అమ్మాయి అందాన్ని కళ్ళతోనే గ్రోలుతూ... ఆరాధనగా అన్నాడు.

"చూడండి! నా గురించి మీ అభిప్రాయం ఏమిటి?"

"..............."

"ప్లీజ్! చెప్పండి నేనంటే మీకు ఇష్టమేనా?" అతని కంఠంలో ఆత్రత స్పష్టంగా వ్యక్తం అవుతూంది

వసంత మరింతగా తలదించుకుంది

"చాలా ఇష్టం" అని చెప్పాలి అనుకుంది.

కానీ కంఠం పెగలడం లేదు.


"దయచేసి చెప్పండి నాకు చాలా ఫ్రాంక్‌గా మాట్లాడటం అలవాటు. నేనంటే మీకిష్టమేనా?"

వసంత కొంచం తల ఎత్తి మళ్ళీ దించుకుంది.

"ఎ... ఎందుకు?" ఎలాగో ప్రయత్నం మీద పెదవి కదిపింది

"ఎందుకా? అది తరువాత చెప్తాను ముందు నేనంటే ఇష్టమో కాదో చెప్పండి"

మగవంటి మనిషి



"కనీసం నాలుగు సంవత్సరాల క్రితం పెళ్ళి చేసుకొన్న మగ వంటమనిషి కావాలని" పేపర్లో ప్రకటించాడు కుటుంబరావు

"పెళ్ళయిన వాడే ఎందుకు కావాలంటున్నారు?" అతడి భార్య తాయారు అడిగింది.

"నా సణుగుడ్ని భరించాలంటే... అతడికి పెళ్ళాంతో... కనీసం నాలుగేళ్ళ అనుభవమైనా ఉండొద్దా?" జవాబిచ్చాడు కుటుంబరావు.

—జూపిటర్

అన్నాడు నిర్బంధంగా

వాలుగా కళ్ళెత్తి అతనికేసి చూసి "ఇష్టమే" అన్నట్లు తల కదలించింది

చందమామలోని వెన్నెలంత అతని మొఖంలోకి వచ్చినట్టు ప్రఫుల్లం అయ్యింది అతని వదనం.

చప్పున ఆమె చేతిని అందుకుని మెత్తగా స్పృశించి వదిలేశాడు.

"వసంత్! థాంక్స్! నిన్ను చూసిన క్షణం నుంచి నా మనసు నాది కాకుండా పోయింది అందక్కటి నీ రూపం నా గుండెలో ముద్ర పడిపోయింది. తొందర్లోనే మంచి ఉద్యోగం ఎక్స్‌పెక్ట్ చేస్తున్నాను మా అమ్మ కోడలికోసం కలవరిస్తూంది. ఆవిడకి నీ పేరు చెప్పాను. కాని ముందు నాకు నీ మనసేమిటో తెలియాలి కదా? అందుకే ఇంతగా ప్రెస్ చేశాను సారీ... బట్ ఐ లవ్ యూ... ఐ యామ్ మాడ్ ఆఫ్ యూ..."

వసంత నిరుత్తరురాలు అయ్యింది.

నిశ్శాంతిగా తలెత్తింది.

ఆమె కళ్ళల్లో కోటి చందమామ వెలుగులు! మనసునిండా మల్లెల గుభాళింపులు...

వరమిచ్చిన వేల్పుని చూసినట్టు కృతజ్ఞత వర్షించే కళ్ళతో అలాగే చూస్తూ వుండిపోయింది.

"ఇదిగో... నాకు కళ్ళ భావలు తెలియవమ్మాయి నోటితో చెప్పాలి" అన్నాడు కొంటెగా నవ్వుతూ.

చటుక్కున తల వంచుకుంది వసంత. చల్లని గాలి వీచింది. మల్లెలు అరవిరిశాయి నీలి ఆకాశంలో చుక్కలు మొలిచాయి మబ్బు చాటున చందమామ తొంగి చూస్తూంటే ఇంటికి వచ్చింది వసంత ఆమె మనసునిండా మధురోహలు...

"ఇవ్వాళ్ళ ఇంత ఆలస్యం అయ్యిందేమే వసూ" అడిగింది సీతమ్మ.

"ప్రైవేట్ క్లాస్" గొణిగింది వసంత!

* * *

ఆ రోజు తెల్లవారు ఝామునే మూడు గంటలకి లేచి శ్రీకాంత్ విజయవాడకి వెళ్ళిపోయాడు

గాఢనిద్రలో వున్న వసంతని ఎవ్వరూ లేపలేదు.

కాని నిద్ర లేవగానే ఎదురుగా టేబిల్ మధ్య ఓ చిన్న కాగితం మడత కనిపించింది

"-సౌరభము లేల చిరజిమ్ము
పుష్ప వ్రజము?
చంద్రికల నేల వెదజల్లు
చందమామ!
ఏల సలిలమ్ము పారు
గాడ్పేల విసరు?
ఏల నా హృదయమ్ము
ప్రేమించా నిన్ను?-"
యువర్ బిలవ్వుడు-శ్రీకాంత్.
—..." అని!

వసంత గుండె ఝల్లుమంది -...

ఆ చిన్ని ప్రాణం లేని కాగితాన్ని ముందు పెదాలకి ఆ తరువాత హృదయానికి హత్తుకుంది వసంత!

* * *

శ్రీకాంత్ ఆఖరి విజిట్‌గా హైదరాబాద్‌కి వచ్చాడు.

అతను బ్యాంకు టెస్టు పాసయ్యాడు.

ఇంటర్వ్యూ చక్కగా చేసి ఆఫీసర్‌గా సెలెక్ట్ అయ్యాడు దగ్గరుండి అప్పాయింట్‌మెంటు ఆర్డర్సు వేయించుకునే ప్రయత్నంలో సఫలీకృతుడయ్యాడు. విజయగర్వంతో అతని కళ్ళు మెరుస్తున్నాయ్.

అప్పటికే పెద్దల మధ్య శ్రీకాంత్ వసంతల వివాహానికి మాటలు జరుగుతున్నాయి ఇరుపక్షాలవారు సుముఖంగానే వున్నారు

తమ చిన్ననాటి చెలిమి వియ్యంగా మారబోతున్నందుకు సీతమ్మ ఆనందానికి హద్దే లేదు

శ్రీకాంత్‌కి అల్లుని మర్యాదలు జరుగుతున్నాయి

ఆర్డర్సు అందుకున్న శ్రీకాంత్ సరాసరి ఇంటికి వచ్చి నారాయణరావు దంపతులకి పాదాభివందనం చేశాడు ఆ రాత్రికే అతని ప్రయాణం

అయితే వసుంధర హైదారాబాద్ నుంచి మంచి జరీ పనితనం చేసిన నాల్గు చీరలు చక్కటి రాళ్ళ గాజులు కొని పంపించమని చిన్న ఉత్తరంతో పాటు కొంత డబ్బు కూడా సీతమ్మకి కొడుకుచేత పంపించింది.

ఆ రోజు శనివారం కావటంతో రెండు గంటలకల్లా కాలేజి నుంచి ఇంటికి వచ్చేసింది వసంత

అప్పటికే భోజనాల కార్యక్రమం ముగించి ముస్తాబయి వున్న సీతమ్మ వసంతకి ఇంటిపని అప్పగించి ప్రక్కింటి ఇల్లాలితో బజారుకి వెళ్ళింది.

అప్పటికే శ్రీకాంత్ భోజనం చేసి గదిలో ఫ్యాను క్రింద గాఢ నిద్ర పోతున్నాడు.

* * *

తల్లి చెప్పిన ప్రకారం మధ్యాహ్నం మూడు గంటలకి "ఉప్మా" చేసి 'టీ' పెట్టింది వసంత.

శ్రీకాంత్ గదిలోకి తీసుకెళ్ళి టిఫిన్ ఇచ్చింది కానీ ప్లేటుకి బదులుగ ఆమె చేతిని చొరవగా అందుకున్నాడు శ్రీకాంత్

ఆ చేతిని బిడియంగా విడిపించుకుని గదిలోంచి పోబోయింది వసంత



గర్భిణీ స్త్రీలు సిగిరెట్లు కాలిస్తే....

మనదేశంలో తక్కువగాని... విదేశాలలోని స్త్రీలు సిగిరెట్లు విపరీతంగా కాల్చేస్తారు! అటువంటివారికి ఈ మధ్య అమెరికాకు చెందిన శాస్త్రవేత్తలు ఓ హెచ్చరిక చేశారు గర్భిణీ స్త్రీలు సిగిరెట్ కాలిస్తే...గర్భస్రావం అవడానికి అవకాశాలు చాలా ఉన్నాయి అంతేకాక... ఇంకా ఎన్నో అనారోగ్య లక్షణాలు ప్రబలుతాయట! మరి అటువంటి స్త్రీలంతా... మంచి పిల్లలు ముఖ్యమో...లేక తమ తాత్కాలిక సుఖం ముఖ్యమో...తేల్చుకోవాలి!

— గురు

కాని శ్రీకాంత్ ఆమెని అంత తేలిగ్గా వదల్లేదు

మెరుపులాంటి మోహావేశంతో ఆమెని గాఢంగా చేతుల్లోకి తీసుకుని చెక్కిళ్ళమీద చుంబించాడు

ఈసారి ఇంకా తీవ్రంగా ప్రతిఘటించింది వసంత

కాని డేగని కోడిపిల్ల గెలవలేదు కదా? శ్రీకాంత్ ముందు ఆమె ఓడిపోయింది.

"ఏయ్ వసూ! ఎందుకు పిరికిదాన్లా అలా పారిపోతావ్? అయినా ఇంకా ఏమి భయం. నువ్వు నా కాబోయే భార్యవి తెలుసా? అయినా ఇప్పుడేం కొంప మునిగిపోయిందని?" అన్నాడు ఆమె కొంగు చేజిక్కించుకుంటూ.

"......" అయినా వసంత తన పెనుగులాట మానలేదు అతన్నుంచి విడివడటానికి శతవిధాల ప్రయత్నించింది

ఆమె తిరస్కరించిన కొద్దీ అతనిలో పట్టుదల పెరిగింది

"వసూ! మొండితనంచేస్తావు అయినా మనమేమన్నా పరాయివాళ్ళమా? పొద్దుట్నుంచి చూస్తున్నాను...తల దువ్వుకున్న జుత్తు...తెల్లటి ప్రింటెడ్ చీర లో నన్ను మరీ...మరీ కవ్విస్తున్నావ్ అయినా...ఈ రోజు నా మనసు ఎందుకో ...చాలా...సంతోషంగా వుంది వసూ! నువ్వు నా దానివి కాబోతున్నావ్ ఆ అదృష్టమే నాకు ఇంత మంచి ఉద్యోగాన్ని ఇచ్చింది. వసూ...ప్లీజ్...నన్ను నిరుత్సాహపర్చకు..." అంటూ మోహావేశంతో ఆమెని గట్టిగా బంధించి పూర్తిగా లోబరచుకున్నాడు.

దాంతో అతన్ని ఎదిరించే శక్తిని పూర్తిగా కోల్పోయింది వసంత

అతని మత్తు మాటలు ... విద్యుత్ పాతం లాంటి స్పర్శ...వసంతని మైమరపించి లోబరుచుకున్నాయి. వెన్నలా అతని స్పర్శలో కరిగిపోయింది ఇంకా మొండి తనం చేస్తే అతనికి ఎక్కడ కోపం వస్తుందో. తన వివాహం రద్దు అవుతుందేమో అని కూడా కించిత్ భయపడింది.

అతని కోర్కె తీర్చకపోతే ఎక్కడ కించపరుస్తాడోనని శంకించింది

"నిజమే! అతనెవరు? తనకి కాబోయే భర్త తన్ని ద్వేషంతో లోబరుచుకోడు ప్రేమతోనే కదా పిలుస్తున్నాడు" అని సమర్థించుకుంది నిజానికి-అసలు ఆమె అంతగా ఆలోచించుకునే అవకాశం, తర్కించుకునే వ్యవధి లేనంత స్వల్పకాలంలో మెరుపు మెరిసినట్లు ఆ ఘటన యాదృచ్ఛికంగా జరిగిపోయింది

వసంత ప్రమేయం, అంగీకారం ఏమీ లేకుండానే అతను ఆమెని బంధించివేశాడు. బలిష్టమైన శ్రీకాంత్ చేతుల్లో లేత కొమ్మ లాంటి వసంత ఎదుర్కోలేకపోవటంకూడా కొంతవరకూ దోహదంచేసింది.

ఆ తరువాత చప్పగా చల్లారిపోయిన "ఉష్మ"కి చాలా ఆప్యాయంగా తీర్చాడు శ్రీకాంత్. సరసకి వసంతని కూర్చోపెట్టుకున్నాడు. చెదిరిన ఆమె జుత్తుని సరిచేశాడు.

"ఛ...ఎందుకు కన్నీళ్ళు. మరో రెండు నెలల నాటికి నీ మెళ్లో ఆ మూడుముళ్ళు వేసెయ్యనూ..." అని లాలించాడు

"ఏమో! నేను మిమ్మల్నే నమ్ము

కున్నారు- అయినా మీరు తొందరపడ్డారు ..." అంది వేడిగా కన్నీళ్ళ మధ్య.

నవ్వుతూ చూశాడు శ్రీకాంత్.

"తొందరా? నువ్వు మరీ నన్ను ఇంతలా కవ్విస్తుంటే తొందరకాక." అంటూ ఆమె నొసటిని సోకిడి ముద్దాడాడు

ఆ తరువాత అతనిలో కనిపించిన ఉత్సాహం, టిఫిన్ తిన్నంతసేపూ అతను తనపట్ల అనురాగంతో ప్రవర్తించిన తీరూ చూశాక వసంత హృదయం స్థిమితపడింది

"పరవాలేదు శ్రీకాంత్ కాస్త అర్థం సుమా" అనుకొని తృప్తిపడింది

అలా అంత ప్రేమని వ్యక్తంచేసిన వ్యక్తిని నమ్ముకున్నా ఎలా పొరబడగలదు ఆ సమయాన [illegible] ఎవరికీ ఆఖరికి తల్లికి కూడా ఈ నాటిదాకా-చెప్పలేదు మధుర స్మృతిగా తనలోనే దాచుకుంది.

ఆ మర్నాడు అతను ఊరికి వెళ్ళిపోయాడు.

* * *

శ్రీకాంత్ అలా వెళ్ళి, ఉద్యోగంలో చేరి సరిగ్గా మూడు నెల్లు అయ్యింది.

అప్పట్నుంచి అతని దగ్గరనుంచి గాని అతని తల్లిదండ్రుల దగ్గరనుంచిగాని ఏ సమాచారం లేదు

"వైశాఖమాసం దగ్గరికి వస్తుంది" అని తొందరపడుతున్నారు వసంత తల్లి తండ్రులు

ఆ బాలాలు పుష్యకాని ఒగ్గం పెట్టుకుందాం రావాలనుకుంటున్నాము మీకు ఎప్పుడు వీలవుతుందో వ్రాయవలసిందని [illegible]గారు వ్రాసిన లేఖకి బదులుగా శ్రీకాంత్ తల్లి సుందరి సింపుల్‌గా వ్రాసింది.



ఆ ఉత్తరాన్ని గూర్చే ఇందాక సీతమ్మ కూతురికి చెప్పింది

ఆ ఉత్తరాన్ని తండ్రి టేబిల్ సొరుగు లోంచి తీసి చదివింది వసంత

అంతే ఆమె మనసంతా అల్లకల్లోలం అయ్యింది నిడుపంతా మండుతున్నటు సన్నని ఆవేదన...

శ్రీకాంత్ ఈ పెళ్ళికి ఒప్పుకోవటం లేదంటే వసంత హృదయం అంగీకరించడం లేదు ఏకట్నం కానుకలు చాలక పెద్దలే మా యోపాయం చేస్తున్నారని ఆవేశపడింది.

"హుం...మా ఇద్దర్ని ఎవరూ విడదియ్యలేరు శ్రీకాంత్ నా వాడు అదేదో నేను సూటిగా తేల్చుకుంటాను" అనుకుంటూ ఆవేశంగా తన గదిలోకివెళ్ళి తలుపులు మూసుకుంది వసంత.

అతని పేర్న పర్సనల్‌గా ఒక ఉత్తరం వ్రాసి ఆ మర్నాడే పోస్టులో వేసింది.

* * *

వసంత ఎదురు చూసినట్లే శ్రీకాంత్ నుంచి వెంటనే జవాబు వచ్చింది. అయితే అతని ఆ ఉత్తరం ఆమెని ఎంతో ఆశాభంగాన్ని కలిగజేసింది.

"— ఈ పెళ్ళి ఇష్టంలేదని చెప్పిన మాట నిజమేనని ఇందులో ఎవరి ప్రమేయమూ ఒత్తిడి ఎంతమాత్రం లేదని కొన్ని వ్యక్తిగత కారణాలవల్ల తనే ఆ పెళ్ళి విరమించుకున్నానని శ్రీకాంత్ వ్రాస్తూ, ఆనాటి యాధృచ్ఛిక సంఘటన ఇద్దరి మధ్య జరిగిన శారీరక సంబంధాన్ని గూర్చి కూడా శ్రీకాంత్ ఇలా వ్రాశాడు.—

"........."

వసూ!

ఆ రోజు-నేను మర్చిపోలేదు. నాకు ఇప్పటికీ బాగా జ్ఞాపకం వుంది ... ఆవేశమో, నీ మృదుత్వమో...కారణం ఏదైనా గాని...ఒక చిన్న "తప్పు" మన మధ్య జరిగిపోయింది.

అయితే ఆ తరువాత ఆ విషయం గురించి నేను చాలా తీవ్రంగా ఆలోచించిన మీదటే మన వివాహం రద్దు చేసుకునే నిర్ణయానికి వచ్చాను

ఆ రోజు నువ్వు నాకు టిఫిన్ పెట్టటానికి వచ్చావు నేను "ఉమెన్ సైకాలజీ" గురించి ఎన్నో పుస్తకాలు చదివాను అదే ఆ రోజు నీపై ప్రయోగించాను నాకాబోయే భార్య యొక్క 'వ్యక్తిత్వాన్ని' తెల్సుకోవాలి అనుకున్నారు.

కోర్కెతో నేను నీ చెయ్యి అందుకున్నాను.

నేవు నాకు చాలా సులభంగా లొంగిపోయ్యావు. హైదాబాద్‌లో వుండి కో-ఎడ్యుకేషన్ కాలేజీలో చదువుకొంటున్నావు ఫ్రెండ్స్‌తో సినిమాలకి షికార్లకి వెళతావు ఏ చిన్న అవుసరం వచ్చినా సిటీకివెళ్ళి నీ పని నువ్వే స్వయంగా చేసుకొంటున్నావు- "మోపెడ్" నడుపుతావు.

వసూ నాకు ఒక్కర్తే ఆడపిల్ల మొగపిల్లలులేరు అయితే ఆలోటు నాకుఎప్పుడూ కనిపించకూడదనీ దానికి అన్నీ నేర్పించాను. "మోపెడ్" కొనిచ్చాను. ఈరోజుల్లో కూడా ఆడపిల్లలు అబలలేంటి; వాళ్ళు సబలలు అసలు మగవాళ్ళకి వాళ్ళు దేనిలో తక్కువని; అందుకే మా వసూకి నేను స్వేచ్ఛనిచ్చాను కొడుకయినాకూతురయినా నా కదే!

నీ నాన్నగారు నాతో ఆ మాటలు అంటున్నప్పుడు నువ్వు అక్కడే వున్నావు కదా?

అంత చక్కగా పెరిగి సిటీలో చదువుకొంటున్న అమ్మాయివి నువ్వు ఎన్నో జాగ్రత్తలు మెళకువలు నీకే తెల్సి వుండాలి కదా?

అలాంటి నువ్వు నన్ను ఎదిరించలేక పోవటం కేవలం ఒక చిన్న 'సాకు' మాత్రమేనని నా అభిప్రాయం.

అయితే ఆ రోజు—పెళ్ళి అయ్యాకనే అలాంటి అనుభవం పొందటంలో ఆనందం వుందని నువ్వు అన్నావు నన్ను పదేపదే బతిమాలావు ఆ విషయాలు... అప్పటి నీ కళ్ళల్లోని భయాలు... అన్నీ నాకు జ్ఞాపకం వున్నాయి. కాని అది ఒక సమర్థింపుగా నీవు చెప్తే మాత్రం నేను ఒప్పుకోను

తన అభిరుచికి అభిప్రాయానికి వ్యతిరేకంగా ఒక చిన్న చర్య జరుగుతున్నప్పుడు, ఒక స్త్రీ...అదీ "నీలాంటి" అమ్మాయి ఎదిరించలేదు అంటే... నో... ఐ కాంట్ ఎగ్రీ స్త్రీ తనలోని బలహీనతల్ని కప్పిపుచ్చుకొందుకు చెప్పే మాయమాటలవి" అని నా అభిప్రాయం

సిటీలో "మోపెడ్" నడుపుతూ యూనివర్సిటీలో అల్లరి అబ్బాయిల మధ్య చదువుకునే అమ్మాయివి, ఒక మగవాడ్ని దూరంగా ఎలా వుంచాలో తెలియదు అని ఎవరన్నా నేను మాత్రం ఒప్పుకోను నువ్వు అంటే అసలే ఒప్పుకోను

అది తరతరాలుగా స్త్రీకి మన స్త్రీత్వం. అంతేగాని చాతకానితనం మాత్రం కాదు

నేను స్త్రీకి సంబంధించిన ఒక ధర్మశాస్త్రంలో ఒక శ్లోకం చదివాను—

శ్లో॥ "న లజ్జా న వినీతత్వం
న దాక్షిణ్యం న భీరుతా
ప్రార్థనా భావ ఏవేతి సతీత్వే
కారణం స్త్రియాః" అని

అంటే అర్థం అయిందనుకుంటాను.

కాబట్టి ఆనాటి మన కలయిక కూడా కారణం కేవలం నీ స్త్రీత్వం ఒక్కటే

ముద్దు



రెండో క్లాసు చదువుతున్న రామూ...వాళ్ళ అమ్మని అదేపనిగా ముద్దు పెట్టుకుంటున్నాడు

"ఇవాళ నీకేమయిందిరా?" ఆశ్చర్యంగా అంది రామూ తల్లి.

"నీ జలుబు నాకు అంటితే ... నేను కనీసం నాలుగయిదు రోజులు స్కూలుకు వెళ్ళనవసరం లేదు కదా!" అమాయకంగా అన్నాడు రామూ.

—జూపిటర్

కాదు నీ అంతర్గత కోరిక కూడా అదే నా అభిప్రాయం

కాదనగలవా?

వసూ! ముందు నువ్వు నన్ను ఎదిరించావు. క్రమంగా నువ్వు మొగ్గు చూపబట్టే కదా నేను నిన్ను వశపరుచుకోవటం జరిగింది

కానీ వసూ! నువ్వు చివరిదాకా అలాగే ప్రతిఘటిస్తే నేను నిన్ను తప్పకుండా విడిచి పెట్టేవాడిని కానా? మగవాడి పశుబలం ముందు స్త్రీ నెగ్గ లేదంటే నేను ఒప్పుకోను "అపరకాళి" "పరాశక్తి" అని ఎవర్ని అన్నారంటావ్? ఝాన్సీ, వీర రుద్రమ్మ చండీరాణి స్త్రీలు కారా?

కాబట్టి ఆనాటి తప్పుకి నువ్వు సగం ఊహూ... కాదు... పూర్తిగా బాధ్యురాలివి

నాకాబోయే భార్య బలహీనతల్ని నేను పరీక్షించదల్చుకున్నాను నువ్వు ఓడిపోయావు

ఆ తరువాత ఆ విషయం గురించి చాలా ఆలోచించాను ఒక విధంగా నీకు అన్యాయం చెయ్యటం మంచిదికాదేమో! కాని అలా అని నాకు నేను అన్యాయం చేసుకోలేను కదా? నీవు నాకు లొంగిన బలహీనత... అశక్తత తోటే......... వేరే......... వారెవరికయినా ...."—

అంతే! వసంత పళ్ళు పటపట కొరికింది క్రోధంతో. చెక్కు తీసిన కంద గెడ్డలా ఆవేశంతో వసంత వదనం ఎర్రగా పొంగింది

కళ్ళు అగ్నిజ్వాలల్ని చిక్కుతుంటే.. ఆ పైన ఒక్క అక్షరం కూడా చదవలేక పోయింది.

రోషంతో ముక్కు పుటాలు అదురుతుంటే కసిగా ఉత్తరాన్ని రెండు ముక్కలుగా చించి వుండచుట్టి దూరంగా బయటికి విసిరేసింది

పశువుకంటే కూడా మనిషి హీనంగా ఎలా ప్రవర్తించగలడో- ఆమెకి మొట్ట మొదటిసారిగా అర్థం అయిన క్షణం అది...

చదువుండి సంస్కారం లేకపోవటం, అతి తెలివి ప్రదర్శించటం అంటే ఏమిటో కూడా ఆమెకి అప్పుడే తెల్పివచ్చింది

అతను ఉత్తరంలో అన్న మాటలే ఏ మగవాడైనా పెళ్ళయిన మొదటి రాత్రి "భార్య" తో కూడా అనచ్చు ఇష్టపడి పిల్లలు పుట్టిన తరువాత కూడా అనచ్చు. తల్లితోటి కూడా అనచ్చు.

అయితే అనటం అనకపోవటం అన్నది మనిషి యొక్క సంస్కారానికి సంబంధించింది

ఆలోచనల్లో మెదడు పదునెక్కుతుంటే ఎర్రని మోహంతో అగ్నిజ్వాలలు కురిపించే కళ్ళతో పాము బుసలా పుచ్ఛ్వాస నిశ్వాసాలు తీస్తూ అలా...ఎంతోసేపు... ఒంటరిగా కూర్చుండిపోయింది వసంత.

అసలు......

* * *

"ఠంగ్...ఠంగ్...ఠంగ్"

అర్ధ రాత్రి...

గడియారం దీర్ఘంగా గంటలు కొడుతుంటే వులిక్కిపడింది కుముదిని చేపి వ్రాస్తున్న కథాన్ని సగంలోనే ఆపి తలెత్తి గోడకేసి చూసింది.

అర్ధరాత్రి... పన్నెండు గంటల సమయం

ఏమ చిటుక్కుమన్నా వినిపించేటంత నీరవ నిశ్శబ్దంలోంచి ఆ గంటలు ఠంగ్ ఠంగ్‌న మార్మ్రోగి ఆగిపోయ్యాయి.

తిరిగి అదే నిశ్శబ్దం......

కౌముదిని వ్రాసిన కథ కాగితాల్ని వొత్తిగా చేర్చి 'పిన్' చేసి ఫైలు చేసింది.

"కథ" దాదాపు పూర్తి అయిపోయి నట్టే. కొసమెరుపుగా రెండు ముగింపు వాక్యాలు వ్రాసి- "అమ్మాయిలూ జాగ్రత్త" అని టైటిల్ పెట్టి రేపు పత్రికా ఆఫీసుకి పంపిస్తే సరిపోతుంది." అనుకుంది.

నెమ్మదిగా కుర్చీలోంచి లేచి గది లోంచి బాల్కనీలోకి వచ్చింది.

పౌర్ణమి రోజులు కావటంతో వెన్నెల పుచ్చపువ్వులా కురుస్తోంది.

ప్రకృతి కాంత ఆ వెన్నెల నీళ్ళతో తలంటు పోసుకుంటోంది.

డాబా పిట్టగోడల నిండా విరిసిన జాజితీగలు గుత్తులు గుత్తులుగా విరిసి ఆ వెన్నెల్లో మరింత అందంగా వున్నాయి.

సన్నటి ఆ పూల పరిమళం మత్తుగా తెరలు తెరలుగా వీస్తోంది.

ఆ అర్ధరాత్రి......

కుముదిని బాల్కనీ పిట్టగోడకి ఆనుకుని అలాగే నిల్చుంది.

పిండి జల్లెడ పడుతున్నట్టు వెన్నెల నింగి నుంచి ధారలుగా జారుతోంది

సన్నటి పూల పరిమళాన్ని మోస్తూ చల్లటిగాలి తెరలు తెరలుగా వీస్తోంది.

చెట్టు గుబురులో నక్కి వెన్నెలపిట్ట తియ్యగా పాడుతోంది

ఆ పాటలో "కానడరాగపు" భావాలు విషాదపు నీలి నీడలు.

మృగతృష్ణలాంటి ఎడారి కోరికలు...


ఆ కోరికల మధ్య కాగుతూ కుముదిని!

మళ్ళీ ఊరేగింపులు!



అర్జెంటీనాలోని రాజకీయ పార్టీలకు ఈ మధ్య ప్రాణం వచ్చింది! ఎనిమిది సంవత్సరాల క్రితం అర్జెంటీనాలోని సైనిక ప్రభుత్వం—దేశంలో ఎటువంటి రాజకీయ సభలుకానీ, ఊరేగింపులుగానీ జరపకూడదని శాసించింది! అయితే 1984 వ సంవత్సరంలో దేశాన్ని ప్రజాస్వామిక దేశంగా మార్చాలనే సదుద్దేశంతో సైనిక ప్రభుత్వం మళ్ళీ రాజకీయ పార్టీలకు స్వేచ్ఛను ప్రసాదించింది! ఎవరైనా కోరుకొనేది స్వేచ్ఛనే! అయితే సైనిక ప్రభుత్వాల్ని నమ్మడం కొద్దిగా కష్టమే! చూద్దాం! ఈ ఉత్తర్వు ఎన్నాళ్ళు ప్రాణాలతో ఉంటుందో!

—గురు



బి.యస్. శేషావతారం

పాఠకుల సమస్యలు

సి వి. కిరణ్మయి (నంద్యాల)

పెళ్ళి చేసుకోకుండా ఒక ఆడా మగా కలిసి ఉండవచ్చా? వారికి పుట్టిన పిల్లలు సంఘంలో న్యాయపరంగా ఎటువంటి హక్కును కలిగి ఉంటారు? వీలులేదంటే కారణాలు ఏమిటి?

పెళ్ళి చేసుకోకుండా ఒక ఆడా మగా కలిసి ఉండవచ్చు. కాని అలా కలిసి ఉండే వారిద్దరూ "మేజర్లు" అయి ఉండాలి అంటే మైనారిటీ తీరి ఉండాలి. అంతేకాకుండా వారికి యింతకు పూర్వం వివాహమై ఉండకూడదు ఒకవేళ వివాహమై వుంటే అలా వారిద్దరూ కలిసివుండే సమయంలో వారిభార్య లేక భర్త అప్పుడు బ్రతికి ఉండరాదు లేదా వాళ్ళు విడాకులనైనా పొందివుండాలి అలాంటి పరిస్థితులలోనే ఆడా మగా కలిసి వుండటం తప్పుగా భావించబడదు కానీ భర్త లేక భార్య ఉండగా విడాకులు పొందకుండా ఒక ఆడా మగా కలిసివుండటం ఒక పెద్ద నేరం. దాన్ని "అడల్టరీ" అంటారు.

వివాహమనేది ఒక సాంఘిక వ్యవస్థ మరియు స్త్రీ పురుషుల మధ్య వుండే కట్టుబాటు అయితే వివాహం కాకుండా కేవలం ఒక ఆడా మగా కలిసి వుండడంలో కలిగే పిల్లలు అంటే అక్రమ సంతానంగా సంఘములో పరిగణించబడతారు. పైగా అటువంటి పిల్లలకు. వివాహితులకు కలిగే సంతానానికి వుండే హక్కులు వీరికి ఉండవు

కె. విశ్వేశ్వరరావు (దిండిగల్)


మేం ముగ్గురం అన్నదమ్ములం. ఎనిమిది ఎకరాల పొలం వుంది. నాన్నగారు వున్న సమయంలో అప్పుచేసి ఇద్దరు చెల్లెళ్ళ పెళ్ళి స్వయంగా చేశాను. నాన్నగారు పోయిన తర్వాత ఆస్తి పంచుకునే విషయం వచ్చింది. చెల్లెళ్ళకోసం చేసిన అప్పు నేనే తీర్చాలంటున్నారు. ఉన్న ఆస్తిలోంచి అప్పు

చెల్లించి మిగిలిన ఆస్తిని పంచుదామంటున్నాను. దానికి మా తమ్ముళ్ళు ఒప్పుకోడంలేదు. కోర్టుద్వారా పరిష్కారం దొరుకుతుందా ?

తప్పకుండా పరిష్కారందొరుకుతుంది. తండ్రి ఆస్తిలో వాటాకి ఏవిధంగా హక్కువుందో మీ తమ్ముళ్ళకి, అలాగే మీ తండ్రి యొక్క బాధ్యతని మీ నెత్తిన వేసుకుని చేసిన చెల్లెళ్ళ పెళ్ళి అప్పుమీద కూడా మీ తమ్ముళ్ళకి వారి వారి వాటా మేరకు బాధ్యత వుంది. కేవలం ఆస్తి పంపకంలో వాటా పుచ్చుకోడానికి తప్ప, అప్పులు తీర్చడానికి బాధ్యులం కాము అంటే చట్టం ఒప్పుకోదు. ముందుగా అప్పులు తీర్చాక మిగిలిన దానిలోనే ఏ వాటా అయినా మీతో సమానంగా అడగడానికి హక్కు వుంది మీ తమ్ముళ్ళకి. ఒప్పుకోకపోతే కోర్టుకెక్కండి. ఏం ఫరవా లేదు

డాక్టరు సి. బాలసుబ్బారెడ్డి
(మార్కాపురం)

మేం నలుగురం అన్నదమ్ములం. నేను మూడవవాడ్ని. మా పిత్రార్జితమైన ఆస్తి వుంటే పొలాన్ని మా పెద్దన్నయ్య సాగుచేస్తున్నాడు అలాచేస్తూ నన్ను యం.బి.బి.ఎస్. చదివించాడు. నేను ప్రయివేటు ప్రాక్టీసుచేస్తూ 5, 6 లక్షలు విలువ చేసే యిల్లు కట్టుకున్నాను నా సంపాదనలో నా తమ్ముడ్ని యం. బి బి యస్ చదివించాను. ఇప్పుడు మా తండ్రి ఆస్తిలో నా వాటా నాకిమ్మని అడిగితే, మా అన్నయ్య



నా ఆస్తిని కూడా కలిసి వాటా వెయ్యాలంటాడు. పైగా ఒక్క తల్లి పిల్లలంతా సమానంగా ఉండాలంటాడు. నేను ఇన్‌కమ్ టాక్సు కూడా పూర్తిగా చెల్లిస్తున్నాను. నేను సంపాదించిన ఆస్తి అందరికీ పంచవలసివస్తుందా ?

పిత్రార్జితమైన ఆస్తిమీద మీ అన్నదమ్ములందరికీ హక్కు సమానమే. అలాగే వాటాలు కూడా సమానంగానే ఉండాలి. యికపోతే స్వార్జితమైన ఆస్తి కేవలం మీ సొత్తు. అందుచేత దానిమీద ఎలాంటి వాటా అడిగే హక్కు మీ అన్నయ్యకిగాని లేక తమ్ముళ్ళకిగాని లేదు. యిక మీ చదువు విషయంలో చేసిన ఖర్చు, మీ పిత్రార్జితమైన ఆస్తిమీదవచ్చే రాబడిలో మీ వాటా కంటే ఎక్కువగా మీ అన్నయ్య ఖర్చు చేసివుంటే దానికి తగిన మొత్తాన్ని మీరు మీ అన్నయ్యకి చెల్లించవలసి వుంటుంది. ఒక్కతల్లి పిల్లలయినంత మాత్రాన పెద్దల ఆస్తి పంపకంలో తప్ప ఏ విషయంలోనూ సమానంగా ఉండలేరు, అని మీ అన్నయ్యకి చెప్పండి.

బి. రామానుజాచారి (కాకినాడ)


నేను ఒక ప్రయివేటు కంపెనీలో ఉద్యోగం చేస్తున్నాను. ఉద్యోగంలో టెంపరరీగా చేర్చుకున్నట్లు పైగా 6 నెలలు ప్రొబేషన్ పీరియడ్‌గా నిర్ణయించినట్లు ఆర్డరిచ్చారు. 6 నెలలు దాటి సంవత్సరంన్నర అయినా ఇంకొక ఆర్డరు ఇవ్వలేదు. ఇప్పుడు నన్ను తీసేస్తున్నట్లు ఆర్డర్ ఇచ్చారు. నేనేం చేయ్యాలి ?

మిమ్మల్ని టెంపరరీగా ఉంచవలసిన వ్యవధే కాకుండా 6 నెలల ప్రొబేషనరీ కాల పరిమితి కూడా పూర్తి అయ్యి చాలా కాలమైంది. అందుచేత మిమ్మల్ని తీసేసే హక్కు మీ కంపెనీ వారికేమాత్రమూ లేదు అసలు ఈ పాటికి మిమ్మల్ని పెర్మనెంటు చేయవలసిన బాధ్యత మీ కంపెనీ వారి పైన ఉంది. వెంటనే ఒక లేబరు ప్లీడరుని కలుసుకుని కోర్టు కెక్కండి మీ ఉద్యోగం స్థిరపడతుంది.


అర్. అర్. సుందర్ (వరంగల్)

నాకు బ్యాంకులో ఉద్యోగం వచ్చింది. యింతకు ముందు కాలేజీలో చదువుతున్నప్పుడు ప్రత్యేక తెలంగాణా ఉద్యమంలో రెండుసార్లు నన్ను అరెస్టు చేశారు. దాని ప్రభావం యిప్పుడు నాకొచ్చే ఉద్యోగంలో జరిపే పోలీసు ఎంక్వయిరీలో ఏమయినా ఉంటుందా ? నాకు ఆందోళనగా ఉంది. నన్నేం చెయ్యమంటారు ?

ఆందోళన పడాల్సిన అవసరం ఏ మాత్రం లేదు ఎందుకంటే మీరు కేవలం రెండుసార్లు అరెస్టు చేయబడ్డారేగాని ఏ నేరానికీ శిక్ష ననుభవించలేదు. కాబట్టి ఏ పోలీసు ఎంక్వయిరీ జరిగినా మీ ఉద్యోగావకాశాలకేమాత్రం దోఖాలేదు ✱


దగ్గరగా... రా!
అబ్బా పడుకోనివ్వరూ!
కొంచెం విప్పు!
ఊ... ఇంక చాల్లెద్దురూ..
ఎప్పుడూ అదే!
అబ్బా గుచ్చు కుంటోంది!
అబ్బ... వదులండి!
కిర్రు..కిర్రు
టక్..టక్

వారిదరి మధ్యా ముద్దుపెట్టుకునేంత చనువు పెరిగినా చివరికి స్నేహితులుగానే మిగిలిపోడానికి కారణం....?



వెన్నెలవంక

"న హమ్ తుమే జా"

"ఈ పాట విన్నావా ఎప్పుడైనా"

"ఊహు తల అడ్డంగా వూపింది

"హేమంత్ కుమార్‌ది. అతని గొంతు చాలా విలక్షణంగా వుంటుంది. ఇక్కడ అతని కంఠంకన్నా పాటలోని భావం మధురమైంది'

"ఏమిటది చెప్పు"

"నేనెవరో నీకు తెలీదు. నువ్వు ఎవ్వరో నాకు తెలియదు కానీ నా ప్రియతమనే స్వర్గం దొరికినట్లు నాకనిపిస్తోంది"

అతని కళ్ళలోకి చూడటానికి ప్రయత్నించింది అప్పటికే అతను సూటిగా తనవంక చూస్తున్నాడు

'అవును కదూ' ఆ కళ్ళు ప్రశ్నించాయి.

అవును మెల్లగా గొణుగుతూ తల వాల్చింది

కొన్ని పాటలు కేవలం పాటల్లా వుండవు. మన ఆత్మలే ఎదుట నిల్చి మోహిస్తున్నట్లుంటాయి

కాలం బద్ధకంగా నడుస్తోంది బస్సు ఆగి ఆగి వెళ్తోంది

"ఏమన్నా మాట్లాడు"

"ఏం మాట్లాడను ?"

"ఏమైనా సరే నువ్విలా నిశ్శబ్దంగా వుంటే ఎన్నో ముఖ్యమైన క్షణాలు వ్యర్థమైపోతున్నట్లుంటుంది నాకు"

తను మాట్లాడలేదు ఎప్పుడూ ఎంతో మాట్లాడే తను అతని ముందు మాట్లాడటానికి ఏమీ లేనట్లే వుండిపోతుంది ఈ మౌనమే ఒకరిగురించి ఇంకొకరికి ఎంతో తెలియచెబుతున్నట్లుంది

"మాట్లాడు మాళవికా మాట్లాడు-



ఏమైనా సరే మాట్లాడు నీ గురించి, నా గురించి నీ ఇష్టాయిష్టాల గురించి ఇంతకుమునుపు నువ్వు చదివిన స్కూలు గురించి. నీ స్నేహితుల గురించి ఏమీ లేకపోతే ఈ మరికీ రోడ్డు గురించి ఈ డొక్కు బస్సు గురించి."

"నా గురించి చెప్పవలిగిందంతా ఇంతకు పూర్వమే చెప్పేశాను. ఇంకేం లేదు"

"ఇంకేం లేదా – హౌ శాడ్"

నువ్విలా మాట్లాడుతుంటే ఎన్నిగంటలైనా వినాలనిపిస్తుంది నాకు"

"ఎందుకు నాదంత గొప్ప కంఠం కాదే"

చిన్నగా నవ్వుతూ చూసింది సుధాంశ్ కూడా నవ్వాడు. ఇద్దరి కళ్ళముందూ ఒకేరోజు ఒకే మధురిమ మెదిలాయి.

ఆ రోజు పాటల పోటీలు జరిగాయి. ఫస్టు ప్రైజు గెలుచుకున్న మాళవిక పక్కనే కాకతాళీయంగా నుంచున్నాడు సుధాంశ్! అప్పటికి ఇద్దరికీ ముఖ పరిచయం మాత్రమే! అందరూ మాళవికను అభినందిస్తున్నారు చాలా సేపయ్యాక "నీకీ రోజు ఫస్టు వచ్చింది కానీ కాంపిటీషన్లో" అన్నాడు.

"ఔను" అతను తనతో మాట్లాడటం అదే మొదటిసారి. బస్సులో ఎవరితోనూ కలవకుండా దూరంగా శూన్యంలోకి చూస్తు కూర్చునే అతన్ని నెలపైగా గమనిస్తూనే వుంది

కానీ ఆ బహుమతికి నువ్వు అర్హురాలివి కావు

నివ్వెరపోయింది. మొదటిపరిచయంలో ఒక వ్యక్తి అంత సూటిగా మాట్లాడటం చూసి. కానీ ఎందుకో కోపం రాలేదు.

అతని కంఠంలోని నిజాయితీ అంతరాంతరాలలో తనకంటె బాగా పాడేవాళ్ళు వున్నారు అన్న బాధలో కావచ్చు

"పట్టాభి పాడటం విన్నావా"

"లేదు ఆ సమయంలో బయటికు వెళ్ళాను కానీ చాలాబాగా పాడారన్నారు.

"అతనికొచ్చి వుండాల్సింది"

"కావచ్చు" విచిత్రం తన అహం దెబ్బ తినలేదు

"నాకు నీ పట్ల దురుద్దేశం లేదు. కానీ నిజం మాట్లాడటం నా కలవాటు" అన్నాడు

"ఇట్ ఈజ్ గుడ్" అతనివంక మెచ్చుకోలుగా చూసింది

మర్నాడు బస్సు ఎక్కగానే ఆమె కళ్ళు అతనికోసం వెదికాయి. అప్పటికే అతను ఆమెకోసం ఎదురుచూస్తున్నాడు. పలకరింపుగా నవ్వింది

"యూ ఆర్ వెరీ స్పోర్టివ్" అన్నాడు.

"ఇంటిలో నా స్పోర్టివ్‌నెస్ కన్నా నీ నిర్భీతి, సూటిదనమే చెప్పుకోవలసింది"

"నీకు కష్టం కలిగించలేదూ?"

"ఇంజక్షన్ బాధ కలిగిస్తుందే గానీ హాని కలిగించదు పైగా మేలు కూడా చేస్తుంది"

"ఎక్కడివున్నా అందరికీ నా భిన్నంగా వుంటావు ఎక్కడినుండి వచ్చాడు. ఇంతకుమునుపు ఎక్కడ చదువుకున్నావు"

చెప్పింది. తను అంతకుముందు చదివిన స్కూలు గురించి, పెరిగిన వూరు గురించి చెపుతుంటే కళ్లలో నీరు తిరిగాయి

"ఐ మిస్ ఆల్ దోజ్ ప్లేసెస్" అంది.

"మి టూ" అతని కళ్ళు దూరంగా

ఎక్కడో చూస్తున్నాయి. అతను తప ముందు ఢిల్లీలో ఉండేవాడు. "నీకు ఢిల్లీ అంత యిష్టమా" అంది.

"చాలా"

ఆ తర్వాత యించుమించు గంటపైగా సాగే ఆ ప్రయాణంలో అతనెన్నో చెప్పేవాడు తన పూర్వపు స్కూలు. స్నేహితులు, తను చేసే అల్లరి కొన్ని సరదాగా ఉండేవి కొన్ని ఎక్సైటింగ్‌గావుండేవి కొన్ని థ్రిల్లింగ్‌గా వుండేవి మాళవిక మనస్సు తనకి తెలియకుండానే మరురోజు కోసం ఎదురుచూడ్డం మొదలు పెట్టింది. ప్రతిరోజూ ఇద్దరిమధ్యా చనువుని, అండర్‌స్టాండింగ్‌ని పెంచుతోంది.

"మాళవికి అంటే అర్థం"

"కాళిదాసు కావ్యనాయిక - అంతే నాకు తెలుసు"

"సుధాంశ్ అంటె తెలుసా"

"ఊహూ"

"అందమైన చందమామ"

"కామ-చల్లనైన చందమామ" నవ్వింది. అతను అందంగా వుంటాడు. చురుకుగా వుంటాడు షివరిగా నవ్వుతాడు. తెలివిగా మాట్లాడ్తాడు ఫ్రాంక్‌గా జవాబు చెప్పుతాడు.

మరికొన్నాళ్ళు గడిచాయి. ఇప్పుడు ఇద్దరికీ ఏ పక్కరోజు చనువు మానయిద్ధి కాదు బస్సు ఎప్పుడు వస్తుందా అన్న ఆతృత. ఆ ఆతృతలో ఉద్వేగంలేదు. కోరికలేదు. ఇక తహ తహ ఆత్మీయుణ్ణి కలుసుకుంటున్న ఆనంద.

"నేనంటే నీ కెందుకిష్టం" అతడడిగిన ప్రశ్నకు ఆమె వద్ద సమాధానం లేదు.


ఉదయపు సంధ్యలు, వెన్నెల రాత్రులు, మల్లెలు, సాగర సైకతాలు, మంచి పుస్తకాలు. మధురగీతాలు ఎందుకిష్టం వుంటాయి

"ఊహూ చెప్పలేను"

"పోనీ ఎంత ఇష్టం"

"సుశేష్ పాటలూ, కీట్స్ కవిత్వం.

పాత టైర్ల ఇంధనం!



ఇంధన సహాయంతో టైర్ల ద్వారా... వాహనాల్ని నడపవచ్చు! అది మనకు తెలిసిన విషయమే! అలా కాక పాడయిపోయిన టైర్ల సహాయంతో ఫ్యాక్టరీలను కూడా నడపవచ్చునని ఫెడరల్ జర్మనీ అంటోంది. టైర్లతో ఫ్యాక్టరీను నడపడవేమిటూ? అని కంగారు పడకండి! టైర్లను కిరిగించి, తద్వారా జనించే పొగనూ, వేడినీ వాళ్ళు ఇంధనంగా వాడుకొంటున్నారట! ఏడాదికి దాదాపు ఏభై వేల టన్నుల పాత టైర్లు ఇలా మాడిపోతున్నాయట! మరి మనం కూడా ఇలా చేసేయొచ్చేమో?

—గుప

జేన్ ఆస్టిన్ పుస్తకాలు. బాపు బొమ్మలు. శ్యామ్ బెనగల్ చిత్రాలు – ఇంకా ఇంకా – విచ్చీ విచ్చని గుండు మల్లెలు మంచి నూజివీడు రసాలు – మా అమ్మ చెప్పే కబుర్లు అంత ఇష్టం"

"అందులో నువ్వు చెప్పిన సగం నాకు తెలియనే తెలియవు"

"అవేమిటి"

"ఒకటి – నేను యీ ప్రాంతానికి చెందను"

రెండు – నే నెక్కువ పుస్తకాలు చదవను"

"మరి ఖాళీ సమయాలు ఏం చేస్తుంటావు"

"ఒంటరిగా కూర్చుని నా గతం నెమరు వేసుకుంటూ వుంటాను. అది నాకు ఎంతో తృప్తి నిస్తుంది"

"కొన్నాళ్ళ తర్వాత నన్నూ అలాగే తలచుకుంటావా"

చాలా సేపు మౌనంగా వూరుకుని అంది.

అతను మాట్లాడలేదు చాలా సేపు సూటిగా చూస్తుండిపోయాడు

"చెప్పు"

"నువ్వు" గతం క్రింద మారినపుడు గదా ఆ ప్రశ్న.

"అదేమిటి ?"

"నువ్వెపుడూ నా జీవితాన్ని వర్తమానం లాగానే అలుముకుంటావు"

మొదట అయోమయంగా తోచింది. తర్వాత అలౌకిక భావన మనస్సంతా ఆక్రమించింది

"థాంక్స్ !"

"కానీ నన్ను నువ్వు మర్చిపోతావు కదూ"

"ఊహూ"

"ఏమో ఎవరు చెప్పగలరు ? పెళ్ళంటి ఆడపిల్లవు నీ మీద మీ వాళ్ళకు చాలా ఆశలుంటాయి. రేపు పెద్ద యెత్తున పెళ్ళి చేస్తారు అపుడు యీ సుధాంశ్"

"ఓ నో ! అలా అనకు జీవితంలో మొదటి వ్యక్తుల్ని ఎవరూ మర్చిపోరు. ఎట్ లీస్ట్ నేను నేను స్నేహం చేసిన మొట్ట మొదటి కుర్రవాడిగా నువ్వు నాకెపుడూ గుర్తుంటావు"

అతను తదేకంగా ఆమెనే చూస్తున్నాడు.

కొద్ది సేపట్లో ఆ చూపులు ఆమెకి ఇబ్బందికరంగా అనిపించాయి నడుం వద్ద కొంచెం వంచి రాడ్ పైన ఆనుకుని వున్నాడు. పెదవులపై చిరునవ్వు ఎప్పటిలా వుంది. తెల్లటి ఆ బట్టల్లో నిజంగా బాగున్నాడు. ఆ వంకట్టు, కొద్ది వంకరగా ఆ నవ్వు, ముఖంపై పడుతున్న జుట్టు ఆ క్షణంలో ఆమె కన్పించింది నిజంగానే ప్రతి వ్యక్తిలోనూ ఏదో ఒక కోణంలో అందం వుంటుంది లేక కొంత సాహచర్యం ఏర్పడేటప్పటికి మనం వ్యక్తుల్లో అందాలు వెదకటం మానేస్తామా ?

మనసు యెంత విచిత్రమైంది.

ఇతన్నేనా తను వకప్పుడు అందమైన చందమామ కాదు చల్లనైన చంద్రుడు అని అన్నది. ఇష్టం భరించడం ప్రేమించడం ఎంత చక్కగా నేర్పుతుంది అతను చూపులు తిప్పుకోటల్లేదు. ఇంతలో ఎవరో దిగిపోడంతో సీట్లు ఖాళీ అయ్యాయి.

"కూర్చుందామా"

నేలచూపులు చూస్తూ అంది. అతను

నెమ్మదిగా కదిలాడు మొదట మొదట వాళ్ళిద్దరూ అలా కలివిడిగా కూర్చోడం, మాట్లాడటం అందరికీ కొంత ఉత్సుకతగా వుండేది కానీ రాను రాను అది మామూలుగా తోచ సాగింది వాళ్ళ చూపుల్లో చంచలత్వం కానీ ఏదో దాయాలన్న తాపత్రయంగానీ ఎవరికీ ఎపుడూ తోచక పోడం వల్లనే!

బస్సు కదులుతోంది. ఆ రోజు ఏదో ఫంక్షనుండి కొద్దిగా ఆలస్యమైంది చీకటి పడింది. వెన్నెల రాత్రవటంతో మనోహరమయిన వెన్నెల జగతి అంతా పరచుకుంటోంది. దూరంగా సముద్రం, ఎగిసి పడ్తున్న అలలు- అవి విప్పించే గంభీర నాదం, అక్కడక్కడ చుక్కల్లా మెరుస్తున్న దీపాలు- రేవుకి కొద్ది దూరంలో ఆగిన ఓడల్లో నుండి మిణుకు మిణుకుమంటున్న దీపకాంతి, ఒకే కట్టుగా సన్నగా గీచిన గీతలా సముద్రంలోకి మాయమవుతున్న జాలరుల పడవలు- సౌందర్యమా నిన్ను మించిన దేముడెక్కడున్నాడు?

వెనుకనుండి ఎవరో సన్నగా హమ్ చేస్తున్నారు.

సడన్‌గా అన్నాడు "మైండ్ ఇఫ్ ఐ ఆస్క్ యూ ఫర్ యెకిస్"

మాళవిక తలతిప్పి చూసింది.

అతను తిరిగి రెప్పవాల్చకుండా తన వంకే చూస్తున్నాడు ఆ నిస్సంకోచం, నిర్భయత్వమే అతన్ని అందరిలోకీ విలక్షణంగా నిలిపేది. ఆ అడగటంలో త్రొట్రుపాటు సిగ్గరితనం, తొందర ఏమీలేవు. నిశ్చలంగా వుంది ఆ చూపు. మూడు నాల్గు నెలల క్రితం వరకూ అతను అపరిచితుడు. ఇపుడు ఎవరితోనూ చెప్పుకోలేని విష



యాలా తనతో చెప్పుకోగలడు తనగురించి అతనికి తనని గురించి తనకీ తెలియని విషయాలు తప్ప తను తన పూర్వపు స్నేహితులతో చెప్పుకోలేని ఎన్నో విషయాలు ఎలా చెప్పుకోగలుగుతోంది

కిటికీలోనుండి బయటికి చూసింది

దూరంగా కెరటాలపై పడి విరిసే వెన్నెల తరంగాల అనన్యశోభ! సిల్వర్ లా జాలరుల పడవలు ఈ ఊరు వచ్చినకొత్తలో ఇక్కడికి రావలసి వచ్చినందుకు ఎంత అసహ్యించుకుంది. ఇంత సౌందర్యాన్ని ఈ ఊరు ఈ సముద్రతీరంలో, ఎర్ర మట్టిలో కొండంతనుము దాచుకుందా?

"కోపం వచ్చిందా లేక బాధపడుతున్నావా?" చెవి ప్రక్క సంగీతంలా అతని కంఠం

నెమ్మదిగా తలతిప్పి మెల్లిగా అతని చేతిని తీసుకుంది.

వెచ్చగా వుంది. మృదువుగా వుంది. ఇంకా నాటువేలని చెయ్యి పట్టగనిదెప్పు పవిత్రకర్తం ఆ చేతికి వుంచబడిన త మృదువుగానూ వెచ్చగానూ వుంచింది

నెమ్మదిగా పైకెత్తి పెదవులకు తాకించుకుంది

అతని కన్నులు అరగా మూశాయి

"థాంక్స్" అన్నాడు

అసలే మెత్తనైన అతని కంఠం మరింత మంద్రంగా, హస్కీగా పలికింది.

"ఎందుకలా అనుకున్నావు"

"ఏమో నన్నలా మాట్లాడనుండా చూస్తూ వూరుకుండిపోతే ఏమనుకున్నావేమో అనుకున్నాను అందరి ఆడపిల్లలాగానే ప్రతిమగవాడి స్నేహానికి ఇదే చరమాంకం అనుకుని బాధపడ్డావేమోననుకున్నాను.

"లేదు–నిన్ను నమ్ముతా."

అతను చాలా సేపు ఆ చేతివంకే చూస్తుండిపోయాడు ఆ చేతితో నిమురుతూ

తర్వాత మెల్లగా "నా జీవితాంతం ఈ చేతిమీద ఒట్టి నన్ను ఉత్తేజితుణ్ణి చేస్తోంది" మృదువుగా తన పెదవులకి తాకించుకున్నాడు

"నువ్వంటే నాకందుకే ఇష్టం–ఏమిన్ని తప్పైన ప్రవర్తన చరిత్రకి నాంది చేసే మాటలు ఇతరులకర్థం చేసుకునే నీ స్వభావం. ఇంతకు ముందు నేను ఆడపిల్లలతో స్నేహం చెయ్యలేదని కాదు–ఇష్టం కేవలం వాళ్ళు ఆడపిల్లలు కానెప్పుడు వాళ్ళతో మాట్లాడటం, అల్లరిచేయటం అదో సరదా అంతే. కానీ యిలా కమ్మతెమ్మెరలా ఏ స్నేహమూ నన్ను పలకరించలేదు డూ యూ రియల్లీ లైక్ మీ? (నీవు నిజంగా నన్నిష్టపడుతున్నావా?)"

"ఐ లైక్ యూ మై ఫ్రెండ్–ఐ రియల్లీ లైక్ యూ" బిన్ను బా నవ్వుతో ఆగింది

మాటలిక చేయి వూపుతూ దిగి వెనుదిరిగి చూసింది.

సుధాంశ్ కిటికీలోనుండి తల బయటికి పెట్టి "బై సీయూ టుమారో" అన్నాడు.

అలాగే కొద్దిసేపు చూస్తూ నిలబడి పోయింది

ఆరాత్రి పదేపదే జరిగింది గుర్తుకు వస్తోంది. నడు వద్ద కొద్దిగా వంచి రాధికి అనుకుని తననే పదేపదే చూసే సుధాంశ్! తాను చెయ్యి ముద్దుపెట్టుకున్నప్పుడు ఆకళ్ళలో

కనబడ్డ దీప్తి సంతృప్తి! ఆమెకి వాళ్ళు పరిచయమైన మొదటిరోజు, అతని విమర్శలు గుర్తుకు వచ్చాయి. క్రమంగా పరిచయం, స్నేహం, చనువు మనసులో అల్లిబిల్లిగా పెరిగి. సంతోషంగా వుంది. దుఃఖంగానూ వుంది. అతనికంటె చక్కనివాళ్ళున్నారు మరుసైన వాళ్ళున్నారు బాగా చదివే వాళ్ళున్నారు కానీ వాళ్ళకి అప్పరాలే ఏమున్నది అతనిలో అన్పించ లేదు. కాని తన మనసు దూరమైపోయి తేలిపోతుంది. గంటలకు గంటలు సాగే అతని భావాల్లో ఉద్వేగం వుండదు ఆవేశం వుండదు కాంక్ష వుండదు వట్టి ప్రశాంతత వర్షపు పిల్లగాలిలో మాధుర్యం తెచ్చే ఓదార్పు కలిగే అనుభూతి.

ఇది ప్రేమా? కాదు తన మనసూ శరీరమూ కూడా ప్రేమకు సిద్ధంకాలేదు తొలి యౌవనపు దినాల్లో కలిగే వలపుకి సంకేతం. ఈ 'ఇన్‌ఫాట్యుయేషన్'లో తీయదనం వుంది. విషాదం వుంది. ఈ విషాదం గుండె నిండుగా మెరిసిపోతుంది. కాని ఈ ఇష్టపడటం అనే భావన స్పందన హృదయంపై అలలని తట్టి లేపుతోంది గాని హృదయాంతరాలలోకి చొచ్చుకొని పోవట్లేదు. ప్రేమకీ-ఆకర్షణకీ మధ్యనున్న పొర యెంత పలుచనిది.

క్రింద తల్లి టేపాన్ చేసినట్లుంది

అలలు అలలుగా "ఆరోగి యాదేలో హర్ బాత్ యాద్ ఆయేగీ- గుజరే హుయే లమ్హే కీ హర్ బాత్ యాద్ ఆయేగీ (జ్ఞాపకం చేసుకుంటే ప్రతిమాటా జ్ఞాపకం వస్తుంది. గడుస్తున్న కాలంలోని ప్రతిక్షణపు మాటా గుర్తుకొస్తూ ఆగిపోతుంది) మహేందర్ గంభీర స్వరం తేలివస్తోంది. ఆ సమయం, ఆ ఏకాంతం, ఆ పాట లోలోపలనుండి దుఃఖం తన్నుకు వస్తున్న భావన ఉన్నట్లుంది ఆమెకి. అతను మాట్లాడిన మొదటిమాట గుర్తుకు వచ్చింది. "నీకు జవాబుకి అర్థాలెన్నో" అనేలా సాధ్యం? ఆనాటినుంచి స్నేహితులుగా ఎలా మారిపోయారు, ఈ విచిత్రమైన అనుభవం గిలిగింతలు పెడ్తోంది. గుండెని పిండేస్తోంది. ఆమె కళ్ళనుండి అప్రయత్నంగా

కొత్త తాళం



రెండుసార్లు పోస్టాఫీసు బయట పెట్టిన తన కొత్త సైకిళ్ళను పోగొట్టుకున్నాడు పోస్ట్‌మాన్ పాపయ్య.

ఇక లాభంలేదని ఓ పాత సైకిల్ కొని-దానికి కొత్త తాళాన్ని వేసుంచి-పోస్టాఫీస్ బయట ఉంచి లోపలికి వెళ్ళాడు పాపయ్య.

ఊళ్ళో ఇవ్వాల్సిన ఉత్తరాల కట్టతో బయటకు వచ్చిన పాపయ్యకు...ఆ పాత సైకిల్ కన్పించింది కానీ...దానికి వేసి ఉన్న కొత్తతాళం మాత్రం కన్పించలేదు!

—జా పీటర్

నీళ్ళు కారటం మొదలుపెట్టాయి

మర్నాడు బస్సు ఎక్కుతూనే అతనన్నాడు "సరిగ్గా నెల"

"ఏమిటి?

"మా పరీక్షలు మొదలవుతాయి ఆపైన నిను తరచూ కలుసుకోడం కుదరదు"

మాళవిక గుండెనెవరో కుదిపినట్లయింది వచ్చేసంవత్సరం అతను లేకుండా ప్రయాణించటమనేది వూహించడానికే కష్టంగా వుంది ఆమెకి దుఃఖం వత్తిడిగా వచ్చింది ఒకేఒక్క నెల మిగిలివుంది అతను తన కుడిచేతివంక తదేకంగా చూసుకుంటున్నాడు ఆమెచూడటం గమనించి "నేనింకా ఆ అనుభూతినుండి తేరుకోలేదు ఐయామ్ స్టిల్ ఫీలింగ్ ఇట్" కృతజ్ఞతగా ఆమెవంక చూశాడు.

"నాకెప్పుడెప్పుడు అనిపిస్తూవుంటుంది నీఅంత మంచిపిల్ల నాలాంటి వాడితో ఎలా స్నేహంచేసిందా అని"

"ఛ అదేంమాట నీకిప్పుడేమయిందని"

"నేను పెద్ద స్నేహస్వభావమున్నవాణ్ణి కాను ఒకవిధంగా ఇంట్రావర్ట్‌ని"

"కావచ్చు కాని నిన్ను చూసిన ఎవరూ అలా అనుకోరు చాలా కలివిడిగా వుంటావు నవ్వుతావు నవ్విస్తావు నీలో మరో మనిషి వున్నాడంటే నమ్మబుద్ధికాదు"

ఆమెకి రెండు నెలల క్రితం సంఘటన గుర్తొచ్చింది.

అంతకుముందురోజు ఫుట్‌బాల్ మాచ్ జరిగింది సుధాంశ్ జట్టు నాయకుడుగా ఘనవిజయం సాధించారు. జట్టులోని మిగతా అందరూ అంతెత్తున ఎగురుతూ తుళ్ళుతూ కేరింతలుకొడుతూ వచ్చారు

సుధాంశ్ నాయకత్వాన్ని అందరూ అభినందించారు. సుధాంశ్ మాత్రం చిరునవ్వు నవ్వుతూ ఎప్పటిలా గంభీరంగా వుండిపోయాడు

మాళవికకు ఆశ్చర్యంవేసింది

ఆ వయసుకి అది చాలా ఉదాత్తగా అనిపించింది మిగతా పిల్లలకన్నా అతను విభిన్నంగా తోచాడు కానీ అలా నిండుగా బాలెన్స్‌డ్‌గా ఆ విజయాన్ని స్వీకరించడం ఆమెకెంతో నచ్చింది.

అదే విషయం ప్రస్తావించింది

మొదట పట్టించుకోనట్లు నవ్వి వూరుకున్నాడు

కానీ మాళవిక పదేపదే అంటంతో "నేను పైకి కన్పించేంత సదామనిషిని కాను మాళవికా ఎందుకో నా జీవితమంతా విషాదం నిండివుందనిపిస్తుంది"

మాళవిక అయోమయంగా చూసింది.

"అలా ఎందుకనుకుంటావు. ఈ జీవితంలో చాలా దుఃఖాలు మనకి మనం కల్పించుకునేవే మనం ఏ అద్దంలోనుండి చూస్తే ప్రపంచం ఆరంగులో కనబడ్తుంది"

"కానీ కొన్ని మనచేతులు దాటిపోయినవి వుంటాయి"

చాలాసేపు మౌనంగా వుండిపోయాడు అతను.

"ఇంతవరకూ నా గురించి ఎవరికీ ఎక్కువ తెలియదు

అందరికీ తెలిసింది జాలీ, హాపీగా లక్కీ సుధాంశ్ కానీ మాళవికా ఈ పదిమందిలో తుంటరి ఎదకెప్పుడూ వంటరి... మా నాన్నకి బ్లడ్‌కాన్సర్! అసలే అనారోగ్యవంతురాలయిన మా అమ్మకి

యీ విషయం తెలిస్తే గుండాగిపోతుందని బొంబాయి ట్రాన్స్‌ఫర్ అయిందని చెప్పి అక్కడ ఆయన చెల్లెలి దగ్గిరవుండి ట్రీట్‌మెంట్ తీసుకుంటున్నారు సంగతంతా తెలిసిన మా పినతండ్రి తను గార్డియన్‌గా వ్యవహరిస్తూ నన్ను చదివిస్తున్నాడు"

దూరంగా పిడుగుపడింది

ఎక్కడో ఓ కుక్క భయంకరంగా మొరుగుతోంది చేష్టలుడిగినట్లు అతన్నే చూస్తుండిపోయింది

ఇతడు! ఇతడేం మనిషి? అంత నవ్వుతూ తుళ్ళుతూ ప్రపంచం అంతా తనదేనన్నట్లు ఎలా వుండగలుగుతున్నాడు? తన గుండెలో ఇంత అగ్నిని మోస్తూ పైకి అలా నవ్వే ఇతడు...

"సుభాష్!" తడి ఆరిపోయినట్లు ది.

"నువ్వు ఇలా ఇంత సరదాగా ఎలా వుండగలుగుతున్నావు"

"ఏంచెయ్యమంటావు? ఒక్కణ్నే గదిలో కూర్చుని వెక్కివెక్కి ఏడవమంటావా? లేక ఎలుగెత్తి ఇది నా దుఃఖం అని అందరికీ చెప్పమంటావా? ఇవేవీ నా కష్టాన్ని సమస్యల్ని తగ్గించవుకదా! చూడు మాళవికా. నేను నీకుమల్లే ఎక్కువ పుస్తకాలు చదవలేదు కాని ఒక్కటి మాత్రం చెప్పగలను మనసులోని సంపదను అందాన్ని ఆరోగ్యాన్ని అన్నిటినీ దూరం చేయగలరేమోకానీ ముఖంపై చిరునవ్వు మాత్రం ఎవరూ తీసి వేయలేరు, దానిని దుమనల్ని సృష్టించిన దేముడు కూడా తల వంచవలసిందే!"

ఆమెకి తను అంతై ఇంతై ఆకాశమంత ఎత్తుకు తను అందుకోలేనంత ఎత్తుకు ఎదిగిపోయినట్లనిపించింది. ఘోషించే సముద్రం, గుండెల్నికోసే ముఖేష్ పాట గుండెలోని బరువుని పెంచే ఏకాంతం అ. దే

రికార్డుల రాష్ట్రం



రికార్డుల్ని సృష్టించే రాష్ట్రం ఏదని ఆలోచిస్తున్నారా? అంత ఆలోచన ఎందుకండీ! అది మన రాష్ట్రమే! మన గవర్నర్ అబ్రహాం గారు దాదాపు రెండు వందల మంది మంత్రుల చేత ప్రమాణ స్వీకారం చేయించి ఓ రికార్డు సృష్టించారు! ఆ తర్వాత ఒక శాసనసభ సభ్యుడు (డా॥ చెన్నారెడ్డి), ఒక రాజ్యసభ సభ్యుడు (శ్రీ అంజయ్య), ఒక శాసన మండలి సభ్యుడు (శ్రీ భవనం) ఒక లోకసభ సభ్యుడు (శ్రీ విజయభాస్కర్) మన రాష్ట్రానికి అయిదేళ్ళలో ముఖ్యమంత్రులయ్యారు. ఇలా దేశంలోని నాలుగు ముఖ్యమైన సభలనుండి వరస ముఖ్యమంత్రి కావడం ఇదే మొదటిసారేమో?

—గురు

అతనికి దుఃఖమో ఆమెకి మొదటిసారిగా తెలిసింది

"యూ ఆర్ గ్రేట్ మై ఫ్రెండ్—యూ ఆర్ టెరిబుల్—యూ ఆర్ గాడ్ ఎట్ లవబుల్ నాట్ ఓన్లీ లవబుల్ బట్ ఎడోరబుల్ (నువ్వు విషాద జీవివి అయినా ప్రేమించదగ్గవాడివి — ప్రేమించడమే కాదు ఆరాధించదగ్గవాడివి) అని వ్రాసుకుంది రహస్యంగా.

అది గుర్తుకొచ్చి అతనివంక ఆరాధనగా చూసింది. అతడు గమనించలేదు చెప్పుకుపోతున్నాడు

"నా బ్రతుకుచిన్నదే కానీ ఇప్పటికే చాలా వడిదుడుకులు గడిచాయి నీస్నేహం శీతలకిరణంలా సేదదీర్చింది అంటే నమ్ముతావా"

"నమ్ముతాను"

"నేనెప్పుడూ నా స్నేహితులకు మిస్టరీ లాగానే మిగిలిపోతుండేవాడిని. అలాంటిది నాకు తెలియకుండానే నాగురించి నీకు ఎన్నో విషయాలు చెప్పుకొచ్చాను నువ్వు నన్ను అర్థంచేసుకున్నావనే అనుకుంటున్నాను"

ఆమె తలవూపింది ఆక్షణంలో యుగయుగాల సాహచర్యపు సుగంధం వాళ్ళ నలుముకుంది.

"ఎప్పుడైనా నేను గుర్తొచ్చినపుడు నీకేమనిపిస్తుంది" అతను కొద్దిసేపు ఆగి అన్నాడు

"ఎంతో విచిత్రంగా. తమాషాగా వుంటుంది నేనింతకుపూర్వం ఏ అబ్బాయితోనూ స్నేహం చెయ్యలేదు. నేనింతకు ముందు చదివిన స్కూలు, పెరిగిన వాతావరణం చాలా క్రమబద్ధమైనవి"

"ఇలా జరిగినందుకు బాధపడుతున్నావా"

"లేదు ఈమలుపు నేనూహించనిది. కానీ బాధకలిగించేది మాత్రంకాదు ఇంత స్వల్పవ్యవధిలో మనం ఎలా ఇంత దగ్గరయ్యామా అన్పిస్తుంటుంది"

బస్సులో మిగతా అంతా గోలగోలగా అరుస్తున్నారు. వాళ్ళకిమాత్రం యీ ప్రపంచానికి దూరంగా విసిరివేయబడ్డట్టుగావుంది. కొద్దిమౌనం తర్వాత—


"నా స్వయం నిర్ణయశక్తి, టేస్ట్ (అభిరుచి) మరీ చమత్కారం అని నేను అనుకోను. ఒక వ్యక్తి సన్నిహితంగా వచ్చినపుడు మాత్రమే ఆ వ్యక్తిలోని దౌర్బల్యాలుకాని ఔన్నత్యాలుకానీ బాగా అర్థం అవుతాయి ఇతరులకి కన్పించే రూపం వేరు అందులో పరిపూర్ణత వుండదు" అంది

"నీకు నామీదవున్న నమ్మకానికి, నీ సమీక్షాకారిత్వానికి (analysis) నాకృతజ్ఞతలు" సంతృప్తిగా అన్నాడు అతను. చాలాసేపు మౌనం రాజ్యంచేసింది ఇక మాట్లాడుకోడానికి మాటలే లేనట్టు అన్ని ప్రశ్నలకూ నిశ్శబ్దమే సమాధానం అన్నట్టు ఉండిపోయారిద్దరూ ఎంతోకాలం ముందుకు పరుగెత్తిపోయినట్టుగా అతను హఠాత్తుగా—

"మాట్లాడు మాళవికా మాట్లాడు ఏమైనా మాట్లాడు ఈమధ్య బస్సు మరీ తొందరగా పరిగెడుతోంది కదూ. స్టాపు తొందరగా వచ్చేస్తోంది" అన్నాడు

మాళవికకు నవ్వు వచ్చింది అదే దూరం అదే కాలం స్నేహం యెంత సజీవమైంది యెంత చైతన్యవంతమయింది ఎందుకో ప్రపంచం ఆ స్నేహాన్ని అసహ

జ.గా అసత్యంగా తలుస్తుంది ఆక్షణంలో ఆమెకి ఆ స్నేహం కోసం చచ్చిపోవాలనిపించింది. అంతా ఎమోషనల్ అనుకోవచ్చు కానీ ఆ మధురబంధంలో యెంత తియ్యదనం, శక్తి, దైవత్వం, వెలుగు, థ్రిల్, ఆనందం, ఎక్సైట్‌మెంట్, విగర్ చేదు ఎందరికి తెలుసు! ఆటంలో చెట్ల ఆకులు రాలిపోయినట్లు, సూర్యుడు పొద్దు వాలికి జారిపోయినట్లు ఒకనాడే యధ్వసం గతించిపోతుంది. అపుడు వెనక్కి తిరిగి చూసుకుంటే జీవితం నిస్సారంగా వృధథాయిన యెడారిలా తోచకపోదు. వార్ధక్యన్ని వేయి శుభాశంసలతో ఆహ్వానించగలగాలి ఎంతమందికి అనుభూతి అవగాహన. సరిగ్గా నెలరోజులు ? ఆ తర్వాత అతనెవరో ? తనెవరో ! చదువు, భవిష్యత్ గూర్చి ప్రణాళికలు, ఉద్యోగం, వివాహం, పిల్లలు జీవితం యెంతు నిడువైనది. ఒక్కసారిగా మాళవిక గుండెల్లో గుబులు ఆవిరించింది ఇది ప్రేమకాదు. ఈ యిష్టానికి ఒక స్పష్టమైన రూపులేదు. ఇకపై అతనిని ఎక్కువగా చూడటం పడదు అనే ఆలోచన కనేస్తోంది. అలా అని జీవితం అంతా అతనివెంట నడవలేదు తన జీవితం గురించి భవిష్యత్తుగూర్చి తన అభిప్రాయాలు తనకున్నాయి ఈ కొద్దిపాటి కలయిక మిగిల్చిన అనుభూతి, తీయదనం, విషాదం ఇదో అపురూపమైన అనుభవ రేపు తనని జీవితం ఎక్కడికో తీసుకుపోతుంది. బహుశా అతనిని తిరిగి కలుసుకోలేకపోవచ్చు కూడా. అయినా తన గుండె మారుమూలల నుండి "సుధాంశ్" అనే మంచి స్నేహితుడుండేవాడు అని మార్మోగుతూనే వుంటుంది. తీయని అనుభవం దేవుని పరిచయం ఏ కవి వాక్యాలు ఇవి అనుపమ విషాద సంగీతం



తనకి ఆనందాన్ని మిగులుస్తుందా? కనే హృదయం తెల్లకాగితంలా వుండాలిట అందుపై కొన్ని సిరా చుక్కలు పడ్డాయి. రేపు తను భర్తా పిల్లలతో హాయిగా వుండే వేళ తన్నలుముకునే ఈ స్మృతి పరిమళం ఎటువంటి రూపుదాలుస్తుందో? భగవంతుడా!

సున్నితమైన శరీరమే కాక ఆడదానికి సున్నితమైన గుండెనెందుకిచ్చావయ్యా ఈ గులాబిపూమెత్తదనంమాటున వివేకం అనే ముళ్లెందుకు పెట్టావయ్యా ఇది ప్రేమ అని తనను తను నమ్మించుకుని అతన్ని నమ్మించగలిగితే యెంత బాగుండును! కాని ప్రేమకీ- తొలివలపుకి మధ్యగల ఆ సున్నితమైన తేడా, తేడా తనకి బాగా తెలుసు అలా నమ్మించాలనుకోడం తనని తాను వంచించుకోడమే కాక అతన్ని వంచించడమే అవుతుంది

తప్పదు! ఈ కలయిక మిగిల్చే ఆనందం తృప్తితోపాటు అవి మిగిల్చే జ్వాల. భర్తీ కాలేని లోటు వంటరితనంలో తనకు తప్పవు అయినా ముందులో ఎక్కడో పరిపూర్ణత వుందనిపిస్తోంది. కాలంతోపాటు పూచికపుల్లలా కొట్టుకుపోడంకన్నా యీ విలక్షణత తనకు సంతృప్తినే మిగులుస్తోంది

సుధాంశ్! ప్రతి ఆకర్షణా వికర్షణలోంచే జనిస్తుందా? ఒకప్పుడు తనని సూటిగా విమర్శించిన మనిషి, ఏడిపించిన మనిషి తనంటే పట్టనట్లున్న మనిషి ఇపుడు తన ఆలోచనలో భాగం — అనుభవంలో భాగం-

"మొదటిసారిగా నా గుండె లోతుల్లో పుట్టిన
స్నేహితుడా! ఆ క్షణంలో అతి
సున్నితంగా ప్రకంపించిన నా గుండె
లయను తప్పకుండా నీ జ్ఞాపకం
మోసుకొస్తూనే వుంటుంది.
ఈ గుర్తు, ఈ ఛాయ నన్నెప్పటికీ
విడదు అది మధురమైనా-
విషాదమైనా -
నిన్ను నేనెంత పోగొట్టుకుంటానో
ఎలా నీకు చెప్పను నేస్తం!
నాలో చెలరేగే ప్రతి ఆలోచనా తరంగాన్ని
నాకు నచ్చిన పాటలీ
మనస్సుకి పట్టిన సంఘటనలని
పంచుకున్న మిత్రుడా!
నీవు లేని శూన్యాన్ని దేనితో పూరించను?
ఇకపై నీవుండవన్న ఆలోచనా
ఇకపై మనం కలవమన్న భావనా
కేవలం యీ జ్ఞాపకం మాత్రమే
సజీవమైందన్న తలపూ
నిన్నెంత విచలితను చేస్తున్నాయో
ఎలా చెప్పను?
ఐ మిస్ యూ రియల్లీ మై ఫ్రెండ్!
ఐ రియల్లీ మిస్ యూ!!!

అంకితం!
ఇపుడే విరుస్తున్న మొగ్గలు
"...పటి యువతులు" నా పిల్లలు
అరవింద, యామిని, శిరీషకు;
ప్రేమకూ- ఇన్ఫాట్యుయేషన్‌కు గల
తేడా మీకు బాగా తెలుసు.
అలాగే
ఈ వివ్వత్‌లో
అభిమానానికీ, వ్యామోహానికి
మధ్యగల భయంకరమైన
అగాధం మీకు తెలియాలని
ఆశిస్తూ - అమ్మ!

❋


తపోధనుడు!
కిషన్
ఆపదలో నున్నాడ...
వేడెద నను కాపాడ
స్వామీ! కళ్ళు తెరవ్వేమీ?
ఎవరివోయి నీవు?
ఇటకేల వచ్చినావు?
వివరించినచో నీ వ్యధ
తరుణోపాయంబు సూచించెద!
వేగలేక
పోవుచున్నాను
గయ్యాళి భార్యతో...
విముక్తి మార్గం చెప్పెదరని
వచ్చితి నాశతో
చాల్లే గాని
ఆపవయ్యా సోది!
అది తెలిస్తే నాకెందు
కీ తిప్పలు? ఫో! ఇక దక్కొంచి!

ఇంద్రుణ్ణి పదవీభ్రష్టుణ్ణి చేసిన బ్రహ్మహత్యా పాతకం....?



దేవ రహస్యాలు

ముంగర శంకరరాజు

"నీకు సమ్మతంబుగాగ
సప్తర్షి గణము
నాయందలంబు మోవ
నరుగుదెంతు...."

(తిక్కన)

అఖిల భువన మహాతల రసాతలం మొదలు ఈరేడు లోకాల్లో ఎక్కడ ఎవరు ఎప్పుడు నూరు యజ్ఞాలు చేసినా నాలుగేళ్ళు గట్టిగా కళ్ళు మూసుకొని తపం చేసినా, లేదా నలుగుర్ని కూడ గట్టుకొని బలం సంపాదించినా అలాంటి ప్రతివాడు ఇంద్ర పదవి కాజెయ్యడానికి అర్రులుసాచి అంగవెయ్యడానికి ఆయత్త మయ్యేవాడు. అలాంటి ఉపద్రవ కారుల నుండి ఇంద్రుడు అహరహం వేయి కళ్ళతో తన గద్దెను కాపాడుకుంటూ వచ్చాడు. అయినా ప్రమాదం యే మూల నుండి యే రూపంలో యెప్పుడు వచ్చి పడుతుందో ఊహించడం కష్టమే. ఒక సారి ఇంద్రుడు తనకు స్నేహితుడుగా వుంటున్న వృత్రుణ్ణి-మున్ముందు వానివల్ల తన పదవికి ముప్పు రావచ్చునేమో అన్న అనుమానం వచ్చి-మోసం చేసి సముద్రం నురుగుతో ఊపిరి అడక్కుండా కొట్టి వృత్రుణ్ణి చంపేశాడు. ఏ హత్యాదోషం నుండి అయినా తప్పించుకోవచ్చు కాని బ్రహ్మ హత్యాపాతకం నుండి తప్పించు కోగలడా? వృత్రుణ్ణి చంపిన బ్రహ్మహత్యా పాతకం పిశాచంలా వెంటబడి తరమగా దేవరాజు ఇంద్రుడు బ్రతుకు జీవుడా అంటూ ప్రాణాలు చేతబట్టుకొని లోకాల



మీద పరుగెత్తి పరుగెత్తి తుదకు పెద్ద మడుగలో జొరబడి ఒక తామర తూడు రంధ్రలో ముడుచుకొని దాక్కున్నాడు.

అక్కడ దేవలోకంలో రాజు పరారైనందున ఇంద్రాసనం ఖాళీగా వుండిపోయింది. అప్పుడు మునులూ దేవతలూ వరుసగా మంతనాలు చేసి చివరకు మానవుడైన నహుషుణ్ణి ఇంద్రపదవికి అన్ని విధాల తగినవాడని నిర్ణయిస్తారు. అంత గొప్ప పదవి చెలాయించే తాహతు తనకు చాలదేమో అని నహుషుడు తొలుత వెనుకంజ వేశాడు అయినా దేవతలు తమకున్న శక్తుల్లో తలాకొంత నహుషునికిచ్చి అతన్ని శక్తివంతునిగా చేసి ఇంద్రలోకాధిపత్యం అంటగట్టారు

ఇంద్రుడు పదభ్రష్టుడు కావడం అతని స్థానంలో నహుషుడు దేవరాజు కావడం దేవతలకు-మునులకు చాలామందికి కంటగింపు అయింది. నహుషుణ్ణి పదభ్రష్టుణ్ణి చేయడానికి పూనుకున్నారు. బృహస్పతీ అగస్త్యుడు అగ్ని మొదలైన పాత ఇంద్రుని అభిమానులు- నహుషుని పదవి ఊడగొట్టేందుకు చాటుగా ప్రయత్నాలు కొనసాగించారు తొలుత వారు వైకుంఠంలో వున్న విష్ణుమూర్తిని దర్శించి "ఆది నుండీ మీ అభిమానాన్ని చూరగొన్న ఇంద్రుడు ఇబ్బందుల్లో వున్నాడు. అతనికి మీరు ఓ దారి చూపించవలసిం-" దంటూ ప్రార్థించారు

"అవునయ్యా బ్రహ్మహత్యా దోషం అనేది ఒకటి అడ్డు వచ్చినందువల్ల అప్పుడు ఆయనకు యేమీ సాయం చేయలేకపోయాను మొదటి ప్రయత్నంగా మీరు ఇంద్రునిచేత అశ్వమేధయాగం లాంటి ఓ తంతు జరిపించి బ్రహ్మహత్యా దోషం దులిపేసుకున్నట్లు చేయండి ఈలోగా దేవలోకంలో యేమయినా మార్పులు వచ్చినపుడు సమయం చూచి ఆయనకు ఉద్యోగం వచ్చేటట్లు చూస్తాం" అని చెప్పాడు విష్ణుదేవుడు

విష్ణుదేవుని సలహా మేరకు దేవముని బృందం ఎక్కడో మారుమూలగా వున్న ఇంద్రుణ్ణి వెతికిపట్టి ఆయనచేత ఆదరా బాదరా ఓ యజ్ఞం లాంటిది జరిపించి దేవలోకానికి తమవెంట తీసుకొచ్చారు. కానీ అక్కడ సర్వశక్తులూ సమీకరించుకొని ఇంద్రాసనంపై వెలుగొందుచున్న నహుషుని తేజస్సు చూచిన ఇంద్రుడు భయంతో హడలిపోయి మళ్ళీ పరుగెత్తి వెళ్ళి మడుగులో దాక్కున్నాడు.

అక్కడ దేవలోకంలో గద్దెనెక్కిన నహుషుడు క్రమక్రమంగా దేవలోక భోగవిలాసాలకు బాగా అలవాటు పడ్డాడు. రంభ-ఊర్వశి-మేనక ముద్దు[illegible] వంటి అందకత్తెలను వరుసగా రప్పించి విసుగెత్తిన నహుషుడు చివరకు శచీదేవిని తన శయ్యకు రమ్మని పిలిచాడు పాత ఇంద్రుని భార్య అయిన శచీదేవి నహుషుని పిలుపు నందుకొని నేరుగా బృహస్పతి ఇంటికి వెళ్ళి ఆయనతో సంప్రదించింది అక్కడనుండీ ఇంద్రుడు దాగి వున్న చోటు వెతుక్కుంటూ వెళ్ళి అతనితో రహస్యాలోచన చేసింది. అటుపైన తిరిగి వచ్చి నహుషునికి తన సమ్మతిని ఈ విధంగా తెలియ చేసింది.

"ఘనత వహించిన కొత్త ఇంద్రుల

వారు మా పొందు కోరడం మాకెంతో ముదావహం. మా యంతస్తుకు మా హోదాకు తగినట్లు నహుషమహారాజు సప్తర్షుల చేత పల్లకీ యెత్తించుకొని మా గృహానికి విచ్చేయవలసిందిగా మా వేడికోలు" అని ఇంద్రాణి నహుషునికి వర్తమానం పంపించింది.

శచీదేవి ఆహ్వానం అందుకొని నహుషుడు ఉబ్బి తబ్బిబ్బయ్యాడు. వెంటనే దేవరాజు పల్లకీ మోయడానికి రావలసిందిగా సప్తర్షులకు ఉత్తర్వు జారీచేశాడు.

కొత్తరాజు నహుషుడు బ్రాహ్మణుల మంత్రాలు గౌరవించడం లేదని అప్పటికే మునుల వాడల్లో వదంతులు పుట్టాయి. దానికితోడు అగస్త్యుని వంటి మహామునుల్ని అందలం యెత్తడానికి బోయీలుగా రమ్మనడమా! మునుల్లో గుసగుసలూ కోపాలూ బయలుదేరాయి. అయినా దేవరాజు ఆజ్ఞ ఉల్లంఘించడానికి వీలు కాదు కాబట్టి యేడుమంది ఋషులు అయిష్టంగానే పల్లకీ మోయడానికి పూనుకున్నారు.

నహుషుడు అందంగా అలంకరించుకొని అందలమెక్కి మునివాహనుడై శచీదేవి భవనం వైపు ప్రయాణం సాగించాడు. ఇంద్రాణి శచీదేవి ఇల్లు అక్కడికి కొంచెం దూరంగా వుంది. హుటాహుటిని వెళ్ళి శచీకాంత కమ్మని కౌగిలిలో వాలిపోదామని అంతకంతకూ ఆత్రపడుతున్న నహుషునికి మునుల నత్తనడక దుర్భరంగా తోచింది. వారిది మరీ మొండి నడకగా కనబడింది. ముందు పక్క మేనా మోస్తున్న ముసలి అగస్త్యుడు కావాలనని కుంటినడక సాగించడం చూసిన నహుషునికి వళ్ళు మండి— 'సరసరా ముందుకు సాగవయ్యా' అంటూ కాలితో ఆయన వీపుమీద ఓ తన్ను తన్నాడు. అగస్త్యునికి సాకు దొరికింది. దడాల్న పల్లకి కిందపడేసి గుడ్లురిమి కోపంతో నహుషుణ్ణి చూచి, 'సరసరా సాగి పొమ్మంటూ నన్ను కాలితో తన్నావు కనుక నువ్వు ఈ క్షణమే సరసరా నేల ప్రాకే సర్పమైపోదువు గాక—' అని ఠక్కీమని శపించేశాడు అగస్త్యుడు. పాపం నహుషుడు వెంటనే ఓ పెద్ద దాసరి పాముగా రూపొంది దేవలోకం నుండీ జారి భూలోకంలో దబ్బుమంటూ వచ్చి నేలపై పడిపోయాడు.

ఆ వెంటనే అక్కడ దేవలోకంలో వున్న బృహస్పతీ-అగస్త్యుడూ ఇంద్రుడు ఎక్కడ వున్నాడో వెతికి తీసుకురావలసిందంటూ దిక్పాలురిని దిక్కులకు తరిమారు. ఇంద్రుడు వచ్చాడు. ఆయన్ని ఇంద్రాసనంపై తిరిగి కూర్చుండబెట్టి మునులు దేవతలు సురాపాన వినోదాలతో దివ్యంగా వేడుకలు చేసుకున్నారు.

ఆ విధంగా కొత్తరాజును శస్త్రంతో కూలదోసి పాతరాజును మళ్ళీ గద్దె నెక్కించారు దేవమునులు.

పగలు మామూలు మనిషిలాగే వుండి చీకటి పడగానే మనిషినే కొరుక్కుతినే అతన్ని గుర్తుపట్టడం ఎలా?



ర్యాబ్

గణపతిశాస్త్రికి నిద్రపట్టడంలేదు. ఎంత మరచిపోదామన్నా మధ్యాహ్నం సంగతులే గుర్తుకు వస్తున్నాయి. మధ్యాహ్నం బ్రేక్ అయిన తర్వాత, అయిదో పీరియడ్ జరుగుతోంది. ఆ నెల జీతాల బిల్లులపైద సంతకంచేసి, ప్రక్కన పెట్టి నాలుగయిదు 'ఎరండ్' లీవు చీటీలో చదివి రిమార్కులు రాసి ఫైలులో పెడుతుండగా, త్రీ టౌన్ పోలీసు స్టేషను సబ్ ఇన్స్పెక్టరు స్వింగ్ డోర్సుమీద 'టకటక' కొట్టి లోపలికి వచ్చాడు.

పీక్ కేప్ తీసి టేబులుమీద పెట్టి, గణపతిశాస్త్రికి ఎదురుగా కుర్చీలో కూర్చున్నాడు. కళ్ళద్దాలలోనుంచి గణపతిశాస్త్రి వచ్చిన సబ్ ఇన్స్పెక్టర్ని చూశాడు. ముప్పై ఏళ్ళుంటాయి. సన్నగా పొడవుగా వుంటాడు. మీసాలు చాలా లావుగా పెంచాడు. బుగ్గలు నిండుగా లేకపోవడం మూలాన ఆ మీసం ఎబ్బెట్టుగా వుంది. లోతుకుపోయిన కళ్ళతో కనుగ్రుడ్లు, లోతు నూతిలో ఎండకు ప్రకాశించే నీళ్ళలా మెరుస్తున్నాయి.

"మీరే హెడ్మాస్టరు గణపతిశాస్త్రి అనుకుంటాను" సబ్ ఇన్స్పెక్టర్ అడిగాడు.

"నేను త్రీ టౌను పోలీసు స్టేషను సబ్ ఇన్స్పెక్టర్ని. వీరాచారిగారి పిల్లవాడు కనపించడంలేదు! ఆ అబ్బాయి మీ స్కూలులోనే 8వ తరగతి చదువుతున్నట్టు అతడి గురించి మీరేమైనా చెప్పగలరా?"

"తొమ్మిదివందల మంది చదువుతున్నారీ స్కూల్లో. ఎనిమిదవ తరగతిలో



నాలుగు సెకన్లాయి అతను ఏ సెషినో

సబ్ ఇన్స్పెక్టరు ప్యాంటు పాకెట్టులో నుంచి ఒక ఫోటో తీశాడు గణపతిశాస్త్రి ఫోటో పరిశీలనగా చూశాడు ఎప్పుడూ చూసిన గుర్తులేదు ఆ ఫోటోలో కుర్రవాడు అందరిలాగానే వున్నాడు ప్రత్యేకత ఏమీ లేదు

"ఇప్పుడు క్లాసులు నడుస్తున్నాయి. అయిపోగానే 8వ తరగతి క్లాసు టీచర్లను అడుగుతాను కొంచెంసేపు వెయిట్ చేయండి"

"ఎక్కువసేపు కూర్చోడం కుదరదు ఇలాంటి కేసులు ఇంకా రెండున్నాయి. రెవరెండు జాన్ మిసాయా స్కూలుకెళ్లాలి తర్వాత మున్సిపల్ హైస్కూలుకెళ్ళి దర్యాప్తు చేయాలి... వెంటనే ఆ టీచర్లను పిలిపించగలరా?"

"ఏమిటీ, ముగ్గురు తప్పిపోయారా? ఇప్పుడే పిలిపిస్తాను. ఈ ముగ్గురూ కలిసి ఏ వూరికన్నా వెళ్ళారేమో! టీనేజ్ కుర్రాళ్ళు కదా! ఎడ్వెంచర్ చెయ్యాలని అనిపించే వయసు...

సబ్ ఇన్స్పెక్టరు మాట్లాడలేదు రెండు రోజులనాటి పేపరు కటింగులో ఇలా వుంది అది తీసి గణపతిశాస్త్రికిచ్చాడు.

ఈ దరిద్రుల ఆవేదన ఎవరైనా వింటారా?

కడుపులో ఆకలిమంటలు. నిద్రలోనైనా చల్లార్చుకుందామంటే వీలులేని పరిస్థితి. పగలంతా ఎక్కడో రెక్కలు ముక్కలు చేసుకుని పావలా డబ్బుల్తో గంజి కాచుకుని నిండీనండని కడుపుతో నిద్రలోకి జారుకున్న తల్లి...తెల్లవారిన తర్వాత తన ప్రక్కలో పిల్లవాడు కనపడకపోతే, ఆమె హృదయం ఎలా వుంటుంది? నోరులేని పసికందుల్ని ఎవరు ఎత్తుకుపోతున్నారు? నాలుగైదు రోజులుగా జరుగుతున్న ఈ ఘోరం గురించి అధికారులకు విన్నవిస్తే, వాళ్ళు గిమ్మకు నీరెత్తినట్టుగా మౌనంగా వున్నారు. ఇదే ఏడు అంతస్థుల మేడలో తమ చంటిపిల్లల్ని ఎత్తుకుపోతే, ఈ అధికారులు ఇలాగే నిర్లక్ష్యం చేస్తారా?...

ఇంకా ఈ వార్త కొనసాగుతోంది అలా...

గణపతిశాస్త్రి అది చదవడం పూర్తి చేశాడు. నలుగురు క్లాసు టీచర్లు లోపలికు వచ్చారు. లోపల వున్న పోలీసు సబ్ ఇన్స్పెక్టర్ను చూసి ఒకక్షణం ఆశ్చర్యంతోను. భయంతోను బిగుసుకుపోయి మళ్ళీ సర్దుకున్నారు

గణపతిశాస్త్రి తన సబార్డినేటు ఉపాధ్యాయులకు విషయం వివరించి, సబ్ ఇన్స్పెక్టరు ఇచ్చిన ఫోటో చూపించాడు.

"వీడు నా క్లాసులో చదువుతున్నాడు. విశ్వాచారి. మూడు నాలుగురోజుల నుంచి అబ్సెంటే!"

ఆ నలుగురు క్లాసు టీచర్లలోనూ ఒకరన్నారు

ఆ టీచర్ని కొన్ని ప్రశ్నలడిగిన తర్వాత, వెళ్ళడానికి ఉద్యుక్తుడవుతూ సబ్ ఇన్స్పెక్టర్ లేచాడు

"విశ్వాచారి ఏమయినాడండీ?" సబ్ ఇన్స్పెక్టరును ఆ టీచరు అడిగాడు.

"అదేకదా ఇన్వెస్టిగేట్ చేస్తూంట!

వీడొక్కడే కాదు ఇంకా ఇద్దరు కనబడటం లేదు"

"పేపరులో వేసిన పసిపిల్లల అపహరణ సంగతి..." గణపతిశాస్త్రి అడిగాడు

"అదే ఇన్వెస్టిగేషనులోనే వుంది వారం నుంచి మళ్ళీ కొత్త కేసులేమీ లేవు పిల్లల్ని ఎత్తుకుపోయే ముఠా ఏదో ఈ పనులు చేస్తోందని మా అనుమానం"

"పిల్లల్ని ఎత్తుకుపోయి ఏం చేస్తారు?" విశ్వాచారి క్లాసు టీచరు అడిగాడు

"కాళ్ళు చేతులు విరిచేసి, ముష్టివాళ్ళుగా మార్చి, పట్టణాలలో అడుక్కోడానికి వాడుకుంటారు"

"పెద్దవాళ్ళయితే ఫర్వాలేదు. మరీ చిన్నపిల్లల్ని ఎందుకు ఎత్తుకుపోతున్నట్టు?"

"అదే మాకు అంతుపట్టడం లేదు ఏదైనా కల్ట్ (మత సంబంధమైన ఒక తెగ) ఈ పిల్లల్ని బలికి వాడుతున్నారా? అనే కూడా మా అనుమానం"

గణపతిశాస్త్రి, మిగిలిన నలుగురు టీచర్లు, కొంచెం దూరంలో శ్రద్ధగా వింటున్న ప్యూన్లు, ఇబ్రహీం, జగయ్య భయంతో కొయ్యబారిపోయారు గణపతి శాస్త్రి ఒక్కగానొక్క కొడుకు స్వయం ప్రకాష్ నలుగురు టీచర్లకు పిల్లలున్నారు పదహేను ఏళ్ళలోపు పిల్లలే! ఇబ్రహీంకి ఎనిమిది మంది జగయ్యకు ఆరుగురు పిల్లలు వాళ్ళ మనసులు ఎక్కడో వున్నాయి తమ పిల్లలతో ఒకొక్కళ్ళు గురుకు వస్తున్నారు వీళ్ళంతా క్షేమంగా వున్నారా? జాగ్రత్తగా ఉండమని చెప్పాలి! అనుకున్నారు అంతా

సబ్ ఇన్‌స్పెక్టరు వెళ్ళిపోవడం ఎవరూ గమనించలేదు

* * *

సన్నటి బెడ్‌లైటు వెలుగులో గణపతి శాస్త్రి గది అంతా చూశాడు నాలుగు అడుగుల దూరంలో వెంకటలక్ష్మి నిద్రపోతూ వుంది భర్తకు మనసంతా గందరగోళంగా వున్నట్టు ఆమెకు తెలీదు కొంచెం ఎడంగా స్వయంప్రకాష్ నిద్రపోతున్నాడు అమాయకంగా నిద్రపోతున్న స్వయం ప్రకాష్‌ను చూశాడు గణపతిశాస్త్రి పందొమ్మిదేళ్ళ నూనూగు యవ్వనంలో వున్నాడు ఇంటర్ పూర్తిచేసి బి.ఎస్‌సి



అప్పారావు లేడు

బదులు

"నీ కళ్ళు చేపకళ్ళు, స్వరం కోయిలస్వరం, నడక రాజహంస నడక" కామాక్షిని వెంబడిస్తూ అంటున్నాడు అప్పారావు

"నా అన్న పోలీసాఫీసరు నా చెప్పులు బాటా చెప్పులు" అని బదులిచ్చి కామాక్షి వెనక్కి చూసింది.

—సత్య ప్రశాంత్ (హైదరాబాద్)

మొదటి సంవత్సరంలో చేరాను. అందువ్వరి ఇరుగుపొరుగు పొంకపు దివ్యంగా వున్నా, ఆరోగ్యంగా వున్న కొడుకుని చూసి గణపతిశాస్త్రి గుండె కుదుటపడింది. స్వయంప్రకాష్ ఇంకా చిన్నపిల్లవాడు కాదు. తను అనవసరంగా భయపడుతున్నాడా?

తేలికపడ్డ మనసుతో గణపతిశాస్త్రికి మాగన్నుగా నిద్రపట్టింది. ఏదో చప్పుడు అయింది. ఉలిక్కిపడి లేచాడు. వీధి తలుపు తెరచి వుంది. స్వయంప్రకాష్ అప్పుడే వీధిలోకి అడుగుపెట్టాడు. స్వయంప్రకాష్ బయటకు వెళ్ళవలసిన అవసరం లేదు. టాయిలెట్స్ లోపలే వున్నాయి.

గణపతిశాస్త్రికూడా లేచాడు. టేబుల్ పైన కళ్ళజోడు తగిలించుకుని బయటకు వచ్చాడు.

బయట పగలుగా వుంది. పిండారబోసినట్లు వెన్నెల. చెట్లు ఆకుపచ్చటి నీడలా. చెట్ల క్రింద పాములు పడుకున్నట్లు నల్లటి పొగమంచు తెర.

స్వయంప్రకాష్ ఇంటి గేటు తలుపు తీసుకుని బయటకు వెళ్ళాడు. వ్యంకట్ రెడ్డిగారిల్లు, తన యింటి ఎదురుగా. ఆయన పట్నంలో వున్నా, పాడిచేస్తూ వుంటారు. పెద్ద ఇంటి కాంపౌండులో వేపచెట్టు క్రింద గడ్డిమేటు ప్రక్కన రేకుల షెడ్డులో కొన్ని గేదెలు. ఆవులు. ఇంకా కొంత దూరంలో కోళ్ళఫారం.

అంతా నిశ్శబ్దంగా వుంది.

నీడలో నిలబడ్డాడు గణపతిశాస్త్రి. స్వయంప్రకాష్ రెడ్డిగారి ఇంటి ఆవరణలో ప్రవేశించాడు.

చప్పుడు కాకుండా వెంబడించాడు గణపతిశాస్త్రి. బయట చలికి కాళ్ళ చేతులు కొంకర్లుపోతున్నాయి.

స్వయంప్రకాష్ కోళ్ళ ఫారంలోకి వెళ్ళాడు. చిన్న కోడిపిల్లను ఒకదాన్ని తీసుకువచ్చాడు. వేపచెట్టు క్రింద గడ్డి మేటునానుకుని స్వయంప్రకాష్ దాని పీక కొరికాడు.

కాలికింద భూమి కదిలిపోతూండగా, గుడ్లు పెద్దవి చేసుకుని చూస్తూ వుండిపోయాడు గణపతిశాస్త్రి. జీవితంలో వూహించని షాక్ అది. కనురెప్ప వేయకుండా చూస్తున్నాడు.

గణపతిశాస్త్రి ఉలిక్కిపడ్డాడు. సన్నటి పైపులోనుంచి వచ్చినట్టుగా శబ్దం. త...ద...ధ... ఆ శబ్దం పెద్దదయింది.

చీకటిలో వున్న గణపతిశాస్త్రి ఆ శబ్దానికి కారణం తెలిసింది.

నల్లటి మోటరుసైకిలొకటి రోడ్డుపైనుంచి దూసుకుపోయింది.

* * *

"మీరు సరిగ్గా చూశారా? పల్లెటూరి కోసం బయటికి వెళ్ళి వుండొచ్చుగా" గణపతిశాస్త్రి చెప్పినది విని డాక్టర్ పాటిల్ అన్నాడు.

"ఒడుదుడుకులు లేకుండా రొటీన్‌గా సాగిపోతుంది నా జీవితం. ఒక చిన్న రాయి విసిరినా, ఆ అలలు ఎక్కువగా అనిపిస్తాయి నాకు... చిన్న పోలీస్ అధికారి ఒకరు మా స్కూలుకి వచ్చి తప్పిపోయిన వాళ్ళను గురించి వాకబు చేస్తూ చెప్పిన విషయాలు నెమరువేసుకుంటున్నా. నాకు నిద్రపట్టలేదు నేను పూర్తిగా మెల

కుమారై వున్నాడు" గణపతి శాస్త్రి అన్నాడు.

"మిస్టర్ శాస్త్రి...మీరు శుద్ధ శాకాహారులా? అడిగానని ఏమీ అనుకోవద్దు... ఆహారపు అలవాట్లకు, కులానికి లింకె ఎప్పుడో పోయింది"

"నేను ఇంకా సనాతన సాంప్రదాయాలు పాటిస్తూనే వున్నాను. కాని హోటల్లోను, మా సహవాసంలోను, మంచి చెడు నాకంతగా తెలియవుగాని. నేను గుడ్డుకూడా ముట్టను - నా భార్య పరమ భాగవతురాలు నిప్పునుకూడ కడిగి దానికి మడి కడుతుంది. అటువంటి మా ఇంట్లో, ఒక్కగా నొక్క కొడుకు... ఇలా చేశాడంటే.."

"ఇప్పుడు కాలేజీలో చదివే కుర్రాళ్ళతో సరదాగా అలవాటు చేసుకుంటాడు..." తేలిగ్గా అన్నాడు డాక్టరు పాటిల్.

"వండినది తింటే అదో వింత కాదు బతికున్న దాని మెడవిరిచి. పచ్చిగా..."

అదిరిపడ్డాడు డాక్టర్ పాటిల్.

"పచ్చిమాంసం తిన్నాడా?... యూ మీన్ రా మీట్.."

"అవును...

ఆలోచనలో పడ్డాడు డాక్టరు

"మిస్టర్ శాస్త్రి! అడిగానని ఏమను కోకండేం? మీ అబ్బాయి మీరు కన్న వాడేనా? లేక దత్తతలాంటి వేమైనా..."

"నా భార్య నవమాసాలు మోసి కన్న దండీ..." చెబుతున్న గణపతి శాస్త్రికి హఠాత్తుగా ఏదో గుర్తుకు వచ్చింది.

పందొమ్మిదేళ్ళ క్రితం జరిగింది చెప్పాడు

"ట్రాన్స్‌ప్లాంట్ ఎవరు చేశారు?"


"ప్రొఫెసర్ జెకిల్ జాన్సన్... పెద్ద హాస్పిటల్లో..."

"ఏదీ...ఆ అమెరికన్"

"అవును..." చెప్పాడు గణపతి శాస్త్రి.

"మా పెళ్ళయి పన్నెండేళ్ళయింది. ఇంతవరకు పిల్లలేరు. కాపు నిల్వయి మూడు. నా భార్యకు ఇపుడు తొమ్మిది వస్తున్నాయి. ఎన్నో మందులు హార్మోను

ఎలుకల ప్రతాపం



అరుణాచల్ ప్రదేశ్‌లో ఎలుకల జోరు పెరిగిపోయిందట! పొలాల్లో స్వైర విహారం చేస్తున్న ఎలుకలకు భయపడి...పంటల సంగతి మర్చిపోయి రైతులంతా ఇళ్ళల్లో కూర్చుంటున్నారంటే...నిజంగా మనం నమ్మలేం! మీరు నమ్మినా...నమ్మకపోయినా ఇది నిజమే! ఆ మధ్య అరుణాచల్ ప్రదేశ్ ముఖ్యమంత్రిగారు, యుద్ధ ప్రాతిపదిక మీద ఏర్పాట్లుచేసి. ఎలుకల్ని చంపేస్తామని అందరికీ హామీ ఇచ్చారట! చూద్దాం...! మనుషులకూ...ఎలుకలకూ, ఎటువంటి కురుక్షేత్రం జరుగనున్నదో!

—గురు

థిరపీ కూడా పొందాం. మాకు పాడీపంటా లేకపోయినా ఇల్లు, వాకిలీ వున్నాయి. నెలకు ఐదువందల జీతం ఇచ్చే ఉద్యోగం. మాకిద్దరికీ ఎటువంటి అనారోగ్యమూ లేదు గ్రుడ్డు తింటే మంచిదంటే ఏం మంచో చెప్పమన్నాను. ఎంతయినా శ్రోత్రియ బ్రాహ్మణ్ణి మా నాన్నగారి హయాం వరకు వైదిక వృత్తే ఇలా గవర్నమెంటు వుద్యోగాల్లో ఎవరూ లేరు"

అమెరికన్ డాక్టర్ జకిల్ జాన్సన్ దగ్గరికి పంపించాడు గణపతిశాస్త్రి డాక్టరు ఎంతో అనుభవమూ పేరుగల జాన్సన్ నిరంతరం ఏదో ప్రయోగాలు చేస్తూ వుంటాడు

నవ్వుతూ చూశాడు డాక్టర్ జాన్సన్

"మీ రిపోర్టులన్నీ చదివాను. స్పెర్మ్ కౌంట్, మొటిలిటీ చాలా హెల్తీగా ఉన్నాయి. అయితే మీ భార్యాగారిలో లోప వుంది ఓవరీస్ నుండి యుటేరస్‌కి వెళ్ళే ట్యూబ్స్ డిఫెక్టివ్... అయినా భయం లేదు"

జాన్సన్‌తో ఆ తర్వాత నాలుగు రోజులు గణపతిశాస్త్రి వెంకటలక్ష్మి హాస్పిటలులోనే వున్నారు. బి ఏ చదువుకున్న గణపతిశాస్త్రి జాన్సన్ చెబుతున్న మెడికల్ టెర్మ్స్ అర్థమయినట్టు లేదు. గణపతిశాస్త్రి రేతస్కణాల్ని, డిఫెక్టివ్ ట్యూబ్స్‌ను బైపాస్ చేసితీసిన ఓవరీస్‌తో జత చేసి, ఇన్‌క్యుబేటర్లో పెట్టాడు జాన్సన్ ఫలదీకరణమైన తర్వాత. ఆ ఫలదీకరణ చెందిన అండాన్ని యుటేరస్‌లో ఇంప్లాంటు చేశాడు డాక్టర్ జాన్సన్ అలా ఫలదీకరణ చెందిన అండం లో వెంకటలక్ష్మి గర్భంలో మామూలుగా పెరిగి తొమ్మిది నెలల తర్వాత స్వయంప్రకాష్ పుట్టాడు.

"తల్లిదండ్రుల నుండి 'హెరిడిటరీ'గా కొన్ని లక్షణాలు ప్రాణి పుచ్చుకుంటాం మనం అందరం. మీ తరివునగాని, మీ ఆవిడ తరపునగాని, ఎవరో పచ్చిమాంసం తినే గుణం కలిగిన వారుంటారు అందుకే ఇలా అయివుంటుదని నా అనుమానం. నాకు జెనెటిక్ ఇంజినీరింగ్ అంత ప్రవేశం లేదు ఈ పదేళ్ళలో ఎన్నో మార్పులు వచ్చాయి ఆ శాస్త్రంలో. మీరు అంత పట్టుదలగా వుంటే ఆ ప్రొఫెసర్నే అడగాలి" డాక్టరు పటేల్ సలహా ఇచ్చాడు

గణపతి శాస్త్రికి చాలా పట్టుదలగా వుంది

ఆ ప్రొఫెసర్ని చూడాలి అనుకున్నాడు గణపతిశాస్త్రి స్వయంప్రకాష్‌ని ఆ రోజు నుంచి పరిశీలనగా చూస్తున్నాడు స్వయంప్రకాష్ ఏమీ జరగనట్టే వుంటున్నాడు.

*   *   *

స్వయంప్రకాష్ మరీ చిన్నవాడు కాదు కాబట్టి ఎవరూ ఏమి చేయలేరు అనుకున్న గణపతి శాస్త్రి వూహలు తలక్రిందులు చేస్తూ. వార్తాపత్రికలో ఒక వార్త పడింది.

"ఇప్పుడు యువకుల వంతు"

రెండు నెలలుగా జరుగుతున్న మనుషుల దొంగతనాలు. పసిపిల్లల వంతు అయి చిన్నపిల్లల వంతు అయి ఇప్పుడు యువకులవరకూ వచ్చింది ఎస్. కె సి. కళాశాలలో బి ఎ బి కామ్ చదువుతున్న ఇద్దరు యువకులు రెండు రోజులనుండీ కనపడడం లేదు అంతుపట్టని ఈ అపహ

రింపులకు అంతులేదా? ప్రజలు గగ్గోలు యింకా అధికార్ల చెవిన పడలేదా?

ఈ వార్త చదివిన గణపతిశాస్త్రి వులిక్కిపడ్డాడు. ఎస్.కె.సి. కాలేజీకి ఫోను చేసి తనెవరో చెప్పాడు.

"మా అబ్బాయి స్వయంప్రకాష్... బి.ఎస్‌సి. ఫస్ట్ ఇయర్ చదువుతున్నాడండీ..."

"స్వయంప్రకాష్...ఇప్పుడే రిపోర్టు వచ్చింది. అతను నాలుగువారాల నుంచి కాలేజీకి రావడంలేదండీ" అవతల కాలేజీ ప్రిన్సిపాల్ చెప్పాడు.

చెప్పులు తొడుక్కుని గొడుగు వేసుకుని ఇంటికి బయలుదేరాడు గణపతిశాస్త్రి. వెంకటలక్ష్మి బయట బియ్యం ఏరుకుంటూ వుంది.

"స్వయంప్రకాష్ ఇంట్లో వున్నాడా" భార్యను అడి-

"ఇప్పుడే ఎడ్వొకేటు రెడ్డిగారు పిలుచుకు వెళ్ళారు ఇద్దరూ కలిసి వెళ్ళారు" సమాధానం ఇచ్చింది వెంకటలక్ష్మి.


"రెడ్డిగారా? ఆయనకీ వీడికీ స్నేహం ఏమిటి?"

అప్పుడు గుర్తొచ్చింది గణపతిశాస్త్రికి. తన పౌల్ట్రీ ఫారంలో కోళ్ళు పోయిన సంగతి, దానికి స్వయంప్రకాష్ కారణం అన్న సంగతి కనిపెట్టి వుంటాడు. అందుకే పిలిచారా?

రెండుగంటల తర్వాత స్వయంప్రకాష్ వచ్చాడు.

రెడ్డిగారు రాలేదు.

డాక్టర్ జకీల్ జాన్సన్‌కి అరవై ఏళ్ళుంటాయి. అమెరికన్ హాస్పిటలుకి రెండు ఫర్లాంగుల దూరంలో అతని లేబరేటరీ వుంది. డాక్టర్ ఎడ్వర్డ్‌తోను,



స్టెపిటో తోను "హ్యూమన్ ఇన్‌ఫెర్టిలిటీ" గురించి పరిశోధనలు చేసి. తర్వాత ఇండియా వచ్చాడు.

గణపతిశాస్త్రి డాక్టరు పటేలు రాసిచ్చిన ఉత్తరం ఆయనకిచ్చాడు. తనకు ఆయనతో అయిన మొదటి పరిచయం గురించి చెప్పాడు.

"మేం శాకాహారులం. పట్టింపులు చాలా ఎక్కువ. క్రమశిక్షణలో పెరిగాం మా వంశం అంతా. అటువంటిది ఇప్పుడు నా కొడుకు సూర్యప్రకాష్ ఇలా..." అని వివరించాడు గణపతిశాస్త్రి.

లోపలికి ఫార్మాల్డిహైడ్ వాసన ముక్కుకి కొడుతోంది. పెద్దగాజు సీసాలలో ఫార్మాల్డిహైడ్ ద్రావకంలో అనేక అవయవాలు వున్నాయి.

"మిస్టర్ శాస్త్రి! డోన్ట్ వర్రీ. మన ఈ బ్రెయిన్ స్టడీ చూశారా! చాలా చాలా శాంపిల్స్. అందుకే వాటిమీద పరిశోధనలు చేస్తున్నాను. చూడండి మనిషి వయసుతో పాటు ఎలా పెరుగుతుందో, ఎంత కాంప్లెక్స్ తయారవుతుందో మెదడు. చిన్న గాజు సీసాల్లో వున్నవి పసిపిల్లల మెదడు. ఇంకా ఎదగలేదు. అందుకే ఏది మంచో ఏది చెడో తెలుసుకోలేరు. అందుకే అన్నీ తింటారు మట్టి పగ్గెరా... తర్వాత [illegible]దేళ్ళనుండి పదమూడేళ్ళ వరకు నిలకడ వుండదు ఆకలి ఎక్కువ. పదమూడేళ్ళ నుండి ముప్ఫయిఏళ్ళ వరకు పసిచాయలు పోయి. ఆలోచనాశక్తి పెరుగుతుంది. కొందరిలో ఇది అస్తవ్యస్తంగా ఉంటుంది. ముప్ఫయి దాటిన తర్వాత మెదడు పరిపూర్ణంగా తయారవుతుంది. చాలా ప్రాక్టికల్‌గా ఆలోచిస్తుంది. ఎందుకీ మార్పులు? ముప్ఫయి దాటిన తర్వాత బ్రెయిన్ ఇమగో..."

గణపతిశాస్త్రి కాలీఫ్లవర్ ఆకారంలో వున్న ఆ మెదడు నమూనాల్ని చూశాడు.

గ్లోవ్స్ తొడుక్కున్న చేతిలో మెదడు పట్టుకుని, చిన్న సూదితో గుచ్చుతూ చెబుతున్నాడు జాన్సన్.

"ఈ మెదడు ముఖ్యమైన సర్వీస్ సెంటరు. ఈ భాగం థాట్... ఆలోచనకు సంబంధించింది దానికి పైన కాన్షస్‌నెస్, మెలకువ ఆ పైన ఎలాబిరేషను, మెడుల్లా అబ్లాంగేటా పైన కాంట్రాలేటరల్ విజన్ చూపు. ఆ పైన దృష్టి. ఈ కుడివేపు వైపు ఇక్కడ జ్ఞాపకశక్తి ఆపైన వినికిడి కలిగించే స్థలం ఇది టాపున కాళ్ళు చేతులు కదిలించే నరాలు దీనినే సెన్సరీ మోటార్స్ అంటారు దానిక్రింద నాలుక లాలాజలానికి సంబంధించింది. ఇంత జటిలమైన బ్రెయిన్‌లో ఎక్కడో ఒకచోట తప్పుంటే అది ఈ రకమైన విపరీతపు ప్రవర్తనకు దారితీసుంది.

ఈ రోజు అబ్బాయిని [illegible] బాగా అబ్జర్వ్ చేయండి... మళ్ళీ ఎల్లుండి రండి. రేపు నేను కొంచెం బిజీ..." డాక్టర్ జాన్సన్ మాటలు సరిగా వినిపించలేదు గణపతి శాస్త్రికి. సూదితో గుచ్చి మెదడు భాగాలు చూపిస్తున్నప్పుడు, క్షణంలో వెయ్యోవంతు జరిగిన విషయం చూసి అతని ఒళ్ళు గగుర్పొడిచింది. సూదితో పొడిచినప్పుడు ఆ మెదడు కుదించుకుపోయింది.

దాసిలో ఇంకా ప్రాణం వుందా? లేదా తన భ్రమా?...

* * *

వెంకటలక్ష్మి పుట్టింటికి ప్రయాణం పెట్టుకుంది. స్వయంప్రకాష్ ఆమెను తీసుకు వెళ్ళవలసి రావడంవల్ల, ఆ రోజు స్వయంప్రకాష్‌ను పరిశీలించే అవకాశం కలగలేదు గణపతి శాస్త్రికి.

"ఎన్నేళ్ళు వచ్చినా ఇంకా పుట్టింటి మీద ఆశ వదల్లేదు నీకు" నవ్వుతూ అన్నాడు గణపతి శాస్త్రి.

"ఏటా ఒకసారేగా నే వెళ్ళేది. పది రోజుల క్రితం సంక్రాంతికి వెళ్ళనేలేదు. ధాన్యం నూర్పిళ్ళు అయ్యాయంట నా పసుపు కుంకుమ క్రింద ఇచ్చిన రెండు ఎకరాలలో పండిన పంట పట్టుకెళ్ళమని, అన్నయ్య ఉత్తరం రాశాడు... అది తెచ్చి పెట్టుకుంటే మనకీ ఏడాదంతా లోటుండదు..."

"సరే వెళ్ళి వచ్చెయ్..." స్వయం ప్రకాష్ కాలేజీకి వెళ్ళటం లేదన్న విషయం చెబుదామనుకుని, ఇది సమయం కాదని వూరుకున్నాడు గణపతిశాస్త్రి.

తల్లిని దిగబెట్టి మర్నాటికి వచ్చాడు స్వయం ప్రకాష్.

* * *

బెడ్‌లైటు వెలుగు సన్నగా పడుతోంది. ఒళ్ళంతా దుప్పటి కప్పుకుని దుప్పటి సందులోంచి చూస్తున్నాడు గణపతిశాస్త్రి. ముసుగుపెట్టి పడుకున్నాడు స్వయం ప్రకాష్.

సుదూరంలో వున్న గుహలోంచి వచ్చినట్టుగా సన్నటి శబ్దం. నిశబ్ద నిశీధిలో స్పష్టంగా కాని, సన్నగా వినబడుతోంది.

"డు...డు...డు...

క్రమంగా ఎక్కువైన ఆ చప్పుడు బాగా దగ్గరయి, మళ్ళీ దూరమయి పోయింది. అది మోటారు సైకిలు శబ్దం. ఎవరీ అర్ధరాత్రిపూట మోటరు సైకిలుమీద పోతున్నది?

గణపతి శాస్త్రి ఆలోచనలు ఒక్కసారి ఆగిపోయాయి.

స్థాణువులా పడుకున్న స్వయంప్రకాష్ లేచాడు. దుప్పటి ప్రక్కకు తొలగించి మంచం దిగాడు. తలుపు తీసుకుని ముందుకు



లేటు

రోజూ ఆఫీసుకి ఆలస్యంగా వస్తుంటాడు వాసుదేవరావు. ఆ రోజు ఆఫీసరు నిలదీసి అడిగాడు.

"రోజూ అందరూ ఎప్పుడు ఆఫీసుకి వస్తున్నారో తెలుసా?" కోపంగా అడిగాడు ఆఫీసర్.

"అది నాకెలా తెలుస్తుందండీ! నేను వచ్చేసరికి వాళ్ళంతా వచ్చేస్తున్నారు" తాపీగా చెప్పాడు వాసుదేవరావు.

—ఆర్. ఎస్. రాణి (హైదరాబాద్)

నడిచాడు. చల్లటిగాలి రివ్వున వచ్చింది గదిలోకి

వెన్నెలలేదు. మసక చీకటి వెనుకే గణపతి శాస్త్రి

స్వయంప్రకాష్ ఎడ్వకేటు రెడ్డిగారింటికి వెళ్ళాడు చీకటిలో గోశాలలో దూరాడు గోశాలలో స్వయంప్రకాష్‌కి ఏం పని ? పౌల్ట్రీ ఫారంలోకి పోతాడనుకున్న గణపతి శాస్త్రి అంచనా తారుమారయింది.

భయంకరంగా అరించిది ఆవు ఆ నిశ్శబ్దంలో. హృదయ విదారకంగా వినిపించిన ఆ కేకకు అక్కడంతా మారుమోదింది ఎక్కడో మోటారు సైకిలు స్టార్టు అయిన శబ్దం భయంతో శరీరం మీద చెమ్రటుకలు నిక్కబొడుచుకున్నాయి గణపతి శాస్త్రికి ఆయాసపడుతూ ఇంట్లోకి వచ్చాడు మంచంమీద వాలిపోయాడు

ఉదయం తెలిసింది రెడ్డిగారి ఆవులలో ఒకదాన్ని ఎవరో మెడ విరిచేసారని.

ఆవును పూజిస్తారు హిందువులు అటువంటి ఆవును హింసించే స్వయంప్రకాష్ ఎటువంటి వాడు ?

ఆలస్యం చేయకుండా అమెరికన్ హాస్పిటల్ వైపు వేగంగా అడుగులువేస్తూ వెళ్ళాడు గణపతి శాస్త్రి

* * *

"మాకు అతి పవిత్రమైనది గోవు గోవు కారణంగా ఎన్నో కలహాలు జరుగుతుంటాయి మా దేశంలో ... అయినా, శాఖాహారులం గోవును తల్లిలా పూజిస్తాం మా దేశంలో ... కూడా గోవు మాంసం తినరు ఇక్కడ అటువంటిది నా కొడుకు స్వయంప్రకాష్ ఆవు మెడ విరిచేశాడు. నిన్న రాత్రి" ఆవేదనగాచెబుతున్న గణపతిశాస్త్రి మాటలు వింటున్నాడు ప్రొఫెసర్ జాన్‌సన్.

ఒక పెద్ద గాజు సీసాలో ద్రావకం పోస్తున్నాడు జాన్‌సన్ ప్రక్కనే గాజు డిష్. ఎఱ్ఱగా రక్తం ఓడుతూ ఓ మెదడు వుంది

నిన్న మెదడు మీరు పూర్తిగా చూడలేదు ఈ బేస్ చూడండి. ఇది మెడుల్లా అబ్లాంగేటా... ఈ ప్రక్కన సెరిబ్రమ్. ఇది పాన్స్ తర్వాత సెరిబెల్లమ్ ఆ పైన లేటరల్ సెరిబ్రైల్ ఫిషర్...

రక్తం కొంచెంగా కారుతున్న ఆ మెదడు చూడగానే వాంతి అయినట్లయింది. చూస్తున్న మెదడు భాగాలను ఒక క్షణం చూడటం మానేసి డాక్టరు జాన్‌సన్ చేతికేసి చూడ్డం మొదలుపెట్టాడు, శాస్త్రి మెదడు భాగాలతోపాటు కదులుతున్నది, ప్రొఫెసర్ చేతిలోని బాల్ పాయింట్ పెన్ను...అది తనకు పరిచయమైనది...ఎవరిదీ ; దాని పైన తెల్లటి అక్షరాలు పెయింటు చేసి వున్నాయి ఎస్ పి

ఆ పెన్ను తాను స్వయంప్రకాష్‌కు కొనిచ్చాడు...ఎస్ పి. అని తనే తెల్ల పెయింటుతో రాశాడు ఎస్. పి స్వయం ప్రకాష్ ఆ పెన్ను ఈ ప్రొఫెసరు చేతిలోకి ఎలా వచ్చింది ?

ప్రొఫెసరు చేతిలో మెదడు కొంచెం కదిలింది. దాన్ని గ్లాసు జార్‌లోకి వదిలాడు ప్రొఫెసర్.

* * *

"మనిషి ప్రవర్తనకూ, ఇతర గుణగణాలకు మూలం మెదడు కాదని ఇంకేదో

ఉందని ఇరవై ఏళ్ళ క్రితమే మేం అనుమానించాం. మనిషి శరీరంలో ముఖ్యాంశం ప్రోటీన్సు. మన శరీరంలో కండరాలు అవయవాలు, హెమోగ్లోబిన్ వీటన్నిటికి ప్రోటీన్సు మూలం. సెల్ లో, ప్రోటీన్సుతో బాటే ఎంజైమ్సు కూడా వుంటాయి. పోలీ పెప్టైడ్స్ అని ప్రోటీన్సు సబ్-యూనిట్స్. ఈ యొక్క స్ట్రక్చరు అంతా వంశానుగతంగా వచ్చే "జీన్" అనేది నిర్ణయిస్తుంది. ఏది ఎంతవరకు వుండాలో ఈ "జీన్" అనేది నిర్ణయిస్తుంది. ఈ "జీన్స్" మళ్ళి డియోక్సీ రిబో న్యూక్లియన్ ఏసిడ్స్ రిబో న్యూక్లియన్ ఏసిడ్స్ అని కలిగి వుంటాయి. మనిషి వంశానుగతంగా సంక్రమించే రోగాలు రాకుండా చేయాలంటే ఈ "జీన్స్" సరియైనస్థాయిలో వుండాలి...! సారీ... ఇదో పెద్ద సైన్సు... విషయమేమిటంటే. మనిషి జీన్సుతో, ఒక జంతువు జీన్సు కలిపితే ఏమవుతుంది? ఏ జీన్ దానికి ఎక్కువగా వుంటుందో ఆ లక్షణాలు వచ్చినా [illegible] గా ఆ [illegible]డో "జీన్" లక్షణాలు కూడా వుంటాయి. ఏకకణ జీవి అయిన "ఇకోలి"తో "క్లోనింగ్" జరిపారు. అవి మంచి ఫలితాలిచ్చాయి.


ప్రొఫెసరు జాన్సన్. తను చెప్పినది వినటం లేదని గణపతిశాస్త్రి ఎటో చూస్తున్నాడని గ్రహించాడు. అతడు చూపును అనుసరించి వెళ్ళాడు. ప్రొఫెసరు లేబరేటరీ దూరంగా, మసక వెలుతురుగా వున్న గది ఒకటి తెరచి వుంది. అందులో కొన్ని బట్టలు...పిల్లలవి.. యువకులవి... పెద్దవాళ్ళవి...ఆ బట్టల్లో ఒకటి గుర్తుపట్టాడు గణపతి శాస్త్రి గణపతిశాస్త్రి ముఖం చూచిన జాన్సన్ ముఖం బిగుసుకుంది.

ఆ బట్టల్లో ఒకటి గుర్తుపట్టాడు గణపతి శాస్త్రి

అది ఒక స్త్రీ బట్టలు!...చీర!... రవిక!...ఆకుపచ్చ రంగువి! క్రొత్తవి! వూరుకెడుతూ వెంకటలక్ష్మి కట్టుకున్నవి!

తలలో అగ్ని పర్వతం బద్దలయింది గణపతి శాస్త్రికి లేబరేటరీ తలుపు లాక్ చేసి వస్తున్న జాన్సన్ మృత్యువులా కన

శని గ్రహ మహిమ



పౌరాణికంగా శని గ్రహానికి ఎంతో ప్రాశస్త్యం ఉంది. అక్కడితో ఆగక శాస్త్రవేత్తల దృష్టిలో కూడా ఓ గుర్తింపు పొందాడీ మధ్య శని! మొన్న మధ్యన అమెరికావారు అంతరిక్షంలోకి పంపిన వోయేజర్-2 అనే అంతరిక్ష నౌక భూమి మీదకు పంపిన ఫోటోలనుబట్టి శని గ్రహానికి ఇరవై మూడు ఉపగ్రహాలు ఉన్నట్లు వెల్లడయింది. అంటే-మన భూమికి ఉన్న చంద్రుడు ఒకడే-శనికి మాత్రం ఇరవై మూడు మంది చంద్రులు ఉన్నారన్నమాట! [illegible] శని గ్రహం గారూ!

—గురు

వుందని ఇరవై ఏళ్ళ క్రితమే మేం అనుమానించాం. మనిషి శరీరంలో ముఖ్యాంశం ప్రోటీన్సు. మన శరీరంలో కండరాలు అవయవాలు, హెమోగ్లోబిన్ వీటన్నిటికి ప్రోటీన్సు మూలం సెల్ లో, ప్రోటీన్సుతో బాటే ఎంజైమ్సు కూడా వుంటాయి పోలీ పెప్టైడ్స్ అని ప్రోటీన్సు సబ్-యూనిట్స్ ఈ యొక్క స్ట్రక్చరు అంతా వంశానుగతంగా వచ్చే "జీన్" అనేది నిర్ణయిస్తుంది ఏది ఎంతవరకు వుండాలో ఈ "జీన్" అనేది నిర్ణయిస్తుంది. ఈ "జీన్స్" మళ్ళీ డియోక్సీ రిబో న్యూక్లియన్ ఎసిడ్స్ రిబో న్యూక్లియన్ ఎసిడ్స్ అని" కలిగి వుంటాయి మనిషి వంశానుగతంగా సంక్రమించే రోగాలు రాకుండా చేయాలంటే ఈ "జీన్స్" సరియైనస్థాయిలో వుండాలి...! సారీ... ఇదో పెద్ద సైన్సు... విషయమేమిటంటే. మనిషి జీన్సుతో, ఒక జంతువు జీన్సు కలిపితే ఏమవుతుంది ? ఏ జీ[illegible] ఎక్కువగా వుంటుందో ఆ లక్షణాలు వచ్చినా అంతంతగా ఆ రెండో "జీన్" లక్షణాలు కూడా వుంటాయి ఏకకణ జీవి అయిన "ఇకోలి"తో "క్లోనింగ్" జరిపారు. అవి మంచి ఫలితాలిచ్చాయి


ప్రొఫెసరు జాన్సన్. తను చెప్పినది వినడం లేదని గణపతిశాస్త్రి ఎటో చూస్తున్నాడని గ్రహించాడు అతడు చూపును అనుసరించి వెళ్ళాడు ప్రొఫెసరు లేబరేటరీ దూరంగా, మసక వెలుతురుగా వున్న గది ఒకటి తెరచి వుంది అందులో కొన్ని బట్టలు... పిల్లలవి.. యువకులవి... పెద్దవాళ్ళవి... ఆ బట్టల్లో ఒకటి గుర్తుపట్టాడు గణపతి శాస్త్రి గణపతిశాస్త్రి ముఖం చూచిన జాన్సన్ ముఖం బిగుసుకుంది

ఆ బట్టల్లో ఒకటి గుర్తుపట్టాడు గణపతి శాస్త్రి

అది ఒక స్త్రీ బట్టలు !...చీర !... రవిక !...ఆకుపచ్చ రంగువి! క్రొత్తవి! . వురుకెడుతూ పేక లక్ష్మి కట్టుకున్నవి!

తలలో అగ్ని పర్వతం బద్దలయింది గణపతి శాస్త్రికి లేబరేటరీ తలుపు లాక్ చేసి వస్తున్న జాన్సన్ మృత్యువులా కన

శని గ్రహ మహిమ



పౌరాణికంగా శని గ్రహానికి ఎంతో ప్రాశస్త్యత ఉంది. అక్కడితో ఆగక శాస్త్రవేత్తల దృష్టిలో కూడా ఒక గుర్తింపు పొందాడీ మధ్య శని! మొన్న మధ్యన అమెరికావారు అంతరిక్షంలోకి పంపిన వోయేజర్-2 అనే అంతరిక్ష నౌక భూమి మీదకు పంపిన ఫొటోలనుబట్టి శని గ్రహానికి ఇరవై మూడు ఉపగ్రహాలు ఉన్నట్లు వెల్లడయింది అంటే—మన భూమికి ఉన్న చంద్రుడు ఒకడే—శనికి మాత్రం ఇరవై మూడు మంది చంద్రులు ఉన్నారన్నమాట! [illegible]

-గురు

ఇవాళ గణపతి శాస్త్రికి కేవలం అరిచాడు గణపతి శాస్త్రి. అరుస్తూనే వున్నాడు. వూరికి దూరంగా వుంది ఆ అమెరికన్ ఆసుపత్రి. ఆ ఆసుపత్రికి దూరంగా వుంది లేబరేటరీ. సౌండ్ ప్రూఫ్ లేబరేటరీ... గణపతి శాస్త్రి చేసిన శబ్దాలు బయటికి పోలేదు

* * *

"మిస్టర్ శాస్త్రీ...డోన్ట్ వేస్ట్ యువర్ షౌట్ టైమ్...మీ అరుపులు ఎవ్వరికీ వినబడవు మీరు పందొమ్మిదేళ్ళ క్రితం నా ప్రయోగంలో చాలా సాయం చేశారు. అందుకే మీకు ప్రత్యుపకారం చేయదలచుకున్నాను మీ మెదడు—ఐ థింక్ ది ఫర్స్ట్ ఇన్ ది లిస్ట్...ఫస్టు మిస్టర్ రెడ్డి... సెంకడ్ యువర్ బెటర్ హాఫ్... దాకటరలో వేసి ప్రయోగించుకునే ముందు మీకు జరిగింది చెప్పదలచుకున్నాను అనుమానం తీరి, హాయిగా మీరు మెడికల్ సైన్సుకు సేవ చేస్తూ చనిపోవచ్చు

"ర్యాట్ అనే పేరు వాడుకలోకి రాబోతోంది ఇప్పుడు కొన్ని ఎలక్ట్రానిక్ "చిప్స్"తో "రోబో" లేదా రోబట్స్ తయారు చేస్తున్నారు దీనికి "రేషనాలిటీ" వివేచనా శక్తి లేదు. అందుకే "ర్యాట్" అంటే ఈ రేషనాలిటీ వున్న మనిషిలాంటి మనిషిని నేను తయారు చేయదలచుకున్నాను. దీనికి మెదడు పరిణామ క్రమం తెలియాలి నీకు తెలిసే వుంటుంది మనిషి చనిపోయినా మెదడు కొన్ని గంటల వరకు బతికే వుంటుంది. మెదడులో "సెల్స్" మనిషి చనిపోయిన వెంటనే చనిపోవు

నా పరిశోధనకు నాలుగు రకాల మనుషుల మెదడు కావాలి. ఇదెలా సాధ్యం? మీ దేశంలో శవాల్ని ఎవరూ మెడికల్ సైన్సుకు ఇవ్వడానికి ఇష్టపడరు. మరి ర్యాట్—ఆర్. యూ. టి. యు-రిమోట్ అనుద్యుకేటింగ్ బ్రెయిన్ ఎక్స్పెరిమెంటు ఎలా తయారవుతుంది. దూరంగా వున్న నా (రిమోట్) మెదడు తరంగాల (అండ్యుకేటింగ్ బ్రెయిన్) వున్న మనిషి ఎలా తయారవుతాడు? అప్పుడు నాకు పద్దెమ్మిదేళ్ళ క్రితం చేసిన ఇన్ఫెర్టిలిటీ ఆపరేషను గుర్తు కొచ్చింది అప్పుడే క్లోనింగ్ చేసి ఒక జంతువు "జీన్"ని అందులో ఇంప్లాంటు చేశాను అప్పుడు నాకు ఈ "క్లోనింగ్" మీద అంత నమ్మకం లేదు

ఈ "ర్యాట్" పరిశోధన మొదలు పెట్టిన తర్వాత ఇన్వెస్టిగేట్ చేసినతర్వాత స్వయం ప్రకాష్, దొరికాడు. సైన్సు విద్యార్థి కాబట్టి తొందరగానే స్నేహం అయింది అతని స్కాల్ప్‌లో (తలపై భాగం) ఒక "మైక్రో చిప్" చిన్న ఆపరేషను ద్వారా పెట్టాను. నా ఆజ్ఞలు తరంగాల ద్వారా పంపి స్వయంప్రకాష్‌ని స్వాధీన పరచుకున్నాను. స్వయంప్రకాష్ నా ఆజ్ఞలు తు.చ. తప్పకుండా చేసేవాడు. ఎందుకో తెలుసా...నేను ఇంప్లాంటు చేసిన "జీన్" ఒక తోడేలుది కాబట్టి తోడేలుకు కూడా విశ్వాసం ఎక్కువ కుక్కలాగే... ఒకటిరెండు మైళ్ళ దూరం వరకే దాని ప్రభావం. అందుకే మోటరు సైకిలుపై మీ ఇంటి ప్రక్కనుంచి రాకపోకా నేను తిరిగేవాడిని

నేను సైంటిస్టుని ఎక్స్పెరిమెంటు చేశాను అందుకే నేను పట్టుపట్టి కష్టంతో స్వయంప్రకాష్ సహాయంతో అన్ని వయసుల మెదళ్లు సంపాదించాను. రెడ్డిని, వెంకటలక్ష్మిని స్వయంప్రకాష్ స్వయంగా

తీసుకున్నప్పుడు స్వతంత్రప్రకాష్‌కి ఎలక్ట్రానిక్ తరంగాల ద్వారా ఆజ్ఞలు ఇస్తున్నాను. కానీ 'ర్యాప్' అలా కాదు. ఎంత దూరంలో వున్నా నా మెదడులో ఆలోచన తరంగాలను గ్రహిస్తుంది. నాళ్ళ చేతులతో మనిషి లాగే వుండే ఈ "ర్యాప్" ఆకారి రూపు దిద్దుకొంది. ఆ ర్యాప్ సాయంతో నేనెన్నో "ర్యాప్"లను తయారుచేస్తా. ప్రపంచమంతా నా మనుషులే ఉన్నారు! కాని మెదడు మాత్రం నాది!"

గణపతిశాస్త్రి వింటున్నాడు. తనకు ఆకృతి నిజాన్ని గుర్తించాడు. పందొమ్మిది సంవత్సరాల క్రితం తను చేసిన ఆ తప్పు? పిశాచంలా కనిపించాడు జాన్సన్...

* * *

కొద్దిరోజుల్లో మూలగదిలో గణపతిశాస్త్రి బట్టలు కుప్పగా పడ్డాయి. ఇంకా "వైపోసి" అతడి మెదడు జాన్సన్ చేతిలో వుంది. సరిగ్గా అదే క్షణంలో జరగరానిది జరిగింది.

భయంకరమైన గుండెనొప్పితో కూలబడిపోయాడు జాన్సన్.

"ర్యాప్" ప్రయోగాలయం డి బయటకు వచ్చింది స్వతంత్రప్రకాష్ ఆకారంలో వుం...

* * *

నాలుగు రోజుల తర్వాత పత్రికలో ఒక వార్త వచ్చింది:

"బయటకు వెళ్ళకున్నవారికి ప్రమాదం"

గత కొన్ని రోజులుగా ఒక వింత జంతువు పట్నంలో తిరుగుతోంది. పశువులను, మేకలను అది తింటోంది. ఈ మహాపట్నంలో మనుష్యులైనా మిగలరు... పశువుల మీద, మేకల మీదా తొలిగేలు పంజాగుర్తులు ఎలా? ఏమైనా వేసవికాలంలో బయటకు వెళ్ళకూడదని హెచ్చరిస్తున్నారు!

* * *

స్వతంత్రప్రకాష్ మామూలుగా కాలేజీకి వెళుతున్నాడు. ఈ ధరలో నిక్షిప్తమైన జాన్సన్ మెదడు తరంగాలు అప్పుడప్పుడు స్వతంత్రప్రకాష్ తలలో వినబడుతూ వుంటాయి.

మళ్ళీ మళ్ళీ వస్తాడు "ర్యాప్" జంతువుల బదులు మనుష్యులను తినాలని "ర్యాప్"కి అనిపిస్తే......

(జెనెటిక్ ఇంజనీరింగ్ గురించి కొన్ని భయాలు, సందేహాలు వున్నాయి. ప్రజల్లో డయాబిటీస్, మెంటల్ రిటార్డేషన్ చెప్పడం మొదలయిన వ్యాధులు ఇంకో తరానికి పోకుండా [జెనెటిక్ ఇంజనీరింగ్ సాయంతో] ఆపవచ్చు. మరి, జాన్సన్ లాంటి స్వార్థపరులుండి దాన్ని దురుపయోగం చేస్తే...

– రచయిత) ✻

రకరకాల రబ్బరు కబుర్లు

విజ్ఞానభూమి


జూపిటర్


రబ్బరు-మన మధ్య ఉన్న ఒక అద్భుతమైన పదార్థం! ప్లాస్టిక్ ఆవిష్కరణతో రబ్బరు ప్రాముఖ్యత కొంతవరకూ తగ్గినా... ఈనాటికీ రబ్బరు ప్రత్యేకత మాత్రం మన నిత్య జీవితంలో తగ్గలేదు. దాదాపు పన్నెండు వందల సంవత్సరాల క్రితమే దక్షిణ అమెరికాలోని కొన్ని ప్రాంతాలలో 'రబ్బరు' చెట్లు ఉన్నట్లు చరిత్ర పుటలు చెప్తున్నాయి అలా రబ్బరు జన్మస్థలంగా 'దక్షిణ అమెరికాకు' పేరు ఉన్నా... ఈనాడు రబ్బరు ఉత్పత్తి చేసే దేశాల జాబితాలో మాత్రం ఈ పేరు మనకు కన్పడకపోవటం ఆశ్చర్యకరమైన విషయమే! దక్షిణ అమెరికాలో... అప్పట్లో సంభవించిన అగ్ని ప్రమాదంలో రబ్బరు చెట్లకు అంటుకొని ఉన్న ముద్దలను చూసిన కొందరికి దానితో కొన్ని వస్తువులు చెయ్యవచ్చుననే ఆలోచన రావడమే తరువాయి అనేక వస్తువులతో పాటు... రబ్బరుతో మొట్ట మొదటగా చెప్పులజతనుకూడా తయారుచేసిన ఘనత వారికి దక్కింది.

క్రిస్టోఫర్ కొలంబస్ అమెరికా దర్శించినపుడు రబ్బరు ఉండల్ని చూసి... ఎంతో ఆకర్షితుడై... రెండు రబ్బరు ఉండల్ని స్పెయిన్ తీసికొని వెళ్ళి... వాటిని ఇసాబెల్లా రాణికి బహూకరించాడు. ఆ ఉండల్ని చూసిన స్పెయిన్ ప్రజలు 'వాటితో ఆడుకొంటే ఎంత బాగుండును!'

అని అనుకొన్నారు అయితే యూరప్ ఖండంలోని దేశాలు... వాటిని ఆటలకోసం కాక...ధన సంపాదనకు వినియోగించుకోవాలని నిశ్చయించుకున్నాయి అయితే కొన్ని సంవత్సరాలపాటు రబ్బరు గురించి అందరూ మర్చిపోయారు

1770 వ సంవత్సరంలో అసలు 'రబ్బరు' అనే పేరు ఈ పదార్థానికి వచ్చింది పెన్సిల్‌తో రాసిన అక్షరాల్ని దీనితో రబ్ (తుడవవచ్చు) చేయవచ్చునని తెలియడంతో... దీనికి 'రబ్బర్' అనే పేరు స్థిరపడిపోయింది 1823 వ సంవత్సరంలో లండన్‌కు చెందిన 'హాన్‌కాక్' అనే వ్యక్తి రబ్బరును రకరకాలుగా సాగదీయవచ్చననీ... ఇష్టం వచ్చినట్లు వంచుకోవచ్చనని





వెల్లడించాడు. అదే సంవత్సరంలో చార్లెస్ మాకింతోష్ అనే స్కాట్లాండ్ పౌరుడు రబ్బరుతో వర్షాకాలపు కోటు తయారుచేసి ప్రపంచాన్ని ఆశ్చర్యంలో ముంచెత్తాడు. అతడే 'రబ్బర్ బాండ్' లను కూడా రూపొందించాడు. ఈ 'రబ్బర్ బాండ్' లు ఈనాడు ఆడవారి జడలలో జుట్టుతో ఆడుకొంటున్నాయనే విషయం అందరికీ తెలిసిందే!

రబ్బరు పాలు 'హెవా బ్రాసిలియెన్సిస్' అనే చెట్లనుండి వస్తాయి. చెట్లకు గంట్లు పెట్టి లాటెక్స్ అనే రబ్బరు పాలని సేకరించి వాటితో ఎన్నెన్నో వస్తువుల్ని తయారుచేస్తున్నారు. సింగపూరును 'రబ్బర్ కాపిటల్ ఆఫ్ ది వరల్డ్' అంటారు. అలాగే మరికొన్ని దేశాలు కూడా రబ్బరుతో ఎంతెంతో ధనాన్ని సంపాదించాయి.

ఇప్పుడు చెప్పినదంతా ...రబ్బరు జన్మగాథకు సంబంధించిన కొన్ని విశేషాలు. ఇక అసలు విషయానికి వద్దాం! 'రబ్బరులో ఏముంది?' అని మిమ్మల్ని ఎవరైనా ప్రశ్నిస్తే మీరేమని జవాబు చెబుతారు? రబ్బరులో పాలున్నాయంటారా? ఏమంటారు? ఆలోచించండి మరి?

రబ్బరు కూడా ఒక రసాయన పదార్థమే! దీన్ని కర్బన రసాయన పదార్థం అంటారు. రబ్బరులో ఉండేది కార్బన్ (బొగ్గు), హైడ్రోజన్ అనే రెండు మూలకాలు- ఈ రెండు మూలకాలు కలిసి మనకు 'రబ్బరు'ను ఇస్తున్నాయన్నమాట! నల్లగా ఉండే కార్బన్‌నుంచి అసలు ఏ రంగూలేని రబ్బరు ఎలా వచ్చిందంటారా? అదే రసాయనాల ప్రత్యేకత! మీకు అనుమానంగా ఉంటే... రబ్బరులో కార్బన్, హైడ్రోజన్ లు ఉన్నాయని రుజువుచేసే రెండు ప్రయోగాలు చేసి చూడవచ్చు- ఆ ప్రయోగానికి వెళదాం!

రబ్బర్‌లో హైడ్రోజన్

ఒక రబ్బర్ బాండ్‌ను తీసికోండి. పటంలో చూపినట్లు దాన్ని ఒక చిన్న గ్లాసు మీద ఉంచండి. రబ్బరు బాండ్‌లో సగభాగం బయట ఉండేట్లుచేసి... గ్లాసు మీద మూత ఉంచండి. ఇపుడు రబ్బర్ బాండ్‌కు నిప్పు అంటించండి. మిమ్మల్ని ఆశ్చర్యంలో ముంచెత్తుతూ... రబ్బరు బాండ్ టప్ టప్ అనే శబ్దాల్ని నెమ్మదిగా చేస్తూ... వెలుగుతున్నట్లుగా మండటం మొదలు పెడుతుంది. ఇలా రబ్బర్ బాండ్ మండటానికి కారణం అందులోవున్న హైడ్రోజన్ వాయువే! హైడ్రోజన్ వాయువుకు టప్ టప్ అనే శబ్దాలు చేస్తూ మండే స్వభావం ఉండటమే ఇలా కావడానికి కారణం! ఈ ప్రయోగాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ ప్లాస్టిక్ గ్లాస్‌మీద చెయ్యకూడదు. ఎందుకంటే ప్లాస్టిక్ గ్లాసు కూడా అంటుకోవచ్చు- చిన్నపిల్లలు పెద్దవాళ్ళ సహాయం లేకుండా... ఈ ప్రయో

గం చేయవద్దు! ఈ ప్రయోగం రబ్బరులో హైడ్రోజన్ ఉందని రుజువుచేయడానికి సరదాగా చేసుకునే ప్రయోగం కాబట్టి- ఎక్కువసేపు రబ్బరు బాండ్‌ని మండించవద్దు కాసేపు వెలగగానే ఆర్పివేయండి రబ్బర్‌బాండ్ కాలినప్పుడు అది ద్రవంలాగా మారుతుంది ఆ ద్రవపు బొట్లు వంటిమీద పడితే శరీరం కాలుతుంది. అందువల్ల ఈ విషయంలో కూడా పిల్లలు జాగ్రత్తగా ఉండాలి

రబ్బర్‌లో కార్బన్

ఈ ప్రయోగంలో కూడా పైన చెప్పిన పద్ధతిలోనే స్టీలు గ్లాసు దానిపై రబ్బర్ బాండ్ మూత పెట్టాలి రబ్బరు బాండ్ మండటం ప్రారంభించగానే... మంటకు నాలుగయిదు సెంటీమీటర్లపైన ఒక తెల్లటి కాగితాన్ని ఉంచండి. మంటతోపాటు వెలువడే పొగతో ఉండే కార్బన్ (బొగ్గు) మూలకం కాగితం మీద అంటుకుని మనకు నల్లగా కనబడుతుంది. అంటే రబ్బర్ బాండ్‌లో కార్బన్‌కూడా ఉన్నదనే విషయాన్ని ఈ ప్రయోగం రుజువుచేస్తోందన్నమాట! కాగితాన్ని మాత్రం మరీ కిందగా ఉంచి- నిప్పుకు అంటుకొనేట్లు చేయకుండా జాగ్రత్తపడాలి! పటం చూస్తే... ఈ ప్రయోగం ఎలా చేయాలో మీకు తెలుస్తుంది

ఇంకాస్త వివరంగా చెప్పాలంటే రబ్బరులో కార్బన్ హైడ్రోజన్ మూలకాలతో తయారయిన 'ఐసోప్రీన్' అనే ఒక రసాయన పదార్థం... ఒకదానితో ఒకటి గొలుసులాగా కలబడి ఉంటుంది. అందువల్లే ప్రస్తుతం రబ్బరును చెట్ల పాలనుండే కాక ప్రయోగశాలలో రసాయనాల సహాయంతో కూడా తయారుచేస్తున్నారు! ఈనాడు మన జీవితంలో ఎన్నో విధాలుగా మనకు ఉపయోగపడుతున్న 'రబ్బరు' రుణాన్ని మనం ఎలా తీర్చగలం? ❋



కల

రాత్రి వచ్చిన కలల గురించి గొప్పగా చెప్పుకుంటున్నారు గోవర్ధన్, జనార్ధన్

"రాత్రి నేను కొడైకెనాల్‌కి వెళ్ళినట్లు కలొచ్చింది" అన్నాడు గోవర్ధన్.

"రాత్రి ఇంద్రుడితో విందుచేసి రంభ ఊర్వశి మేనకల డాన్స్ చూసినట్లు కలొచ్చింది" చెప్పాడు జనార్ధన్.

"మరి నన్నెందుకు పిలవలేదు" ఈర్ష్యపడ్డాడు గోవర్ధన్.


"నువ్వు కొడైకెనాల్ వెళ్ళావని చెప్పింది మీ అవిడ" అన్నాడు జనార్ధన్.

-ఆర్. యస్. రాణి (హైద్రాబాద్)

2

జరిగిన కథ

కృష్ణంటే ప్రేమ ప్రియకి. వారి పెళ్ళికి ఒప్పుకుంటారు ఆమె తల్లిదండ్రులు పూర్ణ, మూర్తి.



మమతల మాలిక

"బాగుంది ముద్దుగా"

"ధన్యుణ్ణి"

"స్నానం చేస్తేగాని ఈ అలసట తీరేలా లేదు. కృష్ణా బాత్‌రూమ్ ఎక్కడ?"

చూపించాడు.

వెళ్ళబోతూ 'అరె చీర తెచ్చుకోలేదుగా' అనుకుని నాలుక కొరుక్కుంది.

ఆమె భావం గ్రహించినట్లు చెయ్యి పుచ్చుకుని లేపి గాద్రెజ్ బీరువా దగ్గరకు తీసుకెళ్ళి తలుపు తీశాడు.

విస్ఫారిత నేత్రాలతో అలాగే చూస్తుండిపోయింది.

"ఇన్ని చీరలెందుకూ?" విస్మయంగానే అడిగింది.

"ఎందుకు? పకపకా నవ్వి "కట్టుకోటానికి" అన్నాడు.

"ఫో!" బుంగమూతి పెట్టింది. ఆ పెదవి విరిచిన తీరు ముద్దొచ్చింది. నడుం చుట్టూ చెయ్యి చుట్టి దగ్గరకు తీసుకుని "ప్రియా!" అన్నాడు మత్తుగా.

అతడి ముఖాన్ని పక్కకుతోసింది సిగ్గుగా. "ప్లీజ్.. స్నానం చేసి వస్తాను" అంది మృదువుగా

"అలాగే" ఆమెను వదలేస్తూ "నీకు నచ్చిన చీర తీసుకో!" అన్నాడు.

"నువ్వే తీసివ్వు"

"సరే!" తెల్లటి జపాన్ జార్జెట్ తీసిచ్చాడు.

నచ్చినట్లుగా ఆమె కళ్ళు మెరిశాయి.

"ఎలా ఉంది?" అతడి స్వరంలో అనురాగం తీగలుసాగింది.

తలెత్తి ప్రశంసంగా చూసింది.

"నాకు తెలుసు. నీకు నచ్చుతుందని.



ఈ రోజుకోసమే తీసుకున్నాను..." అమె కళ్ళను చుంబిస్తూ అన్నాడు.

"పెటీకోట్స్ మాత్రం తీసుకున్నాను" అంటూ తెల్ల లంగా తీసిచ్చాను. "బ్రాసరీస్ తీసుకోలేదు. నె బ[illegible]తో తెలీదుగా!"

షాంపూతో తలస్నానం చేసేసరికి ఆలసట మాయమై కొత్త ఉత్సాహం చోటు చేసుకుంది

తలుపు తీసుకుని బెడ్ రూమ్‌లోకి అడుగు పెట్టేసరికి ఆ గది స్వరూపమే మారిపోయిం

దారిలో బైక్ ఆపి బుట్టెడు మల్లెలు

కొస ఊపిరి ఉన్నట్టుకేనా...? సగం సగం విప్పుకుంటూ పక్షులు గొంతు... దాగు నా లూ... నలిగిపోతాయి గావును. వద్దొద్దు... కానీ అతనెంతో ఇష్టంగా పక్కమైన పర్చాడు. ఎలా-?

కిటికీ దగ్గరకు వెళ్ళి బైటకు చూస్తూ నిలబడి.

మేఘాలను మెరుగు పెడుతున్న తారలు.

మల్లెల కౌగిట్లో మత్తుగా ఊగుతోంది గాలి... కొబ్బరి మట్టి మెల్లిగా ఊగుతూ ఒయ్యారాలు పోతుంది. ఏవో అస్పష్టమైన ఊహలు...లోలోన తీయని కదలిక...తనకే తెలియని. - స్వప్నాన్ని ఆలోచిస్తూ...

భుజం పైన చేతిస్పర్శ. ఆ స్పర్శలోని మాధుర్యాన్ని అనుభవిస్తూ అలాగే నిలబడింది. రెండు చేతుల్తోనూ ఆమెను తన వైపుకు తిప్పుకుని చుబుకం ఎత్తి కళ్ళల్లోకి చూశాడు. ఆ మొహంలో ఏదో వెలితి. అద్దం ముందుకు తీసికెళ్ళి చూపించాడు. నవ్వింది. కుంకుమ భరిణ తీసి తనే పెట్టాడు.

"అదీ! ఇది కూడా మరచిపోకుండా తీసుకొచ్చావే."

"రేపు మధ్యాహ్నం వెళ్ళి కావల్సినవి తెచ్చుకుందాం. నాకేం తెలుసు వంట సామాగ్రి...అదంతా!"

దగ్గరకు తీసుకుని కౌగిలించుకున్నాడు.

"నీతో ఇబ్బందే! ఈ రాత్రికే నా మెదడెందుకూ పనికి రాకుండా పోయేలా ఉంది" అంటూ ఆమె పెదవుల్ని చుంబించాడు. ఎంతసేపలా ఉండిపోయారో పెదవొప్పి పుట్టి ఆమె పెదవిని మునిపంటితో నొక్కి తలెత్తాడు.

"అబ్బా! ఇలా ఎలా బాధ పెడు. నా ఓపిక అంతా ఒక్క ముద్దుకే ఇచ్చేస్తేలా ఉంది" రెండు చేతుల్తోనూ లేపి మంచం పైన పడేశాడు.

ముళ్ళపైన పడుతున్నట్టుగా ఇబ్బందిగా లేవబోయింది. రెండు భుజాల్నీ నొక్కి మీదకి వంగాడు.

అయ్యో!...నా మల్లెపూలు నలిగిపోతున్నాయే! మంచి వాసనే... బాగానే ఉంది కానీ - తన ఆనందం కోసం ఆ పూలెందుకు నలిగిపోవాలి పాపం ...అమాయకపు మల్లెలు...చక్కగా విచ్చుకుని సౌరభాల్ని వెదజల్లుతున్నాయి. అయ్యో! అయ్యో! నలిగిపోతున్నాయే...

* * *

తలుపు చప్పుడుకు మెలకువ వచ్చింది కృష్ణకు రాత్రంతా నిద్రలేనేమో కళ్ళు మండుతున్నాయి.

ప్రక్కకు తిరిగి చూశాడు పవిత్రంగా తనను హత్తుకుపోయి నిద్రపోతోంది పెదవుల పైన తీయని నవ్వు...కొద్దిగా అలసిపోయినట్టున్న మొహంలో తృప్తితో కూడిన వింతకాంతి...పుట్టుకొచ్చింది... ఎంత సిగ్గో! ముద్ద మందారంలా అయిన మొహం. కళ్ళు విప్పనేలేదు లైటు తీసేయమని ఎంత మారాం చేసిందని...

మళ్ళీ తలుపు మోగింది.

బద్ధకంగా మంచంపైనుండి లేచాడు.

ఏ అదృశ్యశక్తో అనుగ్రహిస్తే ఎల్లోరా శిల్పానికి ప్రాణం వచ్చి మగత నిద్రలో

నడిచి వచ్చి అలసి నిద్రపోతున్నట్లుగా ఉదాసీనగ్న శరీరం.

బ్లాంకెట్ గొంతువరకూ కప్పి వెళ్ళి తలుపు తీశాడు.

"అమ్మాయేది నాయనా?" అంటూ లోపలికి వచ్చింది పక్కింటి బామ్మగారు.

ఇంత పొద్దున్నే రాకపోతే ఏమైందో! అనుకుంటూ కుతూహలమూ! అంటూ సరాసరి బెడ్‌రూం లోకి ప్రవేశించింది.

"రాత్రంతా లైటు వెలుగుతూనే ఉంది" అంటూ బెడ్‌రూమంతా కలియ చూసింది. మొహంలో రంగులు మారాయి.

"అమ్మాయ్...అమ్మాయ్" అంటూ దగ్గరకు వెళ్ళి లేపబోయింది నలిగిన మల్లెలు...వెల్లావెదురుగా పడి ఉన్నట్లు

"వద్దు...లేపొద్దు. పడుకోనివ్వండి..." కంగారుగా అన్నాడు.

"అయ్యో! నీ అఘాయిత్యం ... మా అయినా ఇంతకన్నా ..." గొణుక్కుంటూ వెళ్ళిపోయింది.


అదీకమ పదకొండేళ్ళ వయసులోనే భర్త పోయాడు. ఓ కొడుకు ఇతరుల దగ్గర ఈ రహస్యాలు తెలుసుకోవాలంటే ముసలిదా!

ఇంతలో పాలమ్మాయి వచ్చి పాలిచ్చి తీసుకొచ్చి పోయింది. తను కప్పు కాఫీ కాచుకుని తాగి ప్రియకు పాలు కాచి హార్లిక్స్ కలిపి ఫ్లాస్కులో పోశాడు.

అంత హాయిగా నిద్రపోతుంటే లేపడానికి మనసొప్పక పేపర్ చూస్తూ కూర్చున్నాడు.

ఎనిమిది అవుతుండగా బెడ్‌రూంలోంచి "అమ్మా!" అని మత్తుగా బద్ధకంగా వినిపించింది.

నవ్వుకుంటూ లేచి "తమరికి మెళ్ళకువం



మనిషి ఖరీదెంత?

ప్రపంచంలో ఏ మనిషికయినా ఉండే అవయవాలు ఒకటే! కాని వారి ఐశ్వర్యాలూ...అదృష్టాలూ మాత్రం ఒకటిగా ఉండవు! చాలా దేశాలలోని ప్రజల తలసరి ఆదాయం (సంవత్సరానికి) రెండు మూడు వందల రూపాయలకు మించదు! అయితే కొన్ని పరిస్థితులలో మనిషి విలువ విపరీతంగా పెరిగిపోతూ ఉంటుంది.

మొన్న మధ్య బ్రిటన్ ప్రధాని అయిన మార్గరెట్ థాచర్ కుమారుడు ఒక కార్ల పందెంలో...ఆఫ్రికాని సహారా ఎడారి ప్రాంతంలో తప్పిపోయాడు! అతనిని వెతకడానికి అప్పుడు భారీ ఎత్తున ఏర్పాట్లు జరిగాయి! అందుకయిన ఖర్చు దాదాపు అరవై లక్షల రూపాయలట! అవును మరి! ప్రజాస్వామ్యాన్ని కాపాడుతున్న ప్రధాని కుమారుడు కదా!

— గురు

దండీ ప్రియంవదగారూ! ఇప్పుడు మేమున్నదెక్కడో గుర్తు తెచ్చుకోండి"

"ఓ!" కళ్లు తెరచి అతడివంక చూసింది

అల్లరిగా నవ్వాడు "ఇప్పుడా లేచేది ఇలాగైతే కాపురం చేసినట్లే"

సిగ్గుగా నవ్వి "సారీ బాగా నిద్ర పట్టేసింది" అంటూ దుప్పటి విసిరి లేవబోయి గభాల్న మళ్లీ దుప్పటి లాక్కుంది దగ్గరకు రాబోయాడు

"ప్లీజ్.. బైటకు వెళ్లవూ" అభ్యర్థనగా చూసింది

"ఇంకా నాకు తెలియని ప్రదేశం ఏముంది?"

"ప్లీజ్...ప్లీజ్ నాకు సిగ్గు బైటకు వెళ్లు"

"ఆల్ రైట్" నవ్వుకుంటూ వెళ్లాడు.

అతడటు వెళ్ళగానే బాత్రూమ్‌కి పరుగెత్తింది కిందపడి ఉన్న బట్టలు తీసుకుని.

పక్క దులుపుతుంటే నలిగిన మల్లెలు జాలిగా నవ్వాయి వంగి మల్లెల్ని కుప్పగా చేసి బైట పారేస్తోంటే హృదయం బాధతో మూలింది అందమైన మల్లె జీవితం ఒక్క రాత్రి...రాత్రంతా మత్తయిన పరిమళాలతో మనసుకు హాయి గొలిపిన మల్లెలు తెల్లారి ఏ సువాసనా లేక నలిగిపోయి... ఓహ్!

"ఏమిటి ఆలోచిస్తున్నావు?"

"ఏమీ లేదు పాపం ఈ మల్లెలు నలిగిపోయాయి రాత్రి చూస్తే ఎంత అందంగా ఉన్నాయో" బాధగా అంది.

"పిచ్చీ! అవెప్పటికైనా నలిగిపోయేవే కదా?"

"కానీ సహజంగా వాడిపోలేదు ఎంతగా ఏడ్చుకున్నాయో."

పకపకా నవ్వాడు

"మరీ ఇంత సెంటిమెంటల్ ఫూల్‌వనుకోలేదు ఇంత బాధపడతావని తెలిస్తే ఆ మల్లెల్ని అంతబాధ పెట్టేవాడ్ని కాదు"

నవ్వాలేక నవ్వింది

లోపలికి వెళ్ళి ఫ్లాస్క్ తీసుకొచ్చి హార్లిక్స్ కప్పులో పోసి ఇచ్చాడు. మనసంతా ఉల్లాసంతో నిండిపోయింది

"నువ్వెంత మంచివాడివి' మెరుస్తున్న కళ్లల్లో ఏదో పరవశం...

'ఇంతకూ రాసికే...' మందహాసం చేశాడు

"ఇంట్లో ఉన్న ఫర్నిచర్‌తో పరిచయం చేసుకోలేదింతవరకూ" అంది

"సాయంత్రం ఇద్దరం వెళ్ళి కావల్సినవి కొనుక్కుందాం. ముఖ్యంగా ఈ సింగిల్ కాట్ పైన అవస్థ ఏం బాలేదు. ఒక్క రాత్రికే నడుము పట్టేసింది"

"గ్యాస్ స్టవ్ ఎప్పుడు కొన్నావు కృష్ణా! హోటల్‌లో భోజనం కదా! ఎందుకూ?"

"దేవిగారు కష్టపడకుండా ఉండటానికి. దొరకటం లేదు గదా. నువ్వు ఇబ్బంది పడతావని కొన్నాను"

వంటిల్లు పరిశోధించింది "అబ్బో! చాలా కొనాలి. రెండురోజులు సెలవు పెట్టెయ్. కావల్సినవి కొనుక్కుందాం. ఏం?"

"ఆజ్ఞ"

"హా" నిశ్చలంగా ప్రవహిస్తున్న నది ఒక్కసారిగా తుళ్ళి పడినట్లుగా నవ్వింది.

మధ్యగదిలో అలికిడైతే ఏమిటా అనుకుంటూ బైటకు వచ్చారు

"కాపురానికి వచ్చినట్లేనా అమ్మాయ్! ఏమిటో ఈ కాలపు కుర్రాళ్ళు వీళ్ళ వ్యవహారం అంతుపట్టకుండా ఉంది అసలు పెళ్ళిచేసుకున్నారూ?" అంటోంది బామ్మగారు ప్రియను గుచ్చి చూస్తూ

ఆవిడ ధోరణి నచ్చక మొహం చిట్లించింది ప్రియ.

"ప్రియా! ఈవిడ మన పక్కింటి బామ్మగారు" పరిచయం చేశాడు

"నమస్కారమండి"


"శీఘ్రమేవ సంతాన ప్రాప్తిరస్తు" ముఖం ఇంత చేసుకుని ఆశీర్వదించింది.

ప్రియ మొహం ఎర్రబడింది. తలెత్తి కృష్ణవంక చూసింది. కనిపించి కనిపించకుండా కన్నుగీటాడు పెద్దమనిషి తరహాగా ఉండే ఈ మనిషి! మందలిద్దామనుకుని మరచిపోతున్నాను మరీ అంత చిలిపితనం కూడదు మందలించాలి

"ఆణిముత్యంలాంటి పిల్ల! ఇంకా కట్నం కానుకలెందుకూ?" మెటికలు విరిచింది.

ఎందుకో ఈ 'కాకా' అనుకున్నాడు కృష్ణ

ప్రియ దగ్గరకువచ్చి అటూ ఇటూ చూసి "మా కోడలుందే ఒట్టి రాక్షసి. నిన్ను చూస్తే ముచ్చటేసిందనుకో! ఆ మహారాజు బతికుంటే నీలాంటి కూతురు ఉండి ఉండేదనుకదా!" కళ్ళు తుడుచుకుని ముక్కు చీది "ఏమిటోనమ్మాయ్! ఆయనున్నప్పట్నించే అలవాటుపడిన ప్రాణం. పొద్దున్నే



కాఫీచుక్క పడకపోతే ప్రాణం కొట్టుకులాడిపోతుంది. ఒకప్పు కాఫీ తేవద్దూ?"

వస్తున్న నవ్వును పెదవుల వెనుక బిగించింది ప్రియ.

అక్కడే చతికిలబడింది బామ్మగారు.

"అరె! అక్కడ కూర్చున్నారేమిటండీ కుర్చీలో కూర్చోండి"

"ఏదో ముసలిముండని. ఎక్కడ కూర్చుంటేనేంలే! నాకూ నీలాంటి కూతురుంటే ఎంత బాగుండేది మా కోడలు..."

"అత్తయ్యా!" అవతలి గార్డెన్‌లోంచి పిలుపు...

"వస్తానమ్మా! మళ్ళీ ఏమిటో! విశ్రాంతిగా కూర్చుంటే ఓర్వలేదు ఆ మహారాణితోటి..." గొణుక్కుంటూ వెళ్ళిపోయింది.

"ఏమిటీ గోల...?" అన్నట్లు కృష్ణ వంక చూసింది.

"చిన్నప్పుడే భర్త పోవడంతో కోర్కెల్ని బలవంతంగా అణుచుకుంది. వయసు ఎక్కువయ్యేసరికి అతివాగుడూ, అశాంతీ చోటుచేసుకున్నాయి. పైగా కొన్ని వికృతపు చేష్టలు..."

అర్థమైనట్టుగా తల పంకించింది. ఆమె కన్నుల్లో పలుచగా నీటిపొర కదిలింది. అతను చూస్తే వెక్కిరిస్తాడేమోనని కిటికీ దగ్గరకు వెళ్ళి బైటకు చూడసాగింది.

ఆలా బైటకు చూస్తున్న ప్రియ తననెవరో చూస్తున్నట్టనిపించి తలెత్తింది. కిటికీలోంచి ఓ యువతి ప్రియనే చూస్తోంది. ప్రియ చూడగానే తెలిసినదానిలా నవ్వి చెయ్యూపింది.

ఆమె చొరవకు ముచ్చటేసింది బదులుగా తనూ నవ్వింది. కొంచెం సేపు నవ్వుకుంటూ ఒకళ్ళనొకళ్ళు చూసుకున్నారు.

"అక్కడ నిలబడితే ఏ సుందర దృశ్యాలు నా కళ్ళబడలేదే? ఏమి చూస్తున్నావు?"

కృష్ణను చూసి ఆమె పక్కకు తప్పుకుంది.

"చూశావా? ఆ మేడపైనుంచి ఓ యువతి ఇటే చూస్తోంది. నన్ను చూసి తెలిసినదానిలా నవ్వింది"

మాట్లాడలేదతను. మౌనంగా గంభీరంగా వెనుతిరిగాడు.

"ఏం కృష్ణా! ఆమె నీకు తెలుసా? ఏం చేస్తుంది"

సమాధానం చెప్పలేదు. ఏదో ఆలోచిస్తున్నట్టు కనిపించాడు.

"పరిచయం చేసుకోవాలని ఉంది"

"వద్దొద్దు" గబాల్న అన్నాడు.

"ఏం?" కుతూహలంగా చూసింది.

"ఏంలేదు" అక్కడ్నుంచి లేచి వెళ్ళిపోయాడు.

ఆమెతో పరిచయం చేసుకుంటానంటే ఎందుకలా కంగారుపడ్డాడు. తననుంచి ఏదో రహస్యం దాస్తున్నట్టున్నాడు కృష్ణ. అతడి ముఖకవళికలు ఆమె ప్రస్తావనతో మారిపోయాయి... ఇలా ఏమిటీ ఆలోచనలు. తన కృష్ణ తననుంచి ఏం రహస్యాలు దాస్తాడు ఎందుకలే!

"ప్రియా! మీ నాన్నగారు ఫోన్ చేశారోయ్!" ముందుగదిలోంచి కృష్ణ...

ఒక్క ఉరుకుతో ముందుగదిలోకివచ్చి కృష్ణ చేతిలోంచి రిసీవర్ లాక్కుని "నాన్నారూ!" అంది బెంగగా! తండ్రిని

చూసి ఎన్నో ఏళ్ళు ఐనట్లుగా ఆవేశస్వరంతో దిగులు

"ఒకసారి ఇంటికి రారా మీ ఆవిడతో కలిసి తొందరగా రా!" అంటూ ఫోన్ పెట్టేశారు మూర్తి

"ఎందుకో?" సాలోచనగా కృష్ణవంక చూసింది.

అతడేదో నవ్వాపుకుంటున్నాడు.

"ఏమ్! ఏమిటా నవ్వు?" దబాయింపుగా అంది.

"అమ్మానాన్నను ఒక్కపూట చూడకపోతే ఉండలేని నీ పసితనాన్ని చూస్తుంటే నవ్వొస్తోంది"

"అంతగాని కృష్ణా! బెంగగా ఉంది. అమ్మానాన్నను వదిలి ఎన్నడూ ఉండలేదు. ఉండేది ఒకే నగరంలో... వాళ్ళకుమాత్రం ఎవరున్నారు నేనొక్కదాన్నేగా! అక్కడే ఉండే ఏం? పోనీ—నీకిష్టం లేకపోతే అద్దె ఇచ్చి వేరుగా ఉందాం?" ఆశగా చూసింది.

"వద్దు ప్రియా! నాకిష్టం లేదు నన్నర్థంచేసుకోవటానికి ప్రయత్నించు ప్లీజ్..."

మాట్లాడలేదు ఇంతలో బామ్మగారు వచ్చింది కాఫీ కాచి బామ్మగారికి కృష్ణకు ఇచ్చి తనోకప్పు తాగింది


స్నానంచేసి రెడీ అయ్యేసరికి పదయింది ఇంటికి తాళంవేసి బైటపడ్డారు.

ఆ వేళప్పుడు పరకాయించి చూసింది ప్రియ వరండాలో పచార్లు చేస్తోంది అమె. నూతన వధువులా కళకళలాడుతోంది ఆ భవతి కాని అమెవదనం ప్రసన్నంగా లేదు కసిగా బైక్ వైపు చూసి చిరచిరలాడుతూ లోపలికి వెళ్ళిపోయింది.

నవ్వలేదేం ఎందుకలా కోపంగా చూసింది తనేంచేసిందని! విస్తుపోయింది ప్రియ ఆలోచనలో ఉండి బైక్ తమ ఇంటి ముందాగటంకూడా గమనించలేదు

"ఏమ్! మొద్దూ! ఏ లోకంలో ఉన్నావు?" కృష్ణ తట్టి పిలిచేవరకూ అలాగే కూర్చుంది.

రిపేరు



"హలో మా యింట్లో టి.వి. పాడయి పోయిందంటీ" కంప్లయింట్ చేసింది ఛాయాదేవి

"ఇప్పుడు మా టి.వి.లో ఏం వస్తోంది?" అడిగాడు రిపేరర్

"వార్తలు వస్తున్నాయి చెప్పేవాళ్ళ నోళ్ళు, ముఖాలు పెద్దవిగా కనబడుతున్నాయి" చెప్పింది ఛాయాదేవి

"పాడవలేదు లెండి. ఈ రోజుల్లో విశేషాలు చెప్పాలంటే ఆ మాత్రం నోరు మొహం ఉండాల్లెండి" ఫోను పెట్టేశాడు రిపేరర్.

—ఆర్. యస్. రాణి (హైదరాబాద్)

బైక్ దిగి ఆ ఇంటివైపు ఇష్టంగా మమతగా ఒక క్షణం చూసి, చిన్నపిల్లలా పరుగెత్తుతూ అమ్మకు ఎదురెళ్ళి, "అమ్మా!" అంటూ చుట్టేసింది.

"పిచ్చిపిల్ల" ప్రియ భుజంతట్టి పరిశీలనగా చూసింది

సోగకన్నుల్లో కలలు నిజమైనప్పుడు వెలిగే కాంతి... మోహంలో నిండుతనం

భోజనాలప్పుడు అడిగింది "అర్జంటు పనేమిటి నాన్నారూ!" అని

"ఏం లేదురా! హనీమూన్‌కి ఎక్కడికెడతారు?"

గంభీరంగా నవ్వింది ప్రియ "మా ఆయన పేదవాడు నాన్నారూ!"

అర్థంకానట్లు ఆశ్చర్యంగా చూశారు మూర్తి

"మా చిన్న సంసారానికి కావల్సినవి కొనుక్కోవద్దూ? హనీమూన్‌కెందుకూ డబ్బులు దండగ చెయ్యాలనిలేదు"

"చూశావా పూర్ణా! మన ప్రియ అప్పుడే పెద్దదైంది. డబ్బుల్లేవట చూడు చూడు ఎటువంటి మాటన్నదో?"

"అలాగే అంటుంటారులెండి" కొట్టేసింది పూర్ణ

తలవంచుకుని భోంచేస్తున్న కృష్ణ 'నా ప్రియా! నువ్వెంత మంచిదానివి' అనుకుని ఆనందంతో ముఖం ప్రఫుల్లం కాగా తలెత్తాడు

"ఏమిటో! ఈ కుర్రాళ్ళ వ్యవహారం అంతుపట్టకుండా ఉంది. నిన్న పెళ్ళిచేసుకుందో లేదో ప్రియ అప్పుడే గంభీరంగా ఏమో మాట్లాడుతుందే!" ఆశ్చర్యంగా చూశారు మూర్తి.

బైల్దేరేముందు కృష్ణ చెప్పేశాడు: 'మన సంసారానికి కావల్సినవి తమడబ్బుతో కొనుక్కుంటామని. అలాగైతేనే తమకు ఆనందమని! ఎంతోసేపు వాదం తరువాత కృష్ణ చెప్పినదానికి ఒప్పుకోక తప్పలేదు. ముందు గదిలోకి నాలుగు కుర్చీలు డబల్ కాట్, టేబుల్ ఫాన్, కర్టెన్లు ఒకటేమిటి సంసారానికి కావల్సినవన్నీ కొన్నారు. ఇద్దరూ సరదాగా పోట్లాడుకుంటూ, వాదించుకుంటూ కొనుక్కుంటుంటే... అదో అనిర్వచనీయమైన ఆనందం... మూర్తి పూర్ణ వస్తువుల నాణ్యత చూడటం వరకే... సెలక్షన్ ప్రియా కృష్ణలదే!

అన్నీ ఇంటికి చేరవేసేసరికి సాయంత్రమైంది. మూర్తి పూర్ణ అట్నుంచటే వెళ్ళిపోయారు ఇద్దరూ కలిసి సర్దడం ప్రారంభించారు

"ప్రియా! ఈ పెయింటింగ్ ఇక్కడ తగిలిస్తేనో...?"

"అద్భుతం"

"కృష్ణా! కొంచెం ఈ మంచాన్ని ఇవతలకు పడతావూ?"

"అలాగే! ఈ కర్టెన్లు సర్దేసివస్తా ఉండు"

మధ్యమధ్యలో బామ్మగారొచ్చి సలహాలిచ్చి వెళ్ళిపోయింది. ఇల్లంతా సర్దేసరికి చాలా పొద్దుపోయింది అలసటగా కూడా అనిపించలేదు స్నానం చేసి వంట ప్రారంభించింది కొత్తగా కొన్న వంటపాత్రలతో!

"అలసిపోయావు ప్రియా! ఈపూటకి హోటల్లో తినొద్దాం" అని కృష్ణ చెప్పినా వినలేదు

కృష్ణ సాయంచేస్తుంటే చకచకా చేసేసింది

ఫోంచేసి ఇల్లంతా కలిసి చూసుకుని ఆనందించారు

అదో చిన్న స్వర్గలోకం...

ఎంత హాయిగా!

ఒకటికి పదిసార్లు ఇల్లంతా అటూ ఇటూ తిరిగి చూసుకుని కిలకిలలాడారు

తృప్తిగా కృష్ణ కౌగిట్లో ఒదిగిపోతూ "ఎంత ఆనందంగా ఉందనీ!" అంది మెరుస్తున్న కళ్ళతో!

"ఊ" ఇష్టంగా ప్రియను దగ్గరకు లాక్కున్నాడు

చెయ్యిచాచి లైట్ తీసేయబోతుంటే అడ్డుకున్నాడు "ప్లీజ్..." అతడి గడ్డం కింద చెయ్యిపెట్టి బతిమాలింది

"భర్త దగ్గర సిగ్గుపడే అమ్మాయిల్ని దేవుడు మెచ్చడోయ్!"

"అందుకు మన చుట్టమేనోయ్! తిరునాళ్ళు

... టికి హద్దు లేకుండా పోతోంది. మొగుణ్ణి ఎలా గౌరవించాలో కూడా తెలియదు నీలాంటివాని నోరెలా మూయించాలో నాకు తెలుసు"

"ఎంతమంది అమ్మాయిలు తెలుసేమిటి?" అతడి మొగాన్ని పక్కకు తప్పించి చిరుకోపంగా అంది అలా అంటుంటే కిలికించిత యువతి కన్నుల్లో మెదిలింది.

"చాలామంది తెలుసు

"ఐతే – నువ్వు నాకొద్దు" దూరంగా తోసింది.

పకపకా నవ్వాడు ఆ నవ్వుకు ముగ్ధురాలై తనే దగ్గరకు వెళ్ళింది "నీకు పొగరు"

"అవును"

అతడి జుట్టులోకి వేళ్ళు పోనిచ్చి "ఇంత అందమైన జుట్టు పెంచుకుని సరిగ్గా దువ్వుకోవేం?"

"ఏం చేయను? మా ఆవిడకు నేనంటే నిర్లక్ష్యం" అలిగినట్లు మూతి ముడిచి దూరంగా జరిగింది

జాతీయ కుక్కల సంవత్సరం



ఐక్యరాజ్య సమితి ఇంతకాలంగా అంతర్జాతీయ సంవత్సరాలు ప్రకటించగా లేంది మేమెందుకు ప్రకటించ గూడదనుకొని ఈ సంవత్సరం 'జాతీయ కుక్కల సంవత్సరాన్ని' అమలు జరపాలని నిశ్చయించింది చైనా ప్రభుత్వం. కుక్కలకున్న స్వామి భక్తికి, విశ్వాసానికీ, స్నేహ స్వభావానికీ ధైర్య సాహసాలకూ నిజంగా ఇది ఒక సన్మానమే! ఎట్టకేలకు...కుక్కలు కాలరెత్తుకు తిరగగల్గేలా చైనా ఎందుకో చొరవ చూపింది. మరి మిగిలిన దేశాలు కూడా...చైనా అడుగు జాడలలో నడిచి, కుక్కల పట్ల తమకున్న ప్రేమాభిమానాల్ని ఘనంగా వెల్లడించుకొంటాయని ఆశిద్దాం!

–గురు

"డబుల్ కాట్ కన్నా సింగిల్ కాట్ నయం ఇలా మాటిమాటికీ నువ్వు దూరంగా జరిగే వీలుండదు" తనే దగ్గరకు జరిగాడు మాటల్లో లైట్ తీసేసింది ప్రియ.

కిటికీలోంచి వెన్నెల పడుతోంది

చల్లటిగాలి ఒక్కసారిగా ఇద్దర్నీ స్పృశించి ఆన ... సో ...

* *

... పైన నిలిచిన మంచుబిందువుల్ని సూర్యకిరణాలు నలిపేస్తూగా స్పృశించి. గిలిగింతలు పెడుతున్నాయి

నిన్న రాత్రి తీయని తలపుల్ని నెమరు వేసుకుంటూ మత్తుగా పడుకున్న ప్రియ, కృష్ణ రూపం చూస్తూనే ఉంది.

... గా ... చూసింది అరుగంట లై ... కనుకోవాలనిపించలేదు

గబాల్న లేచి వంటింట్లోకి పరిగెత్తి పప్పుకడిగి గ్రైండర్లో వేసింది ఇడ్లీవేసి స్టవ్ పైన పెట్టి ఇంతలకొచ్చేసరికి కృష్ణ బాత్రూం లో ... వచ్చింది.

"పనిమంతం తెల్లారిందప్పుడేనా!" ... తో ముఖం తుడుచుకుంటూ అన్నాడు

తృప్తిగా చూసి బాత్రూం లోకి వెళ్ళి

... నా పెరిగిన పిల్ల పని చేతకాదేమో అనుకున్నాడు కానీ భలే నేర్పుగా చేస్తోంది.

అతను స్నానం చేసి వచ్చేసరికి ఆరోజు వేసుకోవాల్సిన బట్టలుతీసి రెడీగా ఉంచింది. అతను బట్టలు వేసుకుంటుండగా బూట్లు పాలిష్ చేసి ఇచ్చింది తన వెనకే తిరుగుతూ అన్ని పనులూ చేస్తున్న ప్రియను చూస్తుంటే అతడి గుండె తీయగా స్పందించింది.

అద్దం ముందు నిలబడి తలదువ్వుకుంటుండగా వచ్చింది

"ఏమ్! తల అలాగేనా దువ్వుకునేది. అందమైన జుట్టును పాడుచేసుకుంటున్నావు. చూడాలి అది దువ్వడం... నువ్వు!" అతడి చేతిలోని దువ్వెన తీసుకుని "వంగు!" అంది

"నన్ను బాగానే వంగదీస్తున్నావు" స్టూల్ పైన కూర్చుని తలను ప్రియకప్పగించి నిశ్చింతగా కూర్చున్నాడు.

మూడోసారి దువ్వినా అణగదే! అల్లరి పిల్లాడిలా ఎగిరెగిరిపడుతోంది. ఆ జుట్టును వంగదీయాలని ప్రయత్నించి విసిగిపోయింది నొక్కుల క్రాపింగ్...తన సొంతం. ముద్దొచ్చి జుత్తులోకి వేళ్ళు పోనిచ్చి అనుకుంటూ నిలబడింది

"ఏమ్! ఏమిటా ఆటలు ... నావా? ప్రేమగొంతుకున్నావా? ఇలా ఐతే నాలుగురోజుల్లో గుండై కూర్చుం టుంది"

కిసుక్కున నవ్వి ముక్కు దువ్వింది.

సమీపంలో నిలబడిన ప్రియలోంచి ఏదో మత్తయిన పరిమళం... ఏమిటో వాడిపోని కనిపించని ఏదో సౌరభం...

పలుచని పయ్యెద చాటున ఉన్నా ... కాలను ఏనిపడుతున్న నిండయిన ... జాలు సన్నటి నడుము...

ఆమెలోంచి... నిండుగా పూసిన ... కుంటూ తలెత్తి చూశాడు అప్పుడే మూసిన ప్రియ... అనురాగాన్ని కాంక్షను కలబోసుకుని వింతగా మెరుస్తున్న అతడి కళ్ళల్లో చిక్కిపోయింది

ఈ బవడుగుల శరీరంలో... ...రం

తరం తనను కవ్వించి, మత్తెక్కించే ఆకర్షణ ఎక్కడ దాగుంది. తెలుసుకోవాలన్నట్లు గుచ్చి చూశాడు

ఆ పరవశంలోనే తమనెవరో చాలా సేపట్నించి గమనిస్తున్నట్లనిపించి చూశారు. కిటికీ వెయ్యకపోతే పక్కింటి పేడలో నిలబడి ఆ కిటికీ దగ్గర్నుంచి చూస్తే బెడ్‌రూంలోని సమస్త దృశ్యాలూ కనిపిస్తాయి


ఆ కిటికీదగ్గర నిలబడి ఆ 'యువతి రోషంగా ఇటే చూస్తోంది. మొహం చిట్లించాడు కృష్ణ

ప్రియ మాత్రం అది గమనించలేదు. తలుపుచాటున నిలబడి గదిలోని దృశ్యాన్ని పరవశంగా చూస్తున్న బామ్మగార్ని చూసి మొహం చిట్లించింది చిరచిరలాడుతూ కృష్ణను దూరంగా తోసింది

కృష్ణ ఆఫీసుకు వెడుతుంటే పంపించడానికి గేట్ వరకూ వచ్చి యథాలాపంగా పక్కింటివైపు చూసింది. ఆ యువతి తన కృష్ణ వంక అలా చూస్తుందేం? ప్రియకు ససేమిరా నచ్చలేదు మొహం చిన్నగా చేసుకుని లోపలికి వచ్చేసింది. ఏమీ తోచటంలేదు ఇల్లంతా తిరిగి, తిరిగి తృప్తిగా చూసింది. అవీ ఇవీ కొంచెం సేపు సర్దింది. బోర్ కొట్టి తనకు నచ్చిన రికార్డులు పెట్టుకుని వింటూ కూర్చుంది.

అది మూడు పోర్షన్‌ల డాబా. ఒక వాటాలో ఇంటిగలవాళ్ళుంటారు. మిగతా రెండు పోర్షన్‌లలో బామ్మగారి కుటుంబం. ప్రియా వాళ్ళు ఉంటారు

గుమ్మంలో అలికిడైతే తలెత్తి చూసింది. ఇంటిగలావిడేమో ఇంతవరకూ చూడనే



పొతికుండొచ్చు. చామన ఛాయరంగుతో, కళకళలాడుతూ నిండుగా ఉంది. గర్భిణీఛాయలు కొట్టొచ్చినట్లు కనిపిస్తున్నాయి

"రండి. మీరు...?"

"నా పేరు సీత" నవ్వుతూ లోపలికి వచ్చింది

ప్రియపక్కనే కూర్చుని ఇల్లంతా కలయచూసింది

తొలిచూపులోనే సీతంటే అభిమానం కలిగింది. ఒట్టి అమాయకురాలనిపించింది నమ్రతగా, బెరుగ్గా కూర్చున్న ఆమెను చూస్తుంటే!

"మీది ప్రేమ వివాహమా?" ఉన్నట్లుండి హఠాత్తుగా అడిగింది

"కాదనుకుంటా. ఏం?"

"ప్రేమించుకునేవాళ్ళంటే నాకిష్టం" అంది అమాయకంగా కళ్ళు విప్పారించి

పకాల్న నవ్వొచ్చింది ప్రియకు

"మీరు ప్రేమించుకుని పెళ్ళిచేసుకోలేదా? బామ్మగారు అలాగన్నదేమరి?" ఆమె ప్రశ్నకు సమాధానం చెప్పాలనిపించక - "ఏం చదువుకున్నారు?" కుతూహలంగా అడిగింది ప్రియ

"ఏమీ చదవలేదు. మా నాన్నగారు చదువుకుని ఉద్యోగాలు చెయ్యాలా వూళ్ళేలేలా చదవక్కర్లేదన్నారు. నాకు చదువుతున్నవాళ్ళంటే ఇష్టం. మీరేం చదివారు?"

"బి ఏ చదివాను"

"అమ్మో!" గుండెలపైన చెయ్యేసుకుంది. ఆమె పెద్దకళ్ళు మళ్ళీ విప్పారినాయి

"పోనీ- మీకంత ఇష్టమైతే ఇప్పుడైనా చదువుకోవచ్చుగా!"

"అమ్మో! మా ఆయన ఉడకారు. చదువుకుంటే చెడిపోతారట కదా! మా నాన్న అన్నారు. మా ఆయనా అదే అన్నారు. సీతా, సావిత్రి కథలు తప్ప ఏమీ చదవొద్దన్నారు కూడాను. సీతలా పుట్టింటికీ, మెట్టింటికీ పేరు తేవాలన్నారు నాన్నగారు"

ఆమె మనస్తత్వమేమిటో అర్థమౌతోంది ప్రియకు

"పాపం! నలమహారాజు కోసం దమయంతి ఎంతగా పరితపించిందో! చివరికి ఎలాగైతేనేం తన పాతివ్రత్య మహత్యంతో భర్తను చేరుకుందికదా! సావిత్రి కూడా అంతే! కావాలని చేసుకుని భర్త కోసం ఎన్ని అగచాట్లు పడింది. చివరికి యముడితో వాదించి చనిపోయిన భర్తను బ్రతికించుకుంది. ఆ కథలన్నీ చదువుతుంటే నా కెంతో ఆవేదనగా ఉంటుందండీ"

"ఎందుకో ఆవేదన?" ఉత్సాహంతో ముందుకువంగింది ప్రియ.

"ఈ కాలంలో ఒక్కళ్లు అలాంటివారు కనపిచరే? ఆ మహాపతివ్రతలు ఎంత పేరు తెచ్చుకున్నారు! భర్తే సర్వస్వమని నమ్మి పూజిస్తే ఎంత ఆనందంగా ఉంటుందో!" అరమోడ్పులైన కళ్ళతో పారవశ్యంగా అంది

కిసుక్కున నవ్వింది ప్రియ

నవ్వుతారేం? అన్నట్లు కళ్ళు విప్పారించి చూసింది

"అవన్నీ కల్పిత కథలండీ! వాటిని రాసింది ఎవరనుకుంటున్నారూ? మగాళ్ళే! పతివ్రతల కథలు వ్రాసిన వాళ్ళందరూ ఒట్టి చవట పీనుగలు. నమ్మొద్దు అవన్నీ.

స్వార్థంతో కల్పించిన కట్టుకథలవి. అల్పత్వంతో... సృష్టిని విస్తృతం చేసే స్త్రీని 'పతివ్రత' అనే చిచ్చుబుసుబులోకి తోసిన ఆ కల్పిత కథలు చదివి మీ వ్యక్తిత్వాన్ని కించపరుచుకోవద్దు..." ఆవేశంగా చెబుతున్న ప్రియనోరు చప్పున మూసింది సీత

ఆమె ముఖం ఆందోళనగా మారింది.

"అయ్యో! అయ్యో! ఎంత అపచారపు మాటలంటున్నారు! తప్పండీ! మొగుడంటే ప్రత్యక్ష దైవం! లెంపలేసుకోండి... ఈ జన్మలో బుద్ధిగా భర్త చెప్పినట్లువింటే పై జన్మలో మగాడిగా పుడతారటండీ! మా అమ్మ చెప్పింది. భర్త సాక్షాత్తూ భగవంతుడేనట, ఆయనకు సేవచేస్తే భగవంతుడికి చేసినట్లేనట. చదువుకుని మగాడ్ని తక్కువ చేస్తున్నారట. ఒకసారి మా ఆయన్ని ఎవరో అమ్మాయి 'గుండూ' అని వెక్కిరించిందట. ఇదంతా చదువుకోవటం వలనేనట. తప్పుగదండీ! అలా మొగాళ్ళని పట్టుకుని ఏమాట పడితే ఆ మాట అనొచ్చా! పేపర్లో మా ఆయన చదివి వినిపిస్తారు. రోజూ ఎవరో కిళ్ళ మానభంగం చెయ్యబడుతున్నారు. ఎందుకూ? ఆడాళ్ళు బైటకు రావటం వల్లనే కదా? ఎంచక్కా ఇంట్లో వుంటే ఏ బాధలూ వుండవు. ఆడవాళ్ళు బయటకు రావటం వల్లనే మానభంగాలు జరుగుతున్నాయి. మీరే చెప్పండి?"

చదువుకొని, తర్కజ్ఞానం లేని ఆమెతో వాదించినా లాభంలేదని తెలిసికూడా ఆవేశాన్ని ఆపుకోలేక పోయింది.

"వహ్వా! పతివ్రతల కథలు మీకెంత జ్ఞానాన్ని నేర్పినాయండి. మానభంగాలు జరగడానికి కారణం... ఆడవాళ్ళేనంటారు. వాళ్ళు బైటకు రాకుండా ఇంట్లో ఉంటే ఏ రేప్‌లూ జరగవంటారు ఓహ్! మగాడెంత గొప్పవాడండీ! ఈ విషయాన్ని ప్రపంచవ్యాప్తంగా ప్రచారం చేయడానికి కృషి చేయాలి ఎంతోమంది స్త్రీలు మీ అమూల్యమైన సలహా వలన రక్షింపబడిన వారౌతారు..." పకపకా నవ్వింది ప్రియ.

సీత మొగం ఎర్రబడింది "అది కాదు స్త్రీ అబల కదా...?"

"ఐతే–మనకూ బలం ఉంటే మగాళ్ళను రేప్ చెయ్యొచ్చన్న మాట."

"ఛీ... అలా ఎందుకు చేస్తాం? తప్పు కదూ!"

"వాళ్ళకు లేదా తప్పు మనకు దప్ప?"



గిఫ్టు

ఒక బట్టల షాపు బయట ఓ పెద్ద బోర్డును పెట్టారు.

"షాపు గంటలో... చీరను సెలక్టు చేసుకునే ఆడవారికి ఓ గిఫ్టు ఇస్తాం!" అదీ ఆ బోర్డుమీద రాసి వుంది.

— జూపిటర్

"మనం ఆడపుటక పుట్టాం... సృష్టి కూడా మనకు వ్యతిరేకమే! వాళ్ళు చేసినా తప్పు కాదు"

"వాళ్ళు చేసిన తప్పు మనమూ చేస్తే తప్పెందుకౌతుంది? బలమున్నంతమాత్రాన పశువులా ప్రవర్తించాలా? విచక్షణా జ్ఞానాన్ని మరచి... నవమాసాలూ మోసి కన్నది స్త్రీనేనని విస్మరించి... ఇంకో స్త్రీని నాశనం చేస్తారా?"

"ఏమోబాబూ! మీ మాటలు నాకర్థం కావట్లేదు ఏవిటో అంటున్నారు. ఇంకే మైనా కబుర్లు చెబుదురూ?"

"నేనో పుస్తకం ఇస్తాను చదువుతారూ?"

"ఏం పుస్తకం? పతివ్రతల పుస్తకమేనా? అదైతేనే చదువుతాను. ఇంకేమైనా పుస్తకాల్లో ఐతే చెడ్డగా ఉంటాయటకదా! ఆడది మొగాడితో సమానమని రాస్తారట. ఎంత చదువుకుంటే మాత్రం స్త్రీ పురుషుడితో సమానంగా ఎలా ఔతుందండీ! ఎంతో పుణ్యం చేసుకుంటే గాని మగాడిగా పుట్టరు మనం పాపం చేసుకున్నాం కనుకే హీనమైన స్త్రీ పుట్టుక పుట్టాం"

"ఏవిటీ స్త్రీజన్మ హీనమా..." విస్మయంగా చూసింది ప్రియ

"స్త్రీ పుటక పుట్టడం వల్లనేకదా! భర్తతో తన్నులు తింటూ హీనంగా బ్రతుకుతున్నాం?"

"అదే... తన్నులెందుకు తినాలి?" రోషంగా అడిగింది

"ఆడపుటక పుట్టాం కనుక"

"మన జన్మ హీనమైనదెందుకౌతుంది. వాళ్ళకు జన్మనిచ్చేది మనమేకదా! స్త్రీ లేకపోతే సృష్టేలేదు వాళ్ళకన్నా మనమే అధికులం"

తెలివితేటల్లో పురుషుడితో ఏమాత్రం తీసిపోదు స్త్రీ పరిస్థితుల ప్రభావంతో న్యూనతా భావంతో పెరిగి పురుషుడిపైన ఆధారపడటం నేర్చుకుని తన అస్తిత్వాన్ని మరచిపోయి బ్రతికింది పూర్వకాలం స్త్రీ. ఆ లొంగుబాటు ధోరణినే తన (ఆడ) పిల్లలకూ సంక్రమింపచేస్తోంది ఆ కార సత్వపు స్త్రీయే "సీత" టీ తాగి కొంచెం సేపు కూర్చుని 'మీమాటలు అర్థం కావట్లే' దంటూ వెళ్ళిపోయిందామె

ఆలోచిస్తూ అలాగే కూర్చుంది ప్రియ.

* * *

స్నేహానికి చక్కటి నిర్వచనం ఇవ్వొచ్చు భార్యాభర్తలు. ఇరువురిలో ఏ ఒక్కరూ అధికులమనే భావం లేకుండా ఆత్మీయతా భావంతో నిర్మలమైన స్నేహంతో మెలుగుతుంటే సహజీవన మాధుర్యం ఎంత బాగుంటుందని!

ఆ స్నేహంతోనే ఆ దగ్గరితనంతోనే తప్పుచేస్తే ఓ చెంప పెట్టు పెట్టినా కోపం రాదు సరికదా అవతలి వ్యక్తిపైన ప్రేమ పెరుగుతుంది (అర్థం చేసుకుంటే) ఇదీ జీవితమంటే

వివాహ జీవితం ఎంత తీయనిదని... జీవితాంతం ఓ స్నేహితుడ్ని ప్రసాదిస్తుంది

అణిగి మణిగుంటె భార్యలా ఔతుందీ. సేవకురాలౌతుందిగాని! ఓ పాతిక రూపాయలు పడేస్తే ఇంట్లో పనంతా చేస్తుంది. ఆ పనమ్మాయి పైన ఆత్మీయతా భావం కలుగుతుందా?

'మూడా! చెప్పులెక్కడ పెట్టావ్?' కేకలేసేబదులు 'ఏమోయ్! చెప్పులెక్కడ పెట్టావ్! చూసి పెడుదూ?' ఆత్మీయంగా అడిగితే ఆమెకెంత హాయిగా ఉంటుంది ఏ మాత్రం చేసుకోలేదా అల్పమానవుడు ఆలోచిస్తే ఓ చక్కటి స్నేహితురాలు తన పిల్లల్ని చక్కటి పౌరులుగా తీర్చిదిద్దే మాతృమూర్తిలోని మమతను అర్థం చేసుకుంటే తన కూతురికి అలాంటి భావాల్ని నూరిపోసేవాడా? నిజంగా ఎంత సంకుచితమైన మనస్తత్వం

తన ఒంటరి తనపు ఆలోచనల్లో ఉన్న ప్రియం పక్కింటి యువతి రావటం గమనించనే లేదు

"ఏమండీ"

ఉలిక్కిపడి గుమ్మంవేపు చూసింది నవ్వి "రావొచ్చాండీ" అందామె

"రండి...రండి" లేచి నిలబడి ఆహ్వానించింది.

కూర్చుంటూ "నా పేరు రేఖ ఈ పక్కిల్లేమాది. నన్ను చూశారుగా! మీరు నాకు నచ్చారు పరిచయం చేసుకోవాలనిపించింది" అంది వెల్లని స్వరాన.

"ఎందుకు నచ్చాను?"

ఆత్మవంచన చేసుకుంటున్నావని లోపలి స్వరం అరుస్తుండగా "ఏమో! ఎందుకో తెలియదు. మీరు నచ్చారు" నవ్వుతూ అంది.

అలా అంటూనే టేబుల్ పైన ఉన్న కృష్ణ ఫోటోవంక చూసింది. చిక్కుపడిన ఆ చూపుల్లో నిర్వచించలేనటువంటి వింత కాంతి దీర్ఘంగా నిశ్వసించి ప్రియందెస చూసింది.

(ఇంకా వుంది) *

ఎవరెస్టు కూడా....



...కాలుష్యానికి గురై పోయింది. దానికి కారణం అనేక బృందాలు ఎవరెస్టును అధిరోహిస్తూ...ఆ పర్వతాల మీద రకరకాల ప్రయోగాలు చేస్తూ...కాలుష్యాన్ని పర్వతాల నిండా...పె చేయడమే! అది గమనించిన నేపాల్ ప్రభుత్వం.. ఇక మీదట పర్వతారోహణ చేసే బృందాలన్నీ...కాలుష్యం విషయంలో చాలా జాగ్రత్తగా ఉండాలని...వారు చేసిన ప్రయోగాలకు సంబంధించిన వ్యర్థ పదార్థాలన్నీ...మళ్ళీ కిందకు తీసుకొని వచ్చేయాలనే...ఒక నిబంధనను రూపొందించింది - అంతేకాదు! కాలుష్య నివారణకోసం... ఎవరెస్టు పర్వతాలమీద ఒక పోలీసు బృందాన్ని కూడా నియమించేస్తోందట! సో ఎవరెస్టు పర్వతాల్ని అధిరోహించే వారూ తస్మాత్ జాగ్రత్త!

—జూపిటర్

నాగార్జునుడి బోధనలకు నిలయమయిన కృష్ణాతీరం....!

పుణ్యభూమి

నాగార్జున సాగరం

మత్స్యరాజు హరగోపాలరావు

చుట్టూ కొండలు. వాటిపై దట్టంగా అలుముకున్న మహావృక్షాలు. ఆపై అద్భుతంగా దర్శనమిచ్చే నీలాకాశం. నడుమ వయ్యారంగా సాగిపోతూ సుతారం శబ్దం చేస్తూ గిలిగింతలు పెట్టే కృష్ణానది. స్వర్గం వాకిట నిలబడిన అనుభూతి. సాక్షాత్ భగవంతుని చూస్తున్న తృప్తి. ప్రకృతి కన్యను మనసారా ఆరాధించుకునే వాళ్ళకి ఆ ప్రదేశం ముగ్ధుల్ని చేస్తుంది. అదే నాగార్జున సాగరం.

చారిత్రకులకు, శిల్పకారులకు, యాత్రికులకు, భక్తులకు అందరినీ ఆకర్షించే ఈ ప్రాంతం, విహార ప్రదేశంగా, పుణ్యస్థలంగా కూడా చెప్పుకోతగ్గ ఈ రెండు స్థానాలు దీనికి ఉండటం వల్ల ఈ ప్రదేశానికి ఓ ప్రత్యేకత లభించింది. కృష్ణానదిపై విస్తృతమయిన ఆనకట్ట ప్రపంచంలోనే ప్రసిద్ధి చెందింది. హిందూ, బౌద్ధ సంప్రదాయాలు సంస్కృతులు ఈ ప్రాంతంలో ప్రతిబింబిస్తూ ఉంటాయి. ఇది గొప్పవిశేషం. ఈ రెండు సంస్కృతులు మతాలు ఈ ప్రదేశంలో ఆనాడు ఒకే కాలంలో ఆదరింపబడినట్లు యిక్కడ మనకు కనిపించే కట్టడాలు నిదర్శనాలుగా నిలుస్తాయి. ఎంతో చారిత్రిక ప్రాముఖ్యతను కలిగిన నాగార్జున సాగరం ఆనాటి చక్రవర్తుల సెక్యులరిజానికి ప్రతీకగా నేటికినీ నిలిచిపోయింది.

క్రీశ రెండవ శతాబ్దములో నాగార్జునాచార్యుడు ప్రబోధంతో ప్రచారం పొందింది మహాయాన బౌద్ధమతం. ఆ ప్రబోధానికి నిలయంగా, కేంద్రంగా నిలిచిన ప్రదేశం



గౌతమ బుద్ధుని శిలావిగ్రహం

ఈ నాగార్జున సాగరం. నాటి పాలకులైన విజయపురి ఇక్ష్వాక రాజులకు ముఖ్య పట్టణంగా వుండేది నాగార్జున సాగరం.

కృష్ణానదీ నడుమనున్న నాగార్జున కొండ ప్రతివ్యక్తినీ ఆకర్షించే మహోన్నత ప్రదేశం. ఈ కొండపై ఒక ప్రదర్శనశాల నిర్మింపబడింది. ఈ ప్రదర్శనశాలలో పురావస్తు శాఖవారు యిక్కడ జరిపిన త్రవ్వకాలలో బయల్పడిన వస్తువులన్నింటినీ భద్రపరచడం జరిగింది. నాగార్జునకొండపై బౌద్ధమతానికి ప్రతిబింబంగా నిలచి అణువణువునా శిల్పకళానైపుణ్యం వుట్టిపడే రమణీయమయిన బౌద్ధ విగ్రహాలు


వున్నాయి. సుందరమైన విహారాలు అయితే ఇప్పుడు శిథిలావస్థలో వుండటం శోచనీయం.

అశ్వమేధయాగం గావించే వాటికలు, రాజుల స్నానగృహాలు కూడా వున్నాయి. ఈ కొండను చేరుకోవాలంటే కృష్ణానదిలో నాగార్జున సాగరం నుండి దాదాపు నాలుగు కిలోమీటర్లు ప్రయాణం చేయవలసి వుంటుంది. నాగార్జునసాగర యాత్రలో ఈ కొండను దర్శించడం ముఖ్యం. లేకపోతే యాత్ర అసంపూర్తిగానే మిగిలిపోతుంది. కొండపైన ఎంతో చారిత్రక ప్రాముఖ్యత కలిగిన స్థూపాలు, ఆరామాలు, శిలాశాసనాలు మనకు దర్శనమిస్తాయి. ఆ కాలానికి చెందిన నాణాలు, ఆభరణాలు కూడా యిక్కడ భద్రపరచడం జరిగింది.

ప్రస్తుతకాలంలో ముఖ్యంగా నాగార్జున సాగర ఆనకట్ట మూలంగా ఈ ప్రాంతం ఎంతో ప్రాముఖ్యతను సంపాదించుకుంది. అన్నివిధాల అభివృద్ధికి నోచుకుంది.

క్రీ. శ. 1955 లో నాటి ప్రధానమంత్రి పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ గ్రెనైట్ రాయితో నిర్మితమయిన ఒక స్తంభానికి ఆవిష్కరణచేశారు. ఈ స్తంభంపై చిత్రీకరించిన చిత్రాలు అత్యంత రమణీయంగా వున్నాయి. స్తంభం క్రింది భాగంలో 'పద్మము, నాగార్జునాచార్యులవారి చిత్రం, ధర్మచక్రము, ఎద్దుతోలుతూ వ్యవసాయం చేసే వ్యక్తి మొదలయిన చిత్రాలు అద్భుత కళానైపుణ్యంతో చిత్రించబడ్డాయి. నాగార్జునసాగరం కుడికాలువని జవహర్ కాలువ పేరు పెట్టడం జరిగింది. ఈ కాలువ పొడవు 1381 మీటర్ల పొడవు వుంది. ఎడమకాలువ లాల్‌బహదూర్ కాలువగా పిలవబడుతుంది. దీని పొడవు 1286 మీటర్లు. ఈ కాలువల మూలంగా ఎన్నో వ్యవసాయ భూములు చక్కగా సాగు అవుతున్నాయి. వీటి మూలంగా ఆంధ్రప్రదేశ్ అన్నపూర్ణగా విలసిల్లుతుంది. ఇతర రాష్ట్రాలకు కూడా బియ్యం ఎగుమతి చేసే స్థితిలో వుంది. ఆసియా ఖండంలోనే ప్రముఖంగా చెప్పుకునే ఈ ఆనకట్ట 'వ్యూ పాయింట్' నుంచి చూస్తే ఎంతో సుందరంగా కనిపిస్తుంది. ఈ ఆనకట్టకు సంబంధించిన వివరాలను, సాంకేతిక విషయాలను, వాటి నైపుణ్యాన్ని తెలియజేసే ఎన్నో విషయాలను ప్రదర్శించడం జరిగింది. ఆనకట్ట దగ్గర ఉధృతంగా ప్రవహించే కృష్ణానది చూడటానికి కన్నుల పండువగా వుంటుంది.

నాగార్జున సాగరానికి దగ్గరలో ఎత్తిపోతల జలపాతం వుంది. 22 మీటర్ల ఎత్తు నుండి దూకే ఈ జలపాతం యాత్రికులని ఎంతగానో ఆకర్షిస్తుంది. రాళ్ళను ఒరుసుకుంటూ శబ్దం చేసుకుంటూ అంత ఎత్తు నుండి దూకే ఆ జలపాతాన్ని అలా చూస్తూ వుండిపోతారు సందర్శకులు. ఆ ప్రాంతం అంతా ఎంతో ప్రశాంతతతో నిండిపోతుంది. ఎటు చూసినా పచ్చని చెట్లు చూడ ముచ్చ



నాగార్జున సాగర ఆనకట్ట


టగా వుంటాయి.

ఈ అందాలన్నీ నాగార్జున సాగర ప్రాంతాన్ని మరింత శోభాయమానంగా తీర్చిదిద్దాయి. ఈ ప్రదేశాలతో వుండడానికి వీలుగా యాత్రికులకు వసతి గృహాలు కూడా వున్నాయి.

రాష్ట్ర పర్యాటక శాఖవారి దృష్టి ఈ కేంద్రంపై ఎంతో ఆసక్తిదాయకంగా వుంది. అందుకే ఈ నాగార్జున సాగరాన్ని మరింత అభివృద్ధి చేయడానికి మరింత అందంగా తీర్చిదిద్దడానికి, చారిత్రక ప్రాముఖ్యత కలిగిన మరిన్ని శిల్పాలకోసం, ఈ ప్రదేశంలో నిక్షిప్తమయిన చారిత్రక సంపదను వెలికి తీయడంకోసం ఎన్నో ప్రయత్నాలు జరుగుతున్నాయి.

ప్రకృతి ఆరాధకులకు, విహార యాత్రికులకు వైజ్ఞానికంగా, చారిత్రాత్మకంగా ఆసక్తిగలవారు తప్పకుండా సందర్శించాల్సిన ప్రదేశం యిది. ప్రతి ఒక్కరు ఎవరికి యిష్టమయిన కోణంలో వారు చూసుకుని ఆనందించి అనుభూతి చెందే చక్కని అనుభవంగా మిగిలిపోతుంది నాగార్జున సాగర యాత్ర *

ఆ ఒక్కరోజు
ఆమె అందాన్ని
దోచుకున్న బోడిగుండు
ఆమె జీవితాన్ని
నందనవనం చేసింది
ఎలా....?



మలుపుల్లో మంచీ చెడ్డా!

"వర్తమాన సినీ నటి కుమారి శిరీషను నిన్న రాత్రి పదిగంటలకు తన స్వగృహంలో వ్యభిచారం నేరం క్రింద అరెస్టు చేశారు ప్రముఖ దర్శకుడు శ్రీ కీర్తి ప్రసాద్ ద్వారా పందొమ్మిది వందల డెబ్భయి ఎనిమిదిలో ఈవిడ సినీప్రవేశం చేసింది. ఇంతవరకూ పాతిక చిత్రాల్లో నటించిన కుమారి శిరీష వయస్సు ముప్ఫయి సంవత్సరాలు

ఆపైన చదవలేక పేపర్‌లో అచ్చయిన శిరీష ఫోటోను చూస్తుండిపోయాను. నైట్ గౌన్‌లో, నిర్లక్ష్యంగా, నిర్లజ్జగా చూస్తూ నిలబడి వుంది చిన్నగా నిట్టూర్చి, పేపర్ని ప్రక్కన పడేశాను

యేళ్ళతరబడి పట్టిపీడిస్తున్న జాడ్యం వదిలినట్టు అనుభూతి కలుగుతుంది అర్థంగాని వికృత తృప్తి ఆవరిస్తుంది. హఠాత్తుగా మస్తిష్కపు పొరల్లో మరో మెరుపు ఘోరమైన ఊహకి ఆపాదమస్తంగా వణుకుపుట్టింది భగవాన్! ఒహవేళ అలా జరిగితే భరించేవాడేనా? నెవర్"

మనిషికి తన జీవితకాలంలో ఎప్పుడో ఒకప్పుడు కొన్ని ముఖ్యమైన మలుపులు సంభవిస్తాయి అవి వారి వారి కర్మానుసారం ప్రాప్తిస్తాయో ఏమోగానీ, వాటి వల్ల కొందరి జీవితాలు నందనవనమైతే కొందరివి ఉమ్మెత్త పువ్వులవుతాయి

గోడమీద వేంకటేశ్వరస్వామి పటం. దానికి క్రిందగా దండలు వ్రేలాడదీసిన అమ్మా నాన్నల ఫోటోలని చూస్తుంటే, ఆలోచనలు రివర్స్‌గేర్‌లో నడిచాయి



"అమ్మా! తిరుపతి వెళ్ళడానికి శుక్రవారంనాడు టికెట్స్ రిజర్వ్ చేశాను" అన్నాను అమ్మ చేతికి టికెట్స్ యిస్తూ. చెల్లాయి గీత నన్ను మింగేసేలా చూస్తోంది.

"అమ్మా! మళ్ళీ మళ్ళీ చెబుతున్నాను. నేను మాత్రం గుండు కొట్టించుకోను. ఆపైన మీ యిష్టం!" తెగేసి చెప్పింది చెల్లాయి.

"అలా అనకూడదే వెర్రి మొహమా! మొక్కున్నాక తప్పకుండా తీర్చాలిందే. తలదేముంది యిట్టే పెరిగిపోతుంది" అనునయంగా అన్నది అమ్మ.

"ఆ పనేదో మీరే చెయ్యండి. నేనేం మొక్కుకోలేదు" అరిచినంత పని చేసింది చెల్లాయి.

"తప్పమ్మా! కళ్ళుపోతాయ్!" లెంపలేసుకుంటూ అంది అమ్మ!

"కళ్ళుపోవు. గుండు కొట్టించుకుంటే వున్న అందం కాస్తా పోతుంది" చెల్లాయి అవస్థ గానుంటే నవ్వాగడంలేదు నవ్వితే గిచ్చి తిట్టి మీదపడి కరిచినంత పని చేస్తుంది.

అసలిగొడవంతా నాన్నగారివల్లవచ్చింది. ఆయనకు కామెర్లు విపరీతంగా జబ్బుచేయడంతో, అమ్మ బెంబేలుపడి నాన్నగారికి నయమయితే యింటిల్లిపాది తిరుపతొచ్చి తలనీలాలు సమర్పిస్తానని మొక్కుకుంది. మొక్కు ఫలితమో, డాక్టర్ చేతిచలవో, మొత్తానికి ఆరునెలలకే నాన్నగారు బాగయ్యారు. "పదండి తిరుపతి" అంటూ అమ్మ హఠం వేసుక్కూర్చుంది.

"ఒరేయ్! నువ్వన్నా చెప్పరా అమ్మతో!" అంటూ నా దగ్గరకు వచ్చింది చెల్లాయి.

పోనీ తకాదగానీ మా చెల్లాయి కాలేజీ బ్యూటీగా పేరుపొందింది కానీ అమ్మ ఆజ్ఞకి తిరుగులేదని నాకు తెలుసు. పోతే, మద్దతో మొర పెట్టుకుంటుందే!

"అయినా నీకెందుకే ఆ పట్టుదల? దేవుడికి తలనీలాలు యిస్తే మంచిదేగా? పైగా శాస్త్రరీత్యా ఆరోగ్యకరం కూడానూ!" అన్నాను.

"అది కాదురా! గుండు చేసుకుని కాలేజీకి ఎలా వెళ్ళేది? అందుకే..." అంటూ నస మొదలుపెట్టింది.

చెల్లాయి ఆంతర్యం ఏమిటో నాకు తెలుసు. వచ్చే నెలలో మా కాలేజీవాళ్ళు లేడీస్ క్లబ్ సంయుక్తంగా 'అందాల పోటీ' నిర్వహిస్తున్నారు. దానికి జడ్జిగా సినీ దర్శకుడు కీర్తిప్రసాద్ వస్తారు. అదీగాక ఆయన కొత్తగా తీయబోయే చిత్రానికి సరైన కథానాయిక కోసం గాలిస్తున్నారట. బహుశా ఈ అందాల పోటీలో నెగ్గిన వాళ్ళకా అవకాశం రావచ్చు.

చెల్లాయికి సినిమాపిచ్చి కాస్త ఎక్కువగానే వుంది. చిన్నప్పటి నుండి గారాబంగా పెరగడంవల్ల పైపెచ్చు అందంగావుండటం వల్ల యింట్లో ఏమీ అనేవారు కారు. ఈ ఫోటోలు ఎన్లార్జ్ చేసినప్పటి నుండి, అందరూ ఆదరించడంవల్ల మరింత శ్రద్ధ వహిస్తూ, పోటీకోసం ఎదురుచూస్తుండగా, ఈశ్వరేచ్ఛ అన్యథా వుండి, జోడిగుండు అవాంతరం ఎదురయింది. అమ్మ చాలా పట్టుదలగా వుంది. ఇలాంటి విషయాల్లో చెల్లాయి ముద్దుపనికిరాదు నాన్న యిలాంటివి పట్టించుకోడు. అమ్మ గీసిన గీటును

దాటని అవతారపురుషుడు!

"మాట్లాడవేంరా?" గుడుస్తూ అడిగింది చెల్లాయి

"ఏమ్నం చెయ్యమంటావే! అమ్మ సంగతి నీకు తెలుసుగా!" అన్నాను.


"అప్పుడైందిరా. నువ్వొట్టి స్వార్థపరుడివి. నేను పోటీలో పాల్గొంటే నీ సీతకు బహుమతి రాదు. అదేగా నీ ఏడుపు" కాలికి మెడికి లంకె పెట్టి అరిచింది చెల్లాయి.

తుమ్ముమన్నాను. ఇంకాసేపు అక్కడుంటే చరిత్రంతా త్రవ్వి చేతికిస్తుందని 'ఏడిశావులే' అని బయటికి వుడాయించాను.

చెల్లాయి అంత అందగత్తె కాకపోయినా సీత కూడా బాగానే వుంటుంది. మాయిద్దరి ప్రేమ వ్యవహారం చెల్లాయికి తెలుసు. సీత అందాల పోటీలో పాల్గొంటానని అంటే కాదనలేకపోయాను. అందుకే చెల్లాయి యిలా ముడిపెట్టి, తప్పంతా నాదన్నట్టు అంటుంది

గుండు అవమానాన్ని తప్పించుకోడానికి చేతనైన ఫీట్స్ అన్నీ చేసింది చెల్లాయి. తిండి మానేయడం, అలగడం, గ్లాసులు పగలేయడం వగైరా ఇండియన్ ట్రిక్స్‌ని ప్రయోగించింది. ఫలితం లేకపోగా, మరిన్ని చీవాట్లుమాత్రం దొరికాయి

ఆఖరికి ఎలాగైతేనేం తిరుపతి వెళ్ళాం. నా జీవితంలో మరిచిపోలేని అనుభవం అది. కల్యాణకట్టలో చెల్లాయి దిక్కుముఖం వేసుకుని, బలిపశువులా కూర్చుంది. మంగలివాడు చెల్లాయి చక్కటి, పొడవాటి జడకట్టును మెచ్చుకుంటూ, తన చేతుల ద్వారా కేశఖండన మహత్తర కార్యం జర



గడం తన మహద్భాగ్యంగా మురిసిపోతూ, శుభ్రంగా తన నైపుణ్యాన్ని చూపించాడు మూడు రూపాయలు దక్షిణ తీసుకుని

అమ్మ చెల్లాయి బుగ్గలు నిమురుతూ. "పిచ్చిదానా! ఎంత రెండ్రోజుల్లో తల పెరిగిపోదూ!" అన్నది

"పొరసాగిలా వున్నావే!" అన్నాను నా గుండు తడుముకుంటూ నిర్వేదంగా నా కేసి చూసింది చెల్లాయి అంతులేని వైరాగ్యంతో మునిగిపోయిన వేదాంతులు సరిగ్గా అలానే చూస్తారు!

ద్వైవదర్శనం అయ్యాక ఇంటికొచ్చాం వారం రోజులవరకూ కాలేజీ ముఖం చూడలేదు చెల్లాయి తర్వాత అలవాటుపడి తలకి 'స్కార్ఫ్' కట్టుకుని కాలేజీకి వెళ్ళేది

పదిహేను రోజులు గడిచాయి స్టూడెంట్స్ ఎదురుచూసే అందాలపోటీ ఆనాడు ప్రారంభమైంది అమ్మాయిలు అందం పెరిగే అద్దమైన అలంకరణలతో ఆపసోపాలు పడుతున్నారు అబ్బాయిలు వాళ్ళను ఆకర్షించడానికి మరింత హైరానా పడుతున్నారు

సినీ దర్శకుడు కీర్తిప్రసాద్ బెల్లం కొట్టిన రాయిలా బిగుసుకుపోయి ముఖంలో ఎలాంటి భావాల్ని ప్రదర్శించక, మార్కులు వెయ్యడానికి పెన్ పట్టుకుని కూర్చుని వున్నాడు

పోటీ ఆరంభమైంది

ఒక్కొక్క అమ్మాయి వేదికమీద కొచ్చి, కరతాళాల నందుకుంటూ, వయ్యారాలు ప్రదర్శిస్తూ అందాల్ని ప్లస్ అంగాంగాల్ని ప్రదర్శించడంలో తమ తమ తెలివితేటల్ని చూపిస్తున్నారు గంటన్నర తర్వాత పోటీ ముగిసింది తదనంతరం 'లెసీ' సినిమాలు తియ్యడానికి అలవాటుపడ్డ కీర్తిప్రసాద్ 'లెస్ట్రీస్పీచ్' ఇచ్చి, ఆఖర్న జడ్జిమెంట్ ఇచ్చాడు అందాల సుందరిగా సీత ఎన్నికయింది

అభినందనల వర్షంలో తడిసిపోతోంది సీత. నాకు ఒకపక్క ఆనందం కలిగినా మరోప్రక్క చెల్లాయిపై జాలి కలిగింది. చెల్లాయిగానీ ఈ పోటీలో పాల్గొని వుండే, తీర్పు ఎలావుండేదో! చూడ్డానికి రమ్మన్నా ససేమిరా రానుపొమ్మంది చెల్లాయి ముసుగు తన్ని పడుకుంటూ!

కరతాళ ధ్వనుల మధ్య సీత వేదికమీద నిలబడి విజయగర్వంతో అంతా రిపి చూసింది కీర్తిప్రసాద్ స్వాగతంగా కిరీటంతో సీతను అలంకరించాడు వెంటనే సీత కీర్తిప్రసాద్‌కు పాదాభివందనం చేసింది. చప్పట్లు ఈలలు మిన్నంటాయి "తెలివైన అమ్మాయ్" అనుకున్నాను ఆరోజు ఎంత ప్రయత్నించినా సీతను అభినందించడానికి అవకాశం లభించలేదు

ఓ పది రోజుల నాకూ సీత పేరు మార్మోగిపోయింది మా 'లవ్ ఎఫైర్' తెలిసిన వాళ్ళు నా కేసి ఈర్ష్యగా చూస్తుంటే. కించిత్ గర్వం కలిగింది నాకు

సరిగ్గా పరీక్షలు వారం వుందనగానే సీత కాలేజీకి రావడం మానేసింది కీర్తిప్రసాద్‌గారు తీసే కొత్త చిత్రంలో కథానాయికగా సీతను బుక్ చేశారట. షూటింగ్ కోసం మద్రాసు వెళ్ళిందని వాళ్ళ బామ్మగారు. ముక్కు చీదేస్తూ చెప్పింది నాకేమిటోలా అనిపించి ఇంటికొచ్చేశాను.

పరీక్షలయ్యాయి. నేను ఎం.ఎ.తో బయట పడితే, చెల్లాయి బి.ఎస్సీలో కూర్చుంది. దేవుడి దయవల్ల చెల్లాయికి అనుకోకుండా ఒక్కటి సంబంధం వచ్చింది. అబ్బాయి ఇంజనీర్, స్టేట్స్‌లో ఉద్యోగం. ఖాయమైందతనికి. అత్యంత వైభవోపేతంగా వివాహం జరిగింది. పెళ్ళయిన నెలరోజులకే చెల్లాయి భర్తతో 'స్టేట్స్'కి వెళ్ళి సెటిల్ అయిపోయింది.

సీత చెల్లాయి పెళ్ళికిన్నా వస్తుందేమోనని ఆశతో ఎదురుచూశాను. నాలుగైదు ఉత్తరాలు కూడా రాశాను. జవాబు రాలేదు. రెండు నెలల తర్వాత ఊరికి వచ్చిందని తెలిసి వెళ్ళి కలిసాను. ఇన్నాళ్ళూ ఒక్క ఉత్తరమైనా రాయనందుకు క్షమాపణ చెబుతుందేమోనని ఎదురుచూశాను. మామూలుగా పలకరించి, ఎలా వున్నావని కొత్త వ్యక్తిని విచారించినట్టు అడిగింది. మాట్లాడినంతసేపూ తన షూటింగ్ అనుభవాలు, తనెలా మొదట టేక్‌లోనే డైరెక్టర్ చేత శభాష్ అనిపించుకున్నది వగైరా విషయాల్ని చెబుతుంటే, విసుగొచ్చి "మన పెళ్ళి సంగతేమిటావ్?" అని నిలదీసి అడిగాను. క్షణకాలం నాకేసి తదేకంగా చూసి, చూపులు మరల్చుకుంటూ—

"ఐయామ్ సారీ మురళీ! ఇప్పుడిప్పుడే సినీఫీల్డులో ప్రకాశించాను. భవిష్యత్తులో మంచి నటినవుతానన్న ఆత్మవిశ్వాసం నాలో వుంది. ఇలాంటప్పుడు పెళ్ళీ పెటాకులంటే నా ఇమేజ్ దెబ్బతింటుంది"



కొత్త

ఫుల్‌గా తాగి బార్‌నుండి బయటకు వచ్చారు సర్వోత్తం, పురుషోత్తం.

"అది మీ ఇంట్లో లైటా మా ఇంట్లో లైటా" అడిగాడు సర్వోత్తం ఆకాశంలోని చందమామని చూపిస్తూ.

"నాకూ అర్థం కావడంలేదు" అయోమయంగా అన్నాడు పురుషోత్తం.

అంతలో అటుగా వస్తున్న ఓ వ్యక్తిని ఆపి "ఆ వెలుగుతున్న లైటు ఎవరింట్లోది" అని అడిగారు.

"ఏమోనండి! నేనీ వూరికి కొత్త" అంటూ తూలుతూ వెళ్ళిపోయాడా వ్యక్తి.

—యం. రజనీ శకుంతల (హైదరాబాద్)

అన్నది సీత

ఈ జవాబు నేనూహించిందే! సినీ జగత్తులో కాలూనడంతోటే ఆ సినీభాష కూడా వచ్చేస్తుంది కాబోలు. ఇక మరి బుర్రపాడు చేసుకోడం అనవసరం అనిపించి, 'ఆల్ ద బెస్ట్' అని వచ్చేశాను

సీత జవాబు చెల్లాయికి తెలియచేస్తే, తను చాలా బాధపడుతూ నన్ను ధైర్యం తెచ్చుకోవాలని రాసింది.

చిన్నగా నవ్వుకున్నాను

ఇలాంటి వాటికి డీలాపడి, గెడ్డాలు అవీ పెంచేసి, పిచ్చాడిలా తిరిగే వాజమ్మను కాను నేను. ప్రేమాగీమా అన్నీ బూటకాలనిపించింది. డబ్బూ, హోదా, పేరు... వీటి కోసం ఎలాంటి వాటినైనా పరిత్యజించగలదు మనిషి. అట్టే బుర్ర పాడు చేసుకోకుండా, ఉద్యోగం వేటలో పడి, రైల్వే జాబ్‌లో స్థిరపడ్డాను.

నెలరోజుల తర్వాత సీత నటించిన చిత్రం విడుదలైంది

సినిమాతో సీత పేరు శిరీషగా మారింది. ఏమాటకామాటే చెప్పుకోవాలంటే సీత అద్భుతంగా నటించింది. ఆ చిత్రం విజయం పొందడంతో వరసగా ఆరు చిత్రాల్లో సీత బుక్ అయింది.

ఉద్యోగం దొరికిన మరుసటి సంవత్సరమే శైలజతో నా వివాహం జరిగింది. క్రమంగా సంసార బంధంలో పడిపోయాను. అప్పుడప్పుడు తెరమీద నటిన్ని చూస్తున్నాను. పత్రికల్లో గాసిప్ కాలమ్స్‌లో సీతగురించి ఏమిటేమిటో రాసేవారు.

ఐదేళ్ళు గడిచాయి

గుమ్మడిపండులాంటి పిల్లాడికి తల్లయింది చెల్లాయి.

మా ఇంట్లో చెల్లాయిలాంటి పాప వెలసింది

"ఒరేయ్ నా కోడలు జాగ్రత్తరా! ఏ లోటూ రానీయకు" అంటూ ఉత్తరాలు రాసేది చెల్లాయి

గుండెజబ్బుతో అమ్మ మరణించడం నాన్నగారికో పెద్దషాక్! ఆ షాక్ నుండి తేరుకోలేక సంవత్సరం తిరక్కుండానే ఆయనా కాలం చేసారు. చెల్లాయి సంవత్సరానికొకసారి వచ్చి, నెలరోజులు మాతో గడిపి వెళ్ళేది

కాలం కరిగిపోతూనే వుంది.

సినీఫీల్డులో చాలామంది నూతన నటీనటులు రావడంతో సీతకు బుక్కింగులు తక్కువై, తెర మరుగున పడింది

ఏ సినిమా పత్రికల్లోనూ సీత పేరు కనిపించటం లేదు. సినిమాఫీల్డ్ ఒక అంద మైన దీపం. అందులో కూరుకుపోయిన వాళ్ళు ఎంత ప్రయత్నించినా బయటకు రాలేరు. నచ్చిన బ్రతుకలేరు.

పాపం సీతను మర్చిపోయే స్థితిలో పేపర్లో సీత ఫోటో అన్న వివరాలు చూసేసరికి గతంఅంతా అప్రయత్నంగా కళ్ళముందు కనిపించింది.

*


నా కళ్ళు చెల్లాయి పెళ్ళి ఫోటో! పరిపూర్ణ స్త్రీత్వానికి ప్రతీకగా, కళకళ లాడుతున్న చెల్లాయి ప్రక్కన హుందాగా బావ. ప్రక్కన వాళ్ళ అనురాగానికి చిహ్నమైన బాబు. ఏ లోటు లేని సంసారం అదృష్టం వున్న వారికి అన్నీ అలా సమకూరు తాయి.

సీతను తలుచుకుంటె నాకు జాలి వేస్తుంది. భవిష్యత్తును రకరకాల రంగుల్లో ఊహించుకుని రొంపిలో పడింది.

ఆనాడు జరిగిన అందాల పోటీలో చెల్లాయి కూడా పాల్గొని వుంటే, అందాల సుందరిగా ఎన్నికైవుంటే, సినిమాల్లో నటించి వుంటే.....ఓహ్...ఊహించ డానికే ఒళ్ళు జలదరిస్తుంది. కలలో కూడా, పొరపాటుగా నైనా అలాంటి మలుపుల్ని ఊహించలేను. ఆ 'నెగటివ్ థాట్'ని భరించే శక్తి నాకు లేదు.


గోడమీద వేంకటేశ్వరస్వామి పటం నాకేసి చిద్విలాసంగా చూస్తున్నట్టుంది ✱

ముఖ్యమంత్రుల రికార్డులు



మోహన్‌లాల్ సుఖాడియా రాజస్థాన్ రాష్ట్రానికి పదిహేడు సంవత్సరాలపాటు (మధ్యలో అయిదు వారాలు మాత్రం పదవిలో లేరు) ముఖ్యమంత్రిగా చేసి...అతి ఎక్కువ కాలం ఆ పదవిలో ఉన్న వ్యక్తిగా రికార్డు స్థాపించారు. ఒకేటరమ్‌లో రెండు పార్టీలను రిప్రజెంట్ చేస్తూ ముఖ్యమంత్రిగా పనిచేసిన ఘనత ఒక్క భజన్‌లాల్‌కే దక్కింది. 1978లో జనతాపార్టీ ముఖ్యమంత్రిగా పదవీ స్వీకారం చేసిన భజన్‌లాల్ 1980లో కాంగ్రెస్ (ఐ) ముఖ్యమంత్రిగా ప్లేటు ఫిరాయించారు. మూడుసార్లు పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రిగా పదవీ స్వీకారం చేసిన అజయ్‌కుమార్ ముఖర్జీ మొత్తం మీద రెండు సంవత్సరాలు మాత్రమే ఆ పదవిలో ఉన్నారు. మన రాష్ట్రంలో పనిచేసిన పదుగురు ముఖ్యమంత్రులలో ఆరుగురు విచిత్రమైన పరిస్థితులలో పదవినుండి తప్పుకోవటం కూడా ఒక రికార్డే!

—జూపిటర్



అవసరాన్ని బట్టి....

రానురాను స్త్రీ పురుషుల కలయికలో వుండే ఆ ఆనందమయిన అనుభూతి దిగజారిపోతుందేమో అనిపిస్తుంది. కాలానుగుణంగా ఆ అపూర్వ కలయికలో వుండే పవిత్రత, ప్రాముఖ్యత తగ్గిపోతోందని పరిస్థితుల్ని పరిశీలిస్తే అనిపిస్తుంది జీవించడం ఓ వ్యాపారంలా అయిపోయింది ప్రస్తుతం భర్త–భార్యా వీరిద్దరికీ అనాదిగా సాంప్రదాయమనుకున్నా, ఇంకేమనుకున్నా ఈ సృష్టిలో కొన్ని విధుల్ని ఎవరిమటుకు వారికి కేటాయించడం జరిగింది ఆ ఆచారంలో ఎటువంటి తేడా వచ్చినా అదో వికారం కనిపిస్తుంది కష్టించి పనిచేసి కట్టుకున్న దానికి కన్నబిడ్డలకీ కూటికీ, గుడ్డకీ నీడకీ లోటులేకుండా చూసే బాధ్యత మగాడిక్కి, ఇంటిని చక్కదిద్దుకుని భర్తని, పిల్లల్ని ఆత్మీయతానురాగాలతో చూసుకునే బాధ్యత స్త్రీకి పంచిపెట్టడం జరిగింది. కానీ పరిస్థితులు మారాయి స్త్రీలు కూడా ఉద్యోగాలు చేయడం ప్రారంభించారు. అలసిపోయి యింటికి వచ్చిన భర్తకి భార్యవల్లని చిరునవ్వు కరువయింది. ఇద్దరిలో అలసట. ఒకరిపై మరొకరికి ఆసక్తి తగ్గిపోయినప్పుడు ఇక పిల్లలగురించిన శ్రద్ధ ఎక్కడనుంచి వస్తుంది. ఆర్థికంగా ఇబ్బందులు వుండకపోవచ్చుగాని కుటుంబంలో వాస్తవంగా వుండాల్సిన ముద్దుముచ్చట లోపిస్తాయి. ఇటువంటి బ్రతుకులు ఎందుకో అర్థం కాదు కాబట్టి అవసరాన్ని దృష్టిలో పెట్టుకొని స్త్రీ, పురుషులు మెసలుకుంటే బావుంటుంది

–సమ్మెట గోవర్ధన్ (చేర్యాల)

పురుషుల్లో మార్పు!

మార్పు అనేది స్త్రీలే ఎక్కువగా అలవాటు చేసుకుంటున్నట్టుగా అనిపిస్తుంది ప్రస్తుత పరిస్థితుల్లో. బయట ఎన్ని తిరుగుళ్లు తిరిగినా, ఎటువంటి పనులు చేసినా ఇంట్లో ఇల్లాలిని చక్కగా చూసుకుని, నగలు నట్రా పెడితే చాలు అదే పదివేలు అని తృప్తిపడి వూరుకునేది నాటి స్త్రీ. కానీ ఇప్పటి పరిస్థితి వేరు అన్నీ అమర్చి పెట్టినా భర్తలో యింకా ఏదో లోపం వెతుక్కుంటూనే వుంటుంది నేటి స్త్రీ. తమని వ్యక్తిత్వంగల మనుషులుగా చూడాలని కోరుకుంటోంది స్త్రీ ఇది యిప్పటి

పురుషుడికి నచ్చటం లేదు. స్త్రీలు సునాయాసంగా జీర్ణించుకుంటున్న ప్రగతి పురుషులకి పడడం లేదు. అందుకే ఈ సంఘర్షణ నిత్యం కాబట్టి స్త్రీని చక్కగా అర్థం చేసుకుని కాలంతోపాటు మారుతున్న సామాజిక పరిస్థితులకు పురుషుడు అలవాటు పడాలి

—[illegible] విజేందర్ రెడ్డి (కూనారం)

భార్య చేతిలో భర్త

భార్యపై భర్త అధికారం వుండాలనేది నిర్వివాదాంశం. అయితే అది ఓ సక్రమమైన రీతిలో వుండాలి. భార్యని కొట్టి తిట్టి తన అధికారాన్ని నిరూపించుకోకూడదు భర్త. అలా అని ఎక్కువగా అలుసు యివ్వకూడదు. నేటి సమాజంలో ఎంతోమంది భర్తలు భార్యల చేతుల్లో కీలు బొమ్మలుగా మారిపోయారు. దానికి ముఖ్యకారణం డబ్బే. స్త్రీ ఆర్థికంగా ఎప్పుడయితే అధికారం సంపాదిస్తుందో పురుషుడిపని ఖాళీ. అది సంసార జీవితానికి కూడా ఎంతో ఆటంకంగా నిలుస్తుంది. నిజం ఆలోచిస్తే భార్యకు పరోక్షంగా భర్త ఎంతగానో తోడ్పడుతున్నాడు. ఇంట్లో కూర్చుని కాలం గడపటానికే ఎంతో రాద్ధాంతం చేస్తుంది భార్య. కష్టం అంతా తనే అనుభవిస్తున్నట్టు గగ్గోలు పెడుతుంది. ఆఫీసులో ఇతరత్రా ఎన్నో విషయాల్లో చికాకులకి గురి అవుతున్న భర్తని అవి లేవు ఇవి లేవు అని సాధించుకు తినే భార్యల సంగతి చెప్పనవసరం లేదు. ఒక విధంగా ఇది మగవాళ్ళ అసమర్థతే. కొంతమంది భర్తలు జీతం రాగానే భార్య చేతిలో పెడతారు. అందుకు ఉదాహరణగా మా స్నేహితుడే కనిపిస్తాడు. అతను జీతం తెచ్చి వాళ్ళ ఆవిడ చేతిలో పోస్తుండేవాడు. రాను రాను ఆమెలో ఓ రకమైన అహంభావం బయలుదేరి భర్తను ఎంతో చులకన చేయడం ప్రారంభించింది. ఇరుగుపొరుగు వారికి కూడా లోకువయ్యాడు. ఇప్పుడు వారి సంసారం ఎంతో దిగజారిపోయింది. కాబట్టి భార్యకు ఇచ్చే గౌరవం భార్యకు ఇస్తూ తన అధికారాన్ని మాత్రం తాను నిలుపుకోవాలి భర్త. ముఖ్యంగా ఈ డబ్బు విషయంలో

—కిడియాల చంద్రుడు (మహబూబ్‌నగర్)


పంతాలు వద్దు

పట్టుదల పంతం అనేది దంపతుల మధ్య ఎంతమాత్రం వుండకూడదు. అది ప్రారంభమయిననాడు ఆ యిద్దరి జీవితాలు విషాదంగానే ముగిసిపోతాయి. ముఖ్యంగా స్త్రీ పురుషులు ఒకరినొకరు అర్థం చేసుకోవడానికి ప్రయత్నించాలి

మనసులో అపోహలు అపార్థాలు వచ్చిపోయి చివరికి విడాకులవరకూ పోయిన సంఘటనలు ఎన్నో వున్నాయి. యిక్కడ ఒకరిపై ఒకరికి ప్రేమ అవసరం ఎంతయినా కనిపిస్తుంది. అసలు పురుషుడ్ని స్త్రీ పూర్తిగా అర్థం చేసుకుని మసలుకుంటే ఈ సృష్టిలో ప్రేమకు చావు లేదు. వీరిద్దరి కలయిక సక్రమంగా లేనిదే సృష్టి ముందుకు సాగదనే విషయాన్ని గమనించాలి. స్త్రీ పట్ల స్త్రీ, పురుషుని పట్ల పురుషుడు ఎలా అన్యోన్యంగా వుంటారో అలాగే స్త్రీపురుషులమధ్య కూడా అవగాహన వుండాలి

—యల్. రఘునాధరావు (బొమ్మిరెడ్డిపల్లె)

కట్టుకున్నవాడు పక్కలోనేవున్నా మరో మగాడిపొందు కావాలనుకునే ఆమె కోరికకి కారణం....?



జీవితానికి అర్థంఏమిటి?

"సరోజకు జీవితం మీద విరక్తి పుడుతోంది మోడులా ఇలా ఎన్నాళ్ళు? ఎన్ని ఏళ్ళు బ్రతకాలి? బ్రతికినా ఆ బ్రతుక్కి అర్థమేముంది? వ్యర్థం తప్ప. తనేం పాపం చేసింది. ఎందుకింత శిక్ష?

ఇరవై అయిదు సంవత్సరాలకే తన బ్రతుకు తెల్లవారిపోతుందని తను ఊహించిందా? ఆయనతోపాటు చచ్చిపోయినా బాగుండేది. కానీ, తన పేరు తెచ్చుకుని పుట్టిన ఆ బిడ్డ గతేం కాను? ఎన్నో సార్లు ఆత్మహత్య చేసుకోవాలని అనుకుని — పాప కారణంగా ధైర్యం చెయ్యలేకపోయింది

కానీ, తనలో ప్రజ్వరిల్లే రకరకాల కోరికలను కళ్ళాలేయలేకపోతోంది శరీరం. తనవైపు ఆశగా చూసే ఎదురింటి అబ్బాయి ధైర్యం చేస్తే ఎంత బాగుంటుందో? తనే కవ్విస్తే వచ్చి కౌగిట్లో వాలిపోడూ! కానీ, తను అంత సాహసం చెయ్యగలదా? చెయ్యాలి తప్పదు తప్పదు ఏదో చెయ్యాలి ఏదో ఒకటి చెయ్యాలి. చెయ్యాలి మగత నిద్రలోకి జారిపోయింది సరోజ—"

గాఢంగా నిట్టూర్చి పుస్తకం టేబుల్ మీద పెట్టేసింది సమత. మనస్సంతా బరువుగా వుంది. ఏదో ఆవేదన, ఏదో చెప్పలేని బాధ

శరీరం వేడెక్కుతోంది. ఆ వేడి కళ్ళల్లోకి చిమ్ముతోంది.

బెడ్ మీద అటూ ఇటూ పొర్లుతోంది. 'సరోజ' ఆలోచన సబబేనంటూ ఈ మనస్సు. కానీ, సరోజలా ఆలోచించగలదే తప్ప



తెలియాలదా?

ఆలోచిస్తూ వుంది సమత ఆ ఆలోచనకు అంతులేదు. అస్పష్టమయిన భావాలే తప్ప వాటిల్లో స్పష్టత లేదు

పెన్ మూసింది ఇంకా పని కాలేదు లేచి ఫ్రిజ్ లోంచి సీసా తీసుకుని ముఖం కడుక్కుంది. టవల్ తో తుడుచుకుంటూ కిరణ్ ఇంట్లో ఇంకా లైట్ వెలగడం గమనించింది.

కిరణ్ ఏమి చేస్తున్నాడు? తనలాగే నిద్రపట్టక... ఆపైన ఆలోచించలేకపోయింది

తలుపు తీసింది చల్లటి గాలి శరీరాన్ని తాకింది ఇదే ఒకప్పుడైతే పులకింత నేడు ఏమీ అనిపించకపోయినా గతం తాలూకు తలపుల్ని గురుకు తెస్తుంది. వెచ్చటి కోరికల్ని తట్టిలేపుతోంది

గడపలో వుండి అలాగే ఆలోచిస్తోంది

"వెన్నెల్లో షికారా?"

ఉలిక్కిపడి చూసింది. ఎదురుగా నవ్వుతూ కిరణ్ కుమార్.

తడబడింది సమత

గలగలా నవ్వాడు కిరణ్.

లోపలకు వెళ్ళింది సమత కిరణ్ తానూ అనుసరించాడు. సమత మంచం మీద కూర్చుని నవల చదువుతున్నట్టు నటిస్తోంది.

కిరణ్ కుమార్ ప్రక్కనే కూర్చున్నాడు సమత అదేం గమనించనట్టు ప్రవర్తిస్తోంది.

కిరణ్ పుస్తకం లాగి ప్రక్కకు గిరాటేశాడు

"నే చదువుకోవాలి" అన్నది

"చదువుకోక మరెందుకు వెన్నెల్లో నిలబడినట్టు?" సమతవైపు చూస్తూ అడిగాడు.

"కళ్ళకు చత్వారం వచ్చిందా?"

"వాట్?"

"లేకపోతే. ఈ రోజు అమావాస్య. వెన్నెల ఎక్కడుంది? కవిత్వం వెలగబెడుతున్నావా? అవునులే. ఈమధ్య కవితా పరిచయం అయ్యిందికదూ? సహవాస దోషం" వెక్కిరించింది సమత

"అదా?" గలగలా నవ్వాడు.

"ప్రతిదానికి నవ్వొకటి" అన్నది సమత

"నవ్వు అనేది జీవితానికి థ్రిల్. ఆ థ్రిల్ నీలాంటివాళ్ళు అనుభవించలేరు అందుకే అందులో వుండే మాధుర్యం తెలియదు నీకు"

"నేర్చుకుంటాను నీ దగ్గరే" నవ్వింది సమత.

"అలా వుండాలి ఎప్పుడూ- ఏమిటి చదివేది?" సమత చదివిన పుస్తకం చేతిలోకి తీసుకున్నాడు కిరణ్.

"నీలాంటివాళ్ళు చదవటం అనవసరం"

"ఎందుకని?" రెట్టించాడు.

"ప్రయోజనం లేదు గనక"

"ఈ రచయిత్రి నవలలు నువ్వు చదవమన్నా చదవలేను" అన్నాడు కిరణ్ పుస్తకం ప్రక్కన పెట్టేస్తూ.

"ఎందుకని-అంత చెత్తగా వుంటాయా?"

"కరెక్టుగా చెప్పావు"

"అవునులే, నువ్వు శరత్ బాబు భక్తుడివి కదూ? మర్చిపోయాను"

"అవును. శరత్ భక్తుడినే. అసలు

శరత్‌బాబు నవలలు మీ రచయిత్రి అర్థం చేసుకోగలదా?" అడిగాడు

"పందెమా?"

"పందెం"

"మా రచయిత్రి దాకా ఎందుకు? నేనే కడీ చెప్పు. ఏ నవల గురించి చెప్పమంటావు?"

"ఓహో! తమరే పందానికి సిద్ధమయ్యేరా! సరే కానివ్వండి ఏ నవల మీద చర్చిస్తారు?"

"నువ్వే చెప్పు"

"శ్రీకాంత్ తీసుకుందాం"

"ఓకె ప్రొసీడ్" అన్నది సమత ఉత్సాహంగా

"రాజ్యలక్ష్మి ప్రేమ గొప్పదా? కమలత ప్రేమ గొప్పదా?" అడిగాడు కిరణ్.

సమత ఆలోచనల్లో పడింది

"చెప్పు మాతా"

"అలా పిలుస్తే చెప్పలేదూ?" కోప్పడింది.

"సరే పిలవనులే జవాబు చెప్పు"

ఐదు, పది, పదిహేను నిమిషాలు గడిచాయి సమత ఇంకా ఆలోచిస్తూనే ఉంది.

"ఏమిటి మాట్లాడవ్?" కిరణ్ సమతను కుదుపుతూ అన్నాడు. ఆమె చేయి వెచ్చగా తగిలింది. ఉలిక్కిపడ్డాడు


"జ్వరమా" అన్నాడు కంగారుగా

"ఎవరికి?" నిశ్చలంగా వుందా చూపు

"నీకే-చూడు ఎలా కాలిపోతోందో"

"ఊరికే" నవ్వి "నీ ప్రశ్నకు జవాబు చెప్పడం నా వల్ల కావడం లేదు" అన్నది.

"నేను అడిగేదేమిటి? నీ సమాధానం ఏమిటి? శరీరం ఎలా కాలిపోతోందో చూడు. ఎప్పటినుండి ఇలా?" ఆతృతగా



అడిగాడు

కిరణ్‌కుమార్ ముఖంలోకి చూస్తూ "రెండు సంవత్సరాల నుంచి" అన్నది

"ఆ..."

కిలకిలా నవ్వింది

"ఏమా ?"

"అప్పుడప్పుడూ లవ్‌స్టోరీ శ్రీరాంతో రాజ్యలక్ష్మి ఎక్కువగా ప్రేమించిందా? కమల లతా అంటే ఎలా చెప్పగలుగుతావ్? అయినా కిరణ్ ఈ ప్రశ్న అడగాలని నీకెందుకు అనిపించింది?" సూటిగా అడిగింది సమత

కిరణ్‌కుమార్‌కి అర్థం కాలేదు. సమత వంకే చూడసాగాడు.

"నీకు అర్థం కాలేదు కదూ! కాదు కూడా!" అన్నది.

ఆమె కళ్ళల్లో కన్నీళ్ళు ఉబికి రావడానికి సిద్ధంగా ఉన్నాయి. బలవంతాన ఆపటానికి ప్రయత్నిస్తోంది

"ప్లీజ్! నువ్వేం మాట్లాడుతున్నావో నాకు అర్థం కావటం లేదు"

"ఒక నిజం చెప్తాను. విని తట్టుకోగలవా! కిరణ్‌కుమార్"

"చెప్పు సమతా"

"రెండు సంవత్సరాల నుంచి నేను శారీరకసుఖానికి దూరమైపోయాను" చేతులతో ముఖం దాచుకుని వెక్కి వెక్కి ఏడ్చింది

సమతను ఎలా ఓదార్చాలో అర్థంకాక చూస్తూండిపోయాడు కిరణ్‌కుమార్.

కాసేపటికి సమత లేచి ముఖం కడుక్కొని వచ్చింది.

ఇద్దరిమధ్యా కొంతసేపు మౌనం రాజ్యం చేసింది

గడియారం పన్నెండు కొట్టింది

"నామీద జాలి కలుగుతోంది కదూ" అడిగింది సమత

"లేదు" అన్నాడు

"మరి-బాధ కలుగుతోందా"

"కాదు"

"నన్ను అర్థం చేసుకోవటానికి ప్రయత్నిస్తున్నారా?"

అవునన్నట్టు తలాడించాడు.

"నీతో చెప్పుకోవాలనిపించింది" అన్నది

కిరణ్‌కుమార్ ఆమె కళ్ళల్లోకి చూశాడు. అమాయకంగా కన్పించాయి.

హఠాత్తుగా సమత చేతిమీద ముద్దు పెట్టుకున్నాడు సమతలో ఎలాంటి భావం వ్యక్తం కాలేదు

"వెడతాను. ఎవరైనా చూస్తే బాగుండదు" అన్నాడు లేస్తూ కిరణ్‌కుమార్.

అలాగేనన్నట్టు తలాడించింది సమత.

కిరణ్ వెళ్ళిపోయాక లేచి తలుపు వేసింది లైట్ ఆర్పి మంచంమీద పడుకుంది. కోడి కూసేదాక సమత ఆలోచిస్తూనే వుంది.

* * *

సమత ఉన్నత కుటుంబంలో జన్మించింది. తల్లిదండ్రులకు ఏకైక కుమార్తె. అల్లారుముద్దుగా పెరిగింది.

బి.ఏ. పూర్తి అయిన వెంటనే రామకృష్ణతో వివాహం జరిగింది. రామకృష్ణ రాష్ట్ర ప్రభుత్వంలో ఉన్నతోద్యోగి. ఆస్తిపాస్తులకు కొదవలేదు. బంజారాహిల్స్‌లో చక్కటి ఇల్లుకూడా కట్టించాడు.

సమత కాపరానికి వచ్చిననాటి నుంచే రామకృష్ణ ఎంత రసికుడో అర్థమైంది. అంతకు ముందు తను ఇంటికొచ్చినప్పుడు రామకృష్ణ ప్రవర్తనకు. ఆనాటి ప్రవర్తనకు అస్సలు [illegible] అని [illegible] అను [illegible] మతి

[illegible] వున్న ఖర్మ అనుకోలేదు కావాలి.

సంసార సుఖంలో వున్న మాధుర్యం ఏమిటో తొలిసారిగా తెలుసుకుంది సమత.

సమత కోరితే చాలు. అది ఎలాంటిదైనా, ఇట్టే తీర్చేవాడు రామకృష్ణ.

ఆఫీసు నుండి ఇంటికి రాగానే ఇద్దరూ కారులో [illegible] ప్రదేశానికి షికారు వెళ్ళేవారు.

సమత ఒడిలో తల పెట్టుకొని తియ్యని కబుర్లు చెబుతుంటే రామకృష్ణ మరీ ఇష్టపడేవాడు.

ఇద్దరి సంసార పంట సీత.

అంతకుముందు ఎప్పుడైనా కాస్త బోర్ ఫీలయితే, ఇప్పుడు సీత పుట్టుకతో బోర్ అన్న మాట మర్చిపోయింది.

కాలం దొర్లిపోతోంది. సీతకు పదేళ్ళు వచ్చాయి. ఒకసారి సీతను తీసుకొని ఇందిరా పార్క్ కి వెళ్ళింది సమత.

సీత దూరంగా ఆడుకుంటున్నది. రకరకాల ఆటలను చూస్తూ రామకృష్ణ గురించి ఆలోచిస్తుంది సమత. రామకృష్ణ ఏదో పనిమీద ఢిల్లీ వెళ్ళాడు.

ఏవో కేకలు వినపడుతుంటే బాహ్య ప్రపంచంలోకి వచ్చింది సమత.


ఎదురుగావున్న నీటి [illegible] వైపు కొందరు పరిగెడుతున్నారు. కొందరు అయ్యో రక్షించండి అని అరుస్తున్నారు.

చుట్టూ చూసింది సమత. సీత కన్పించలేదు. హడావుడిగా అటువైపు "సీతా" అని పరిగెట్టింది.

నీళ్ళలో సీత అసహాయస్థితిలో "హెల్ప్ హెల్ప్" అని లోగొంతుతో అరుస్తోంది. అప్పటికే రెండుసార్లు మునిగిందేమో, మరోసారి మునగడానికి సిద్ధంగా వుంది.

సమత మనస్సు మొద్దుబారిపోయింది.

అవకాశం



"ఈ ప్రభుత్వం ఇన్నేళ్ళనుంచీ సరిగ్గా పరిపాలించక మిమ్మల్ని ఘోరమైన కష్టాలకు గురిచేశారు. మీ రక్తాన్ని పీల్చేసింది" ఆవేశంతో అరుస్తున్నాడు ప్రతిపక్ష నాయకుడు.

"ఇంతకూ మీరనేదేమిటి?" అడిగాడో ప్రేక్షకుడు.

"ఈసారి ఆ అవకాశాన్ని నాకివ్వమని" జవాబిచ్చాడు నాయకుడు.

— సిరిసిల్లా రశీద్ శిషక్ (దోమకొండ)

"నాలా" అంటూ నీళ్ళలో దూకి పోయింది కాని ఎవరో ఆమెను గట్టిగా పట్టుకున్నారు

అక్కడ చాలామంది మగవాళ్ళున్నా వింతగా చూస్తున్నారే తప్ప ఎవ్వరూ సాహసం చెయ్యడం లేదు నీళ్ళు చాలా లోతుగా వున్నాయని ఎవరో చెప్తున్నారు

సరిగ్గా అప్పుడే ఓ యువకుడు నీళ్ళలోకి దూకి సీతను రక్షించాడు

అతనే కిరణ్ కుమార్

అలా పరిచయం అయిన కిరణ్ కుమార్ త్వరలోనే సమత, రామకృష్ణలకు ఎంతో దగ్గరయ్యాడు

కిరణ్ కుమార్ బ్యాంక్ లో పని చేస్తున్నాడు ఒకసారి మాటల సందర్భంగా తను వుంటున్న ఇల్లు ఖాళీ చెయ్యాల్సి వచ్చేలా వుందని చెప్పినప్పుడు, ఔట్ హౌస్‌లో వుండమని రామకృష్ణ చెప్పాడు

అలా ఔట్ హౌస్‌కి వచ్చిన కిరణ్ కుమార్ సమతకి మరింత చేరువయ్యాడు

రామకృష్ణ రెండు సంవత్సరాల క్రితమే, రామకృష్ణ ఆశ్రమంకి వెళ్ళడం ప్రారంభించాడు. ఒకరోజు సమతకు తను తీసుకున్న నిర్ణయం చెప్పాడు

సమత నివ్వెరపోయింది

ప్రతిమాలింది బెదిరించింది అయినా రామకృష్ణ తన నిర్ణయాన్ని మార్చుకో లేదు

బాగా ఆలోచించిన సమత జీవితంతో రాజీపడిపోయింది. తను ఏదైనా చేస్తే తల్లిదండ్రులు మానసికంగా కృంగిపోతారని అనుకుంది అందుకే ఈ విషయాన్ని మన ఇద్దరిమధ్యనే వుంచమని ప్రాధేయపడింది.

కిరణ్ కుమార్ ఆ ఇంట్లో చేరినప్పటినుంచి సమత ఆలోచనా విధానంలో మార్పు రాసాగింది

అతనితో చనువుగా వుండసాగింది. కిరణ్ కుమార్ కూడా సమత అంటే ఆసక్తి చూపెడుతున్నాడు

సమత వయసు ముప్పయ్. కిరణ్ కుమార్ కి ఇరవై ఐదు వుంటాయి

కావాలనుకున్నప్పుడు వయసు అడ్డొస్తుందా ? అనుకుంది సమత

ఆరోజున ఆమె పథకానికి ఓ రూపం వచ్చింది.

* * *

రామకృష్ణ కేంపు నుంచి వచ్చిన తరువాత సమతలో వచ్చిన మార్పు గమనించసాగాడు. ఆమెకు దాంపత్య జీవితం పై కోరిక చావలేదని అతనికి తెలుసు. అప్పుడప్పుడు సమత చాలా నీరసంగా వుండేది. అది తెలుసుకొని మసిలేవాడు రామకృష్ణ. ముఖ్యంగా రాత్రిళ్ళు నిద్రపట్టక అటు ఇటు దొర్లాతుండేది. అంతకుముందు ఇద్దరూ ఒకే మంచం మీద పడుకొనేవారు. ఎప్పుడైతే ఆశ్రమ లో చేరాడో, ఆరోజు నుంచీ రామకృష్ణ తన మంచాన్ని దూరంగా జరుపుకున్నాడు

దూరంగా పడుకొని మూలుగుతూ వుండే సమతని కదలిస్తే కస్సుమనేది. "మీరేం ఆర్పేవారా ? తీర్చేవారా ?" అనేది

రామకృష్ణ మాట్లాడకుండా పడుకొనేవాడు

బహుశః అలాంటిదేమో అని రామకృష్ణ సరిపెట్టుకున్నాడు తప్ప సీరియస్ గా

తీసుకోలేదు.

ఆ రోజు మధ్యాహ్నం ఆఫీసు నుండి ఇంటికొచ్చాడు కిరణ్‌కుమార్ అప్పుడే. సమత వరండాలో కూర్చొని ఏదో మేగజైన్ చదువుతోంది

గదిలోకి వెళ్ళి బట్టలు మార్చుకొని సమత దగ్గరకు వచ్చాడు

చాలా సీరియస్‌గా వున్నాడు

"నీతో మాట్లాడాలి సమతా" అన్నాడు.

"మాట్లాడావు కదా, మాట్లాడాలి అంతేగా, అయితే అలా కూర్చో" అన్నది సమత నవ్వుతూ

"ఇక్కడొద్దు లోపలకు వెళ్దాం" అన్నాడు.

సమత ఆశ్చర్యంగా చూసింది

"ఇక్కడే చెప్పేది విన్పించకూడదా?" అన్నాడు

సమత మౌనంగా లేచి లోపలకు వెళ్ళింది ఆమెను అనుసరించాడు కిరణ్

"ఏం విసిగిస్తేదుగా" సందేహంగా చూశాడు

లేదన్నట్టుగా తలవూపింది సమత.

అమాంతంగా కౌగిలించుకున్నాడు.

ఎక్కడుంటే అక్కడ ముద్దుపెట్టుకుంటున్నాడు సమత ఊహించనేదు తెల్లబోయింది.

మనసు మేల్కొంటోంది మెదడు నిద్దుంటోంది. ఏదేదో చేసేస్తున్నాడు.

సమత జరిగబోయేది ఊహించింది.

ఆమెలో భయం చోటు చేసుకుంది చెమటలు పట్టిసాగాయి అంతవరకు బింకంగా వున్న ఆమె బేలగా మారిపోసాగింది.

"ప్లీజ్ నామాట విను కిరణ్"...!

"నాకు అడ్డు చెప్పకు సమతా. నన్ను రెచ్చగొట్టావు నేను ఏ పని చేస్తున్నా నువ్వే గుర్తుకొస్తున్నావు. నా వల్ల కావడం లేదు- అందుకే సెలవు పెట్టి వచ్చేశాను" అన్నాడు

ఉద్యోగ పర్వం



మన దేశంలో ఎంతమంది ఉద్యోగాలు చేస్తున్నారని ఎప్పుడైనా ఆలోచించారా? 1961 వ సంవత్సరంలో జరిగిన జనాభా లెక్కల ప్రకారం మనదేశంలో ప్రతి వెయ్యి మందిలోనూ 376 మంది ఏదో ఒక ఉద్యోగాన్ని చేస్తున్నారట! 1971వ సంవత్సరపు జనాభా లెక్కల ప్రకారం ప్రతి వెయ్యి మందిలోనూ 342 మందే-మన దేశంలో ఉద్యోగాలు చేస్తుండేవారు ఈ పెరుగుదలకు కారణం స్త్రీలుకూడా ఉద్యోగాల పట్ల ఆసక్తిని చూపించడమేనని తేలింది. ప్రస్తుత అంచనాల ప్రకారం స్త్రీలలో ఇరవై ఒక్క శాతంమంది-పురుషులలో 53 శాతం మందీ ఉద్యోగాలు చేస్తున్నారని కూడా తెలుస్తోంది!

—జూపిటర్

"కిరణ్ నామాట విను"

"ఇప్పుడు కాదు"

దూరంగా తోసింది కిరణ్‌ని.

అతనిలో ఆవేశం, ఆమెలో భయం

కిరణ్‌కుమార్ సమతను మరింతగా పెనవేసుకుపోతున్నాడు

"ఆవేశమే కాని, నేచెప్పేది వినవా?"

"ప్లీజ్ సమతా"

చెంపమీద గట్టిగా కొట్టింది.

కిరణ్‌కుమార్ బిత్తరపోయాడు

సమత కళ్ళల్లో నీళ్ళు సుడులు తిరుగుతున్నాయి

అతనిలో ఆవేశం తగ్గింది. కిరణ్‌ని ప్రక్కనకూర్చోబెట్టుకొని తన నిర్ణయాన్ని తెలియజేసింది.

* * *

ఆగదిలో భయంకరమైన నిశ్శబ్దం ఆవరించి వుంది. రాత్రి పదన్నర అవుతోంది. మంచంమీద కూర్చొని వున్నాడు రామకృష్ణ. అతని ముఖంలో ఎలాంటి భావ వ్యక్తం కావడంలేదు. ఎదురుగా వున్న కుర్చీలో కూర్చొని వుంది సమత. మరో గదిలో గీత నిద్రపోతోంది.

రామకృష్ణ బొటన వ్రేలు, చూపుడు వ్రేలుతో నుదురు రాసుకుంటున్నాడు

సమత స్థిర నిశ్చయంలా వుంది.

చాలా సేపటికి రామకృష్ణ తేరుకొని "సమతా" అని పిలిచేడు

కళ్ళెత్తి చూసింది.

"యిప్పుడు నేనేం చెప్పినా నువ్వు వినే పరిస్థితిలో లేవు నువ్వు చిన్నదానివి కాదు. ఏది మంచో, ఏది చెడో తెలుసుకోలేనంత అమాయకురాలివి కాదు కాకపోతే నా ప్రార్థన ఒక్కటే ఇన్నాళ్ళు నేను గర్వంగా తలెత్తుకొని తిరిగాను అందమైన, అణుకువగల భార్యవుందని మురిసిపోయాను. మన పెళ్ళి అయిన దగ్గరనుండి నీకు వ్యతిరేకంగా నేను ఎప్పుడూ ప్రవర్తించలేదు. ఇప్పుడుకూడా నీ ఇష్టప్రకారమే కానివ్వు కాని. ఒక్కటిమాత్రం గుర్తుంచుకో జీవితంలో సెక్స్ ఒకభాగం మాత్రమే నేనంటే నీకింకా ఆత్మీయభావం వుందని చెప్పడానికి. ఈ విషయం నువ్వు నాతోచెప్పడమే. థాంక్యూ సమత థాంక్యూ వెరీమచ్" రామకృష్ణ సమతా చూడకుండా కళ్ళు తుడుచుకున్నాడు

సమతా హృదయంపై సుత్తితో కొట్టినట్టుగా వుంది.

"నన్ను మర్చిపోవుకదూ?" రామకృష్ణ దీనంగా చూశాడు

ఒకవైపు రామకృష్ణ, మరోవైపు కిరణ్‌కుమార్, ఎవరు ఎక్కువగా ప్రేమిస్తున్నారు

శ్రీకాంత్ అంటే కమల లతికి ఎక్కువ ఇష్టమా? రాజ్యలక్ష్మికా! అన్న ప్రశ్న ఆమెలో పదే పదే ఉదయించసాగింది.

* * *

కిరణ్ కుమార్, సమత రిజిష్టర్ మ్యారేజ్ చేసుకున్నారు.

కిరణ్ కుమార్ ఒక నెల రోజులు సెలవు పెట్టాడు. ఇద్దరూ కలిసి హనీమూన్‌కి బయలుదేరారు

కాశ్మీరులో ఓ పెద్ద హోటల్లో దిగారు. ఇద్దరికీ అదొక మధురమైన రసగీతలా వుంది.

ఒకరి జీవితంతో వసంతం తొంగి చూసింది

మరొకరి జీవితంలో శిశిరం తరువాత హేమంతం ప్రవేశించింది.

సమతకు కిరణ్ ప్రపంచం. కిరణ్‌కి సమతే సర్వస్వం

"కిరణ్ డార్లింగ్" గోముగా పిలిచింది

"ఊఁ"

"నా చేతిని ఎప్పుడూ విడిచిపెట్టవు కదూ!"

"గుండెలో ప్రాణం వుండగా వొదలను."

"థాంక్స్"

"సమతా"

"ఊఁ"

"జీవితం అంటే ఇంత మధురంగా వుంటుందని ఇప్పుడే తెలుసుకున్నాను".

"నిజం"

"నిజం వొట్టు"

"కిరణ్ ఐ లవ్ యు"

"సమతా ఐ టూ"

ఇద్దరూ పెనవేసుకుంటూ పక్క మీద ఒరిగిపోయారు

ఎంతటి ఆనందం. ఎలాటి అనుభూతి జీవితం అంటే ఇదే. జీవితానికి అర్థం ఏమిటి? అని రామకృష్ణ అడిగినప్పుడు సమాధానం చెప్పలేకపోయింది. జీవితానికి అర్థం, పరమార్థం అన్నీ కోరుకున్న మగవాడితో సుఖపడటమే. అదే సృష్టి ధర్మం. రామకృష్ణ ఇప్పుడు అడిగితే ఈ సమాధానం చెబుతుంది సమత

సమత ఏదో మాట్లాడబోయింది

కిరణ్ అవకాశం ఇవ్వకుండా ఆమె పెదవులను తన పెదవులతో కప్పేశాడు.

ఎప్పటి కోరికో తనువంతా పాకుతోంది. చాలా సేపటికి తేరుకొని హోటల్ చేరారు

తెల్లవారింది



ఇంకా నిద్రపోతున్న కిరణ్‌ని కొట్టి లేపింది హోటల్ ఖాళీ చెయ్యాలి టైం కూడా అవుతోంది హడావుడి పడిపోతోంది సమత

"ఏమిటీ సమతా గొడవ" అన్నాడు కిరణ్ బద్ధకంగా

ఉలిక్కిపడింది సమత తన ఉలికిపాటును కప్పిపుచ్చుకుంటూ "లేండి టైం అవుతోంది" అన్నది.

"ఏది కాదు ఇవ్వాళ కూడా వుందాం మి[illegible]" అన్నాడు.

ఆ కిరణ్ మాటలు వినపడలేదు సమతకు రామకృష్ణ తనని ఎప్పుడూ అలా పిలవలేదు ఇదీ ఒక ముద్దేమో అని సరిపెట్టుకుంది.

కిరణ్, తను తయారై క్రిందికి వచ్చారు

కౌంటర్‌లో బిల్లు చెల్లించడానికి వెళ్ళాడు కిరణ్. దూరంగా నిలబడింది సమత.

"సమతా" పిలిచాడు.

కౌంటర్ దగ్గరకు వెళ్ళింది

"బిల్లు చాలా ఎక్కువైంది నా దగ్గర అంత డబ్బు లేదు. నీ దగ్గర నగలేమైనా వున్నాయా?" అడిగాడు కిరణ్

"నగలా? మంగళ సూత్రం తప్ప మరేం లేవు అన్నీ ఇంటిదగ్గరే పెట్టేశాను" అన్నది

"పోనీ, అదే ఇవ్వు" అన్నాడు

సమత ఊహించలేదు "అది రామకృష్ణ కట్టింది నీ మెళ్ళో తాళి వుండగా, అదీ నేనే కట్టింది అనుకో, మరోటి ఎందుకు" అన్నాడు కిరణ్

ఇప్పుడు ఆ తాళి తీసి ఇవ్వమంటున్నాడు సమత ఆలోచించింది. "పోనీ. మనం వెళ్ళాక పంపిద్దాం" అన్నది.

"నీ బొందలా వుందా ఆలోచన ఇలా ఇవ్వు- లేకపోతే పరువుపోతుంది"

"ఊహూ. నేనివ్వను"

"ఎలా ఇవ్వవో చూస్తాను" అంటూ ముందుకొచ్చాడు కిరణ్ కౌంటర్‌లో అందరూ ఆసక్తిగా చూస్తున్నారు. తాళి పట్టుకొని లాగబోతున్నాడు— అంతే కెవ్వున కేక వేసింది సమత

"సమతా" తట్టిలేపాడు రామకృష్ణ.

ఉలిక్కిపడి లేచింది సమత.

"ఏమిటలా కేక వేశావు లేచి మంచి నీళ్ళు త్రాగు" అంటున్నాడు రామకృష్ణ.

"ఏదో పీడకల—నేను ఏమైనా కలవరించానా?" అడిగింది రామకృష్ణ

"లేదు" అన్నాడు

హమ్మయ్య అనుకొని పడుకుంది సమత

* * *


"మీ పెళ్ళికి నేను రాలేకపోవచ్చు విష్ యూ హేపీ మేరీడ్ లైఫ్" ఆశీర్వదించాడు రామకృష్ణ

"నన్ను క్షమించండి" అన్నది సమత. ఆమె కళ్ళు అశ్రుపూరితాలయ్యాయి రామకృష్ణకి అర్థం కాలేదు

"నేను మిమ్మల్ని వొదలి ఎక్కడికీ వెళ్ళనండి మీకు అక్కర్లేని సంసార సుఖం నాకూ అక్కరలేదు నేనూ మీతో పాటే ఆశ్రమానికొస్తాను" అన్నది


రామకృష్ణలో ఆశ్చర్యం, ఆనందం పోటీ పడ్డాయి సమత చేయి సున్నితంగా నొక్కాడు పులకించిపోయింది సమత

సమత నుదురు చుంబించాడు రామకృష్ణ ఆర్తిగా. సమత కళ్ళల్లో ఆనంద భాష్పాలు రామకృష్ణ పాదాలనభిషేకించాయి.



ఫస్ట్ ప్రైజ్
AVM
ఏమండీ ఈ పత్రిక వాళ్ళు కొత్తరకం వంటకం పోటీ పెట్టారు ఫస్ట్ ప్రైజ్ నేనే ఇట్టే కొట్టేస్తా.. కావల్సిన సరుకులు తెచ్చిపెట్టరూ
అలాగే
అవి రాసుకోండి. కిలో జీడిపప్పు, కిలో పంచదార, పావుకిలో యాలకులు, ఇంతే
ఓకే..
రెండవ రోజు నిన్న చేసిన వంటకం సరిగ్గా రాలేదు. ఇంకోరకం తయారు చేస్తా. ఈ లిస్టులోవన్నీ తేసుకురండి.
సరే.. ఏం చేస్తాం
మూడవ రోజు సక్సెస్.. సక్సెస్
ఈ వంటకం తిని చూడండి ఫస్ట్ ప్రయిజ్ వస్తుందో రాదో చెబుతా.
నన్నిట్లా నాలుగు రోజులు బతకనీ.. హాస్పటల్ పాలు చేయక
నాల్గవ రోజు ఈ వంటకం ఇట్లా చెయ్యాలో అంటూ కాగితం మీద రాశాను.. ఈ కవరు అర్జంటుగా రిజిష్టరు చెయ్యండి
ఊఁ..
కొన్ని రోజుల తర్వాత పత్రికల వాళ్ళు పోటీ ఫలితాలు ప్రకటించారు
ఏమండోయ్. ఫస్ట్ ప్రయిజ్ నాకే వచ్చింది బహుమతి 50 రూపాయలకి చెక్కు కూడా పంపారు
బాబోయ్.. నా కొంప మునిగింది.. ఆ వంటకం తయారుకి 200 రూ॥లు అప్పయింది... దేవుడోయ్..
END

కన్నకూతుర్ని చెల్లెలనిచెప్పి లోకాన్ని నమ్మించడంలో ఆమె అంతర్యం....?



శ్రీమతి
జి. భవానీకృష్ణమూర్తి

పొట్టినవల

"హలో, గుడ్ మార్నింగ్!"

అతి సీరియస్‌గా, ఇంట్రెస్టింగ్‌గా నవల చదువుతున్న సుశీల, ఆ పలకరింపుకి తలెత్తి చూసింది. తన ఏకాగ్రతని చెడ గొట్టారన్న భావం ఆ చూపులో వ్యక్త మౌతోంది.

ఆ చూపుచూసి కలవరపడ్డాడు. వచ్చిన ఆగంతకుడు. గ్రేకలర్ సూట్‌లో వైట్ మీద డార్క్ బ్లూడాట్స్‌ఉన్నటై నొక్కు నొక్కులజుట్టు, విల్లులా వంగిన కను బొమలు, పట్టుదలను సూచించే పొడుగు ముక్కు, నిర్మలంగా ఉన్న కళ్ళు. హుందాగా దర్జాగా ఉన్న ఆ యువకుణ్ణి చూస్తూ అలాగే ఉండిపోయింది మూగదానిలా

ఉలుకు పలుకు లేకుండా బొమ్మలా కూర్చుని ఉన్న సుశీలను చూస్తూ "ఐయాం సారీ! నాపేరు హరికృష్ణ వ్యాత్రిరీత్యా డాక్టర్ని. ప్రవృత్తిరీత్యా స్నేహప్రాత్రుణ్ణి. మరి, మీరు..." ఆగిపోయాడు.

తడబడిపోయింది సుశీల తన పరధ్యా నానికి సిగ్గుపడుతూ -

"అయామ్ సారీ! కూర్చోండి... ప్లీజ్ కమ్" కుర్చీ చూపించింది


"థాంక్స్!" తన చేతిలో ఉన్న బ్రీఫ్ కేసుని పక్కన పెట్టికూర్చున్నాడుహరికృష్ణ.

"సుభద్రాదేవిగారికి మీరు బంధువులా?" సందేహిస్తూ అడిగాడు.

"అవునండి ఆమె చెల్లెల్ని"

"ఐసీ! వెరీ గ్లాడ్ టు సీ యూ!" అన్నాడు.

"థాంక్స్!" అనేసి ఊరుకుంది సుశీల ఇంకేం మాట్లాడాలో తోచక చేతులునలుపు కుంటూ నేలచూపులు చూడసాగింది.



అతను లేచినిలబడి "మీ సమయాన్ని వృధాచేసినందుకు వెరీ వెరీ సారీ! వస్తాను" బ్రీఫ్ కేస్ అందుకోబోతూంటే వింతగా చూసి- "అసలు మీరు వచ్చిన పనేమిటో చెప్పనేలేదు" అంది.

"ఏం చెప్పమంటారు? మిరయా నన్ను చూసి అనవసరంగా తడబడి తూ, సిగ్గుపడిపోతున్నారు. మీ అక్కయ్యగారయితే నేను కూడా తన స్వంత తమ్ముణ్నే అన్నంత చనువుగా కబుర్లు చెప్తారు అందుకే నాకు ఎక్కువగా పనిలేనప్పుడు వచ్చి మాట్లాడివెడుతూంటాను. మీ ఈ బేబీకేర్ సెంటర్‌లో ఏ పాపకయినా ఒంట్లో బాగాలేకపోతే నాకే కబురు చేస్తారు మీ అక్కయ్యగారు".

"అలాగా! సారీ! నాకా విషయాలు ఏమీ తెలియవండి. కాలేజీకి వెళ్ళడం, రావడం, చదువుకోవడం నాపనేమిటో నాది-తప్ప నేను దానిక్కడికి సాధారణంగా ఈ రోజు అక్కయ్యకి ఒంట్లో బాగాలేదు కాలేజీలో ఇంపార్టెంట్ క్లాసెస్ ఏమీలేవు ఒంట్లో బాగాలేకపోయినా ఇక్కడికి బయలుదేరుతూంటే వారించి నేనొచ్చాను. నేను మిమ్మల్నెప్పుడూ చూడలేదు కనక గుర్తించలేకపోయాను"

"నెవర్ మైండ్! పరిచయంలేనిది ఎవరు గుర్తించగలరు? మీ అక్కయ్యగారి అనారోగ్యం ఏమిటి?"

"రాత్రంతా నిద్రపట్టలేదట కళ్ళుమంటలు తలనొప్పి ముఖం అంతా ఉబ్బినట్లుంది టెంపరేచరుందని నేను, లేదని అక్కయ్య కాస్సేపు వాదించుకున్నాం. చివరికి నేనే తగ్గి, టెంపరేచరు లేకపోయినా ఇంట్లో నుంచి కదలడానికి వీల్లేదని చెప్పి నేను ఇలా వచ్చాను"

"మీకభ్యంతరం లేకపోతే నేను వచ్చి మీ అక్కయ్యగారిని పరీక్ష చేసి మందులిస్తాను"

"అభ్యంతరం ఎందుకు? అక్కయ్య స్నేహితులుగా మీకాహక్కు డాక్టరుగా బాధ్యత కూడా ఉన్నాయి ఉండండి" అని బెల్ నొక్కింది.

తెల్లచీర కట్టుకుని ఉన్న ఒక ఆయా లోపల నుంచి వచ్చింది.

"సిస్టర్! నేను ఇంటికి వెడుతున్నాను నాపనేమీలేదుగా" అంది.

"నో, మేడమ్"

"థాంక్యూ! మళ్ళీ వస్తాను పిల్లల్ని జాగ్రత్తగా చూసుకో" అని టేబుల్ంతా సర్దేసి డ్రాయరుకి తాళంవేసి, హరికృష్ణతో 'పదండి' అంది

అతను స్కూటర్ లాక్ తీసి స్టార్ట్ చేస్తూ "ఎక్కండి" అన్నాడు

ఏదో వినరాని మాట విన్నట్లు, చేయకూడని పని చేయమన్నట్లు ముఖం పెట్టింది. భయపడుతూ ముందుకి వేయబోయే అడుగుని కూడా వెనక్కి తీసేసుకుంది.

"అదేమిటండీ అలా బెదిరిపోతున్నారు నేనంత కసాయివాడిలా కనిపిస్తున్నానా?"

"అబ్బెబ్బె!"

"లేకపోతే మరేమిటి? పురుషులతో సమానంగా హక్కులు కావాలని వేదికలెక్కి ఉపన్యాసాలిస్తారు తీరా సమయంవస్తే మగాడి పక్కన కూర్చోడానికి కూడా భయ పడిపోతారు, అతనేదో తనని మింగేస్తాడన్నట్లుగా చెయ్యి నాకు తగిలితే మీ మేని బంగారం నాకు అంటుకుపోతుందని మీ భయం అయితే, ఇదిగో ఈ బ్రీఫ్ కేసు మనిద్దరికీ మధ్యలో అడ్డుగా పెట్టండి మీ సంశయం తీరిపోతుంది" నవ్వాడు

అతను నవ్వుతూంటే వెన్నెల కురుస్తున్నట్లు అనిపించింది సుశీలకి.

"మీరు ఎం.యస్సీ చదువుతున్న అమ్మాయిలా లేరు. అమ్మమ్మలా ఉన్నారు" ఇం[illegible] అలాగే నిలబడి ఉన్న సుశీలతో అన్నాడు.

రోషం ముంచుకొచ్చింది సుశీలకి. గబుక్కున ముందుకి నడిచి వెనకెక్కి కూర్చుంది.

"ఫరీండ్! ఈ పని ముందేచేస్తే పదినిమిషాల సమయం సేవ్ అయ్యేది. ఇలా ఎండలో నిలబడాల్సిన అవసరం లేకుండా ఈపాటికి హాయిగా ఇంట్లో ఉండేవాళ్ళం" అన్నాడు స్టార్ట్ చేస్తూ.

కొంచెం ముందుకి నడిచాక సుశీల సూచనమేరకు కుడిపక్క సందులోకి మళ్ళించాడు స్కూటర్ని. అలా కొంచెం దూరంవెళ్ళాక ఎడమపక్క సందులోకి పదిగజాలు వెళ్ళి ఒక డాబా యింటిముందు ఆగింది స్కూటరు

గేటుతెరిచి లోపలకు నడిచింది సుశీల. స్కూటరు లాక్ చేసివచ్చి ఆమెననుసరించాడు హరికృష్ణ. కుడివైపు నుంచి ఒక సందు ఉంటే ఆసందులోకివెళ్ళి తలుపుకొట్టింది.



తలుపుతీసి "అప్పుడే వచ్చేశావేమిటే అమ్మాయ్?" అంటూ సుశీల వెనక నిల బడ్డ హరికృష్ణను ఎవరన్నట్లు ప్రశ్నార్థకంగా చూసింది పూర్వసువాసిని.

"అక్కయ్య కోసం డాక్టరుగారిని తీసుకొచ్చానత్తయ్యా. ఈయన డాక్టర్ హరి కృష్ణ. అక్కయ్యకి బాగా తెలుసు డాక్టరుగారూ! ఈవిడ మా అత్తయ్య" అంటూ పరిచయం చేసింది.

"నమస్కారమండీ" అన్నాడు హరికృష్ణ తలకొద్దిగా ముందుకివంచి.

"ఇకనైనా పక్కకి జరిగి, లోపలకు రానిస్తావా అత్తయ్యా" మేనత్తవైపు చూసి నవ్వింది.

"అయ్యో! నామతిమండ! లోపలికి రండి బాబూ" గుమ్మానికి పక్కకు జరి గింది సుందరమ్మ.

"ప్లీజ్ కమిన్ డాక్టర్" లోపలకు నడిచి "కూర్చోండి. అక్కయ్య మెలకువగా ఉందో నిద్రపోతోందో చూసివస్తాను" అంటూ ఎడమ ప్రక్కనున్న ద్వారం నుంచి లోపలకు వెళ్ళింది

"ఇప్పుడే నిద్రపట్టినట్లుందే అమ్మాయ్. లేపితే తప్పు"

"అబ్బే! తొందరేంలేదు. లేపకండి" అన్నాడు హరికృష్ణ.

సుశీల బయటికివచ్చి అతని పక్కనున్న కుర్చీని దూరంగా లాక్కొని కూర్చుంటూ "మెలకువగానే ఉంది. వస్తోంది" అంది.

దాదాపుగా ముప్పైఐదు నలభై సంవత్సరాల వయసున్న నడివయస్సు స్త్రీ గదిలో నుంచి బయటికి వచ్చింది. కొంచెం లావుగా చూడగానే పొట్టి అనిపించేలా ఉంది. జుట్టు పలుచగా ఉన్నా, నిగనిగలాడుతూ పొడుగ్గా ఉంది, హాండ్లూమ్ చీర కట్టుకుని ఉంది. అంతవరకూ పడుకుని ఉండడంవల్ల కాబోలు చీర నలిగింది.

ఆమెను చూస్తూనే "నమస్కారం సుభద్రాదేవి గారు" అన్నాడు హరికృష్ణ

"నమస్తే! నేనెన్నిసార్లు పిలిచినా మరోసారి వస్తానండి అంటూ తప్పించుకునే డాక్టరుగారు ఈరోజు మాట నిలబెట్టుకున్నారన్నమాట" అంది సుభద్ర, సుశీల లేచిన కుర్చీలో కూర్చుంటూ.

అక్కగారి కుర్చీ వెనకగా నిలబడింది సుశీల

"మీకు ఒంట్లో బాగాలేదని మీ సిస్టర్ చెప్తే చూసి పోదామని వచ్చాను" అన్నాడు హరికృష్ణ.

సుభద్ర ముఖాన్నీ, అచ్చుగుద్ది సుశీల రూపాన్నీ తయారుచేశాడా ఆ భగవంతుడు అనుకున్నాడు. కాకపోతే సుశీల అక్కకంటే కాస్త పొడవుగా బక్కపలచగా ఉంది. సుభద్ర దామనఛాయ అనిపించేలా ఉంటే, చూడగానే కాస్త తెలుపే చిదిమి దీపం పెట్టు కోవచ్చు అనిపిస్తుంది సుశీలను చూస్తే.

నవ్వడం అన్నది అసలు తనకి చేతకానిదన్నట్లు ఎప్పుడూ గంభీరంగానే

ఉంటుంది సుభద్ర ఒకవేళ నవ్వినా అది బలవంతంగా అతికించినట్లే ఉంటుంది తప్ప సహజత్వం గోచరించదానవ్వులో సుశీల కూడా గంభీర స్వభావమే అయినా ఒక్కొక్కసారి ఉట్టి చిలిపిపిల్ల అనిపిస్తుంది.

"అయితే మా సుశీ మిమ్మల్ని హడలగొట్టి లాక్కొచ్చిందన్నమాట" అంది సుభద్ర తలెత్తి సుశీల ముఖంలోకి చూస్తూ

సుశీల ముందుకి వంగి రెండుచేతులు అక్క భుజాలమీద వేసి "లేదక్కా! నీకు ఒంట్లో బాగాలేదని చెప్తే వచ్చి చూస్తానని ఆయనే అన్నారు. నేను సరేనన్నాను" అంది.

"మా సుశీ ఉత్తి భోళా మనిషి డాక్టరుగారు ఎవరికి ఏ కష్టం వచ్చినా తనకే వచ్చినట్లు విలవిల్లాడిపోతుంది"

"ఊఁ! నా గురించి తరువాత పొగుడుదువు గానిలే డాక్టర్! ముందు అక్కని పరీక్ష చెయ్యండి"

హరికృష్ణ లేచి సుభద్రని పరీక్షచేసి "జస్ట్ మామూలు జ్వరమే మీరు దేని గురించో తీవ్రంగా ఆలోచిస్తున్నారు. ఆ ఆలోచనలకి నాలుగురోజులు లీవ్ పెట్టేసి, హాయిగా రెస్ట్ తీసుకోండి" అంటూ బ్రీఫ్‌కేస్ తెరిచి నాలుగు టాబ్లెట్స్ తీసి సుశీకిస్తూ "మూడు గంటలకోసారి ఒక టాబ్లెట్ వెయ్యండి" అన్నాడు.

"చూశావా జ్వరం ఉంది మొర్రో అంటే లేదని నాతో మొండిగా వాదించావు అత్తయ్యా! ఒక గ్లాసుతో మంచినీళ్లు తీసుకురా అక్కయ్య మందేసుకుంటుంది" ఒక టాబ్లెట్ సుభద్ర చేతికిచ్చింది.

ఈలోగా సుశీల లోపలికెళ్ళి కాఫీ కలిపి మూడు కప్పుల్లో పోసి తీసుకొచ్చింది. ఒకటి హరికృష్ణకిచ్చి సుభద్రకొకటిచ్చి తనొకటి తీసుకుంది.

కప్పుకింద పెట్టేసి "మళ్ళీ వస్తాను సుభద్రాదేవిగారు మిస్ సుశీలా!

వ్యాపారం



"కొత్త వ్యాపారం ఎలా ఉందోయ్?" స్నేహితుడ్ని పరామర్శించాడు పరమశివం.

"నిన్న ఫర్వాలేదు. ఇవాళ మరీ ఘోరం"

"అదేం?"

"నిన్న ఒక చెప్పులజత అమ్మాను. అందులో ఏదో డిఫెక్టు ఉందట. ఇవాళ దాన్ని తిరిగి ఇచ్చేశారు" దీనంగా అన్నాడా స్నేహితుడు.

—జూపిటర్

మిమ్మల్ని సెంటర్ దగ్గర డ్రాప్ చెయ్యమంటారా?" లేస్తూ అన్నాడు.

"ఏకో నమస్కారం మీరు వెళ్ళిరండి" అంది చేతులు జోడించి నమస్కారిస్తూ

ఆమె యాక్షన్ చూసి గట్టిగా నవ్వేశాడు హరికృష్ణ.

"సారీ హరికృష్ణా! ఇప్పటి కాలం పిల్లల్లా టెలో విజన్ లో చూస్తూ రాసుకుని పూసుకుని తిరిగే పిల్లకాదిది. ముక్కుకి సూటిగా పోయే మనస్తత్వం మా దగ్గరే ఇలా పసి తనం వదలని పాపాయిలా చిలిపిచేష్టలు చేస్తూంటుంది" అంది సుభద్ర చెల్లెల్ని మురిపెంగా చూస్తూ

"అందమైన ఆ పిల్ల చిలిపితనం మరింత వన్నె తెస్తుంది సుశీలగారు! కీపిట్ అప్"

అందరితో పాటూ తనూ నవ్వేసింది సుశీల.

* *

మరునాడు ఉదయం సరాసరి ఇంటికే వచ్చేశాడు హరికృష్ణ.

అతన్ని చూసి "మీరు చాలా సిన్సియర్ అండ్ సెన్సిటివ్ డాక్టరన్నమాట" అంది సుశీల స్వాగతం చెప్తూ

"అదేం, అలా అంటున్నారు? తెల్లబోయాడు హరికృష్ణ

"రేపొస్తానని మీరంటే ఏదో మాటవరసకి అంటున్నారేమోనని...... అది ఫస్ట్ కాంప్లిమెంట్ కి డెఫినిషన్. ఏదో కొద్దపాటి జ్వరమేకదా! ఆ! అదే తగ్గిపోయి ఉంటుందిలే అని అశ్రద్ధ చెయ్యకుండా జ్వరం ఎక్కువైందేమో అని భావించి లేవగానే ఇలా పరుగెత్తుకొచ్చారు. అది రెండో కాంప్లిమెంటుకి డెఫినిషన్"

"బలేవారే! మీ కాంప్లిమెంట్స్ కి వాటికి మీరిచ్చిన నిర్వచనానికి సంబంధమే లేదు కాని, ఒక విషయం మాత్రం నిజం పేషేంట్ల విషయంలో నేను చాలా సిన్సియర్ గా ఉంటాను" అంటూనే సుభద్రని పరీక్షచేసి "జ్వరం నార్మల్ కి వచ్చేసింది భోజనం చేసేసి హాయిగా రెస్ట్ తీసుకోండి" అన్నాడు మరికొన్ని టాబ్లెట్స్ ఇస్తూ

"ఆ మాట మాత్రం మా అక్క దగ్గర చెప్పకండి. ఆ 'రెస్టు' అన్నమాటకీ అవిడకీ చాలా దూరం" అంది సుశీల. గబగబా జడ అల్లుకుంటూ.

కాలేజీకి టైము అయిపోతోందని ఆమె హడావిడి

"అలా అంటే ఎలా సుభద్రాదేవిగారూ! ఆరోగ్యం ముందు ముఖ్యం. ఏపని చెయ్యాలన్నా, జీవితంలో ఏం సాధించాలన్నా హెల్త్ ని జాగ్రత్తగా కాపాడుకోవడం ప్రథమ కర్తవ్యంగా భావించుకోవాలి ప్రతిమనిషి మీ సెంటరులో తల్లిదండ్రులు తమ పిల్లల్ని ఉదయం ఆఫీసుకు వెళ్ళేటప్పుడు దించి, సాయంకాలం తీసుకుని వెళ్ళిపోతారు కదా! ఈలోగా ఏమాత్రమైనా ఏపాపకైనా కాస్త ఒళ్ళు వెచ్చబడినా దగ్గినా, జలుబు చేసినట్లు అనిపించినా ఆయాని నా దగ్గరకు తరుముతారు కదా? వారు పసిపిల్లలు

పరాయి పిల్లలు మన రక్షణలో ఉంటారు కనుక వారి ఆరోగ్యాన్ని జాగ్రత్తగా కాపాడడం మీ బాధ్యత అంటారు నిజమే మరి మీరు ఆరోగ్యంగా ఉంటేనే కదా వారి ఆరోగ్యాన్ని కాపాడగలిగేది"

"డాక్టరుగారూ! ఇప్పుడు మీరు అసలైన డాక్టరు అన్న నమ్మకం కుదిరింది" చప్పట్లు కొడుతూ అంది సుశీల.

"అంటే ఇప్పటివాకా నన్ను దొంగ డాక్టరు అనుకున్నారా?"

"అబ్బే...... అదేం కాదు లెండి" నవ్వేసింది సుశీల

కిటికీలో ఉన్న పుస్తకాలు హేండ్ బేగ్‌లో పెట్టుకుని "అక్కయ్యా! టైము అవుతోంది నేను వెడుతున్నాను" అంటూ బైలుదేరబోతూంటే "ఉండి నేను డ్రాప్ చేస్తాను" అన్నాడు.

"సారీ డాక్టర్! మంచి మనసున్న వాళ్ళతో స్నేహం చెయ్యడం ఇష్టమే కాని అతి చనువుగా ఉండడం నాకు నచ్చదు మరోలా అనుకోవద్దు" అంటూ చెప్పులు తొడుక్కుని వెళ్ళిపోయింది సుశీల

"అయితే సెంటరుకి మీరే వెడతానన్నమాట ఈరోజు అయితే మరి ఎక్కువగా ఆలస్యం చెందకండి, వస్తాను. లేచి నిలబడి "సుశీలగారు నన్ను అపార్థం చేసుకున్నట్టున్నారు కేవలం హెల్ప్ చెయ్యాలన్న భావమే తప్ప మరే దురుద్దేశం లేదు" అన్నాడు

"నో నో! అసలు దాని స్వభావమే అంత మీరు మరోలా ఫీల్ కాకండి" అంటూ సాగనంపుతూ

నిరుద్యోగులారా! హారాహుషార్!



జపాన్ ప్రభుత్వం 1984వ సంవత్సరానికల్లా మనుషులతో పనిలేని పారిశ్రామిక సంస్థలకు ప్రాణం పోస్తుందట! మరమనుషుల (రోబోట్)కు తగిన తర్ఫీదునిచ్చి, అవి చేయవలసిన పనులను పూర్తిగా కంప్యూటరైజ్ చేసి, అధిక ఉత్పత్తిని సాధించడమే...జపాన్ ప్రభుత్వ ముఖ్య లక్ష్యం! మరి ఇలా మరమనుషులకు ప్రాముఖ్యత నిచ్చుకుంటూ పోతే మనుషులేం చెయ్యాలిట? అసలే నిరుద్యోగం పెరుగుతున్న ఈ దారుణ పరిస్థితుల్లో మరమనుషుల ఆవిష్కరణ, ఏకోణం నుండి చూసినా...నిరుద్యోగాన్ని ప్రోత్సహించక మానదు!

—గుహ

సుభద్ర లోపలికొస్తూ "వరుడు బాగానే ఉన్నాడు ఉద్యోగం బాగానే ఉంటుంది వదిలి నీ చూడరాదటే సుభా" అంది మేనత్త సుందరమ్మ.

"అతనికి పెళ్ళయి పోయిందత్తయ్యా, ఇద్దరు పిల్లలు కూడా! మరి నీ మంచివాడే ననుకో, ఎప్పుడు కబురు చేసినా పాపం! వెంటనే పరుగెత్తుకుంటూ వస్తాడు. మీరంటే నాకెందుకో చాలా అభిమానం, అప్పల్లా, అత్తయ్యలుగా కన్పిస్తారు నా కంటికి అంటాడు. అత్తయ్యా! ఈ మాట నాతో అంటే అన్నావు కానీ, సుశీలతో అనకు. అతన్ని ఈ ఇంటి ఛాయలకి కూడా రానివ్వదు" అంటూ నవ్వింది సుభద్ర

"అలాగేలే"

"అత్తయ్యా! అలా సెంటరుకి వెళ్ళొస్తాను" అంటూ చెప్పులు తొడుక్కుని బయలుదేరింది.

"రిక్షాలో వెళ్ళు దగ్గరేకదాని ఎండలో నడిచి వెళ్ళకు"

"అలాగేలే, తలుపేసుకో"

మేనత్తతో అలాగేలే అంది కానీ, మెల్లగా నడుచుకుంటూనే బయలుదేరింది సుభద్ర.

చిక్కడపల్లిలో మెయిన్‌రోడ్డుకి ఎడమపక్క సందులో ఉన్న డేకేర్ సెంటరికి వెళ్ళేసరికి అరగంట పట్టింది.

ఎండలో వెళ్ళగానే ఉసూరుమంటూ కుర్చీలో కూలబడిపోయింది.

ఆయా చూసి ముందు చల్లని మంచినీళ్ళు ఇచ్చి ఆ తరువాత వేడివేడి హార్లిక్సు కలిపి తీసుకొచ్చి ఇచ్చింది. ఆ వేడిది తాగేసరికి ఒళ్ళంతా చెమటతో ముద్దలా స్నానం చేసినట్టుగా అయింది.

ఫేనుకింద కాస్సేపు కూర్చుని లోపలకు నడిచింది. అదొక పెద్దహాలు. పిల్లలు ఆడుకునే రకరకాల ఆటసామాన్లు ఆ సెంటరులో ఉన్నవాళ్ళందరూ మూడేళ్ళలోపు వారే అందరూ సీట్‌గా ఉన్నారు. తమకు తోచిన సామాన్లతో ఆడుకుంటున్నారు.

పక్కగా మరొక హాలు. కొన్ని చిన్నచిన్న ఉయ్యాలలు మంచాలు కొన్ని మంచాలు ఉన్నాయి మరి చిన్నపిల్లలు కొందరు ఉయ్యాలల్లో నిద్రపోతున్నారు. పెద్ద హాలుకి మరొక పక్క మరొక గది.

అందులో పిల్లలకి ఆహారంగా ఇచ్చే పాలడబ్బాలు పారెక్స్, బిస్కట్లు మొదలైనవి ఉన్నాయి ఒక్కపక్క గ్లాస్‌సెట్స్, గ్లాసులు స్పూనులు ఇప్పుడు ఆ సెంటర్‌లో సుమారుగా యాభైమంది పిల్లలు, ముగ్గురు ఆయాలు ఉన్నారు.

తల్లిదండ్రులు ఉదయం ఆఫీసుకి వెళ్ళేటప్పుడు అక్కడ దించి, సాయంకాలం తీసికెళ్ళిపోతారు. కొంతమంది తల్లిదండ్రులు తమ పిల్లలకు అలవాటు అయిన పాలడబ్బాలు తీసుకొచ్చి ఇస్తారు. మరికొందరు డబ్బు చెల్లించేస్తే సుభద్రవారు చెప్పిన పాలడబ్బాలు కొని తెప్పిస్తుంది. ఉదయం ఎనిమిది నుంచి రాత్రి ఏడుగంటలదాకా

తెరిచి ఉంచింది. పిల్లలు తనదగ్గర ఉన్నంతసేపూ వారి మంచిచెడ్డలు తనవిగానే భావిస్తుంది సుభద్ర. వారందరూ తన పిల్లలే అన్న భావంతో ఉంటుంది. అయినా ఆ పిల్లలపట్ల నిర్లక్ష్యంగా ప్రవర్తిస్తారేమోనని వారినో కంట గమనిస్తూనే ఉంటుంది. తన సెంటరుకి చెడ్డపేరు వచ్చేలా ప్రవర్తిస్తే వాళ్ళకాపూటే ఉద్వాసన చెప్తుంది. అందుకే అనతి కాలంలోనే సిటీలోని "బెస్ట్ డే కేర్ సెంటరు"గా పేరు తెచ్చుకుంది.

అంతా తిరిగి చూసి తృప్తిగా నిట్టూర్చి ముందుగది ఆఫీసురూమ్‌లోకి వచ్చి కూర్చుంది సుభద్ర.

* * *

వస్తూనే తలనొప్పి అంటూ మంచం ఎక్కింది సుశీల.

"ఏం రాజ్యాలు పిల్లతల్లి! పట్టుమని పది నిముషాలు నడవలేదు, పట్టుమని పది పేజీలు చదవలేదు. పది కబుర్లయినా చెప్పలేదు. పెళ్ళి చేసెయ్యాలి అంటే మీ అక్కయ్య వినకుండా ఈ చదువులో పెట్టింది. ఇదిగో! ఈ టీ తాగి పడుకో... వచ్చి అలా కింద పెట్టెయ్యి. తలనొప్పేమిటి అమ్మాయికి? ఇటు తిరుగు అమృతాంజనం రాస్తాను" అంటూ సీసా తీసుకొచ్చి పక్కనే చతికిలబడింది సుందరమ్మ.

అమృతాంజనం రాస్తున్న సుందరమ్మ చేతిని విసిరికొట్టి "అత్తయ్యా! నా పెళ్ళి గురించి కలవరిస్తావుగానీ, అక్కయ్య పెళ్ళిమాట తలపెట్టవేం? ఎవరు ఏమైనా చెప్పనివ్వు, చెప్పినా అక్కయ్య పెళ్ళికానిదే నేను పెళ్ళి చేసుకోను" గట్టిగా అనేసింది సుశీల.

అంతకుముందు ఎప్పుడొచ్చిందో ఏమో సుభద్ర సుశీలమాట పూర్తవ్వకముందే



లోపలికి తోసుకొని జుట్టుపట్టి సుశీలని పైకి లేపి ఆ చెంపా ఈ చెంపా గట్టిగా వాయించింది.

ఆయాసంతో రొప్పుతున్న సుభద్రని వెనక్కి తోసేసి "నీ ఆవేశం బంగారంగాను పిల్లని బ్రతకనివ్వవేవిటే?" మోకాళ్ళలో ముఖం దాచుకుని ఏడుస్తూన్న సుశీలని దగ్గరకు తీసుకుంది దావిడ

"అసలే ఒడ్డ తలనొప్పి అంటూ ఇంటికివస్తే అయ్యోపాపం అనాల్సిందిపోయి, తగుదునమ్మా అంటూ వచ్చి చెయ్యి చేసుకుంటోంది"

"కొట్టనీ అత్తయ్యా! చంపెయ్యనీ. అందుకుకూడా అక్కకి అధికారం ఉంది. కానీ... ఆమె చెపి దల్లా చేస్తూకూడా అక్కనుంచి నేనేమీ కోరుకోకూడదు. ఛ! ఇంతకంటే చావనమేనయం" సుందరమ్మని తప్పించుకుని సుభద్ర ముందుకివచ్చి "ఇదుగో! కొట్టక్కా నీ ఇష్టమొచ్చినట్లు చెయ్యి" అంది కళ్ళనీళ్ళు తుడుచుకుంటూ.

అక్కడ అలా నిలబడలేక ముందుగదిలోకి వచ్చి నేలమీద కూలబడిపోయింది సుభద్ర

తన ఆవేశానికి తనే సిగ్గు పడసాగింది.

"ఇప్పుడు తనేం చేసింది? తన ప్రాణానికి ప్రాణమైన సుశీని కొట్టడానికి చేతులెలా వచ్చాయి? మొగుడ్ని ఎప్పుడూ అనిడి తనింతగా ఆవేశపడిపోయిందేమిటి? పిచ్చిపిల్ల! అసలు అనవసరంగా తను ఆవేశపడిపోయిందిగానీ, అది తప్పుమాట ఏమందని? నేను దాని పెళ్ళి చెయ్యాలని ఆరాటపడుతున్నట్లే అది నా పెళ్ళిగురించి ఆరాటపడుతోంది తప్పా దాని మనస్సుకి. వయస్సుకి అది తప్పుకాదు నాకు ఒకటో, రెండో తక్కువున్నాయి. అది పెళ్ళి చేసుకునే వయస్సా? నాకు ఆ అదృష్టం, ఆ యోగం లేవ నీకే తెలుసే? నా గుండెల్లో రగిలే మంటను ఆర్పేశక్తి నీకు లేదమ్మా సుశీ! నా మనస్సుని అర్థం చేసుకోగల వయస్సు నీకు లేదమ్మా" సుభద్ర వెక్కిళ్లు గిరిపడుతున్నాయి అసహనంగా చాపమీద దొర్లింది. కళ్ళల్లో సూదులు గుచ్చుతున్నట్లు భగ్గున మంట కణతలు పగిలిపోతాయేమోనన్న భావన రెండు చేతులతో తలను గట్టిగా నొక్కుకుంది

"అమ్మాయ్ సుభా! లేచి అన్నంతిని పడుకోవే" అని సుందరమ్మ తట్టి పిలిచేవరకూ తానెక్కడుందో. ఏం చేస్తోందోకూడా తెలియని స్థితిలో, అయోమయావస్థలో గడిపింది.

"నాకు ఆకలిగా లేదత్తయ్యా సుశీకి పెట్టి నువ్వుతినేయ్" అంది నాలుగుసార్లు పిలిచాక తేరుకుని.

సుందరమ్మ సుభద్ర పక్కలో కూర్చుని వీపు నిమురుతూ-

"సుభా! చిన్నపిల్ల! తెలియక ఆదేదో అంటే ఇంత ఆవేశపడిపోతే ఎలాగే? అసలే ఆరోగ్యం బాగాలేని దానివి. విశ్రాంతి తీసుకోండి మొర్రో అంటాడా డాక్టరు.

నువ్వేమో అయిన దానికీ, కానిదానికీ ఇలా ఆవేశపడిపోతూంటావు. ఎందుకే ఇద్దరూ కలిసి నన్నిలా కాల్చుకు తింటారు?" చివరికొచ్చేసరికి ఆవిడ గొంతులోంచి దుఃఖం ఎగదన్నుకొచ్చింది.

"అత్తయ్యా! నన్ను క్షమించు సుశీని-నా బంగారు తల్లిని-నేను కావాలని కొట్టలేదు ఆ ఆలోచనలతోనే తల పగిలిపోతోంది రెండు రోజులుగా ఇంటికొస్తూనే దాని మొండి తనంచూసి ఆవేశం ఆపుకోలేకపోయాను నేనేం చేయనత్తయ్యా" ఆవిడ ఒడిలో ముఖం దాచుకుని భోరుమంది.

ఓదార్పుతో దుఃఖం మరింత ఎక్కువైంది

"ఛా! ఊరుకోమ్మా-మనసుని సంభాళించుకోవాలి మరి. లేచి నాలుగు మెతుకులు తినేసి పడుకో. నువ్వురాకపోతే అదీ తినదు అసలే తలనొప్పి అంటూ ఇంటికి వచ్చింది బిడ్డ. నీ చెల్లెలేగా! అన్నం వద్దని మొండికేసి పడుకుంది?"

"దాన్ని నేను తీసుకొస్తాను నువ్వెళ్ళి ముగ్గురికీ వడ్డించెయ్యి అత్తయ్యా" లేచి గదిలోకి వెళ్ళింది సుభద్ర.

ఎర్రగా కందిపోయి, తట్లుతేలి ఉన్న సుశీల లేత చెంపల్ని ఆప్యాయంగా నిమిరింది ఉబుకుతున్న కన్నీటిని ఆపుకుంటూ.

సుభద్ర చేతిని విసురుగా తోసేసి ముఖానికి మోచేతి ఒంపుని అడ్డుగా పెట్టుకుంది.


"సుశీ! అయామ్ సారీ! ఈరోజు నాకేదో దెయ్యం పట్టింది. లేకపోతే నాకు నేనుగా నిన్ను ఎప్పుడైనా కొట్టానా? గట్టిగా తిట్టానా?"

"నాకు ఆకలిలేదు నువ్వెళ్ళు"

"సుశీ! నా బంగారుతల్లివి-నువ్వు తినకుండా నేను ఎప్పుడైనా-ఏ పూట అయినా తిన్నానటే?"

"ఇప్పుడు తినచ్చు. వెళ్ళు" కఠినంగా అంది సుశీల.

రష్



"నా పెయింటింగ్ దగ్గర అంతసేపు నిలబడ్డారు. అంత బాగుందా!" అడిగాడు అప్పారావు వీణను

"అబ్బే... అదేంలేదండీ! మిగిలిన పెయింటింగ్స్ దగ్గర రష్ చాలా ఎక్కువగా ఉంది. అందుకని..." నసిగింది వీణ.

—జూపిటర్

"అంటే... అంటే..."

"అంటే, నేను నీ బంగారు చెల్లిని కాను-నువ్వు నా అక్కవి కాదు బద్ధశత్రువులం-మనం గర్భశత్రువులం"

"సుశీ! నా తల్లీ... అలా మాట్లాడకే, నేనేం పాపం చేశాననే ఇలా చిత్రవధ చేస్తున్నావు? సుశీ! అంత ధైర్యం ఈ పిరికిగుండెకులేదే! ఇంతకంటే గుక్కెడు విషం తెచ్చి అక్కా! ఇది తాగు అంటే సంతోషంగా తాగుతానే"

పేగుల్ని కదిలించే అక్కమాటల్ని వింటూ కఠినంగా ఉండటం సుశీలతరం కాలేదు.

లేచి "అక్కా!" అంటూ సుభద్ర ఒడిలో వాలిపోయింది.

"నేను-నేనంత కసాయిదాన్ని కాదక్కా. నేనేమీ తప్పుమాట మాట్లాడలేదు కానీ, ఎప్పుడూ పల్లెత్తుమాట అనని నువ్వు కొట్టేసరికి ఏదో అవమానంగా ఫీలయ్యాను నన్ను క్షమించక్కా"

"లేదమ్మా నువ్వేమీ తప్పు చెయ్యలేదు తప్పుగా మాట్లాడలేదు నాకే ఏదో దెయ్యం పట్టింది ఇంకెప్పుడూ ఇలా జరుగదుకదా! లేమ్మా" ఆప్యాయంగా కళ్ళు తుడిచి, ఎర్రబడిన చెక్కిళ్ళను ముద్దాడి, తను గుండెలకు హత్తుకుంది.

"అసలు నీ కంత ఆవేశం... కోపం ఎందుకొచ్చాయి అక్కయ్యా"

"ఆ చేదు క్షణాలు మళ్ళీ గుర్తుచెయ్యకే నేను నీ అక్కని అనుకోవడం ఇష్టం లేకపోతే మానెయ్, అంతేగానీ, నామీద, అన్నంమీద అలుకపూనకు"

"అవునక్కా. నిన్ను అక్క అనుకోవడం నాకు ఇష్టమనిపించడంలేదు"

"పోనీ, మానెయ్ తల్లీ... కానీ... కానీ నువ్వు నా ప్రాణానివమ్మా" మూసిన సుభద్ర కళ్ళను చీల్చి జారిననీళ్ళు సుశీల ముఖంమీదపడ్డాయి. వెచ్చగా ముఖానికి తగిలి ఆమెను ఏదో వింత అనుభూతికి గురిచేశాయి

"అవును-నీ అనురాగం చూస్తుంటే "అమ్మా!" అని పిలవాలనిపిస్తోంది" సుభద్ర నిమురుతూ ఉన్న చేతుల్ని గట్టిగా బిగించి గుండెల్లో ముఖం దాచుకుంది.

"నా తల్లీ!" మూగగా ఆక్రోశించింది సుభద్ర హృదయం. అంతలోనే ఉలిక్కిపడింది" ఇదేమిటి రోజు ఇలా మాట్లాడుతోంది. అసలు విషయం తెలిసిపోలేదు కదా అనుకుని కంగారుపడింది.

ఇద్దరి కిద్దరూ సరిపోయారు పిచ్చిరోజు ఏదెయ్యమో నిజంగానే ఆవహించి ఉంటుంది నాకేం దారిరా దేవుడా!" సుందరమ్మ గొంతువిని, సరిగాలేచి కూర్చుని "దెయ్యం కాదత్తయ్యా నిజం ఇంనాళ అక్క కొట్టిందన్న బాధతో ఏడుస్తూ నాకీ జన్మ ఎందుకిచ్చావు? అని అమ్మ తల్చుకుని ఏడిస్తే అమ్మ రూపం ఎలా ఉంటుందో తెలియని నా కళ్ళకి అక్కే అమ్మలా కనిపించింది" అంది.

మిగిలిన ఇద్దరూ ఉలిక్కిపడ్డారు.



చూచాయగా తన విషయం తెలిసి నిజానిజాలు తెలుసుకోడానికి అలా మాట్లాడు తోందో లేక నిజంగానే అంటోందో సుభద్రకి అర్థంకాలేదు.

ముందుగా తేరుకున్న సుందరమ్మ "సరి సరి! బాగానే ఉన్నాయి నీ పగటి కలలు. లేచి తిండి తినేది ఉందా? లేదా?"

"అమ్మో! తినకపోతే ఎలా? రా అక్కా! నాకు భలే ఆకలిగా ఉంది" తను లేచి సుభద్రకి చెయ్యందించింది సుశీల

నిజానికి సుశీలకే తినాలనిలేదు కానీ, తను తినకపోతే అక్కా తినదు. ఇద్దరూ తినకపోతే అత్తయ్యకూడా మానేసి ఇన్ని నీళ్ళు తాగిపడుకుంటుంది. అనుకుని లేచింది.

సుశీల ఎంతో ఉత్సాహంగా కబుర్లుచెప్పినా మిగిలిన ఇద్దరూ అన్యమనస్కం గానే భోజనాలు ముగించారు.

కళ్ళకు అడ్డంగా చేతిని పెట్టుకున్న సుభద్ర పక్కలో కూర్చుని "ఈ చెల్లిమీద ఇంకా కోపంగానే ఉందా అక్కా" అంది చేతిని పక్కకు తొలగిస్తూ.

"ఛ! నీమీద నాకు కోపం ఏమిటే పిచ్చిదానా? తలనొప్పిగా ఉంటేను. అన్నట్లు నువ్వు తలనొప్పి అన్నావుగా ఎలా ఉంది?"

"తగ్గిపోయిందిలే నీ చెయ్యి, అత్తయ్య చెయ్యి పడ్డాక కూడా ఇంకా ఉండడానికి ఆ తలనొప్పికి ఎన్ని గుండెలు"

నవ్వింది సుభద్ర

"అమ్మయ్య! నవ్వేశావుగా" సుభద్ర తలని తన ఒడిలోకి తీసుకుని అమృతాంజనం రాస్తూ "అక్కా! నువ్వు తీసుకొచ్చిన అబ్బాయినే కళ్ళు మూసుకుని పెళ్ళాడేస్తాను, మేము ఇద్దరం ఎప్పుడూ నీ దగ్గరే ఉంటాము. మా పిల్లల చేత నిన్ను పెద్దమ్మా అని కాకుండా అమ్మమ్మా అని పిలిపిస్తాను అక్కా! అన్నట్లు, మరే..."

"చాల్లేవే నీ సోదీ నువ్వూను, నోరు మూసుకుని హాయిగా పెందరాళే పడుకోక ఎందుకొచ్చిన కబుర్లు అవన్నీ" అంది సుందరమ్మ కసురుతున్నట్లుగా.

"అక్క తల నొప్పికి మందు అవే అత్తయ్యా" నవ్వింది సుశీల.

"ఇవా సినిమా డైలాగులు వల్లిస్తే నాకు తలనొప్పి తగ్గదే. ఆచరించిచూపాలి" తన మనసులోని ఆరాటాన్ని సుశీల గమనించకుండా ఉండడం కోసం బలవంతంగా నవ్వింది సుభద్ర

"ఓయస్! అక్కా! అక్షరాలా, తు. చ తప్పకుండా పాటిస్తానుచూడు" అంటూ ఆమె పక్కలోనే చోటు చేసుకుని పడుకుంది.

కన్నబిడ్డని తనబిడ్డగా లోకానికి చెప్పుకోలేని తన అసమర్థతకి తనని తానే నిందించుకోసాగింది సుభద్ర. అప్రయత్నంగానే సుశీలను దగ్గరకు తీసుకుని పెదవులతో ఫాలభాగాన్ని స్పృశించింది.

ఇంకా నిద్రపట్టని సుశీల ఇబ్బందిగా కదిలింది.

అక్కకీరోజు నిజంగానే దెయ్యం పట్టినట్లుంది. ఎప్పుడూ పల్లెత్తుమాట అనని అక్క ఈ రోజు ఎడాపెడా వాయించింది పూనకం వచ్చినట్లు. ఎందుకలా చేసింది? అసలు అక్కలోని ఆ ఆవేదనకీ, ఆవేశానికి కారణం ఏమిటి? అడిగితే చెప్పదు. నో డౌట్! అసలు అక్క ఇంతకాలంగా పెళ్ళెందుకు చేసుకోలేదు? కేవలం తనని పెంచటం కోసమేనా? అది నమ్మశక్యంగా అనిపించడం లేదు. పెళ్ళిచేసుకుంటే చెల్లెల్ని పోషించడానికి ఆ భర్తగారు అంగీకరించరేమోనన్న భయమా? ప్చ! అది సరియైన కారణంగా అనిపించడంలేదు. ఎంతమంది పెళ్ళయ్యాక తమ్ముళ్ళనీ, చెల్లెళ్ళనీ తనదగ్గర చదివిస్తున్నవాళ్ళు లేరు? ఎప్పుడూ అర్థంకాని ఒక పజిల్‌లాగే అనిపిస్తూ ఉంది ఆమెకి అక్క జీవితం.

ఛ ఏమైనాకానీ, తల్లిలా ప్రేమించే, అభిమానించే, లాలించే అక్క మనసు నొప్పించకూడదు. తనకి అక్క కావాలి. ఆమె ప్రేమ కావాలి. అప్యాయత, అనురాగం కావాలి. నేను అక్కకి కావాలి. నా సుఖం సంతోషం కావాలి. అంతే దట్సాల్" అనుకుని, ఆలోచనలకి దూరం కావడానికి ప్రయత్నిస్తూ గట్టిగా కళ్ళు మూసుకుంది సుశీల.

* * *


"అక్కా! గుడ్ న్యూస్" పరుగెత్తుకుంటూ రాబోయిన సుశీల, సుభద్రతో కబురు చెపున్న హరికృష్ణను చూసి ఆగిపోయింది.

"మీరు యస్సెస్సెల్సీ ఫస్టుక్లాసులో పాసయ్యారు. కంగ్రాట్యులేషన్స్ మిస్ సుశీలా" అని అభినందనలు అందజేశాడు హరికృష్ణ.

"మీకెలా తెలుసు?" అన్నట్లు క్వశ్చన్‌మార్కు మొహం పెట్టింది సుశీల.

"ఇప్పుడే మీ అక్కయ్యగారు చెప్పారు" అన్నాడు నవ్వుతూ.

రిస్ట్‌వాచ్ టెలివిజన్



ఒకప్పుడు అనుకొంటూ ఉండేవాళ్ళం, రిస్ట్‌వాచ్ పెట్టుకొన్నట్టు చేతిమీద పెట్టుకునే సైజులో టి.వి. రావచ్చునని. అది నిజంగా నిజమయిపోయింది. లండన్‌కు సమీపంలో ఉన్న స్టాండర్డ్ టెలిఫోన్స్ లాబొరేటరీస్ వారు రిస్ట్ వాచ్ టెలివిజన్‌ను ఈ మధ్యనే రూపొందించారు. ఇది మార్కెట్‌లోకి రావడానికి ఇంకొంతకాలం పట్టవచ్చు. అంతే. ఇకనుండి ఆఫీసుల్లో క్రికెట్ కామెంట్రీ విన్నట్టుగానే టి.వి.ని కూడా చూడవచ్చునన్నమాట కుతూహలం, శీఘ్రంగా!

—గురు

"థాంక్స్!" అందేగానీ, అతనిమీద చెప్పలేనంత కోపం వచ్చింది.

'తను స్వయంగా అక్కకి చెప్పాలి. అక్కతో తన సంతోషాన్ని పంచుకోవాలి' అనుకుంటూ ఎన్నో సుందర దృశ్యాల్ని ఊహించుకుంటూ వచ్చింది

అక్క ఆప్యాయంగా తన చెక్కిలిని ముద్దాడుతుంది. తల నిమురుతుంది, నా చెల్లి గొప్ప వ్యక్తి అయిపోయిందని గర్వంగా ఫీలవుతుంది, అప్పుడు తనకెంతో సంతోషం.

"ఛ! ఈ డాక్టరొకడు. పనిపాటా లేకుండా ఇక్కడికొచ్చి కూర్చుంటాడు" లోలోపలే చిరాకుపడింది సుశీల.

"అదేమిటండీ, ఆనందించాల్సిన టైములో ఆముదం తాగినట్టు ముఖం పెట్టారు" అన్నాడు హరికృష్ణ.

"అబ్బే! అదేంలేదు అక్కా! నేను ఇంటికి వెళుతున్నా" అంటూ పూర్తిగా లోపలికి రాకుండానే వెనుతిరిగింది.

ఒక్కొక్క సమయంలో తనకి బాగా ఆత్మీయులైన వ్యక్తితో ఒంటరిగా తన సంతోషాన్నిగానీ, దుఃఖాన్నిగానీ పంచుకోవాలనిపిస్తుంది. ఒక్కొక్క సమయంలో తన చుట్టూ ఎవరో ఒకరు ఉండాలని, గోలగోలగా ఉంటేనే బాగుంటుంది అనిపిస్తూ ఉంటుంది. అదొక చిత్ర ప్రవృత్తి.

మేనత్తతో కబుర్లు చెప్తున్నా, సుభద్ర వచ్చేవరకూ అసహనంగా గడిపింది సుశీల

సుభద్ర లోపలికి వస్తూనే తన చేతిలోని స్వీట్ పాకెట్టు సుశీలకిచ్చి "ఏమిటే ఇందాక అలా పరుగెత్తుకుంటూ వచ్చేశావ్?" అంది.

"ఏమీలేదులే" తలతిప్పుకుంది సుశీల.

"అదేమో ఎంతో ముచ్చటగా తను స్వయంగా నీతో చెప్పాలని వస్తే ఆ డాక్టరు గుమ్మంలోనే అందుకున్నాడట, వచ్చిన దగ్గర్నుంచీ అలా మూతి ముడిచి పెట్టుకునే కూర్చుంది" అంది సుందరమ్మ.

"అయ్యయ్యో! పొరపాటు నాదేనమ్మా, పేపర్లో నీ నంబరు చూడగానే సంతోషం ఆపుకోలేక ఎదురుగా అతను ఉంటే చెప్పేశాను, సారీ సుశీ!"

"ఈ మాత్రానికే సారీ ఎందుకులే. నేనే నీకు స్వయంగా ఆ వార్త చెప్పాలని, అది విన్న వెంటనే నీ కళ్ళలో మెరిసే మెరుపుని, నీ ముఖంలో నాట్యంచేసే సంతోషాన్ని...ఛ! అదంతా ఒక అందమైన కల. చెదరగొట్టేశాడా మహానుభావుడు" కోపంగా అంది. "అక్కా! ఇంకేమీ పనిలేనట్లు నువ్వసలు పేపరెందుకు చూశావు? ఒకవేళ చూసినా అతనికే ఎందుకు చెప్పావు? ఏ చిన్న పాపకో...వంటవాడికో చెప్పాల్సింది."

సుశీల ఆ మాట అన్నతీరు, బుంగమూతి చూసి సుభద్ర సుందరమ్మ, కూడా

నవ్వేసాడు.

సుభద్ర సీరియస్‌గా అయిపోయి, "సుశీ! నువ్వసలు దేని గురించి మాట్లాడు తున్నావు? నేనసలు ఈ రోజు పేపరే చూడందే!" అంది ఏదో ఆలోచిస్తున్నట్టు ముఖం పెట్టి

"అక్కా! ఫోజులు చాల్లే! నటిస్తే నేనురాలిని ఉండను. నేనురాలివీటే అను భూతులు పసుపసు కరిగించవు అతికినట్టే ఉంటుంది"


"నిజమేననుకో. నవ్వాలి అనుకున్న సుందర దృశ్యాలు కల్లలు కాకుండా అను భవంలోకి వచ్చేలా చేద్దామని"

"ప్చ! లాభంలేదు. అనుకున్న అనుభూతి నాకొద్దు నేచర్ లైక్ పేపర్ లక్ అనుకుని తృప్తిపడతాన్లే. ముందు ఈ స్వీటు తిను" స్వీటు బాక్స్ తెరచి సుభద్ర నోటికి అందిస్తుంటే "నేను తిన్నాను లేవే. నువ్వు తిను" అంది.

"అదిగో! అందుకే నాకు కోపం వస్తుంది. నేను చెయ్యాల్సిన పన్లన్నీ నువ్వు చేసేస్తే నాకేం సంతోషం మిగులుతుంది? నువ్వు తిండిమొహం ఎరగవని పెడుతున్నా ననుకున్నావా? లేక నేను ఎరగననుకుని నా కోసం తెచ్చావా?" స్వీటుబాక్స్ కుర్చీ లోకి విసిరికొట్టి గదిలోకి వెళ్ళిపోయింది.

"ఇదెక్కడి గోల. ఈ అంటే కోపం, ఆ అంటే కోపం. నువ్వు కసర దాన్నలా నెత్తినెక్కించుకుంటున్నావుగాని, నేనైతే ఉతికి ఆరేసేదాన్ని."

"ఛ! ఊరుకో అత్తయ్యా. అది వింటే బాధపడుతుంది. నాకు తెలియనట్టు



ఊరుకుంటే సరిపోయేది. ఏమిటో నేను తొందరపడిపోయాను" అంటూ సుశీల ఉన్న గదిలోకి నడిచింది సుభద్ర

మంచంమీద పడుకుని నోట్లో వేలు పెట్టుకుని గోళ్ళు కొరుక్కుంటోంది సుశీల

పక్కలో కూర్చుని "సుశీ! ప్రతీదానికి ఏమిటమ్మా ఆ కోపం! లేచిరా తల్లీ" బ్రతిమాలింది

"లేస్తానుగానీ, ఒక కండిషను" మూతి బిగించి చూసింది.

"ఒకటి కాకపోతే వంద కండిషన్లు పెట్టు, లేచిరా."

"నువ్వు-నేను-అత్తయ్య ఈ రోజు సాయంకాలం సినిమాకి వెడుతున్నాం"

"నీ మొహం. నేనెప్పుడైనా సినిమాలు చూశానా?"

"ఎప్పుడూ చూడకపోతే ఇప్పుడు చూడకూడదా?" మళ్ళీ కోపం

"సరే సరే! అలాగే వెడదాంలే లేచి వెళ్ళి శుభ్రంగా ముఖం కడుక్కునిరా. మాయదారి కోపం కాదుగానీ నీ ముఖం అంతా కందగడ్డలా అయిపోయింది"

ఠెంగున మంచంమీద నుంచి దూకి పెరట్లోకి పరుగెత్తింది.

దీర్ఘంగా నిట్టూర్చింది సుభద్ర ఒక్క ఆ క్షణం కళ్ళముందు ఏవో దృశ్యాలు కదిలి మాయమయ్యాయి.

పదినిముషాల్లో కుందనపు బొమ్మలా తయారైంది. సుభద్రని, సుందరమ్మని కాళ్ళకింద నిప్పులు పోసినట్టు తొందర పెట్టేసింది

సుభద్రకి వెళ్ళాలని లేకపోయినా, తల నొప్పిగా ఉన్నా సుశీల మనసు మళ్ళీ నొప్పించడం ఇష్టంలేక బయలుదేరింది.

రఘురాముడు సినిమాకి వెళ్ళారు ముగ్గురూ

అక్క డల్‌గా ఉంది అనుకుంటూ ఆమెను ఉత్సాహపరచాలని గలగలా కబుర్లు చెప్తూనే ఉంది సినిమా చూస్తున్నంతసేపూ ఇంటికొచ్చేసరికి పూర్తిగా ఒళ్ళు తెలియలేదు సుభద్రకి ఒళ్ళు కాలిపోతోంది

"అత్తయ్యా! నిజంగానే దీనికి తొందరగా పెళ్ళిచేసెయ్యాలి లేకపోతే. ఈ పెంకితనం, పట్టుదలపోవు"

"భలేదానివే, నేనప్పుడే చేసుకుంటానేమిటి? కొన్నాళ్ళు ఉద్యోగం చెయ్యాలి"

"...స్! అక్షరాలా పాటిసాను అన్నావుకదే ఇదేనా!" మూలుగుతూనే అంది సుభద్ర

"నువ్వు మాత్రం అనలేమూ, నువ్వేం చేసినా అడ్డుచెప్పనే తల్లీ అని"

"అన్నాననుకో. కానీ...ఏ వయసుకా ముచ్చట తీరితేనే అందం"

"ఓకే! ఒప్పుకున్నాం వయస్సులో ఉన్నప్పుడు ఆ ముచ్చట నువ్వెందుకు తీర్చుకోలేదో?" సుభద్ర ముఖ కవళికల్ని జాగ్రత్తగా గమనించసాగింది సుశీల

అక్క బాధ పడుతుందని తెలిసినా ఆమె మనసులో ఉన్న ఆవేదన ఏమిటో తెలుసుకోడానికే నిశ్చయించుకుంది సుశీల.

కళ్ళు గట్టిగా మూసుకుని "సుశీ...సుశీ...ఆ అదృష్టం అందరినీ వరించదమ్మా" అంది కనురెప్పల చాటునుంచి నీళ్ళు జలజలా రాలాయి.

"అక్కా!...అంటే..."

"ప్లీజ్ సుశీ! ఇంకేమి ప్రశ్నించకు ప్రశ్నిస్తే నేనేదో ఒకటి అనేస్తాను ఆ కోపంలో. అలా అనేసి నీమనసుని ఇంకా బాధపెట్టడం నాకిష్టం లేదు. అంచేత ఆ ప్రస్తావన ఆపు చేసెయ్ నీకు ఉద్యోగం చేసి తీరాలని ఉంటే అలాగే చెయ్ నీ ఇష్టం" అనేసింది ఆవేశంతో వాదించే ఓపిక లేక.

"చేస్తానన్నాను గానీ, ఉద్యోగాలు నా కోసం అక్కడ రెడీగా ఉన్నాయా? దొరికితే చేస్తాను. కొన్నాళ్ళు ఉద్యోగం చేశాక గానీ పెళ్ళి చేసుకోవాలని లేదు చేసుకోవాలి అనిపించగానే సిగ్గుపడకుండా, సంకోచించకుండా నీ చెవిన వేసేస్తాను సరేనా?"

"నీ ఇష్టం అని చెప్పానుగా. నాకు ఆకలిగా లేదుగానీ, నువ్వూ, అత్తయ్యా తినేసిరండి. పాపం! పెద్దది అత్తయ్య ఎంతసేపని ఎదురుచూస్తూ కూర్చుంటుంది"

"ఒకె ఒకె నువ్వు పడుకో. నేను అన్నం తినేసి, నీకు హార్లిక్స్ కలిపి తీసుకొచ్చి లేపుతాను." అని వంట గదిలోకి వెళ్ళింది.

అంతవరకూ బలవంతంగా ఆపుకున్న నిట్టూర్పుని బయటకు విడుదల చేసింది సుభద్ర.

ఆ రాత్రి విపరీతమైన జ్వరంతో నానా హైరానా పడిపోయింది సుభద్ర. మిగిలిన వాళ్ళ దరికీ నిద్దర్లు లేవు

పేకాట



ప్రతినెలా...జీతం రాగానే తన చేతిలో దాన్ని పెట్టందే ఊర్కోదు రేవంత్ భార్య. నెలకు పదిహేను వందలు సంపాదిస్తున్న రేవంత్...తన గోడుని స్నేహితుడితో మొరపెట్టుకొన్నాడు.

"మీ ఆవిడకి పేకాట నేర్పు ఎలా అయినా అప్పుడప్పుడు కాస్త గుంజుకోవడానికి అవకాశం ఉంటుందేమో?" సలహా ఇచ్చాడు స్నేహితుడు.

—జూపిటర్

తెలతెలవారుతూండగానే తయారై హరికృష్ణ ఇంటికి వెళ్ళింది. ఇంకా నిద్ర లేవలేదు అతను

అతని భార్య మాధవి తలుపు తీసింది నిద్రకళ్ళతో.

"సారీ! మా అక్కకి చాలా జ్వరంగా ఉంది డాక్టరుగారిని తీసికెళదామని వచ్చాను" అంది.

"ఉండండి. లేపుతాను" అంటూ లోపలికెళ్ళిందామె. రెండు నిముషాలయినా గడవకముందే బయటికి వచ్చాడు హరికృష్ణ. నైట్ డ్రెస్‌లో ఉన్నాడతను

"గుడ్ మార్నింగ్ డాక్టర్! సారీ టు డిస్టర్బ్ యూ" అంటూ తనొచ్చిన పని చెప్పింది

"నథింగ్ టు వర్రీ. నేనిప్పుడే వస్తాను. అలా కూర్చోండి" గబగబా బాత్ రూమ్‌లోకి వెళ్ళిపోయాడు.

భర్తతోపాటు సుశీలకి కూడా కాఫీ తీసుకొచ్చి ఇచ్చింది మాధవి.

"మధూ! అటునుంచి అటే నర్సింగ్ హోమ్‌కి వెళ్ళిపోతాను. ఎదురుచూడకు" అంటూ స్కూటరు స్టార్ట్ చేశాడు. వెనకాల ఎక్కమన్నట్లు సైగచేశాడు. బెట్టుచేసి టైము వేస్టుచెయ్యడం ఇష్టంలేక ఎక్కికూర్చుంది అది చూసిన మాధవి హృదయం భగ్గుమంది.

సుభద్రని పరీక్షచేసి "అబ్బే! అంతగా కంగారుపడాల్సిన పనేంలేదు సుశీలా. సుభద్రాదేవిగారూ! మందులకంటే ముందు మీరు నేను చెప్పిన విషయాన్ని జాగ్రత్తగా పాటించాలి అది మానసికంగా అలసట తగ్గించుకుని పూర్తిగా విశ్రాంతి తీసుకోవడం" అన్నాడు బ్రీఫ్ కేసులోనుంచి మందులుతీసి యిచ్చాడు.

అక్కని అంత మానసికంగా వేధించే సమస్య ఏమిటి? ఎంత ఆలోచించినా అర్థం కావడంలేదు సుశీలకి

హరికృష్ణ వెళ్ళిపోయాక సుభద్ర నిద్రపోతున్న టైములో "అత్తయ్యా! నీకు తెలిస్తే చెప్పు అక్క ఎందుకంత మానసికంగా వేదన అనుభవిస్తోంది? పెళ్ళి మాట తల పెడితే ఎందుకంతగా మండిపడుతోంది?" అని సుందరమ్మని అడిగింది.

"బాగుందే! నన్నడిగితే నేనేం చెప్పను? చూస్తున్నావుగా! నేనడిగినా అలాగే విరుచుకుపడుతోంది. అసలు చిన్నప్పటినుంచీ అంతే అది" తన బాధని కప్పిపుచ్చుకోవడానికన్నట్లు బలవంతంగా నవ్వింది సుందరమ్మ.

"ఈ జ్వరం కాస్త నిమ్మళించనీ అదేమిటో తేల్చిపారేస్తాను. కొడితే కొట్టింది, తిడితే తిట్టింది. తనలో తనే కుమిలిపోతూ చిక్కిశల్యంలా తయారవుతోంది రానురాను"

"ఎందుకొచ్చిన గొడవే? నీ మానాన నీ పనేదో నువ్వు చూసుకో! దాన్ని అడగటం, అనిపించుకోవడం ఎందుకు?"

"ఆ! అంటుంది. అదేమిటో నేనూ చూస్తాను. తన సమస్యని ఏదో విధంగా

పరిష్కరించుకోడానికి ప్రయత్నించాలిగానీ. లోలోపల బాధపడితే ప్రయోజనం ఏమిటి? అది తనకి చేతకాదు. పెద్దది అన్నీ తెలిసింది, నేను కల్పించుకోవటమెందుకని ఇవ్వాళ్ళ ఏమీ ఎరుగనట్లు ఊరుకున్నాను ఇక ఎవరు కాదన్నా, ఎవరు బాధపడినా నేను చెయ్యాల్సిన పని చేసితీరుతాను" తనది తిరుగులేని నిర్ణయం అన్నట్లు స్పష్టంగా చెప్పేసి, "అత్తయ్యా! నేనలా సెంటరుకి వెళ్ళొస్తాను" అంటూ చెప్పులేసుకొని బయలు దేరింది సుశీల.

"ఈ పిల్లలతో ఎలాగమ్మా వేగేది? అదో మొండిఘటం, ఇదో పెంకిఘటం. ఎవరూ సర్దుకోరు, ఎవరూ ఊరుకోరు చివరికి నా ప్రాణాలమీదకి తెస్తారు ఇద్దరూ కలిసి వాళ్ళిద్దరికీ కన్నతల్లిని కాకపోయినా ఎవరు బాధపడినా చూడలేను భగవంతుడా! నీదే భారం" మనసులోనే స్మరించుకుంది.

* * *

లోపలినుంచి గుక్కపట్టి ఏడుపు వినిపిస్తూంటే, "సిస్టర్! పాపను కాస్త సముదాయించరాదూ?" అంటూనే స్థిమితంగా కూర్చోలేక లేచి వెళ్ళింది.

ఆయా చేతుల్లో నిలవక ఉక్కిరిబిక్కిరి అవుతున్నట్లు ఏడుస్తోంది పాప.

ఏం చెయ్యాలో తోచలేదు సుశీలకి

ఎంతో నమ్మకంతో తమదగ్గర తమ పిల్లల్ని వదిలి వెడతారు నిశ్చింతగా. అక్కయ్య అయితే అన్నీ తెలిసినమనిషి ఏం చెయ్యాలో వెంటనే చేస్తుంది. తనకి అసలేమీ తెలియదు. అసలు ఎప్పుడూ ఇక్కడికి రానేరాదు సాధారణంగా.

ఇప్పుడేం చెయ్యాలి?

"డాక్టరుబాబుదగ్గరకు తీసికెళదామా అమ్మా" అడిగింది ఆయా.

ఆ మాట వినగానే ప్రాణం లేచివచ్చినంత పనైంది సుశీలకి.

ముసలి రుచులు



ముసలితనం మీదపడితే 'రుచి' తెలియదని అనుకొంటూ వుంటాం. కానీ ఇది పచ్చి అబద్ధం. ఈవిషయంలో మొన్నీమధ్యనే జర్నల్ ఆఫ్ అమెరికన్ మెడికల్ అసోసియేషన్ వారు ఒక పరిశోధనా పత్రాన్ని ప్రచురించారు. దాని ప్రకారం ముసలితనం పైబడినపుడు చేదు, ఉప్పదలాల్ని మాత్రం గుర్తించలేకపోయినా, తీపి, పులుపుల్ని మాత్రం అమోఘంగా రుచి చూడగలరట! అంటే ఇకనుండి 'ముసలి రుచులంటే తీపి...పులుపే'నేమో?

-గురు

"పద ఆయా! పాపనిచ్చి వెళ్ళి రిక్షా పిలు" పాపని అందుకుంది ఆయా వెళ్ళాక పాపని భుజాన వేసుకుని అటూ ఇటూ తిప్పుతూ జోకొట్టసాగింది

ఈ చిన్న పిల్లలతో ఇదే ప్రాబ్లమ్. తమ బాధ ఇదీ అని నోరుతెరిచి చెప్పలేరు. ఆకలి అయినా అడగలేరు అన్నిటికీ ఏడుపు ఆయుధం. ఒకటి రెండురోజులకే నాకు ఇలా అనిపిస్తోంది. అక్కయ్య రోజూ ఎలా వేగుతోందో వీళ్ళతో? తనూ లోపలలోపల స్వయంపాకమేకనుక వీళ కీ, తనకీ సరిపోతుందేమో అనుకోగానే నవ్వొచ్చింది సుశీలకి.

"అదేమిటండీ! పాపని యివ్వండి అంటే అలా నవ్వుతున్నారు?" అపరిచిత గొంతు విని ఉలిక్కిపడి ఒక్కసారి నవ్వు ఆపేసింది సుశీల

సుమారుగా పాతిక సంవత్సరాల యువకుడు లోపలకు వచ్చి వరండాలో నిలబడి వున్నాడు జీన్సు పేంటు టీషర్టు, సన్నగా గీత గీసినట్లున్న మీసం, అమితాబ్ బచ్చన్‌లా హెయిర్ స్టైల్, ఆడపిల్లలా నవ్వితే సొట్టలుపడే బుగ్గలు, టూత్ పేస్టు ఎడ్వర్టయిజ్‌మెంటులోలా తళతళా మెరుస్తున్న పళ్ళు

"మిమ్మల్నేనండీ, పాపనివ్వమంటే అలా చూస్తూ నిలబడిపోయారేమిటి?"

ఆలోచనలనుంచి తేరుకుని "సారీ! ఈ పాప మీ పాపేనా?" అడిగింది.

"అనుమానంగా వుందా? ఈరోజు నాకు ఆఫీసుకి సెలవు అన్న విషయం మరచిపోయి మా చెల్లాయి పాపని ఇక్కడ దింపి ఆఫీసుకి వెళ్ళిపోయింది. బయట వెళ్ళిన పని అవక ఇంత ఆలస్యమయింది. ఇంటిదగ్గర వున్నంతసేపూ పాప నా దగ్గర లేకపోతే నాకు ఒక్కక్షణం కూడా తోచదండి అవును! పాప ఇందాకట్నుంచీ ఎందుకిలా ఏడుస్తోంది? ఇలా ఇవ్వండి" చొరవగా సుశీల చేతుల్లో వున్న పాపని అందుకుని "అరె ఎందుకురా ఇంత ఏడుపు? ఊం...ఊరుకోమ్మా" అంటూ సముదాయించసాగాడు

"నాకూ అదే తెలియడం లేదండి ఒంట్లో ఏదైనా బాధగా ఉందేమోనని డాక్టరు దగ్గరకు తీసికెళదామని బయలుదేరుతున్నాను. ఆయా రిక్షాకోసం వెళ్ళింది..."

"థాంక్సండి. పాపకోసం చాలా రిస్కు తీసుకుంటున్నారు నేను తీసుకెళ్ళి డాక్టరుకి చూపించి, అలా యింటికి తీసుకెళ్ళిపోతాను"

"రిస్కు ఏముందండి? మామీద నమ్మకంతో మీ పిల్లల్ని మా దగ్గర నిశ్చింతగా వదిలిపెడతారు. తిరిగి వారిని సవ్యంగా మీకు అప్పగించవలసిన బాధ్యత మాకుంది. కాకపోతే అక్కయ్య వుంటే ఇంత ఆలస్యం జరిగి, పాప ఇంత హైరానగా ఏడవాల్సిన పనుండేది కాదు నాకు ఇలాంటి పనులలో టచ్ లేదు"

"మీకు పిల్లలు లేరాండి?"

"అయామ్ మిస్ సుశీల" అంది మిస్‌దగ్గర వత్తిపలుకుతూ.

"ఓ...వెరీ వెరీ సారీ! మరోలా అనుకోవద్దు" కంగారుపడిపోయాడతను.

"ఫరవాలేదులెండి అడవాళ్ళ చేతుల్లో డబ్బు నిలవదు, మగవాడి చేతుల్లో పిల్లలు

పెరగరు సక్రమంగా అంటూంటుంది మా అత్తయ్య మొదటిది అబద్ధమని మేము నిరూపించాము రెండోది అబద్ధమని మీరు నిరూపిస్తున్నారన్నమాట! మీ మిసెస్ చాలా అదృష్టవంతురాలు అయ్ కంగ్రాట్యులేట్ హర్"

"మిసెస్సా? భలేవారే! ఈ పాప మా పాప అంటే మా అమ్మాయి అనుకుంటున్నారా? నోనో! మా సిస్టర్స్ డాటర్ నేను వాళ్ళింట్లోనే ఉంటున్నాను మేనకోడలు కదాని ముద్దుచేస్తాను నేను ముద్దుచేస్తానుకనుక నా దగ్గర చేరిక దీనికి అంతే!"


"అయితే ఈసారి 'సారీ' చెప్పాల్సిన బాధ్యత నాదన్నమాట! వెరీ వెరీ సారీ" కాన్‌గా చెప్పేసింది సుశీల

"అయితే ఈసారి 'ఫరవాలేదు' అని చెప్పాల్సిన బాధ్యత నాదన్నమాట! నెవ్వర్ మైండ్. చెల్లుకి చెల్లు"

ఆయా రిక్షా తీసుకురావడం చూసి "ఇక నేను వస్తానండి. పాప డాక్టరు దగ్గరకు తీసుకెళ్ళి ఇంటికి తీసుకెడతాను మీరేం వర్రీ కాకండి"

"థాంక్సండి ఆ రిక్షాలో వెళ్ళిపోండి" అంది. రిక్షా కనుమరుగయ్యేదాకా చూస్తూ అలాగే నిలబడిపోయింది సుశీల

ఇంటిదగ్గర అక్కయ్య ఎలా వుందో? వెళ్ళిపోదామనిపించినా, "పండి వాళ్ళమీద వదిలి ఎందుకొచ్చావు? పిల్లలకి పెట్టాల్సిన ఆహారం వాళ్ళే తినేస్తారు పిల్లలు ఏడుస్తూంటే సముదాయించనా సినది పోయి విసుక్కుంటారు ఒక్కొక్కసారి కొడతారు కూడా.



కొంతమంది ఆయాలు యజమానులు లేని సమయం చూసి పసిపిల్లల రక్తాన్ని అమ్ముతున్నట్లు చదివాను ఒక పేపరులో. అది మరీ దారుణం" అంటూ లెక్చరిస్తుంది లెక్చరిచ్చి వూరుకుంటే బాధలేదు ఓపిక లేకపోయినా తను బయలుదేరి వచ్చేస్తుంది "మన ముగ్గురిలో ఎవరో ఒకరం వుండి చూసుకోవాలి పనివాళ్ళకా అవకాశమిస్తే మన సెంటరుకే చెడ్డపేరు తెచ్చుకోరాదు" అంటుంది "నిజమే! దైవసమానులైన పసివారి రక్తాన్ని అమ్ముకోవడం వారు గ్రహించలేరు. నోరువిప్పి చెప్పలేరు కదాని వారి ఆహారాన్ని తినడం క్షమించరాని నేరం" అనుకుని ఆగిపోయింది. ఏమీ తోచక అటూ ఇటూ పచార్లు చెయ్యసాగింది

కొందరు పిల్లలు పువ్వుల్లా పకపకలాడుతూ ఆడుకుంటూ ఉంటే మరికొందరు అదమరచి నిద్రపోతున్నారు ఆ నిద్రలో ఏమి కలలుకంటున్నారోగానీ తమలో తామే నవ్వుకుంటున్నారు ఎవరో కొడుతున్నట్లు కెవ్వున ఏడుస్తున్నారు. ఇనుముని కొలిమిలో కాల్చి సాగకొట్టి మనకి కావలసిన పరికరాలు తయారుచేసుకున్నట్లుగా ఈ పాల మనసుల్ని అతిజాగ్రత్తగా. ప్రేమతో విద్యాబుద్ధులు నేర్పించి దేశానికి సహాయపడే పౌరులుగా తీర్చిదిద్దాలి అది ఎంత కష్టం. ఓర్పుతో. నేర్పుతో చేయాల్సినపని ఆ పనికి పురుషులకన్నా స్త్రీలే సమర్థులు నేటి విద్యావిధానంలోని అవకతవకలు. అసంతృప్తితో గాలివాటుకి అనుకూలంగా జీవితాలు గడుపుతున్న ఉపాధ్యాయులు ఈ పసిపిల్లల్ని తగినవిధంగా తీర్చిదిద్దలేకపోతున్నారు. వారిలోని సున్నితత్వాన్ని పరీక్షకు గురిచేసి కఠినాత్ములుగా తయారుచేస్తున్నారు బండబారిపోయిన ఆ పసివారు తమ జీవితాలు ఎటువంటి అగాధపు లోయల్లోకి కూరుకుపోతున్నాయో గ్రహించలేక దొంగలు. స్మగ్లర్సుగా. దేశద్రోహులుగా తయారవుతున్నారు. ఎంత దారుణం ఇంతమంది బిడ్డల జీవితాలు అలా నిరుపయోగంగా తయారవుతున్నాయని భరతమాత ఘోరఘోరున విలపిస్తూంటే ఒక్కరూ వినిపించుకోరేం? ఆవిడ మొరఆలకించరేం! మేడలమీద మేడలు కట్టాలి ఎదుటివాడిని కూలదోసి పదపద సవ్వాలన్న ధ్యాసేతప్ప పదిమందికీ ఉపయోగపడేపని తలపెట్టాలని ఒక్కడూ అనుకోడెందుకు? ఈ దేశం ఎటుపోతోంది? ముందుకా? వెనక్కా? ఒకడుగు ముందుకివేస్తే పదడుగులు వెనక్కివేస్తోంది. ఇలా ముందు వెనుకల సయ్యాటలో అందరి పాదాలక్రింద నలిగిపోయేది పసివారి జీవితాలే. అలా ఆలోచించి తను ఉపాధ్యాయవృత్తి చేపట్టి విద్యార్థులను భావిభారత పౌరులుగా తీర్చిదిద్దే మహాయజ్ఞంలో ఒక సమిధకావాలని నిశ్చయించుకుంది సుశీల. తల్లిదండ్రులు ఒక్కొక్కరేవచ్చి తమ పిల్లల్ని తీసికెడుతున్నారు. ఆరోజుకి తన డ్యూటీ ముగిసింది అనుకుంటూ అన్ని గదులకీ జాగ్రత్తగా తాళాలువేసిన ఆయా ఇచ్చిన తాళం చెవులు అందుకుని ఇంటికి బయలుదేరింది సుశీల.

ఇంటికెళ్ళేసరికి అక్కా, అత్తయ్యా ఏవో కబుర్లు చెప్పుకుంటున్నారు. కులాసాగా కబుర్లు చెప్తున్న సుభద్రను చూసి హాయిగా నిట్టూర్చింది సుశీల.

బట్టలు మార్చుకునివచ్చి సుందరమ్మ ఇచ్చిన టీ అందుకుని సుభద్ర పక్కన కూర్చుని "మహాతల్లీ! రేపటినుంచీ నీ పని నువ్వే చూసుకో. నావల్లకాదు" అనేసింది.

"ఏమైందే?"

"ఏమైందే అని ఇంకా మెల్లగా అడుగుతున్నావా?" అంటూ జరిగినదంతా చెప్పి "అప్పుడు నాకెంత భయంవేసిందో తెలుసా? అలా ఉక్కిరిబిక్కిరి అయిపోయినట్లు చెప్పుచెప్పగా ఆ పాప అలా ఏడుస్తూంటే ఆ పసి ప్రాణం కాస్తా గుటుక్కుమంటుందేమో అనిపించింది అయినా అప్పటికీ డాక్టరు దగ్గరకు తీసుకెళ్ళాలన్న కనీసపు ఆలోచన కూడా రాలేదు అదృష్టవశాత్తూ ఆ పాప మేనమామ వచ్చాడు ఆ సమయానికి. డాక్టరుకి చూపించి అటునుంచి అటే ఇంటికి తీసికెళ్ళిపోతానని చెప్పి పాపని తీసికెళ్ళిపోయాక గానీ నా ప్రాణం కుదుటపడలేదు మైగాడ్! పిల్లల్ని పెంచటం ఇంత కష్టమైనపని అని నాకు ఇంతవరకూ తెలియదు" అంది సుశీల.

"ఒకరోజు అక్కడ చూసి ఇలా భయపడిపోతున్నదానివి రేపు నీ పిల్లల్ని ఎలా పెంచి పెద్దచేస్తావే" అంది సుందరమ్మ నవ్వుతూ.

"ప్చ్! అప్పటి సంగతి తల్చుకుంటే ఇంకా చాలా భయముందిగా" నాలుకబైట పెట్టి ఆడించింది సుశీల.

* * *

"మే ఐ కమిన్ సర్!"

"యస్ కమిన్"

మెల్లగా లోపలకు నడిచి "నా పేరు సుశీల. ఎమ్మెస్సీ పాసయ్యాను. డాక్టరు హరి

మీరు....!



"సిగిరెట్ కాలుస్తారా?"

"కాల్చను!"

"డ్రింక్ తాగుతారా?"

"అబ్బే! తాగను"

"పేకాడతారా?"

"అమ్మ బాబోయ్!"

"పోనీ గడ్డి తింటారా?"

"ఛీ...ఛీ...!"

"అంటే మీరు మనిషీ కాదు...జంతువూ కారన్న మాట!"

— జూపిటర్

కృష్ణగారు మీ స్కూల్లో టీచర్ అవసరం ఉందని చెప్పారు" నమస్కార ప్రతినమస్కారాలు అయ్యాక, తనను తాను పరిచయం చేసుకుంటూ అంది.

"అవునవును డాక్టర్ హరికృష్ణ ఫోన్ చేసి నువ్వు వస్తున్నట్లు ఇందాకే చెప్పాడు కూర్చోమ్మా. ఆం ఎం యస్సీ ఫస్ట్‌క్లాస్‌లో పాసయినదానివి ఈ హైస్కూలు టీచరు ఉద్యోగానికి ఎందుకొచ్చావమ్మా ?" అడిగారు దయానిధిగారు

"నాకీ ఉపాధ్యాయ వృత్తి అంటే చాలా అభిమానం గౌరవమూనండి. అవకాశాలు లేనప్పుడు ఏదో వృత్తి ఎలానూ తప్పదు. ప్రయత్నించడంలో తప్పులేదు..."

"వెరీగుడ్ ! వెరీగుడ్ ! మీలాంటి సిన్సియర్ వర్కర్ మాకు చాలా అవసరం. రేపే వచ్చి జాయినవ్వమ్మా" అన్నారు

"అలాగేనండి. థాంక్స్ !"

"మీకు అభ్యంతరం లేకపోతే ఈరోజే జాయినయినా మంచిదే"

"అభ్యంతరం ఎందుకండీ ? ఈ రోజే జాయినవుతాను"

"వెరీగుడ్ పదమ్మా. మిగిలిన టీచర్లందరినీ పరిచయం చేస్తాను" స్టాఫ్‌రూమ్ లోకి దారితీశారు.

పేరుపేరునా అందరినీ పరిచయం చేశారు ఇంతలో ప్రేయర్‌కి బెల్ అయింది. అందరితోపాటు ముందున్న గ్రౌండ్స్‌లోకి వచ్చి నిలబడింది

ప్రేయర్ పూర్తయ్యాక పిల్లలందరూ లైనులో తమ తమ క్లాసులకి వెళ్ళిపోయారు

సుశీలకి టైమ్‌టేబుల్ ఇచ్చారు ఎనిమిది, తొమ్మిది, పదితరగతులకు సైన్సు సబ్జెక్టు ఇవ్వబడింది.

క్లాసుకి వెళ్ళడానికి బయలుదేరింది.

మొదటి ఉద్యోగం, మొదటి రోజు, మొదటి క్లాసు కాళ్ళు సన్నగా కంపిస్తున్నాయి అడుగులు తడబడుతున్నాయి.

"హలో !"

ఉలిక్కిపడి తలెత్తి చూసింది

ఆయసాంతం అలా ఆకర్షించే చూపులు. మంత్రముగ్ధులుగా చేసే నవ్వు.

"ఇదేమిటి మీరిక్కడున్నారు ?" అడిగాడతను.

"మీరిక్కడున్నారేమిటి ?" అడిగిందామె.

"నాకిక్కడే ఉద్యోగం కనుక"

"నాకూ ఇక్కడే ఉద్యోగం కనుక ఇక్కడున్నాను" అంది సుశీల నవ్వుతూ.

"ఈజిట్ !" ఆశ్చర్యాన్ని వ్యక్తం చేశాడు.

"యస్ ఇటీజ్ !"

"వెరీగుడ్ ! కంగ్రాచ్యులేషన్స్"

"థాంక్స్!"

"ఈ పీరియడ్ క్లాసుందా?"

"అవును! నైన్త్ 'బి'"

"గుడ్! వెళ్ళిరండి బెస్టాఫ్ లక్"

"థాంక్యూ!" అతను వెళ్ళిపోయాక "అయ్యో అతని పేరు అడగడం మరచిపోయాను" అనుకుంది

"ప్చ్! పేరేదైతేనేమి? మనిషి మంచివాడు, అందగాడు బస్. అది చాలు" అనుకుంది

నైన్త్ 'బి' అని రాసి ఉన్న క్లాసులోకి వెళ్ళింది.

"గుడ్ మార్నింగ్ టీచర్" లేచి నిలబడి ముక్తకంఠంతో అన్నారు పిల్లలందరూ


"వెరీ గుడ్ మార్నింగ్ చిల్డ్రన్" అంటూ క్లాసంతా కలయజూసింది "సిడౌన్ చిల్డ్రన్" అంది

"థాంక్యూ టీచర్! తమ తమ సీట్లలో సర్దుకుని కూర్చున్నారు.

"టీచర్!" కొత్త సంబోధన ఆమె మనసులో గిలిగింతలు పెట్టింది. ఆమె పెదవులు అప్రయత్నంగానే విచ్చుకున్నాయి.

"మొదటిరోజే పాఠాలు చెప్పి పిల్లల్ని విసిగించడం మంచిదికాదని భావించి వారి పేర్లు తండ్రిపేరు, ఎక్కడ ఉండేది మొదలైన వివరాలు అడుగుతూ పేరు పేరునా అందరినీ పరిచయం చేసుకుంది. జనరల్ నాలెడ్జి క్వశ్చన్సు వేసి తెలివి తేటల్ని పరీక్షించింది

చీమ వైద్యం



మీకు పొరపాటున ఏదయినా దెబ్బ తగిలి పుండు పడితే వెంటనే ఓ చీమని పట్టుకోండి దాన్ని జాగ్రత్తగా దెబ్బమీద వుంచండి. అపుడు మీరు వద్దన్నా ఆ చీమ పుండుమీద కరుస్తుంది అలా కరవగానే చీమలో పైన కనబడే మిగిలిన సగభాగాన్ని కత్తెరతో కత్తిరించెయ్యండి. అంటే ... పుండును పట్టుకొని ఉన్న చీమ చచ్చిపోతుందన్నమాట! చీమ శరీరంలోని మిగిలిన భాగంమాత్రం పుండుమీదే ఉండిపోతుంది. ఇలా రోజుకు రెండుసార్లు చేశారంటే మీ దెబ్బ మటుమాయమయిపోతుంది ఈ 'చీమ వైద్యాన్ని పూర్వం శుశ్రూష' అనే ప్రముఖ భారతీయ వైద్యుడు చేసేవాడట! ఇంతకీ చీమలో వుండే ఫార్మిక్ యాసిడ్ అనే రసాయన పదార్థం పుండుమీద పడి పుండు తగ్గిపోవడమే ఇందులో వున్న కిటుకు!

- గురు

మొత్తానికి సంతృప్తికరంగానే ఉంది ఉద్యోగం అనుకుంటూ బెల్ కాగానే బయటికి వచ్చింది.

ఇంటర్వెల్‌లోను, లంచ్ టైములోను మిగిలిన టీచర్స్‌తో పరిచయపూర్వకంగా కొన్ని కబుర్లు చెప్పింది.

స్కూలు వదిలిపెట్టాక బయటికివస్తూంటే దయానిధిగారు ఎదురుపడి "ఎలా ఉందమ్మా ఉద్యోగం" అన్నారు.

"నాకు చాలా సంతృప్తికరంగానే ఉందండి నా శక్తివంచనలేకుండా కృషిచేసి ఈ స్కూలు అభివృద్ధికి తోడ్పడతాను" అంది ఉత్సాహంగా.

"వెరీగుడ్ వెళ్ళిరామ్మా" అన్నారాయన.

గేటులోనుంచి బయటికివచ్చి ఇంటిముఖంగా నడవసాగింది.

"హలో మిస్ సుశీలా"

వెనకనుంచివచ్చి ఆమెను కలిశాడతను.

"హలో! పేరులేని మిష్టర్! మీరు ఏ ఏ క్లాసులకి ఎటెండ్ అవుతారు?"

"నాకు పేరులేదని ఎవరు చెప్పారు?"

"మీరు చెప్పలేదుగా"

"మరి మీరు పేరు చెప్పమని అడగలేదుగా"

"ఇప్పుడు అడుగుతున్నాను చెప్పండి"

"రాంబాబు నాపేరు, నేనసలు ఏ క్లాసులకీ ఎటెండ్ అవను"

"అదేం? స్కూల్లోనే పనిచేస్తున్నానన్నారుగా?"

"అవును ఇప్పుడు కాదనడంలేదుగా"

"అయితే ఆఫీస్ స్టాఫ్‌లోనా?"

"అవును కాషియర్‌గా"

"అచ్చా! మీరు రోజూ ఇంటికి నడిచేవెడతారా?"

"కాదు ఎగిరి" నవ్వాడు

"ఇల్లు దూరమేమో ఏ సిటీబస్సులోనైనా వస్తారేమోనని"


"దూరమేమీలేదు మీ సెంటర్‌కీ మీ ఇంటికి మధ్యలో ఉంది మా ఇల్లు మీరు— అదే మీ అక్కయ్యగారు రోజూ మా యింటిముందునుంచే సెంటర్‌కి వెడుతుంటారు"

"ఐసీ! అంది.

ఏదో చటుక్కున జ్ఞాపకం వచ్చినదానిలా "రాంబాబుగారూ! మీరు ఇంటికి వెళ్ళిపోండి ఈ పక్కసందులోనే డాక్టరు హరికృష్ణగారిల్లు నాకీ ఉద్యోగం ఇప్పించింది ఆయనే, ఒకసారి వెళ్ళి థాంక్స్ చెప్పి వచ్చేస్తాను" అంది.

"ఓ.కె. యాజ్ యూలైక్!"

"థాంక్యూ! సీయూ టుమారో" సుతారంగా చెయ్యూపి సందు మళ్ళింది సుశీల.



సుశీల వెళ్ళేసరికి మాధవి వరండాలో కూర్చుని పిల్లలిద్దరినీ ఆడిస్తోంది

"నమస్కారమండీ డాక్టరుగారింకా రాలేదా?" అంటూ చిన్నగా పలకరింపుగా నవ్వుతూ లోపలకు అడుగు పెట్టింది. అంతవరకూ నవ్వుతున్న మాధవి, సుశీలను చూడగానే స్విచ్ నొక్కగానే ఆర్పేసిన లైటులా నవ్వు ఆపేసింది.

అది గమనించిన సుశీల మనసు చిన్నబోయింది.

"ఆయన ఉదయం నీ ముఖం చూశాకే డ్యూటీకి వెడతారు సాయంకాలం డ్యూటీ పూర్తవ్వగానే నీ ముఖం చూశాకగానీ ఇంటికి రారుగా! మళ్ళీ ఈ నంగనాచి వేషాలు ఎందుకు?"

"మాధవిగారూ!" గట్టిగా అరిచింది సుశీల

"ఎందుకలా అరుస్తావ్? నలుగురూ పోగయితే నీకే నష్టం. లోకంలో ఇంకే మగాడూ దొరకనట్లు నా మొగుడే దొరికాడా?"

"మాధవిగారూ! మీరు...అతిగా మాట్లాడేస్తున్నారు ఆయన నాకు ఉద్యోగం ఇప్పించారుకదాని కృతజ్ఞతలు తెలియజేసుకోడానికి వస్తే నన్నిలా అవమానిస్తున్నారా?" రోషంతో ముక్కుపుటాలు అదురుతున్నాయి

"కృతజ్ఞత!...ఆ వంకతో ఇక్కడ కూర్చుంటే ఇంటికిరాగానే ఆయనగారు నవ్వు స్కూటరు ఎక్కితేనేచాలు తరించిపోతాననట్లు ఎక్కించుకుని అరికాళ్ళు కందకుండా మీ ఇంటిదగ్గర దిగబెడతారు"

మాధవిగారూ! మీరు చాలా అన్యాయంగా మాట్లాడుతున్నారు రెండుమూడుసార్లు స్కూటర్ ఎక్కినమాట నిజమేగానీ, మీ సంసారం విచ్ఛిన్నం చెయ్యాలన్న దుర్బుద్ధిలేదు. ఆయనను ఒక సోదరుడుగా భావించి, అదీ ఆయన బలవంతంమీదనే ఎక్కాను. తప్పయింది. నిజమే క్షమించండి వస్తా" సమాధానంకోసం చూడకుండా వెనక్కి తిరిగి చూడకుండా గబగబావచ్చి రోడ్డెక్కింది

మొదటిరోజు సంతృప్తిగా తన డ్యూటీని నిర్వర్తించానన్న ఆనందమంతా ఆవిరైపోయింది

గబగబా ఎలాగో ఇంటికొచ్చిపడింది బేగ్‌ని ఒక మూలకి విసిరికొట్టి మంచంమీద బోర్లా పడుకుని వెక్కివెక్కి ఏడ్చింది.

"సుశీ! నాతల్లి...ఏమైందే?" సుభద్ర, సుందరమ్మ కంగారుపడిపోయారు.

సుందరమ్మ గాభరాపడిపోతూంటే వారించి సుశీలని కాస్సేపు ఒంటరిగా వదలనిచ్చింది సుభద్ర

ఆ దుఃఖభారం తగ్గాక మెల్లగా పక్కనకూర్చుని "సుశీ! అసలు ఏమైందమ్మా?" లాలనగా ప్రేమగా అడిగింది.

"అక్కా...మరేమో...ఆ డాక్టరుగారి మిసెస్సు..."

"ఆ! ఆ డాక్టరు భార్య...నిన్నేమైనా అందా?"

"అవునక్కా! రెండుమూడుసార్లు వాళ్ళింటికి వెళ్ళినప్పుడు చీకటిపడ్డాక ఒంటరిగా వెళ్ళొద్దు నేను డ్రాప్‌చేస్తానంటే అతి బలవంతంచేస్తే స్కూటరు ఎక్కానని చెప్పానుగా"

"! చెప్పావు ఎక్కితే ఇప్పుడేమైందే?"


లోకంలో ఇంతమంది మగాళ్ళుండగా నా మొగుడే కావాలా అంటూ చాలా చీప్‌గా మాట్లాడిందావిడ"

"అసలు నువ్వు వాళ్ళింటికెందుకెళ్ళావే?"

ఈ ఉద్యోగానికి రికమెండ్ చేసింది ఆయనేగా ఆయన ఇంటిదగ్గరఉంటే థాంక్స్ చెప్పేసి వద్దామని వెళ్ళాను"

"ఏడిసినట్లుంది. అతగాడు అన్నిసార్లు బ్రతిమాలితేనేగా నువ్వు ఎక్కింది! అయినా స్కూటరు ఎక్కినంత మాత్రాన నువ్వు అతగాణ్ణి వల్లో వేసుకున్నట్లేనా?" బుగ్గలు నొక్కుకుంది సుందరమ్మ.

"అత్తమ్మా! మనమ్మాయిమీది ప్రేమతో నువ్వుకూడా సరిగా ఆలోచించడ లేదు. ఆమె స్త్రీ పురుషుడు సహజంగా చ చలస్వభావుడు, తనమీద మోజు తగ్గిపోయి పరస్త్రీ వ్యామోహంలోపడి తననెక్కడ నిర్లక్ష్యంచేస్తాడోనని ఆమె భయం. అందుకే అతను కన్నెత్తి ఏ ఆడపిల్లనైనా చూస్తే ఆమె భయపడుతుంది కన్ను చెదరగొట్టుకుంటాడేమోనని ఆమెమీద మోజుపెంచుకుని తననెక్కడ నిర్లక్ష్యంచేస్తాడోనని భయపడుతుంది. ఈ కాలంలో తొంభై శాతం పురుషులు అలాగే ఉన్నారు కనుక, ఆమె అలా భయపడటంలో తప్పులేదు. మనమే జాగ్రత్తగా ఉంటే సరి" అంది సుకద



"బాగుందే! మొగుణ్ణి అదుపులో పెట్టుకోవడం చేతకాక ఊరందరిమీదా పడి ఏడిస్తే ప్రయోజనం ఏమిటి?

"ఇది మరీ బాగుంది. మగాడు వెళ్ళేచోట్లు అన్నింటికి బాడీగార్డులా వెనకే వెడుతుందా భార్య? అతనికా నీతి ఉండాలి. లేనప్పుడు భర్తతో పరిచయం ఉన్న స్త్రీలందరినీ ఒక కోణంలో నుంచే చూసి భయపడిపోవడం సహజం ఆ ఇల్లాలికి"

"భయపడితే లోపలకూర్చుని ఏడవమను. ఈసారి నాజోలికి వస్తే చెప్పుతీసి తంతాను. ఈసారి ఆ హరికృష్ణ కనిపించనీ చెప్తాను" కోపంతో పళ్ళు పటపటా కొరికింది సుశీల.

"సుశీ! నువ్వు చిన్నపిల్లవి. లోకంపోకడ తెలియదు. తనభర్త పరసన పరాయి స్త్రీ నీడనికూడా సహించలేదమ్మా స్త్రీ. అది సంకుచిత మనస్తత్వమే కావచ్చు. కానీ స్త్రీ సహజం, అలా సహించగలిగిన స్త్రీ ఉండదంటే ఆమెకు జోహార్లు అర్పించవచ్చు"

అలా ఓదార్పు మాటలతో సేద తీర్చింది సుభద్ర

మరునాడు మామూలుగా స్కూలుకి వెళ్ళింది సుశీల.

సెకండ్ పీరియడ్ ఖాళీ స్టాఫ్‌రూమ్‌లో కూర్చుని నెక్స్ట్ పీరియడ్‌కి ప్రిపేరు అవుతోంది సుశీల

ప్యూన్‌వచ్చి మీకోసం ఎవరో వచ్చారని చెప్పడంతో బుక్ మూసి బయటికి వచ్చి చూసింది గ్రౌండులో ఒకపక్కగా చెట్టుక్రింద నిలబడి ఉన్నాడు హరికృష్ణ. ఎందుకు వచ్చాడో చూచాయగా అర్థమైంది. తను ముఖం చాటేస్తే లాభంలేదు అనుకుని అటువైపు నడిచింది సుశీల.

ఆమెను చూడగానే ముఖం పక్కకి త్రిప్పుకున్నాడు హరికృష్ణ.

"చల్లకొచ్చి ముంత దాచడ మెందుకు హరికృష్ణా. సూటిగా పాయింటుకి వచ్చేయండి" అంది తనూ ఎటో చూస్తూ

"సుశీలా! నీతో ఎన్నోసార్లన్నాను గుర్తుందో లేదో గానీ, మీ అక్కయ్యగారు నన్నొక తమ్ముడిలా భావిస్తారని. నేను నిన్నొక సోదరిగా భావించానే తప్ప దురుద్దేశ్యంతో చనువు తీసుకోలేదు. నువ్వెందుకలా చెడ్డగా ఆలోచించావ్?"

"నేను కాదు, మీ మిసెస్ చెడ్డగా ఆలోచించారు. ఒక ఆడపిల్ల అతిథిగా మనింటికి వచ్చిందన్న ఆలోచన అయినా లేకుండా నోటికొచ్చినట్లు హీనంగా మాట్లాడి నన్నవమానించారు. అక్కడికీ నేను ఎన్నోసార్లు నచ్చచెప్పడానికి ప్రయత్నించాను. విని పించుకుంటే కదా. తన ధోరణి తనదే. ఇక నేనేం చేసేది? మీకు తెలుసు మీరు ఎంతో బలవంతం చేస్తేనే కదా నేను మీ స్కూటరు ఎక్కింది".

"నిజమే సుశీలా! కానీ, ఇవన్నీ ఆ మూర్ఖురాలికి తెలిసేదెలా? నిన్నరాత్రి నా మీద కోపంతో పిల్లల్ని కూడా వదిలేసి పుట్టింటికి వెళ్ళిపోయింది"

"మైగాడ్! నిజమా?"

"అవును సుశీలా!"

"అయామ్ సారీ హరికృష్ణగారూ! ఆవిడ అటువంటి మనిషి అయినప్పుడు మీరు కొంచెం రిజర్వ్‌డుగా ఉండాల్సింది. సంసారంలో కలతలు వస్తే సర్దుకోవడం కష్టం ఎడ్జెస్టుమెంటు గుణం ఎవరో ఒకరికైనా ఉండాలి తప్పదు"

అతన్ని వడామడా తిట్టాలని వచ్చినా ఒక్కరోజుకే పీక్కుపోయినట్టు దిగులుగా ఉన్న అతన్నిచూసి అలా కఠినంగా ప్రవర్తించలేక పోయింది సుశీల.

"హరికృష్ణగారూ! నా కారణంగా మీరిద్దరూ విడిపోవడం నాకు బాగుండలేదు. నేనేమైనా చెయ్యగలనేమో చెప్పండి చేస్తాను"

"అవసరం లేదు లెండి. మాధవి అనవసరంగా మీ మనసు నొప్పించినట్లుంది వెరీవెరీ సారీ"

"నెవ్వర్ మైండ్. మీరు వాళ్ళ ఊరువెళ్ళి ఆవిడకి నచ్చచెప్పి తీసుకురండి. లేకపోతే పాపం పిల్లలు బెంగపెట్టుకుంటారు"

"చూస్తాను. సారీ టు డిస్టర్బ్ యూ. వస్తాను" అంటూ గబగబా వెళ్ళిపోయాడు. అతను కనుమరుగయ్యే దాకా చూసి స్టాఫ్‌రూమ్ వైపు నడిచింది సుశీల.

* * *

క్లాసులు నుంచి వస్తూ సెంటరు దగ్గర ఆగి "రాంబాబుగారూ! అక్కయ్య ఇంకా ఇక్కడే ఉన్నట్లుంది. మీరింటికి వెళ్ళిపోండి, నేను అక్కయ్యతో కలిసి వెళతాను" అంది సుశీల

"ఓ కె. సీయూ" అనుకుంటూ వెళ్ళిపోయాడతను.

వెళ్ళేటప్పుడు రోజూ సుభద్రతో కలిసి సెంటరుదాకా వెళ్ళి అటుపైన ఒక్కతీ వెళుతుంది. వచ్చేటప్పుడు రాంబాబుతో కలిసి సెంటరు దాకావచ్చి, ఏకంగా సుభద్రతో కలిసి ఇంటికి వెళుతుంది. రాంబాబుతో చనువు ఈమధ్య బాగా పెరిగిందనే చెప్పాలి



బిజీబిజీ

"నా వంట్లో బాగుండలేదు. ఓసారి వచ్చి చూడండి!" డాక్టరుకు ఫోన్ చేసింది కామాక్షి.

"ఈ వారం నేను చాలా బిజీ...వచ్చే గురువారం వచ్చి చూస్తాను!" అన్నాడు డాక్టర్.

"ఈలోపు నేను చచ్చిపోతే..."

"ఫర్వాలేదు! అప్పాయింట్‌మెంట్ కాన్సిల్ చేసుకోవచ్చు" తాపీగా జవాబిచ్చాడు డాక్టర్.

—[illegible]

"అక్కా!" సీరియస్‌గా వ్రాసుకుంటున్న సుభద్ర తలెత్తి చూసి "నీ కోసమే చూస్తున్నాను సుశీ కూర్చో ఇప్పుడే వచ్చేస్తా" అంది వ్రాస్తూనే.

"అక్కా! నీ బ్రహ్మరాత కాస్సేపు ఆపు. ప్లీజ్"

"ఏమిటే!" కలం టేబులు మీద పెట్టి వేళ్ళు విరుచుకుంటూ అడిగింది సుభద్ర.

హేండ్ బేగ్‌లో నుంచి ఒక కవరు బయటికి తీసి సుభద్ర చేతిలో పెట్టి వంగి పాదాలకి నమస్కరించింది.

"ఏమిటే ఇది?" తెల్లబోయింది సుభద్ర

"నా జీతం అక్కా! అక్కా! అత్తయ్య పెళ్ళి పెళ్ళి అని పోరుతున్నా నా కోరిక ప్రకారం చదివించావు. ఎటువంటి పరిస్థితులు ఎదురైనా తట్టుకోగలను అనే ఆత్మ విశ్వాసాన్ని పెంపొందించుకోడానికి అవకాశాలు కల్పించావు ఏ తల్లిదండ్రులు కూడా తమ బిడ్డల్ని పెంచనంత అపురూపంగా, ఆదర్శవంతంగా తీర్చిదిద్దావు. నాకేమైనా లోటు జరుగుతుందేమో నన్న భయంతో, స్త్రీ జీవితంలో ముఖ్యమట్టమైన వైవాహిక జీవితానికి కూడా దూరమయ్యావు ఏ విధంగా నీ ఋణం తీర్చుకోగలనక్కా"

"సుశీ!" దగ్గరకు నాక్కుని తన హృదయానికి హత్తుకుంది. ఆమె కళ్ళనుంచి జారిన నీళ్ళు అక్షింతలై సుశీ శిరస్సునలంకరించాయి

"నిన్ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దడమే నా జీవితాశయం అనుకున్నాను. నువ్వు పట్టుదలతో కృషి చేసి నా ఆశయాన్ని నెరవేర్చావు. నాకిప్పుడు ఎంత సంతోషంగా ఉందో తెలుసా? నేను నీకు అక్కలా కాక అమ్మలా అనిపిస్తానంటావు కదా! తల్లిదండ్రులు తమ బిడ్డలు ఉన్నతులు కావాలని, అది తమ బాధ్యత అని ఎలా భావిస్తారో నేనూ నీ గురించి అలాగే భావించాను తమ కుటుంబ పరువు ప్రతిష్టలు కాపాడాలి అని తప్ప ఏ ప్రతిఫలాన్ని ఆశించరమ్మా తల్లిదండ్రులు తమ బిడ్డల నుంచి. నిన్ను చూసి నేను గర్వపడేలా నీ జీవితాన్ని తీర్చిదిద్దుకున్నావు. నాకు చాలా......చాలా సంతోషంగా ఉందమ్మా అమ్మా! ఇంకొక్క బాధ్యత నా నెత్తిమీద ఉందమ్మా. అది కూడా నెరవేర్చుకునే అవకాశం ఇవ్వమ్మా"

"ఇష్టమక్కా!...కానీ..." లేవకుండా అలాగే సుభద్ర భుజమ్మీద తలానించుకునే అంది

"కానీ...చెప్పమ్మా" మృదువుగా అడిగింది.

"ఏమీ అనుకోవుగా?"

"ఎందుకనుకుంటానురా పిచ్చితల్లీ నీ నిర్ణయం సరైనదైతే 'యస్', లేకుంటే అందులోని మంచిచెడలు నీకు అర్థమయ్యేలా చెప్తాను గానీ. కోపం తెచ్చుకోను సరేనా?"

ఏమీ మాట్లాడక ఏదో ఆలోచిస్తున్నట్లు అలాగే ఉండిపోయింది సుశీల

"సుశీ నీ మనసులో ఎవరికైనా చోటిచ్చావా?" ఆత్రం పట్టలేక సుభద్ర అతి

మెల్లగా అడిగింది.

"...అన్న సుభద్రకే వినిపించనంత మెల్లగా "ఊ" అంది సుశీల.

...భుజాలు పట్టి తనకి అభిముఖంగా లాక్కుని "ఎవరు?" అంది సీరియస్‌గా

"ఇప్పుడేగా అన్నావు కోపం తెచ్చుకోనని" గద్గద స్వరంతో అంది. అప్పటికే కళ్ళల్లో నీళ్లు నిండుకున్నాయి.

"కోపం కాదు తల్లీ ఆరాటం. చెప్పమ్మా ఎవరు? అతనెక్కడుంటాడు? ఏం చేస్తాడు?" ఆ గొంతులో తీవ్రత కాస్త తగ్గింది.


"వద్దులే నువ్వే చూడు నీకు నచ్చినవాడినే చేసుకుంటాను"

నవ్వింది సుభద్ర

"పిచ్చితల్లీ! నాకు నచ్చినవాడు కాదమ్మా. నీకు నచ్చినవాడు, నిన్ను మెచ్చినవాడు అన్ని విధాల యోగ్యుడు అయి ఉండాలి నీ భర్త కావలసినవాడు. నేనేమీ అనను చెప్పమ్మా" బుజ్జగించింది

"[illegible]ంబాబు అని... నేను పనిచేసే స్కూల్లోనే పనిచేస్తాడు. చాలా మంచివాడు. నువ్వు చూసే ఉంటావు అప్పుడప్పుడు మన సెంటరుకికూడా వస్తుంటాడు. అక్కా! జస్ట్! అతను చనువుగా మాట్లాడతాడు. నేనూ సరదాగా కబుర్లు చెప్తాను. అంతే తప్ప ఇద్దరూ కూడా ప్రేమ డైలాగులు వల్లించుకోలేదు అతని మంచితనం, వ్యక్తిత్వం నాకు నచ్చాయి."

"సరేనమ్మా అతన్ని నాకు పరిచయం చెయ్యి. అన్ని విషయాలు నేను మాట్లాడతాను. అన్నీ అనుకూలంగా ఉంటే తొందరలోనే మీ పెళ్ళి జరిపించేస్తాను. ఆ!



తమాషా స్టెయిన్‌లెస్ స్టీల్!

ఇన్నాళ్ళూ 'స్టెయిన్‌లెస్ స్టీల్' అంటే తళ...తళ మెరిసే పాత్రలే అనుకుంటున్నాం. ఇక మన ఇళ్ళలోకి తమాషా స్టెయిన్‌లెస్ స్టీల్ పాత్రలు రాబోతున్నాయి. స్టీల్ పాత్రలకు ఇత్తడి బంగారం, ఎరుపు, ఆకుపచ్చ లాటి అనేక రంగుల్ని వెయ్యవచ్చునని ఒక ప్రాముఖ బ్రిటిష్ సంస్థ వెల్లడించింది. రకరకాల ఆకారాలతో మనసు పిచ్చెత్తిస్తున్న స్టీలు పాత్రలు ఇక రంగుల్లో కూడా ప్రత్యక్షమయితే... మన వంటిళ్ళు ఈస్ట్‌మన్‌కలర్‌లాగా కన్పిస్తుంది!

[illegible]వసు

పదమ్మా చాలా పొద్దు పోయింది. అత్తయ్య ఎదురు చూస్తూంటుంది."

బయటికి రాగానే తలుపులు మూసి తాళంపెట్టి అక్కవెంట నడిచింది సుశీల.

ఇద్దరూ వస్తూంటే పాపనెత్తుకుని బయట పచార్లు చేస్తున్న రాంబాబు "హలో! ఇంతవరకూ ఇంటికి వెళ్ళలేదా?" దగ్గరకు వస్తూ పలకరించాడు.

"సెంటర్లో అక్కతో కబుర్లు చెపుతూ కూర్చుండిపోయాను. ఈవిడ మా అక్క సుభద్ర. అక్కా! ఇతనే రాంబాబు మా స్కూల్లోనే పనిచేస్తారు" అంటూ పరిచయం చేసింది

"నమస్కారమండి. నేను ఈ పాపకోసం రెండు మూడుసార్లు మీ సెంటరుకి వచ్చాను గుర్తున్నానో? లేదో?"

"అవునవును. చూసినట్లే జ్ఞాపకం"

"రండి లోపలికి మా చెల్లాయి, బావలను పరిచయం చేస్తాను" అన్నాడు.

"ఇప్పుడు కాదులే బాబూ మరోసారి వస్తాం. బాగా చీకటి పడిపోయింది కదా!" అంది సుభద్ర

"రాంబాబుగారూ! టెన్త్ క్లాసువాళ్ళకి ఎగ్జామ్ ఫీజు కట్టడానికి ఈ రోజు లాస్ట్ డే కదా! 'బి' సెక్షనులోని ఒకమ్మాయి సమయానికి వాళ్ళ ఫాదరికి డబ్బు చేతికందలేదని బాధపడితే నేను కడతానులే అని చెప్పాను లాస్ట్ పిరియడ్ తరువాత నేను ఆఫీసు రూములోకి వచ్చేసరికి మీరు డ్రాయర్ లాక్ చేసేసి బయటికి వచ్చేశారు. రేపు స్కూలుకి రాగానే డబ్బు మీకిచ్చేస్తాను. ఎలాగో మేనేజ్ చేసెయ్యండి. దారిలో ఆ విషయం చెప్పడమే మరచిపోయాను."

"అలాగేలెండి దానిదేముంది?"

"ఓ. కె. వెళ్ళొస్తా."

"ఓ కె నమస్కారమండి. ఉంటాను" సుభద్రకి నమస్కరించాడు రాంబాబు.

ఇంటికి రాగానే మేనత్తకి ఆ విషయం చెప్పి, "అత్తయ్యా! ఇవ్వాళకి సుశీ నా మనసులోని ఆరాటాన్ని గమనించింది. కుర్రాడు బాగానే ఉన్నాడు. లోపలికి రమ్మని చాలా బలవంతం చేశాడుగానీ, ఈ రోజు మంచిరోజు అష్టమిపూట ఆ ప్రస్తావన తేవడం ఎందుకని వెళ్ళకుండా వచ్చేశా"

"ఈరోజు కాకపోతే రేపు 2. 3 రోజుల్లో పుట్టి మునిగేదేముంది? సుభా! ముందే చెపుతున్నా అమ్మాయిని తీసికెళ్ళి వేరింటి కాపురం పెడితే కుదరదు అబ్బాయి అమ్మాయికూడా మా ఇంట్లోనే ఉండిపోవాలి. ఆ మాట స్పష్టంగా వాళ్ళతో చెప్పు ఈ బంగారు తల్లిని వదిలి మనం ఉండగలమా?"

"అంటే- ఇల్లరికమా అత్తయ్యా?" ఇష్టం లేనట్లు ముఖం పెట్టింది సుభ

"నువ్వు ఏ పేరు పెట్టుకున్నా సరే. దీన్ని వదిలి మేమిద్దరం ఉండలేము. అసలు మేము బ్రతుకుతున్నదే నీ కోసమే" సుందమ్మ గొంతులో జీరచూసి కంపరే

పడింది.

"అలాగే అత్తయ్యా! అందుకు ఇష్టపడినవ్యక్తినే పెళ్ళి చేసుకుంటాను మిమ్మల్ని వదిలి నేను మాత్రం ఉండగలనా?" సుశీల కళ్ళల్లో నీళ్ళు నిండుకున్నాయి.

"ఛ! ఊరుకో తల్లీ శుభమా అని పెళ్ళి కబుర్లు చెప్పుకుంటూ కంట నీరు పెట్టుకోకూడదు లే. లేచి వెళ్ళి బట్టలు మార్చుకుని కాళ్ళు ముఖం కడుక్కుని రా అన్నాలు తిందాం" సుశీల తల నిమిరి ఫాలభాగం చుంబించింది సుభద్ర.

రాంబాబుతో పరిచయం అయిన దగ్గరనుంచీ తను పెళ్ళిగురించి, తామిద్దరూ గడపబోయే వైవాహిక జీవితంగురించే ఆలోచించిందగానీ, తనమీదే ఆశలన్నీ పెట్టుకుని తనే తమ ప్రాణంగా భావించే అక్క, అత్తయ్యగురించి ఆలోచించనేలేదు. నిజంగా నేను సెల్ఫిష్ క్రీచరని" తను తనే తిట్టుకుంది సుశీల.


నిజమే రాంబాబుతో ఖచ్చితంగా చెప్పాలి. అతను ఇక్కడికి రాకపోయినా నేను ఎక్కడుంటే అక్కడే వాళ్ళిద్దరూకూడా ఉంటారని. ఒప్పుకోకపోతే అసలు పెళ్ళే చేసుకోను" అని గట్టిగా నిర్ణయం చేసుకున్నాకగానీ, నిద్రే పట్టలేదు సుశీలకి.

* * *

మరునాడు ఉదయం నిద్రలేస్తూనే పీక్కుపోయినట్లు, ఎన్నో సంవత్సరాలు ఒక్కసారిగా వచ్చి మీద పడిపోయినట్లుగా క్రుంగిపోయిన సుభద్రను చూసి కలవర పడింది సుభద్ర.

"ఏమిటక్కా ఒంట్లో బాగాలేదా?" ఆదుర్దాగా అడిగింది.

"అబ్బే అదేం లేదమ్మా" బలవంతంగా నవ్వింది సుభద్ర.



"నేను మిమ్మల్ని వదిలి పెట్టి వెళ్ళిపోతానేమోనని బెంగతో నాతంటా నీలో నువ్వే బాధ పడుతూ కూర్చున్నావా?"

"ఏమీలేదన్నానుగా పద వెళ్ళి స్నానం చేసిరా. మళ్ళీ ఆఖరు నిముషంలో హడావిడిపడతావు" అని బాత్ రూంలోకి పంపించేసింది

స్కూలుకి వెడుతూంటే "సుశీ! నేను రాంబాబుతో మాట్లాడతాను ఎప్పుడు వీలు పడుతుందో కనుక్కో" అంది సుభద్ర

"వాళ్ళింటికే వెళతానన్నావు కదక్కా" అయోమయంగా చూసింది.

"కాదులే ముందు అతనితో కొన్ని ముఖ్య విషయాలు మాట్లాడాలి ఒంటరిగా."

ఒక్క నిముషం అక్క ముఖంలోకి నిశితంగా చూసి "అలాగే కనుక్కుంటానక్కా" అని వెళ్ళిపోయింది.

లోపలికి వెళ్ళి కూర్చుంది సుభద్ర.

పిల్లల్ని సముదాయించడంలో సతమతమవుతున్నారు ఆయాలు

"నమస్కారం సుభద్రాదేవిగారు" అంటూ లోపలికి వచ్చాడు హరికృష్ణ.

"నమస్తే హరీ! రా, కూర్చో. ఏమిటి విశేషాలు? మాధవి దగ్గరనుంచి ఏదైనా లెటరు వచ్చిందా?" చిక్కిపోయినట్లు నిరుత్సాహంగా కనిపిస్తున్న అతన్ని జాలిగా చూస్తూ అంది.

"ఆవిడగారు రాదట. విడాకులు కావాలట. పిల్లలు బెంగపెట్టుకున్నారు: దాని పంపిస్తే ఇక వాళ్ళనికూడా మరచిపోవాలట"

"హరీ!" ఏదో వినకూడని వార్త విన్నట్లు విలవిల్లాడింది సుభద్ర హృదయం.

"హరీ! మాధవి చదువుకున్న మూర్ఖురాలు ఉండు నేనే దానికేదో మార్గం ఆలోచిస్తాను"

"ఇప్పుడు సుశీల మూలంగా జరిగిందని మీరు బాధపడుతూ అలా అంటున్నారు గానీ, వృత్తిరీత్యా స్త్రీలతో మాట్లాడక తప్పదు కదా! రోజూరోజూ ఏదో మా తగవులు తిరుస్తూ ఉంటారు ఇదివరకు ఒకసారి అలిగి పుట్టింటికి వెళ్ళడం, నేను బ్రతిమాలి తీసుకు రావడం జరిగింది. అటువంటి అనుమానం మనిషితో కాపురం, దినదిన గండం గానే అనిపిస్తోంది తన ఇష్ట ప్రకారంగానే విడాకులు ఇచ్చేస్తాను, తనకీ హాయి, నాకూ హాయి"

"తప్పు హరీ! తొందరపడకు, చదువుకున్న వాడివి. సంస్కారం కలవాడివి. తెగేదాకా లాగుతూ పోవడం మంచిది కాదు అతి పవిత్రమయిన వివాహబంధాన్ని తెంచుకోవడం తేలిక అయిన పని కాదు మన సాంప్రదాయం అటువంటి శాస్త్ర విరుద్ధమైన పనులకు అంగీకరించదు హరీ. అందరు స్త్రీలకీ అనుకూలమైన భర్తలు, అందరు పురుషులకీ అనుకూలమైన భార్యలు లభించరు తమకు లభించిన వారితోనే సర్దుకు పోతూ సంసార రథాన్ని చివరిదాకా లాక్కెళ్ళాలి అదే విజ్ఞత, నాకంటే చిన్నవాడివి కనుక,

వేనంటే కాస్త గౌరవం ఉన్నవాడివి కనుక నా అభిప్రాయం చెప్పాను ఆపైన నీఇష్టం హరీ"

"అలాగేనండి నాకు తనంటె అయిష్టత ఏమీలేదు ఓటికీమాటికీ నన్ను బలహీనుడిగా చిత్రిస్తూ ఆమె అనే మాటలే నాకు నచ్చవు పది మాటలకి ఒకమాటే జవాబిస్తాను అక్కడికీ ఆమాత్రానికే ఏడుపులు, గొడవ, గందరగోళం. చుట్టుపక్కల వాళ్ళు నవ్వుకోవడం పెద్ద న్యూసెన్సు అయిపోతోంది. మళ్ళీ తన మనసు కుదిరితే తనంత మంచి భార్య ఈ ప్రపంచంలోనే ఉండదు అన్నంతగా ప్రవర్తిస్తుంది."

"కొందరంతే హరీ మనమే సర్దుకుపోవాలి. మంచి రోజులు రాకపోవు కొన్నాళ్ళు ఓపిక పట్టు" అంది.

"అలాగేనండి మరి నేను వెళ్ళిరానా ? నర్సింగ్ హోమ్‌తో పేషెంట్లు ఎదురు చూస్తూంటారు"

"మంచిది వెళ్ళిరా"

అతను వెళ్ళిపోయాక "పాపం అమాయకుడు" అనుకుని నిట్టూర్చింది సుభద్ర.

* * *

"రాంబాబుగారూ ! అక్కయ్య మీతో ఏదో ముఖ్య విషయం మాట్లాడాలట" వస్తూంటే దారిలో అంది.

"మీ అక్కయ్యగారు ! నాతోనా ?" నమ్మలేనట్లు చూశాడు రాంబాబు.

"అవునండి ఎందుకలా తెల్లబోతున్నారు ?"

"అబ్బే ! ఆవిడగారు నాతో మాట్లాడే ముఖ్యవిషయాలేమిటా అనిపించి తెల్లబోయాను" అన్నాడు సర్దుకుని.

పనితీరు



తంతి తపాలా శాఖ వారి సమావేశం ప్రారంభం అయ్యింది.

"దేశంలో మన శాఖ పనిచేస్తున్న తీరు తెన్నులు తెలుసుకుందామని ఏర్పాటు చేసిన ఈ సమావేశానికి ప్రతినిధులు ఎవరూ హాజరు కాకపోవడం విచిత్రంగావుంది" అడిగాడు డైరక్టర్.

"బహుశా మనం పంపిన ఆహ్వానాలు అందలేదేమోనండి" అన్నాడు అసిస్టెంట్ డైరక్టర్.

—యస్. సుధాకర్‌రావు (సికింద్రాబాద్)

"ఏమో నాకేం తెలుసు బాబూ" పెదవి విరిచింది

"మీరు మీ అక్కయ్యగారితో ఏమైనా చెప్పారా నా గురించి"

"అబ్బే !" కంగారుపడింది సుశీల.

"మరి, నాతో మాట్లాడాల్సినంత ముఖ్యవిషయాలేమున్నాయబ్బా !"

"బాగుంది, నాకు తెలియదు మీరెవరో అనుకున్నానుకదా"

"సుశీలగారూ ! నన్ను సస్పెన్సులో పెట్టి చంపేస్తున్నారు అలా హోటల్లోకి వెళ్ళి స్థిమితంగా మాట్లాడుకుందాం రండి"

ఇబ్బందిగా ముఖం పెట్టింది సుశీల.

"ప్లీజ్"

తప్పదన్నట్టు అతనివెంట నడిచింది.

కాఫీ సిప్‌చేస్తూ "సుశీలగారూ ! ఇందాకా అక్కరాదెవరో మన అల్లి, ఎలాంటి ఉపమానంతో పోట్లాడుతున్నాడో విన్నారా ?" అడిగాడు

"విన్నాను జోకెద్దులుట, వెధవ ! మీకు నవ్వొస్తుందిగానీ నాకైతే చెప్పు తీసి తన్నాలనిపించింది" కోపంగా అంది.

"జేకిట్ ఈజీ ! పిల్లలు వాళ్ళేదో అంటే మనం పట్టించుకోవటం దేనికి ? అన్నట్టు సుశీలా ! స్టూడెంట్లు అందరూ నాగార్జునసాగర్ ఎక్స్‌కర్షన్‌కి వెళదామని సజెస్ట్ చేశారుగా మీ జీవరత్నందిరూను"

"మా జీవరత్నేకాదు అందరూ వెళదామని రిక్వెస్ట్ చేశారు దయానిధిగారికి"

"నేను రావటం పడదేమో బహుశ. మా ఊరు వెళదామనుకుంటున్నాను మా అమ్మ రమ్మని రాసింది."

"ఎందుకట ?"

"అక్కడ...ఏవో... పెళ్ళి సంబంధాలున్నాయట వెళ్ళి పిల్లని చూసి వద్దాం. రమ్మని రాసింది."

"అయితే వెళ్ళి ఏకంగా పెళ్ళి చేసుకొని వస్తారన్నమాట" ఆమెకు తెలియకుండానే కోపం ధ్వనించింది.

"అబ్బే ! అదేం లేదులెండి జస్ట్ అమ్మ తృప్తికోసం ఒకసారి వెళ్ళి చూసి వచ్చేస్తానంతే"

"అంటే—? ఆడపిల్లలంటే 'జూ' లోని జంతువో, పంజరంలోని పక్షో అనుకున్నారా ? ఫేషన్ కోసమో, అమ్మ సంతృప్తికోసమో వెళ్ళి చూసొచ్చేసి నచ్చలేదు అంటే ఆ అమ్మాయి ఎంత బాధపడుతుందో మీకు తెలుసా ? ఎలాగయితేనేం గొప్ప మొగపుట్టుక పుట్టారుగా. ఆడదాని ఆవేదన మీకేమర్థమవుతుంది మీ అంత సంకుచిత మనసులు అని నాకింత కాలం తెలియదు" రోషంగా అంది.

గట్టిగా నవ్వేశాడు రాంబాబు.

"అబ్బ! నేను పెళ్ళి చూపులకి వెళుతున్నానంటే ఇంత కోపం వస్తోందేమిటి మీకు?

"పెళ్ళి చూపులకి వెళుతున్నారంటే వచ్చిన కోపం కాదు. స్త్రీల పట్ల మీకున్న చులకన భావానికి వచ్చిన కోపం"

"ఏదో సరదాకి అన్నానండీ బాబూ నాకు పెళ్ళంటే మీరెలా ఫీలవుతారో చూద్దామని" ముందుకు వంగి మెల్లగా అన్నాడు.

"మీ పెళ్ళి అయితే మీరు ఫీలవ్వాలి. నాకెందుకు ఫీలింగ్సు కలుగుతాయి? ఫ్రెండ్లీగా కంగ్రాట్స్ చెప్తాను" అంటూ ... వినగానే గుండెల్లో కలుక్కుమన్నట్లు అయింది.

"పోనీలెండి. నాకెందుకు అం...గా ... చూడా అదంబరా చెప్పారు. సంతోషం"

"ఇక వెళదాం" లేచింది సుశీల.


సుశీల ముఖం వివర్ణమై ఉండడం ఇప్పుడే గమనించాడు రాంబాబు.

"అహహా! కూర్చోండి చెప్తాను. అన్నట్లు అసలు ఇంతకీ మీ అక్కగారు నాతో మాట్లాడమన్న విషయం ఏమిటన్నారు?"

"అసలు నేనేమీ అనలేదు. ఇంక ఆ అవసరం ఉండదులెండి."

"అయ్యయ్యో! ఎంతమాట? పెద్దవారు ఆవిడగారు నీతో మాట్లాడే పనుందన్నారు అంటే అవసరం లేదని నేను నిరాకరిస్తే నాకు పుట్టగతులుంటాయా? ఆవిడగారు చెప్పిన మాటలు విని, అడిగిన వాటికి నాకు తోచిన జవాబులిచ్చి రావడం నా ధర్మం. అంచేత, రేపు సాయంకాలం ఇందిరా పార్కులో ఐదు గంటలకి ఎదురు

పీచు యంత్రం!



ఈనాడు...మన జీవితంలో ప్రముఖ పాత్ర వహించేవి రకరకాలైన యంత్రాలే! బట్టలు ఉతకడానికి, పిండి రుబ్బడానికి యంత్రాలుండగా లేంది...మా పీచు తియ్యడానికి మిషన్లు ఉండకూడదా? అంటున్నాయి దేవుడికి ప్రియమైన కొబ్బరికాయలు. వెంటనే కాసర్‌గాడ్‌కు చెందిన సెంట్రల్ ప్లాంటేషన్ క్రాప్స్ రీసెర్చి ఇన్‌స్టిట్యూట్‌వారు కొబ్బరికాయ పీచు తీయడానికి ఒక యంత్రాన్ని రూపొందించేసారు. దీని విలువ దాదాపు అయిదు వందల రూపాయలట! కొబ్బరికాయ పీచుని ఈ యంత్రం అతి సునాయాసంగా తీసెయ్యగలదట!

—సుదు

చూస్తూంటానని చెప్పండి."

'థాంక్స్! ఇంక వెళదామా?" లేచింది సుశీల.

"సుశీలగారూ! మీ రెందుకో అప్‌సెట్ అయినట్లు కనిపిస్తున్నారు. నేనేమైనా పొరపాటుగా మాట్లాడానా?" అమాయకంగా అడిగాడు.

"అదేంలేదు. పదండి" గబగబా బయటికి నడిచింది.

అతను వెళ్ళిపోయాక "ఛ! అతని పెళ్ళి అంటే నేనెందుకింతగా వర్రీ అవుతున్నాను అక్కయ్య రేపు పెళ్ళి గురించి అడిగితే ఏమి సమాధానం చెప్తాడోచూడాలి. ఇన్నాళ్ళ తమ స్నేహం ఉట్టిదే అన్నట్లు పెద్ద ఫోజులు కొడుతున్నాడు చూస్తాను. అదేమిటో" అనుకుని తనకోసం అక్క ఎదురు చూస్తూంటుందని జ్ఞాపకం వచ్చి గబగబా అడుగులేసింది సుశీల

* * *

"నమస్కారమండీ" సుభద్ర ఇందిరాపార్కులోపలకు వెళ్ళగానే ఎదురొచ్చాడు రాంబాబు

"నమస్తే! వచ్చావాలేదా అనుకుంటూ వస్తున్నాను, వచ్చావు వెరీగుడ్"

"మాట ఇచ్చాక అది చేసితీరాలి ఆరు నూరైనా, నూరు ఆరైనా అనుకునే స్వభావం నాది"

"చాలా మంచి స్వభావం రాంబాబూ. ఆ! అలా కూర్చుందామా"

"అలాగే రండి"

కూర్చున్నాక కాసేపు ఆమాట ఈమాటతో కాలక్షేపంచేసి "రాంబాబూ! నిన్నొకమాట అడుగుతాను. నిర్మొహమాటంగా సమాధానం చెప్తావా? మొహమాట పక్షపాతంగానీ సిగ్గు పడటం గానీ కూడదు నిస్సంకోచంగా, ఫ్రాంక్‌గా జవాబివ్వాలి"

"అడగండి" అన్నాడు

"మా సుశీల విషయంలో నీ అభిప్రాయం ఏమిటి?" అంది అతని ముఖకవళికల్ని గమనిస్తూ

"ఆవిడకేమండి చాలా మంచి మనిషి. వయసుకి తగిన శరీర సౌష్ఠవం. చలాకీతనం, వినయం, విధేయత, విషయ పరిజ్ఞానం అన్నీ కలబోసుకున్న మనిషి"

"అదిసరే! దాన్ని పెళ్ళి చేసుకోవడం నీకు ఇష్టమేనా?" సూటిగా అడిగేసింది.

అతని పెదవులు చిన్నగా విచ్చుకోవడం గమనించింది

నేల చూపులు చూస్తూ "ఆ మాట ఎప్పటికప్పుడే సుశీలని అడగాలనుకుంటూనే స్నేహాన్ని ఆ మాటతో కలుషితం చేస్తున్నానని అపార్థం చేసుకుంటారేమోనని తటపటాయిస్తున్నాను. ఒకేచోట పని చేస్తున్నామన్న మాటేగాని, ఇంతవరకూ ఎన్నో విషయాలు మాట్లాడుకున్నాం కాని, ఈ పెళ్ళి విషయానికి వచ్చేసరికి ఎవరికి వారికే సిగ్గు సంకోచం అడ్డువచ్చేవి"



"చాలా సంతోషం బాబూ నా అభిప్రాయం అడక్కా అని సుశీ చెప్పినప్పుడు, పెళ్ళి విషయంలోని అభిప్రాయం ఏమిటో తను తెలుసుకోలేదని చెప్పింది. నేను కొంచెం కలవరపడ్డాను అది తొందర పడుతోందా అని. ఇప్పుడు నాకు చాలా నిశ్చింతగా ఆనందంగా ఉంది" ఆగింది

సుభద్ర ఏదో చెప్పాలని ఆరాట పడుతున్నట్లు చెప్పడానికి సంకోచిస్తున్నట్లు చెప్పలేక బాధ పడుతున్నట్లు-ఇంకా ఏదో ఏదోలా ఫీలవుతోంది.

"మీరు... ఏదో చెప్పాలనుకుంటున్నట్లున్నారు?"

ఛటుక్కున తలెత్తి అతని ముఖంలోకి చూసింది.

"అబ్బే... మీరేదో చెప్పాలని సంకోచిస్తున్నట్లు అనిపిస్తూంటేను..." తడబడ్డాడు రాంబాబు

దీర్ఘంగా నిట్టూర్చి "అవును బాబూ! నీకు చాలాచాలా చెప్పాలి. అవన్నీ విన్నాక నీ నిర్ణయాన్నిబట్టి మీ పెళ్ళి జరుగుతుంది" అంది

"చెప్పండి" ఆత్రంగా ముందుకి జరిగాడు.

"రాంబాబూ! ఎప్పుడూ ఎవరికీ చెప్పని, తెలియని విషయం నీకు చెప్తున్నాను. నీ మనస్సులోనే దాచుకోవాలి కనీసం సుశీలకి కూడా తెలియకూడదు"

"అలాగే"

"సుశీల నాకు చెల్లెలు కాదు కూతురు"

"ఆంటీ!" అప్రయత్నంగా అదుర్దాగా పిలిచాడు

"అవును బాబూ!" పెద్దభారం దింపుకున్నట్లు ఊపిరిపీల్చుకుంది.

"మరి... మరి...ఇలా అబద్ధం..."

"అడవాసిన పరిస్థితులు ఏర్పడ్డాయి వెనకటి తరంలో కాక, ఇప్పటితరంలో ఉంటే అటువంటి పరిస్థితులు ఎదురై ఉంటే నిర్భయంగా నా కూతురు అని చెప్పుకోగలిగేదాన్ని"

"...అయితే సుశీల తండ్రి"

"రాంబాబూ! నీ అంగీకారం తెలియజేయడానికి ఆ వివరాలు అన్నీ అవసరం అనుకుంటే తప్పకుండా చెప్తాను ఆ తరువాత ఎలాగూ తెలియక మానదు నిన్ను మోసం చేశామనే భావం నీలో ప్రవేశించి మీమధ్య కలతలు రేపే ప్రమాదం ఉందని నాకు తెలుసు ఆ వివరాలన్నీ చెప్పడానికే ఈ రహస్య సమావేశం సాధ్యమైనంత వరకూ సుశీలకి తెలియకుండా ఉండేనే మంచిది అనుకుంటున్నాను"

"తెలియనివ్వను ఆంటీ చెప్పండి"

"బాబూ! విధి కొన్ని జీవితాలతో చెలగాటాలాడుతూ వికృతంగా నవ్వుతుంది. కాలచక్రపు కరుకు పాదాల క్రింద నలిగిపోయి ఆ జీవితాలు ఛిన్నాభిన్నం అవుతాయి.

అటువంటి జీవితాల్లో నా జీవితం ఒకటి

మనసు పొరల్లో దాచిన జ్ఞాపకాల అరను తెరిచి మననం చేసుకోసాగింది సుభద్ర

* * *

రాఘవయ్య ఆ ఊళ్ళో మోతుబరి రైతు. ముప్పై ఎకరాల సుక్షేత్రమైన మాగాణి, పాతిక ఎకరాల మెట్ట, తొమ్మిదెకరాల కొబ్బరితోట ఉన్నాయి. స్వంత ఇల్లు, పాడిపంట సమృద్ధిగా ఉన్నాయి

కొడుకు జగన్ ఎనిమిదేళ్ళవాడు. కూతురు సుభద్ర మూడేళ్ళపిల్ల. అల్లారు ముద్దుగా పెరుగుతున్నారు.


జగన్ ఎంత దుడుకువాడో, సుభద్ర అంత శాంత గంభీరస్వభావి.

తామే అధికులమన్న అహంకారం జగన్ ప్రతిమాటలోను, ప్రతి చేష్టలోను వ్యక్తమౌతూనే వుండేది అంతచిన్న వయస్సునుంచీకూడా.

రోజూ ఇద్దరూ తండ్రితో పొలానికి వెళ్ళేవారు. సుభద్ర చిన్నపిల్ల నడవలేదు అని పాలేరు భుజం మీద ఎక్కించుకుని తీసికెళ్ళేవాడు.

పుష్టిగా, బలంగా ముద్దుముక్కలా ఉండే జగన్ తనని కూడా అలా ఎత్తుకోమని మారాం చేసేవాడు. మొయ్యలేక ఆయాసపడుతూ ఏదో పెద్ద కొండను మోస్తున్నట్లు ఊపిరి బిగబట్టి విడుస్తూ అడుగులో అడుగువేసుకుంటూ తీసికెళ్ళేవాడు మరో జీతగాడు

... బాధను అర్థంచేసుకోకపోగా తొందరగా నడవడంలేదని కాళ్ళతో తన్నుతూ గోళ్ళ [illegible], జుట్టు పీకుతూ మారాం చేసేవాడు జగన్.



ఎదుటి మనిషిని అర్థంచేసుకోవడం తెలియని వయస్సు అని జగన్ గురించి సరిపెట్టుకున్నా, కొడుకు చేష్టలన్నీ చూస్తూకూడా చూడనట్లు నటిస్తూ హతం చెయ్యడం మా హక్కు, పడటం మీ బాధ్యత అన్నట్లు రాఘవయ్య నిర్లిప్తంగా ఉండడం చూస్తే మాత్రం అసహ్యం, కోపం కలక్క మానవు.

పసిరికాయలు కోసి కొరికిపడేస్తూ, మకరందం కోసం పువ్వులమీద వాలే కీటకాల్ని పట్టుకుని రెక్కలు విరిచి, వికటంగా నవ్వుకోవడం జగన్‌కి ఇష్టమైతే చెక్కిట చెయ్యిచేర్చి వేగంగా పరుగులెత్తే మబ్బుల్ని తాము తెచ్చిన ఆహారాన్ని తమ పిల్లలకి తినిపిస్తూ ఆనందంతో కువకువలాడే పక్షుల్ని చూస్తూ తనని తానే మైమరచిపోయే స్వభావం సుభద్రది.

గంగన్న అనే నౌకరు ఆ తోటలోనే కాపురం ఉంటూ రాత్రింబవళ్ళు కాపలా కాసేవాడు. అతని కొడుకు బలరామ్ జగన్ వయస్సువాడే చిన్నతనంలో సుభద్రతో కలసి బలరామ్‌తో ఆటలాడేవాడు. కాని, వయస్సు పెరిగినకొలదీ అతనిలో అహంకారం, అధికారమద కూడా పెరిగాయి. బాలూతో తను ఆడకపోవడమేకాక చెల్లెల్ని కూడా ఆడనిచ్చేవాడు కాదు.

"అన్నయ్యా! మామిడికాయ నాకు కోసివ్వవూ?" క్రిందనుంచి దీనంగా అడిగింది సుభద్ర.

"వెవ్వెవ్వే" వెక్కిరిస్తూ సగం కొరికిన కాయను చెల్లెలి ఒళ్ళో పడేటట్లు విసిరాడు జగన్.

"అమ్మాయిగారూ! ఇదిగో! మంచికాయ. తియ్యగా ఉంటుంది" ఒడిలోకి విసిరాడు బాలూ.

"ఒరేయ్ బాలిగా చెట్టుదిగు నీ బాబుగారిసొమ్మనుకున్నావా?" తను ఇవ్వని సమయంలో తన చెల్లెలికి వాడిచ్చాడని కోపం.

"చెట్టు మీదయితేమటుకు సంరక్షణ అంతాచేసి కాపాలాకాస్తున్నాం. నాలుగు కాయలు కోసుకోకూడదేమిటి?"

"పొగరుబోతా ఉండు నీపని చెప్తా" గబగబా బలరామ్ వున్న కొమ్మమీదకుపాకి అతన్ని క్రిందకి తోసేశాడు జగన్.

"అమ్మా" అరుస్తూ పడిపోయాడు బలరామ్.

చెట్టుదిగి "రా చెలాయ్" సుభద్ర చెయ్యిపట్టుకుని లాక్కుని పారిపోయాడు.

"అన్నయ్యా! బాలూ పడిపోయాడు" ఏడవసాగింది సుభద్ర.

"చావనీ! ఏడవకు ఏడిస్తే చంపేస్తాను" బెదిరించాడు.

బాలు అరుపుకు గంగన్న, మల్లమ్మ ఇద్దరూ పరుగెత్తుకుంటూ వచ్చారు.

"ఓలమ్మో! బొమికలిరిగిపోనాయేంట్రా" గుండెలు బాదుకుంది మల్లమ్మ. లేవలేకపోతున్న బలరామ్‌ని చూసి ఏడుస్తూ.

"నువ్వుండవే!" రెండు చేతులమీద కొడుకును ఎత్తుకుని గుడిసెలోకి తీసుకొచ్చాడు గంగన్న. మల్లమ్మ వేడినీళ్ళతో మోకాళ్ళకి నడుముకీ కాపడం పెట్టింది. గంగన్న డాక్టరు దగ్గరకువెళ్ళి మందుబిళ్ళలు తెచ్చాడు. ఆ రాత్రంతా అటు కదలితే నొప్పి ఇటు కదలితే నొప్పి అంటు నిద్రపట్టక నానా అవస్థ పడ్డాడు బాలు.

తెలతెలవారుతూండగానే పరుగెత్తుకుంటూ తోట్లోకి వచ్చింది సుభద్ర. బాలు ఎలా ఉన్నాడో అన్న ఆరాటంతో రాత్రంతా ఆమెకూడా నిద్రపోలేదు.

పూల మొక్కలకి నీళ్ళుపెడుతున్న మల్లమ్మనిచూసి "మల్లమ్మా! బాలు ఏడి" అడిగింది.

"ఏమ్మా! ఇంకా ఉన్నాడో చచ్చాడో చూద్దామని వచ్చారా?

ఊరుకోయే ఆ అబ్బాయిగోరు సేసినదానికి ఈ సినమ్మగోరేంసేతారు? లోపల డాతు ఎల్లండమ్మా" అన్నాడు గంగన్న.

గుడిసెలోపల కుక్కిమంచంమీద పడుకుని ఉన్నాడు బాలు.


దగ్గరకువెళ్ళి "బాలూ!" పిలిచింది.

"అమ్మాయిగారూ! మీరా? మీ అన్నయ్య చూస్తే చంపేస్తాడు మిమ్మల్ని. తొందరగా వెళ్ళిపోండి" తన బాధసంగతి మరచిపోయి సుభద్రను తొందర పెట్టాడు బాలు.

అన్నగారి చేతుల్లో సుభద్ర ఎక్కడ దెబ్బలు తినాల్సి వస్తుందోనని అతని భయం. సుభద్రని ఎవరైనా ఏమైనా అంటేనే అతను సహించడు. ఇంక కొడితే ఎలా భరించగలడు? అలా అని నీ చెల్లెల్ని నువ్వు కొట్టకు అని తన యజమానితో ఎలా చెప్తాడు? అందుకే—ఆ ధైర్యంలేకనే లోలోపల బాధపడి ఊరుకుంటున్నాడు.

"అన్నయ్య ఇంకా నిద్రలేవనేలేదు దెబ్బలు బాగా తగిలాయా?

అబ్బే! లేదమ్మాయిగారూ! ఉత్తుత్తినే నొప్పి అంటున్నాను" నవ్వుతూ చెప్పాడు బాలు.



పాపం....!

"నన్ను మా ఆయన ఈ ప్రపంచంలోకెలా అందగత్తెనంటారు?" స్నేహితురాలితో అంది సరళ.

"మీ ఆయనకంటిచూపు ఈమధ్య సరిగ్గా ఉండటం లేదని...మా ఆయన నాతో చెప్పారు పాపం! ఆ దృష్టిలోనే నువ్వాయనకు ప్రపంచసుందరిలా కనిపిస్తూ ఉండివుంటావు!" నిట్టూర్చింది స్నేహితులు.

—జూపిటర్

"నామీద కోపం వచ్చిందా బాబూ?"

"మీమీద కోపం ఎందుకమ్మాయిగారూ! మీరు పడెయ్యలేదుగా నను"

"నా గురించేకదా అన్నయ్య నిన్ను తోసేశాడు"

"తనకివ్వకుండా మీకు ఇచ్చానని మీ అన్నయ్యకి కోపం. మిమ్మల్ని కొడితే అయ్యగారు ఆయన్ని కొడతారుగా అందుకే నన్ను పడదోశారు. అయినా నాకేమీ దెబ్బలు తగల్లేదులే"

"ఛ! ఎంచక్కా పేరు పెట్టి పిలవక అమ్మాయిగారు ఏమిటి? ఈసారి అలా పిలిస్తే చచ్చినా పలకదు"

"అదికాదు అమ్మాయిగారు మరేమో..." బుంగమూతి పెట్టి వెనక్కి తిరిగి నిలబడింది

"సుభా! నువ్వు మాట్లాడకపోతే నాకేడుపు వస్తుంది"

"నువ్వేడిస్తే నాకూ వస్తుందిగా ఏడుపు" అంది ఏడుపు మొదలు పెడుతూ.

"సుభా తొందరగా ఇంటికెళ్ళిపో. మీ అన్నయ్య లేస్తే తిడతారు"

"అలాగే సాయంకాలం బడినుంచి వచ్చాక వస్తాను ఆడుకుందాం"

"ఉహూ! ఇక్కడికి రాకు గుడివెనక్కాల ఉన్న తోటలోకి మీ అన్నయ్యకి తెలియకుండా రా"

"అలాగే బాలూ! వస్తానేం?" అంటూ రివ్వున బయటికి పరుగెత్తింది సుభద్ర.

సాయంకాలం అన్నగారు చూడకుండా గుడివెనుక ఉన్న తోటలోకి వెళ్ళింది

"సుభా! నీకోసం భలే మంచి పిచ్చిగూడు కట్టాను చూడు" అంటూ చెయ్యి పట్టుకుని ఒక మూలగా ఉన్న ఇసుకగుట్ట దగ్గరకు తీసికెళ్ళాడు.

రెండంగలా మోకాలి ఎత్తున ఉంది పిచ్చిగూడు. చుట్టూ ప్రహారీగోడలా ఓ జానెడు ఎత్తున ఇసుకగట్టు ఉంది.

"భలే భలే! ఇది నాకిచ్చేస్తే మరి నీకో" సందేహం వెలిబుచ్చింది సుభద్ర.

"ఇది మనిద్దరికి కలిపే మనిద్దరం ఒకటే కదా"

"అవునుకదూ మరిచేపోయాను నా మతిమండ" పెద్ద ఆరిందాలా నెత్తిపైన కొట్టుకుంది

"ఊఁ ఇప్పుడు నువ్వు అచ్చంగా అమ్మలా ఉన్నావు. నేను నాన్నగారి అన్న మాట" లేని మీసాన్ని మెలితిప్పాడు బాలు

సుభద్ర తనివితీరా ఆ పిచ్చిగూడుని చూడనైనా లేదు. యమ ధర్మరాజులా వచ్చాడు జగన్.

గూడుని కాలితో తన్నేసి "ఏమే! ఆ వెధవతో ఆడొద్దని నీకు చెప్పలేదూ? ఈసారి ఆడితే తంతాను జాగ్రత్త. ఒరేయ్ బాలిగా ఇంకోసారి మా చెల్లి జోలికి వచ్చావంటే చంపేస్తాను జాగ్రత్త. తర్జనతో బెదిరించి సుభద్ర జబ్బపట్టుకుని లాక్కు

పోయాడు జగన్.

అన్నగారి చేతిలోంచి విడిపించుకోవాలని గిజగిజలాడుతున్న సుభద్రను విడిపించి ఆ జగన్‌ని మెత్తగా తన్నాలనిపించినా ఇటు తన తండ్రి, అటు అతని తండ్రి తనని ఒళ్ళు హూనం చేస్తారని భయపడి గొణుక్కుంటూ వెళ్ళిపోయాడు బాలు

* * *

"బాలూ"

ఒక్క పరుగులో గుడిసెలోనుంచి బయటికి వచ్చాడు బాలు

"ఈ వేళప్పుడు ఎందుకొచ్చావ్ సుభా? మీ అన్నయ్య చూస్తే చంపేస్తాడు"

"మా అన్నయ్య లేడుగా

"ఎక్కడికి వెళ్ళాడు?"

"ఊరికెళ్ళాడు. అక్కడే ఉండి చదువుకుంటాడట. అక్కడ స్కూల్లో చేర్పించి రావడానికి కూడా వెళ్ళారు నాన్నగారు. హాస్టల్లో ఉంచితే ఎవరిని కొట్టడం తిట్టడం అల్లరి చెయ్యడానికి ఉండడు"

"అయితే మనం ఎంచక్కా రోజూ ఆడుకోవచ్చన్నమాట" తన సంతోషాన్ని వ్యక్తం చేశాడు బాలు

"కుదరదు బాలూ నేను సంగీతం నేర్చుకోవాలి. మా అమ్మ టీచర్ని కుదిర్చింది. స్కూలునుంచి వచ్చాక ఆవిడగారు వస్తుందట."

"మంచిది. నేర్చుకో నాకు సంగీతం అంటే చాల ఇష్టం.

"నిజం" నమ్మలేనట్టు చూసింది సుభద్ర

"అవును సుభా నీ పై ఒట్టు" ఆమె నెత్తిన చెయ్యి పెట్టాడు.

జనాభా పెరిగితే....



చైనా జనాభా విపరీతంగా పెరిగిపోతోంది! మరి అంత అత్యధిక జనాభాతో, ఆ దేశం నిలదొక్కుకోవాలంటే చాలా కష్టపడాలి. అందువల్లే ఈ మధ్యకాలంలో చైనా ఎన్నెన్నో కఠిన నిర్ణయాలు తీసుకుంటోంది! అక్కడితో ఆగక మిలటరీ ఖర్చును తగ్గించడానికి తన సైన్యాన్ని ఐదు మిలియన్లనుండి...నాలుగు మిలియన్లకు తగ్గించేసిందట! అలా చేస్తే తమ ఆర్థిక పరిస్థితి కాస్తన్నా మెరుగుపడుతుందేమోనన్న చైనా తపన ఫలిస్తుందేమో... వేచి చూద్దాం!

—గురు

"అయితే మరి, నేనంటే ఇష్టమన్నావ్?"

"ఆ అవును నువ్వంటే చాలా చాలా ఇష్టం. సంగీతం అంటే ఉత్తుత్తి ఇష్టమే. సుభా ఆ జామకాయ బాగా పండింది. ఓ లక్కొట్టుడు కోసి తెస్తానుండు."

"వద్దు...వద్దు బాలూ మళ్ళీ పడతావు" వారించింది

"మొన్న మీ అన్న తోశాడు కనుక పడ్డాను. ఉట్టిగా ఎందుకు పడతాను" అంటూ చెట్టెక్కి కాయలుకోసి సుభద్ర ఒడిలో పడేశాడు.

కొరికి తిని "అబ్బ! చాలా బాగుంది బాలూ" అంది.

"ఏయ్ దొంగా! అంతా తినేస్యేకు నేనూ వస్తున్నా కొంచెం ఉంచు" దభీమని కిందకి ఉరికేశాడు

"ఛీ ఎంగిలి"

"పరవాలేదులే" ఎంగిలికాయనే కొరుక్కుని తిన్నాడు

"ఒరేయ్ బాలిగా నువ్వు పాసయినావంట్రా" వచ్చి చెప్పాడు గంగన్న.

"సుభా! నేను పాసయినానట' ఆనందం పట్టలేక సుభద్రని గట్టిగా కౌగలించుకొన్నాడు బాలు

"బాలూ! బాలూ! వదులు" ఆ బిగికౌగిల్లో ఊపిరాడక గిలగిల్లాడింది సుభద్ర.

"పై చదువులకోసం పట్నం వెడతాను"

"శెలవుల్లో వస్తూంటావుగా?" అప్పుడే వెడుతున్నట్లు బిక్కమొహం పెట్టింది సుభద్ర

'ఓ నిన్ను చూడకుండా ఉండగలనా? వచ్చేటప్పుడు నీకోసం ఏం తీసుకురాను?"

"నీ ఇష్టం బాలూ!"

"సరేలే వెళ్ళు. నీకు స్కూలుకి టైమవుతోందిగా"

"ఊహూ! నువ్వెళ్ళిపోతావు"

"మళ్ళీ వస్తానుగా"

"మరే మరే...పట్నం వెళ్ళాక నన్ను మరచిపోతావా?"

"ఛ! నిన్నెప్పటికీ మరచిపోను సుభా" సుభద్రను దగ్గరకు తీసుకుని ముద్దు పెట్టుకున్నాడు బాలు.

"ఆహా కాలమా! నవ్వెంతటికయినా తగుదువమ్మా"

నేటి సినిమాలు బూతు సాహిత్యం అన్ని వయస్సుల వారినీ, పండితులు, పామరులు అనే బేధం లేకుండా అందరినీ రెచ్చగొట్టి వదులుతున్నాయి

పట్టుమని పదహారేళ్ళు దాటాయోలేదో, నూనూగు మీసాలు అయినా రాలేదు. ప్రేమ ఒర్లు పదేళ్ళు దాటాయో లేదో ఇంకా వ్యక్తురాలు కాని పిల్లకి ప్రేమ పైత్యం. అసలు ప్రేమంటే ఏమిటో, పెళ్ళంటే ఏమిటో తెలియని ఆ వయసుకి అర్ధంకూడా

తెలియని అమాయకపు పసివాళ్ళు. ఎందుకలా తయారవుతున్నారు? జవాబు తెలియని, చెప్పలేని ప్రశ్న. విధివిలాసం అంతే

* * *

తన గాన పారవశ్యంతో మైమరచిపోయి ఉన్న సుభద్ర ఆ సేపటికి గానీ వాస్తవానికి రాలేక పోయింది లేవబోయి తొడమీద బరువుగా అనిపించడంతో ఆగి చూసి ఆనందంతో ఉక్కిరిబిక్కిరి అయింది. బాలు ఆమె తొడమీద తల పెట్టుకుని పడుకుని ఉన్నాడు.

"బా.. బాలు...నువ్వెప్పుడొచ్చావు?" ఆనందం వల్ల కళ్ళు చెమర్చగా తన చేతులతో అతని తల ఛాతీ చెంపలు స్పృశించసాగింది.

సుభా" ఆమె గుండెల్లో తల దాచుకున్నాడు.

"ఎన్నాళ్ళకి వచ్చావ్? నీ కోసం నేను రోజూ తోటకి వస్తున్నాను తెలుసా?"

"తెలుసు సుభా! తోటలో అడుగు పెట్టగానే నీ గాన మాధుర్యం నన్నలా లాక్కొచ్చింది. పెద్దదానివయ్యావు" అన్నాడు ఆమెను పరిశీలనగా చూస్తూ.


తను వేసుకున్న వల్లెవాటుని చూసుకుని సిగ్గుపడింది ఆమె బుగ్గలు కెంపులయ్యాయి.

"సుభా! మనిద్దరం పెళ్ళెప్పుడు చేసుకుందాం" హఠాత్తుగా అడిగాడు బాలు.

"నీ ఇష్టం"

"నా చదువు అయిపోగానే చేసుకుందాం"

"అలాగే" బుద్ధిగా ఒప్పుకుంది సుభద్ర.



"సుభా నీలో సంతరించుకుంటున్న కొత్త అందాలు దోచుకోమని నన్నిప్పుడే తొందర పెడుతున్నాయి"

"ఛీ పో" దూరంగా తోసేసింది.

ఫక్కున నవ్వాడు బాలు ఆమె కోపం చూసి "ఇదిగో! నీకు నవ్వులాటగా ఉందేమిటి?" అంది

"సారీమేడమ్. మాఫ్ కీజీయే" అభివాదం చేస్తున్నట్లు తల వంచి కొద్దిగా ముందుకి వంగాడు

సుభద్ర కూడా నవ్వేసింది. చెట్టాపట్టాలేసుకుని ఇద్దరూ తోటంతా తిరిగారు.

సెలవులు పూర్తవ్వగానే తిరిగి పట్నం వెళ్ళిపోయాడు బాలు.

రోజూ సంగీతం నేర్చుకోవడం అయిపోయాక తోటలోకి వెళ్ళి కూర్చుని గొంతెత్తి పాడుతూ తన ప్రియుణ్ణి తలుచుకుంటూ కాలక్షేపం చేస్తోంది పదిహేనేళ్ళు అయినా నిండని ముగ్ధ.

బాలు పట్నంలోనే ఒక ధనవంతుల అమ్మాయిని ప్రేమించి పెళ్ళిచేసుకున్నాడు తమతో చెప్పకుండా చేసుకున్నందుకు రామయ్య దంపతులు ఎంతో బాధపడ్డారు

రోజూలాగే ఆ రోజుకూడా తోటలో కూర్చుని తన గొంతువిప్పి పాడింది సుభద్ర చీకటి పడినా ఇంటికి వెళ్ళబుద్ధి కాక అలాగే కూర్చుండిపోయింది దశమి వెన్నెల చల్లగా తాకుతూ ఒళ్ళంతా జలదరింపజేస్తోంది.

గంగన్న వచ్చి రెండుసార్లు "చీకటి పడిపోతోందమ్మాయిగారూ! ఇంటికి పదండి" హెచ్చరించి వెళ్ళాడు. అయినా కదలబుద్ధికాక అలాగే కూర్చుండిపోయింది

చివరకు తానే మరచిపోయి బాలుగురించి ఆలోచిస్తూ కూర్చున్న ఆమె వెనుక నుంచి ఎవరో గట్టిగా పట్టుకోవడంతో కెవ్వున అరవబోయి సాధ్యం కాక ఆగిపోయింది. విడిపించుకోవాలని చేసిన ప్రయత్నాలు విఫలమైపోగా ఊపిరి ఆడక గిజగిజలాడసాగింది

చీకట్లో ఆ మనిషి ఎవరో గుర్తు తెలియడం లేదు. కాని, తనని ఏదో చేసేస్తున్నాడు అరిస్తే గంగన్న వస్తాడు. కానీ, నోరు నొక్కేస్తున్నాడు ఇతనెవరో? నన్నేం చేస్తున్నాడు? అయ్యయ్యో! అదేమిటి? నా జాకెట్టు ఓణీ...లంగా...ఛీ...లోలోపల అసహ్యించుకోవడం. ఏడవడం తప్ప గొంతువిప్పే అవకాశంలేని నిస్సహాయస్థితి చివరికి నిస్సత్తువగా ఆ చేతుల్లో ఒరిగిపోయింది.

తిరిగి సుభద్రకి తెలివి వచ్చేసరికి అక్కడ ఎవరూ లేరు. తన నగ్న శరీరాన్ని చూసుకుని తనే సిగ్గుపడింది. అసహ్యించుకుంది. ఏడిచింది జుట్టుపీక్కుంది కానీ ప్రయోజనం?...శూన్యం. గబగబా బట్టలు కట్టుకుంది. తడబడే అడుగులతో ఇంటికి బయలుదేరింది. ఎప్పటిలా తండ్రి వీధరుగుమీద కూర్చుని చుట్టకాలుస్తూ ఎవరితోనో కబుర్లు చెప్తూంటే తల్లి వంటింట్లో ఏదో పని చూసుకుంటూనో. గడపమీద కొంగు

పరుపుమీద నిద్ర పోతూనో ఉండవనకుంది వేళత్త చూసినా ఏమీ అనదు

అందుకు విరుద్ధంగా ఉంది

పట్నం నుంచి జగన్ భార్య సరోజని, కొడుకుని వెంటబెట్టుకుని వచ్చాడు. తండ్రి కొడుకులు ఒకచోట అత్తా కోడళ్ళు ఒకచోట కూర్చుని కబుర్లు చెప్పుకుంటు న్నారు

వారి నలుగురి దృష్టి నుంచి తప్పించుకుని లోపలకు వెళ్ళడం అసాధ్యం.

అన్నయ్యంటే అంతకోపంగా ఉండే అమ్మ నాన్న ఇప్పుడు వాళ్ళని గుమ్మం లోకి ఎలా రానిచ్చారు? పైగా నవ్వుతూ కబుర్లు చెపుతున్నారు కూడాను అనుకుంది.

"ఇప్పటిదాకా ఎక్కడున్నావ్?" అన్నగారి గొంతు ఖంగుమంది. కాళ్ళ కింద భూమి కంపిస్తున్నట్టు అనిపించింది సుభద్రకి. ఆ భూమి రెండుగా చీలి తనని అందులో ఇముడ్చుకుంటే బాగుండుననిపించింది అది ఆ సీతా మహాసాధ్వికే చెల్లు తనలాంటి హీను రాలికి అంత అదృష్టం కూడానా?

"తోటలోకి వెళ్ళొస్తున్నానన్నయ్యా ఎంతసేపు అయింది మీరొచ్చి" నవ్వుతూ అడిగింది

"వాడి దగ్గరకేనా?"


"నేను తోటలోకి వెళ్ళేది ఎవరికోసమూ కాదు నా కోసం"

"ఆడపిల్ల ఒంటరిగా ఇంత రాత్రిదాకా తిరిగి రావడం పరువు కాదు"

"నీ పెళ్ళితోనే ఈ ఇంటి పరువు మర్యాదలు గోదాట్లో కలిసిపోయాయి"

"ఏమిటే కూస్తున్నావ్?" సుభద్ర చెంప ఛెళ్ళుమంది రౌద్ర రూపం దాల్చాడు జగన్.

"వాడు మగాడు. ఎలా చేసినా ఏం చేసినా చెల్లుతుంది నువ్వాడపిల్లవే. పరువు పోగొట్టుకుంటే రేపొద్దున్న పెళ్ళవ్వదే" ఈసారి రాఘవయ్య గొంతు ఖంగుమంది.



వాతావరణ సూచన

"వాతావరణ పరిస్థితులు బాగా లేకపోవడంవల్ల... ఈ రోజు ప్రసారం కావలసిన వాతావరణ సూచనలు మాకు అందలేదు! అందువల్ల వాటిని ప్రసారం చేయ లేకపోతున్నాం! రేపటికి వాతావరణం మామూలుగా అయితే మీకు వాతావరణ సూచనల్ని...మీకు విన్పించ డానికి ప్రయత్నిస్తాం!"

—జూపిటర్

"పోనీ యండి కాకపోతే నష్టంలేదు" అంది సుభద్ర ఆంత ధైర్యం ఎలా వచ్చిందో ఆమెకే తెలియదు

"ఏం చూసుకునే ఆ మిడిసిపాటు? ఆ పాలేరు వెధవని చూసుకనేనా? ఉండు వాడి అంతు ఏమిటో తేల్చేస్తాను" వడివడిగా అడుగులేసుకుంటూ బయటికి నడుతూ "వెళ్ళు అతను పట్నంలో ఉన్నాడు అక్కడికి వెళ్ళు" అంది.

"ఇందాకా మాతోనేగా వచ్చాడు అప్పుడే ఎందుకు వెడతాడు. నానుంచి అతన్ని కాపాడ్డం నీతరం కాదు" వెళ్ళిపోయాడు జగన్.

అయోమయంగా నిలబడిపోయింది సుభద్ర.

"బాలు వచ్చి చాలాసేపు అయిందా? తను అక్కడే ఉంటుందని తెలుసుగా ఎందుకు రాలేదు? ఒకవేళ వచ్చివుంటే తన అస్వస్థ పరిస్థితిని చూసి అసహ్యించుకొని తిరిగి వెళ్ళిపోయాడా? అంతా అయిపోయింది తనిప్పుడేం చెయ్యాలి? ఎవరితో చెప్పుకోవాలి? అసలు ఏమని చెప్పుకోవాలి?" నిలబడలేక లోపలికి పరుగెత్తింది సుభద్ర

తోటకి వెళ్ళిన జగన్ బయటనుంచే "బలరామ్" గట్టిగా పిలిచాడు

"ఓ నువ్వా జగన్? ఇంతకు ముందేగా ఇంటికి వెళ్ళావ్? ఇప్పుడే వచ్చావేమిటి? నాతో ఏమైనా పనుందా?"

"అవును ఉందిరా రాస్కెల్" అంటూ ఆవేశంతో చెయ్యి ఎత్తాడు

ఒక్కక్షణం ఆలస్యం అయితే ఏం జరిగేదో గానీ మెరుపులా బలరామ్ ఆచేతిని గట్టిగా పట్టుకుని "జగన్! నీకంటే చేవ ఉంది నా కండల్లో. ఒక దెబ్బ కొడితే మీ ఇంటిదాకా వెళ్ళి పడతావు నాతప్పు ఏమిటో చెప్పి అప్పుడు పోట్లాటకి సిద్ధపడు" అన్నాడు శాంతంగానే.

"ఇంతవరకూ నా చెల్లెలితో కులికింది చాలక నాకే నీతులు బోధిస్తున్నావా?"

"అరె! సుభద్ర ఇంతదాకా ఈ తోటలోనే ఉందా? నాకు తెలియదే!"

"ఈ నంగనాచి వేషాలు నా దగ్గర కాదురా కుక్కా"

"జగన్! మాటలు తిన్నగా రానీ మాటకి మాట దెబ్బకిదెబ్బ సిద్ధాంతం కాదు నాది మర్యాదగా వెనక్కి నడు లేకపోతే నా సిద్ధాంతాన్ని కూడా మరిచి కాల్వలో తొక్కి నిన్ను ఎముకలు కూడా దొరక్కుండా చితక్కొడతాను"

"ఒరే బాలిగా' ఆగరా చినబాబుగారిని ఏమీ చెయ్యకురా" బ్రతిమాలసాగారు మల్లమ్మ గంగన్నలు

"గంగన్నా! ఇన్నాళ్ళు మా ఉప్పుతిన్నానన్న విశ్వాసం వుంటే నీ కొడుకుని తీసుకుని తక్షణం ఈ ఊరునుంచి వెళ్ళిపో లేదా ఏదో దొంగకేసు బనాయించి మీ ముగ్గుర్నీ జైల్లో తోయిస్తాను ప్రాణాలు తీయిస్తాను"

"జగన్! నువ్వేకాదు, నీతల్లో జేజెమ్మ దిగొచ్చినా నన్నేమీ చెయ్యలేరు తెలుసా?"



"పోనీ యండి కాకపోతే నష్టంలేదు" అంది సుభద్ర. అంత ధైర్యం ఎలా వచ్చిందో ఆమెకే తెలీగాదు.

"ఏం చూసుకునే ఆ మిడిసిపాటు? ఆ పొలేరు వెధవని చూసుకునేనా? ఉండు వాడి అంతు ఏమిటో తేల్చేస్తాను" వడివడిగా అడుగులేసుకుంటూ బయటికి నడుతూ "వెళు, అతను పట్నంలో ఉన్నాడు అక్కడికి వెళ్ళు" అంది.

"ఇందాకా మాతోనేగా వచ్చాడు అప్పుడే ఎందుకు వెడతాడు. నానుంచి అతన్ని కాపాడ్డం నీతరం కాదు" వెళ్ళిపోయాడు జగన్.

అయోమయంగా నిలబడిపోయింది సుభద్ర.

"బాలు వచ్చి చాలాసేపు అయిందా? తను అక్కడే ఉంటుందని తెలుసుగా ఎందుకు రాలేదు? ఒకవేళ వచ్చివుంటే తన అస్తవ్యస్త పరిస్థితిని చూసి అసహించుకొని తిరిగి వెళ్ళిపోయాడా? అంతా అయిపోయింది తనిప్పుడేం చెయ్యాలి? ఎవరితో చెప్పుకోవాలి? అసలు ఏమని చెప్పుకోవాలి?" నిలబడలేక లోపలికి పరుగెత్తింది సుభద్ర

తోటకి వెళ్ళిన జగన్ బయటనుంచే "బలరామ్" గట్టిగా పిలిచాడు

ఓ నువ్వా జగన్? ఇంతకు ముందేగా ఇంటికి వెళ్ళావ్? ఇప్పుడే వచ్చావేమిటి? నాతో ఏదైనా పనుందా?"

"అవును ఉందిరా రాస్కెల్" అంటూ ఆవేశంతో చెయ్యి ఎత్తాడు

ఒక్క క్షణం ఆలస్యం అయితే ఏం జరిగేదో గానీ మెరుపులా బలరామ్ ఆ చేతిని గట్టిగా పట్టుకుని "జగన్! నీకంటే చేవ ఉంది నా కండల్లో. ఒక దెబ్బ కొడితే మీ ఇంటిదాకా వెళ్ళి పడతావు నా తప్పు ఏమిటో చెప్పి అప్పుడు పోట్లాటకి సిద్ధపడు" అన్నాడు శాంతంగానే.

"ఇంతవరకూ నా చెల్లెలితో కులికింది చాలక నాకే నీతులు బోధిస్తున్నావా?"

"అరె! సుభద్ర ఇంతదాకా ఈ తోటలోనే ఉందా? నాకు తెలియదే!"

"ఈ నంగనాచి వేషాలు నా దగ్గర కాదురా కుక్కా"

"జగన్! మాటలు తిన్నగా రానీ మాటకి మాట దెబ్బకిదెబ్బ సిద్ధాంతం కాదు నాది మర్యాదగా వెనక్కి నడు లేకపోతే నా సిద్ధాంతాన్ని కూడా మరిచి కాళ్ళలో తొక్కి నిన్ను ఎముకలు కూడా దొరక్కుండా చితక్కొడతాను"

"ఒరే బాలిగా ' ఆగరా చినబాబుగారిని ఏమీ చెయ్యకురా" బ్రతిమాలసాగారు మల్లమ్మ గంగన్నలు

"గంగన్నా! ఇన్నాళ్ళు మా ఉప్పుతిన్నానన్న విశ్వాసం వుంటే నీ కొడుకుని తీసుకుని తక్షణం ఈ ఊరునుంచి వెళ్ళిపో లేదా ఏదో దొంగకేసు బనాయించి మీ ముగ్గుర్నీ జైల్లో తోయిస్తాను ప్రాణాలు తీయిస్తాను"

"జగన్! నువ్వేకాదు, నీ తాతల్లో జేజెమ్మ దిగొచ్చినా నన్నేమీ చెయ్యలేరు తెలుసా?"



బలరామ్ ఓరకంట చూసి చూసి జగన్‌కి నవ్వు వస్తోంది. అయినా వారిముందు బింకం నటిస్తూ

"గంగన్నా! ఆలోచించుకో. ఈ ఊరువిడిచి వెళ్ళిపోతావో, జైలుకి వెళతావో తేల్చుకో. మళ్ళీ నా కంటపడితే ప్రాణాలతో మిగలరు మీరు" హెచ్చరించి గంగరాజు వెళ్ళిపోయాడు.

"నాన్నా! వాడికి భయపడి మనం ఊరువిడిచి ఎందుకు వెళ్ళిపోవాలి? వాళ్ళ తాతగారిసొమ్మా ఈ ఊరు?" ప్రయాణపు ఏర్పాట్లు మొదలుపెడుతున్న తండ్రిని వారించాడు బలరామ్.

"ఒరేయ్! ఈ గంగన్న మాటంటే మాటే"

"ఆహా! నామీద ఎన్నో ఆశలు పెట్టుకున్న సుభద్రని వదిలి రాలేను నాన్నా. ఆమెను ఈ తోడేళ్ళమధ్య వదిలిపెట్టిపోవడానికి నాకు మనస్కరించడం లేదు నాన్నా."

"తోడేళ్ళు అయినా, గుంటనక్కలు అయినా వాళ్ళు ఆమె కన్నవాళ్ళు ఏమి చేసుకున్నా వాళ్ళిష్టం. కాదనే హక్కు మనకి లేదు. నీకు తల్లి తండ్రి కావాలనుకుంటే మాతో బయలుదేరు. ఆ అమ్మాయిగారే కావాలనుకుంటే... అమ్మాయిగారే కావాలనుకుంటే తెల్లారేసరికి మా శవాలు వాగులో తేలుతుంటాయి మళ్ళీ! మూటా ముల్లె సర్దెయ్యి" అన్నాడు గంగన్న.

అతని భయం అతనిది. గొప్పవాళ్ళు తలుచుకుంటే ఏమయినా చెయ్యగలరు. తన ఒక్కగానొక్క కొడుకు వారి పౌరుషానికి, పట్టుదలకి, కోపానికి బలియిపోతాడేమోనని అతని భయం, ఆరాటం. రెక్కల్లో సత్తువుంది. ఎక్కడో అక్కడ బ్రతకలేకపోమన్న విశ్వాసం ఉంది. అందుకే నిలుచున్న ఫళంగా ప్రయాణం అంటూ తొందర పడుతున్నాడు.

"నన్ను క్షమించు సుభద్రా. చూస్తూ చూస్తూ అమ్మానాన్నల ప్రాణాలను వాగుకి అర్పించలేను" అనుకుని ఆలోచనారహితుడై తల్లిదండ్రుల వెంట నడిచాడు బలరామ్.

* * *

"అయ్యో! చూశావా? నాకిష్టం లేదు మొర్రో అంటున్నా వినక పెళ్ళి ముహూర్తం పెట్టించుకు రావడానికి వెళ్ళారు" మేనత్త సుందరమ్మ ఒడిలో వాలి వెక్కి వెక్కి ఏడుస్తోంది సుభద్ర.

చిన్నప్పుడే భర్త చనిపోతే అన్నగారి పంచన ఉంటూ రోజులు వెళ్ళదీసుకుంటోంది సుందరమ్మ.

జగన్ దుడుకువాడని అతన్ని చేరదీసేది కాదు. సుభద్రను మాత్రం చేరదీసి నెత్తికెక్కించుకునేది. "నీగారంతో అది మరీ మొండిగా తయారౌతోందమ్మా" అని వదినగారు నిందమోపుతున్నా లెక్కచేసేది కాదు.

"ఊరుకోమ్మా వాళ్ళలా చెప్తే అలాగే చెయ్యి. ఎదిరించి చెయ్యగలిగిందేముంది?

ఆ పనిక వస్తోన్నట్టుంది లేచి ముఖం కడుక్కో"

"ఊరికొకర్తి బాడీగార్డు" విసుక్కుంది సుభద్ర.

"అవునమ్మా ఒక్కగానొక్క కూతురివని జాలయినా లేదు మీ నాన్నకి. అసలే కఠినాత్ముడు ఇప్పుడు మరీ కర్కోటకుడయిపోయాడు"

"ఆయనకి నాకంటే పరువే ముఖ్యం అత్తయ్యా. ఆ రోజు నిజంగా బావ వచ్చినట్లు నాకు తెలియనే తెలియదు అనవసరంగా అతన్ని తిట్టి పంపించేశాడు అన్నయ్య"

"పోనీలేమ్మా ఊరుకో"

"ఏం చేస్తున్నావు సుభద్రా?" లోపలికొచ్చింది సరోజ.

"ఏమీ లేదు వదినా. ఏమన్నా పనుందా?

"పనేం లేదులే అలా ఉన్నావేం?"

"తలనొప్పిగా ఉంది వదినా బాబూ ఇంకా నిద్ర లేవలేదా?" మాట మార్చే ప్రయత్నం చేసింది సుభద్ర

"లేవలేదులే. పెళ్ళికూతురివి నవ్వుతూ తుళ్ళుతూ ఉండాల్సిన దానివి అలా తల పట్టుకుని కూర్చున్నావేమిటి?"

"ఒంట్లో బాగా లేకపోతే ఎలా నవ్వమంటావు? ఎలా గంతులేయమంటావు వదినా" బలవంతంగా నవ్వింది. కణతలు నొక్కుకోసాగింది.

"ఒంట్లో బాగాలేదా? మనసులో బాగాలేదా?" విలాసంగా తలుపుకి ఆనుకుని నిలబడింది సరోజ.

"నువ్వేలా అనుకున్నా సరే. నేను చెప్పాల్సింది చెప్పాను" విసురుగా తల



గుర్రాలకు గిరాకీ!

ఒకప్పుడు గుర్రాలకి ఎంతో గిరాకీ ఉండేది. రాజులయినా వ్యూహాధికారులయినా, ఓవరకు సిపాయిలయినా.. గుర్రాల్నే వాడేవారు. మరి నేడో!...విజ్ఞాన సాంకేతిక రంగాల ప్రగతిలో మనం గుర్రాలను మర్చిపోయే స్థితికి వచ్చాం కానీ పెట్రోలు రేట్లు విపరీతంగా పెరుగుతున్న ఈ రోజుల్లో...మనం ప్రత్యామ్నాయ ఇంధనాలకోసం ప్రయత్నిస్తున్నాం అయితే పంజాబ్ ప్రభుత్వం మాత్రం ఇకనుండి గుర్రాలకి గిరాకీని పెంచేస్తోంది! పోలీస్ కమీషనర్లు, రెవెన్యూ అధికార్లు ఇకనుండి గుర్రపు బండ్లమీదే తిరుగుతూ తమ పనులను పూర్తి చేసుకోవాలని పంజాబ్ ప్రభుత్వం ఉత్తర్వును కూడా జారీ చేసిందట! అంటే ఇకనుండి గుర్రాల రేట్లుకూడా ఆకాశంలోనే విహరిస్తాయన్నమాట! శుభం!

—గురు

తిప్పుకుంది సుభద్ర

"ఓ యబ్బో! ఆ నౌకరు వెధవకోసం..."

"వదనా! కొంచెం మర్యాదగా మాట్లాడటం నేర్చుకుంటే మంచిది" కోపంగా అంది సుభద్ర

"ఆహా! ఎంత పౌరుషం! మీ వాళ్ళందరినీ ఎదిరించి వాడినే కట్టుకోలేకపోయావా?"

"హుం ఇప్పుడు మాత్రం మీరు తెచ్చినవాడిని కట్టుకుంటానని అనుకోవద్దు ఆ చవటని కట్టుకునే కంటే ఏ నదిలోనైనా దూకి చస్తే నయం" కసిగా అంది సుభద్ర.

"సుభా! ఎందుకమ్మా అనవసరం మాటలు? ఎలా జరిగేది అలా జరుగుతుంది. సరోజా! అసలే మనసు చెదిరి ఉంది అది ఇంకా ఎందుకమ్మా బాధపెడతావు" వారలా వాదించుకుంటూ ఉంటే చూస్తూ ఊరుకోలేక కల్పించుకుంది సుందరమ్మ

"మీరూ మీరూ బాగానే ఉంటారు. మధ్యలో నేనేమైనా అంటే తప్పు" అనుకుంటూ విసవిసా వెళ్ళిపోయింది సరోజ

"చావటానికి కూడా వీల్లేదు. నేనేం చేసేనత్తయ్యా" సుందరమ్మ ఒడిలో తల దాచుకుని వెక్కి ఏడిచింది

"చచ్చి సాధించేదేమిటి తల్లీ అలా అనుకుంటే మీ మావయ్య పోగానే నేనూ చావవలసినదే కదా

"అత్తయ్యా!"

"అవునమ్మా ఈ జీవితం ఒకరికోసం కాదమ్మా ఎవరి జీవితం వారిదే విధి లిఖితం తప్పదమ్మా దాని విషపుకోరల బారినుంచి తప్పించుకుని పారిపోవడం మహామహులకు కూడా సాధ్యం కాని పని బాధపడి, ఏడిచి ప్రయోజనం లేదు పరిష్కార మార్గం ఏదైనా ఉందేమో ఆలోచించుకోవాలి అంతేనమ్మా"

"పిన్నిగారూ! సుభద్రా! కొంప మునిగింది" ఏడుస్తూ పరుగెత్తుకొచ్చింది సరోజ

"ఏమైంది వదనా ఏమైందమ్మా"

"మనవాళ్ళు వస్తున్న కారుకి ఏక్సిడెంటు అయిందట...పిన్నిగారూ! నాకేదో భయంగా ఉందండీ

గుమ్మంలో టాక్సీ ఆగిన చప్పుడుకి ముగ్గురూ బయటికి వచ్చారు

"ఏమైంది బాబూ!" టాక్సీ దిగుతున్న వారినడిగింది సుందరమ్మ అదుర్దాగా.

"మీరేం కంగారు పడకండమ్మా" అంటూనే టాక్సీలో నుంచి మూడు శవాల్ని తీసి వరండామీద పడుకోబెట్టారు

"ఓరి దేముడోయ్! పెళ్ళి ముహూర్తం పెట్టించుకొస్తామని చావుకొని తెచ్చుకున్నారట్రోయ్" అన్నగారి శవం దగ్గర చేరి భోరున ఏడవసాగింది సుందరమ్మ.

"అమ్మా మీరు చెప్పినట్లే చేసాను నను ఒంటరిగా వదిలిపోయారండమ్మా" తల్లి పాదాలమీద వాలిపోయింది సుభద్ర

"ఏమండీ ఎన్ని జన్మలైనా మనది విడిపోని బంధం అని చెప్పి నన్నిలా అర్థాంతరంగా వదిలేసి ఎలా వెళ్ళారండి" దీర్ఘాలు తీస్తూ సాగింది సరోజ

"బాధపడకండమ్మా బాధపడి ప్రయోజనం లేదు పెద్దవారు మీరు ధైర్యం తెచ్చుకుని ఆ పిల్లలిద్దరినీ ఓదార్చాలి" వచ్చినవారిలో ఒకతను సుందరమ్మతో అన్నాడు.

"అమ్మా! తెలియజేయవలసిన వారెవరైనా ఉంటే చెప్పండి. కబురు పంపిస్తాం" అన్నారొకరు.

"మాకింకెవరూ దిక్కు లేరు నాయనోయ్ మీరే అన్నీ చూడాలి ఆడవాళ్ళం మావల్ల ఏమవుతుంది బాబూ" అంది ఏడుస్తూనే.


"అలాగేలెండి మీరు బాధ పడకండి మరి రాఘవయ్యగారి ఉప్పు తిని బ్రతికిన వాళ్ళం ఈమాత్రం సహాయం చెయ్యమా?" అంటూ నడుము బిగించారు

అన్నీ యాంత్రికంగా జరిగిపోయాయి

అంత ఇంట్లో ముగ్గురూ తలో మూలా బిక్కుబిక్కుమంటూ కాలక్షేపం చేస్తున్నారు పెత్తనమంతా సరోజ చేజిక్కించుకుంది

పైగా తనకిష్టంలేని సంబంధం చేస్తున్నారు కనుక సుభద్రే వారి చావుని కోరుకుందని, ఆమె కోరిక నిజమయ్యిందని సుభద్రను సాధించడం మొదలుపెట్టింది

"వదినా! వాళ్ళు నాకిష్టంలేని పెళ్ళి తలపెట్టినమాట నిజమేకానీ, అది తప్పి చుకో



డానికి తల్లిదండ్రుల, అన్నగారి చావు కోరుకునేంత దుర్మార్గురాలను కాను. నోటికొచ్చినట్లు వాగడం గొప్పకాదు" అంది సుభద్ర.

"తనవాళ్ళందరూ వచ్చి, తనొక్కత్తే ఉండాలని ఏ ఆడదీ కోరకోదమ్మా" అంది సుందరమ్మ.

"అనండనండి ఎలాగైనా మీరూ మీరూ ఒకటే! నేనేగా పరాయిదాన్ని" అమాత్రానికే ఏడుపొచ్చేస్తోంది సరోజకి.

"తన పర అనేది మనం అనుకోవడంలో వుందమ్మా! పోనీలే, ఎందుకొచ్చిన వాదనలు? అసలే వట్టిమనిషివి కాదు. అనవసరంగా హైరానపడక విశ్రాంతి తీసుకో!" అంది సుందరమ్మ అభిమానాన్ని ఒలకబోస్తూ. అక్కడినుంచి వెళ్ళిపోయింది సరోజ.

* * *

ఆ రాత్రంతా నిద్రపట్టలేదు సుభద్రకి. మెల్లిగా లేచి పెరట్లోకి వెళ్ళింది. ఎంత ప్రయత్నించినా తన మనస్సులో శిల్పంవేసుకున్న బాలు రూపం చెక్కుచెదరడంలేదు. మసక వెలుతురులో వెతుక్కుంటూ బావిదగ్గరకు వెళ్ళింది.

"బాలూ! ఈ జన్మలో నీదాన్ని కాలేకపోయినా వచ్చే జన్మలోనైనా నీదాన్ని కావాలన్న కోరికతో చచ్చిపోతున్నాను. ఒకవేళ నువ్వెక్కడున్నావో తెలిసినా, నువ్వు వచ్చి నన్ను పెళ్ళాడడానికి సిద్ధపడినా ఈ అపవిత్రమైన శరీరాన్ని నీకు అర్పించలేను. నీది కాని బిడ్డకు నిన్ను తండ్రిని చెయ్యలేను. అందుకే..." చెంప ఛెళ్ళుమనడంతో ఉలిక్కిపడి చూసి "వదినా!" అంది.

"నామీద కోపంతో నువ్వు చావడమెందుకు? లోపలికి పద!"

"నీమీద నాకేమీ కోపంలేదు వదినా! నామీద నాకే అసహ్యం. నీకు పుణ్యం వుంటుంది లోపలికి వెళ్ళు వదినా. అత్తయ్యా లేస్తే కష్టం" బతిమాలింది సుభద్ర.

"చీ చీ! తన ముద్దుల మేనకోడలు ధైర్యసాహసాలకి ఉబ్బితబ్బిబ్బయిపోతారు" సుభద్ర చేతిని గట్టిగా పట్టుకుని "పిన్నిగారూ, పిన్నిగారూ! ఒకసారిలా పెరట్లోకి రండి" అరిచింది.

"ఏమిటమ్మా! ఏమైంది?" ఆదుర్దాగా లేచి వచ్చింది సుందరమ్మ.

"ఇదిగో! మీ మేనకోడల్ని చావనిచ్చుకుంటారా, కాపాడుకుంటారో మీ యిష్టం" సుభద్రని సుందరమ్మమీదకు తోసింది.

"ఏమిటే యిది?"

"నేను రావడం ఒక్కక్షణం ఆలస్యమయి వుంటే నూతిలో దూకేది"

"ఎంత పనిచేశావే నా తల్లి, ముందు లోపలికి పద... సరోజమ్మా! ఈరోజు ఒక రెండు ప్రాణాన్ని కాపాడేవమ్మా"

"లోపలికి పదండి. ఇకముందిలా జరక్కుండా బుద్ధిచెప్పండి" లోపలికెళ్ళిపోయింది సరోజ.

తమ గదిలోకి వచ్చాక తలుపులు మూసి. "సుధా! నువ్వు కూడా నన్ను ఒంటరిగా వదిలిపోవాలనుకుంటున్నావేమిటే? నువ్వుకూడా దూరమైతే నేనెవరికోసం బ్రతకాలమ్మా! అందరినీ పోగొట్టుకుని కూడా ఇంకా ఇలా బతికి వున్నానంటే అది నీకోసమేనే తల్లీ! అయితే మనం ఇద్దరం కలిసే చద్దాం" అంది సుందరమ్మ.

"అంతమాట అనకత్తయ్యా! నా పరిస్థితి తెలిస్తే నువ్విలా అనవు. నువ్వే స్వయంగా నరికి పోగులుపోస్తావు" ముఖం పక్కకి తిప్పుకుంది.


"ఏమైందమ్మా?"

"అత్తయ్యా! నాకు...నేను...త...తల్లిని కాబోతున్నాను" గడగడా వణుకుతూ అంది.

"సుధా! వాడు...ఆ...బాలనాగాడేనా?"

"కాదత్తయ్యా! ఆరోజు నేను ఏదో ఆలోచిస్తూ తోటలో చాలాసేపు కూర్చుండిపోయాను. బాగా చీకటి పడిపోయింది. గంగన్న వచ్చి రెండుసార్లు హెచ్చరించాడు ఇంటికెళ్ళిపోండమ్మగారూ అని. నా ఆలోచనలు అతని మాటలు బుర్రకెక్కనివ్వలేదు. హఠాత్తుగా వెనకనుంచి ఎవరో వచ్చి నా నోరు నొక్కి కదలకుండా గట్టిగా పట్టుకున్నాడు. ఎంత పెనుగులాడినా విడిపించుకోలేకపోయాను భల్లూకపు పట్టుని. ఆ కబంధహస్తాల్లో ఊపిరాడక గిజగిజలాడాను. తెలివితప్పి ఆ చేతుల్లో వాలిపోయాను చివరికి.

ఎవరో నన్నేదో చేసేస్తున్నారు. ఎవరో, ఏం చేస్తున్నారో మాత్రం తెలుసుకోలేకపోయాను. గట్టిగా అరవాలన్న ధ్యాస, ఓపిక రెండూ లేవు. అత్తయ్యా! నాకు మెలకువ వచ్చి చూసేసరికి ఎవరూ లేరు. నేను-నేను-నగ్నంగా నేల మీద పడివున్నాను. ఒళ్ళంతా అసహ్యంగా, చీదరగా అనిపించింది. నన్ను నేనే మరచిపోయిన ఆ అయో



ఫిర్యాదు

ఆ షాపులోకి వచ్చిన ప్రతి వెయ్యవ కస్టమర్‌నూ తాము సమర్పించే టివి ప్రోగ్రామ్‌లో తమ షాపుమీద అభిప్రాయాల్ని తెలియజేయడానికి ఆహ్వానించడం ఆ షాపుకు ఆనవాయితీ!

ఈసారి ఆ అదృష్టం సర్వేశంకి దక్కింది.

"మా షాపు గురించి మీ అభిప్రాయం ఏమిటి"ని అడిగాడు షాపు మానేజరు

"పరమ చెత్తషాపు మీది! అసలు నేను వచ్చింది... మీ షాపుమీద టీవీలో ఫిర్యాదు చెయ్యడానికే!" బదులిచ్చాడు సర్వేశం.

—జూపిటర్

మయావస్థలో ఎలాగో ఇల్లు చేరాను అన్నయ్యా వెళ్ళి అనవసరంగా బాలుని ఊరు నుంచి తరిమేసి వచ్చాడు. నిజంగా ఈ విషయంలో అతనికేమి సంబంధం లేదత్తయ్యా. అపోహతో మనం ఈ శరీరాన్ని బాలుకే కాదు మరెవరికీ అర్పించి ద్రోహం చెయ్యలే తయా నన్ను చావనీ అత్తయ్యా!"

"చచ్చి ఏం సాధిస్తావే తల్లీ. మీ వదినకే విషయం తెలిస్తే బ్రతకనివ్వదు. నాలుగురోజులాగి మనం తీర్థయాత్రలకి వెడదాం. ఆ పిండం బయట పడేవరకూ అక్కడా అక్కడా కాలక్షేపం చేద్దాం."

"మరి, ఆ తరువాత..."

"అప్పుడే ఆలోచించుకోవచ్చులే"

"నీ ఇష్టం. నువ్వెలా చెబితే అలా చేస్తాను. కానీ, వదిన ఒక్కర్తీ..."

"సుభా! నీ మంచిచెడ్డలు దానికి అక్కరలేనప్పుడు దాని గురించిన ఆలోచన నీకెందుకమ్మా. ఆ పిల్లాడితో పుట్టబోయే బిడ్డతో ఎలాగో కాలక్షేపం చేస్తుంది. అవసరం అయితే ఆదుకోడానికి పుట్టింటివారున్నారు. కలలో కూడా చావడానికి ప్రయత్నించనని మాటివ్వమ్మా."

"అలాగే అత్తయ్యా నువ్వెలా చెబితే అలాగే చేస్తాను"

"సరే ఇంక హాయిగా పడుకో" సుభద్రమీద చెయ్యేసి పడుకుంది సుందరమ్మ.

* * *

"ఇప్పుడు మీకొచ్చిన కష్టం ఏమిటని దేశాలు పట్టి పోతామంటున్నారు ఉన్న డబ్బు తగలబెట్టడానికా?"

"కాస్త నాలుగుచోట్ల తిరిగితే దానిమనసు కుదుటపడుతుందేమోనని. అదికాక ఆ బాలుగాడికోసం ఏడిచి చస్తూందిగా వాడెక్కడైనా కనిపిస్తే వదిలేసి వచ్చేస్తాను దీన్ని. నీకూ నాకూ కూడా బాధ ఉండదు" ముందరికాళ్ళకి బంధం వేసింది సుందరమ్మ.

"ఇంకేం కనిపిస్తాడు? ఎప్పుడో చచ్చిఉంటాడు" కోపం తెచ్చుకుంటే మొదటికే మోసం వస్తుందని "పోనీయ్ వదినా! ఎప్పుడో ఒకప్పుడు అందరూ చచ్చేవారే కాస్త ముందు వెనక. అంతే" అంది సుభద్ర

"వినకపోతే నాకేం? మీ బావేదో మీరు చావండి" తన గదిలోకి వెళ్ళిపోయింది సరోజ

చెప్పి కొంత. చెప్పక కొంత డబ్బు, ఇద్దరివీ నగలు మూట గట్టుకున్నారు. అతి జాగ్రత్తగా బట్టలు ఇద్దరివీ చెరొక సూట్ కేస్‌లోను సర్దుకున్నారు.

ఎంత కాదనుకున్నా అనుబంధాలు పోవుగా.

చమర్చిన కళ్ళతో "సుభద్రా! పోయినవాళ్ళు పోనేపోయారు. మీరు కూడా నన్ను ఒంటరిదాన్ని చేసి వెడుతున్నారు" అంది సరోజ

"ఒంటరిగా ఉండటం ఎందుకు వదినా? ఈ ఐదారునెలలుపోతే పసిబిడ్డతో నీకు

బోలెడంత కాలక్షేపం. అంతవరకూ బాబు ఉండనే ఉన్నాడు. యింకా తోచకపోతే ఆగిపోయిన చదువు కంటిన్యూ చెయ్యి."

"మీ సలహా సానుభూతులు నాకు అక్కరలేదు. మీరెళ్ళండి. నా ఏడుపేదో నేను ఏడుస్తాను. కానీ, మళ్ళీ రాకండి."

"సరే వదినా. రా. అత్తయ్యా" మేనత్త వెంట బయలుదేరింది సుభద్ర.

ఇద్దరూ కలిసి ఎన్నో ఊళ్ళు తిరిగారు. తీర్థయాత్రలు సేవించారు. చివరకు ఒక మారుమూల కుగ్రామం చేరుకున్నారు.

సుభద్రకు నెలలు నిండాయి. ఆ ఊరి ప్రజలకు ఏవో కల్లబొల్లి కబుర్లు చెప్పి తమ పబ్బం గడుపుకున్నారు. సుభద్రకు ఆడపిల్ల పుట్టింది. మూడో నెల నిండాక ఆ గ్రామ ప్రజలకు తమ కృతజ్ఞతలు చెప్పుకుని తిరుగు ప్రయాణం అయ్యారు.

"అత్తయ్యా! యింటికా?" భయంగా అడిగింది.

"కాదమ్మా. అక్కడమాత్రం మనకోసం ఎదురుచూసేవారు ఎవరున్నారు కనక? మీ వదిన రావద్దని చెప్పనే చెప్పిందికదా!"

"[illegible]వున త్తయ్యా"

"సుభా! నువ్వు బాధపడినా మరోమాట చెప్పదల్చుకున్నాను. ఈ పాప నీ కూతురు అని ఎవరికీ చెప్పకు. చెల్లెలని చెప్పు తెలిసిందా?"

"అత్తయ్యా!" పాపను గుండెల్లోకి పొదువుకుంది.

"సుభా! నీ బాధ నాకు తెలుసమ్మా. కానీ. తండ్రి ఎవరో తెలియని పాప అంటే [illegible]కీ చులకనే. పెళ్ళికాని తల్లివని తెలిస్తే చెడిపోయినదానిగ జమకడతారు



చెట్లు చేసే సేవ

మీ దొడ్లో వేపచెట్టుగానీ, చింత చెట్టుగానీ ఉందా? ఒకవేళ ఉంటే మీరు అదృష్టవంతులే! ఏమిటంటారా? ఈనాడు అతిదారుణంగా పెరిగిపోతున్న కాలుష్యానికి ఈ రెండు చెట్లూ విరుగుడు. అని లక్నోలోని టాక్సికలాజికల్ రీసెర్చి సెంటర్, నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ బొటానికల్ రీసెర్చి సంస్థలకు చెందిన శాస్త్రవేత్తలు ఈ మధ్య వెల్లడించారు. వాతావరణంలోని విషవాయువుల్ని ఈ చెట్ల ఆకులు పీల్చుకొంటాయనీ అంతేకాక మనల్ని ఇబ్బంది పెట్టే దుమ్ముకూడా ఈ చెట్ల ఆకుల మీద స్థావరాన్ని ఏర్పరుచుకొని కాలుష్యాన్ని ఈ రెండు చెట్లూ బెదరిస్తున్నాయనీ ఈ శాస్త్రవేత్తలు చెబుతున్నారు. మరి మనమంతా కూడా ఈ చెట్లను పెంచేద్దాం!

– గురు

నిన్ను నేను బిడ్డల్ని కననివాణ్ని అయినా కన్నతల్లి మనసు ఎటువంటిదో నాకు తెలుసు. తల్లీ బిడ్డల్ని వేరుచేసేంత దుర్మార్గురాలను కాదమ్మా నేను!"

"అత్తయ్యా! అలా మాట్లాడకు. నువ్వు కన్నబిడ్డని కాకపోయినా అంతకంటే ఎక్కువగా ఆదరించి నీ కడుపులో దాచుకున్నావు. వచ్చే జన్మ అంటూ ఉంటే నీ బిడ్డగా పుట్టించమని ఆ భగవంతుణ్ణి వేడుకుంటున్నాను. ఎలా పిలిస్తే ఏమిటి నా పాప నా దగ్గరే ఉంటుంది కదా!"

ఏ ప్రేమయినా లేకపోయినా, అందుకు కారకులెవరో తెలియకపోయినా తన రక్తంలో రక్తం, తన ప్రాణంలో ప్రాణం పంచుకుని పుట్టిన ఆ బిడ్డ మీద అంతులేని మమకారం ఏర్పడింది సుభద్రకి. ఆ పాపకి దూరమైన ఒక్క క్షణంకూడా భరించలేనన్న స్థితికి వచ్చింది.

"అలా ధైర్యం తప్పుకోవమ్మా. జరిగినదాని గురించి ఆలోచించడం మానెయ్యి. నలుగురిలో పలాకీగా నవ్వుతూ కాలక్షేపం చెయ్యడం నేర్చుకో. ఎదుటివారికి ఏమాత్రం అనుమానం రాకుండా ప్రవర్తించు"

"అలాగే అత్తయ్యా"

ఇద్దరూ సామర్లకోటలో దిగిపోయి, హైదరాబాదువెళ్ళే ట్రైను ఎక్కారు. హైదరాబాదులో బండిదిగాక 'అత్తయ్యా' పాపనెత్తుకుని సామానుతో వెయిటింగ్ రూములో కూర్చో, నేనలా వెళ్ళి ఉండడానికి రూము దొరుకుతుందేమో చూసివస్తాను.

"అలాగేనమ్మా జాగ్రత్తగా వెళ్ళు కొత్తచోటు"

"ఏం ఫరవాలేదులే" అంటూ వెళ్ళి అప్పటంతా కాళ్ళరిగేటట్లు తిరిగింది. సిటీలో అద్దెయిళ్ళు తేలిగ్గా దొరుకుతున్నాయి కనుకనా?

అలా రెండురోజులపాటు తిరిగి ఒక చిన్న గది సంపాదించింది. ప్రస్తుతానికి ఆధారం దొరికిందికదాని సంతోషించి అడ్వాన్సు ఇచ్చి మరీ వచ్చింది.

రిక్షాలు మాట్లాడుకుని ఇంటికి వచ్చారు.

ఇంటి యజమానులు ఒంటరి ఆడవాళ్ళు. కొత్తవాళ్ళు కదా అని ఎంతో సహాయ సానుభూతులు అందించారు.

తమవద్దవున్న కొద్దిపాటి సామానుతో భోజనాలు అయ్యాయనిపించారు.

"అత్తయ్యా! ఇక డబ్బంతా అయిపోయింది. నగలు అమ్మితేగాని ఒక్కపూట కూడా గడవదు ఇంక" అంది, తలుపులుమూసివచ్చి పాపను ఒడిలోకి తీసుకుని జాకెట్టు తొలగించి రొమ్ము నోటికి అందించింది.

అంతవరకూ గుక్కపట్టి ఏడుస్తున్న పాప మంత్రంవేసినట్టు ఏడుపు ఆపేసింది.

"నీ నగలు అలా ఉంచి నా నగలు అమ్ము. అవి మోటుగా ఉన్నాయి పైగా నేనెలాగూ పెట్టుకునేదిలేదుకదా! నీ నగలు అలా ఉంచితే రేపు పిల్ల పెద్దదయ్యాక పెట్టుకుంటుంది. ఈలోగా ఏదో ఒక ఆధారం దొరకకపోదులే"



"అలాగే అత్తయ్యా" అని పాపని నిద్రపుచ్చి నగలు తీసుకుని ఇంటి యజమాని సీతారామయ్యగారి దగ్గరకు వెళ్ళింది. ఆయన రిటైర్డు స్కూలు టీచరు. భుక్తికి లోపం లేకపోయినా కాలక్షేపం కోసం పిల్లలకి ప్రైవేట్లు చెప్తూంటారు.

"చూడమ్మాయ్! నీకు లోకంపోకడ బొత్తిగా తెలియదు. అమ్మబోతే అడివి, కొనబోతే కొరివి. దుంగల్లా ఉన్న ఈ పాతకాలపు నగలు తీసుకుని నాలుగు డబ్బులు చేతిలో పెట్టి వెళ్ళిరమ్మంటారు. అనేమంటే నోరెత్తుకొని అరుస్తారు" సుభద్ర చెప్పినదంతా విన్నాక అన్నారాయన.

"మీరు చెప్పింది నిజమే బాబాయ్ గారూ. తప్పదు. నేనూ పెద్దగా చదువుకోలేదు. చెల్లికి పాలడబ్బా కొనాలి. ఇల్లు గడుపుకోవాలి కదా"

"సరేనమ్మా పద" వెళ్ళివచ్చాక డబ్బు ఆమె చేతిలో పెడుతూ "డబ్బు జాగ్రత్తగా వాడుకోండి ఇక్కడ. అన్నీ మోసాలే. సంగీతం వచ్చునంటున్నావు కనుక ఎవరైనా చెప్పించుకుంటారేమో కనుక్కుందాం" అన్నారు.

"అలాగే బాబాయ్. మీరు మాకెంతో సహాయం చేస్తున్నారు. మీ ఋణం నేనెలా తీర్చుకోగలను?" సుభద్ర కళ్ళు వర్షించడం చూసి "ఇందులో నేను చేసినదేముందమ్మా" అన్నారాయన.

"ఆగాగు. వచ్చి ఇంకా రెండురోజులైనా కాలేదు. అప్పుడే ఋణాలు తీర్చుకోవడం అంటూ పెద్ద మాటలు వాడేస్తున్నావు" అన్నారు ఆయన భార్య మంగతాయారు.

డబ్బుని జాగ్రత్తగా ఖర్చుచేస్తూ రోజులు గడుపుతున్నారు. సంగీతం చెప్పించుకునేందుకు ఎవరూ రాలేదు. ఒకళ్ళిద్దరు ఇంటికి వచ్చి చెప్తే తమ పిల్లలకి చెప్పిస్తామన్నారు. అందుకు కూడా సిద్ధపడింది. పదిహేను రోజులు గడిచేసరికి ఒకళ్ళకి ట్రాన్స్‌ఫర్ అయింది. మరొకరు కూడా వద్దు అనేశారు. సమస్య మళ్ళీ మొదటికి వచ్చింది.

ఒకరోజు సీతారామయ్యగారు పేపరు చూస్తూ "అమ్మాయ్ సుభద్రా" అంటూ పిలిచారు.

పాపని ఎత్తుకుని వెళ్ళింది.

భార్యాభర్తలిద్దరూ ఉద్యోగస్థులైన కారణంగా చిన్నపిల్లల్ని ఇంటిని చూసుకోడానికి ఒక స్త్రీ కావాలంటూ చేసిన ప్రకటన అది.

అడ్రసు తీసుకుని బయలుదేరింది సుభద్ర. భుక్తిగడవడానికి ఏదో ఒక పని తప్పేటట్టు లేదనుకుంది.

అదొక పెద్ద ఆఫీసరు ఇల్లు. కారు, ఇంటినిండా ఫర్నిచరు వారి గొప్పతనాన్ని చాటుతున్నాయి. ఉదయం ఎనిమిది నుంచి సాయంకాలం ఆరు, ఏడు దాకా అక్కడ ఉండాలి. మధ్యాహ్నం భోజనం పెట్టి నూటయాభై ఇస్తామన్నారు. ఎంతోకొంత తప్పదు. సరే అని ఆరోజే పనిలో చేరింది. వేళకి ఆహారం ఇస్తూ ఇద్దరి పిల్లలనీ, ఇంటినీ జాగ్రత్తగా చూసుకోవాలి. ఆ! ఇదొక పెద్ద పనా? అనుకుంది సుభద్ర ముందు. కానీ, తరు

వాళ్ళకి తెలిసింది అందులోని సాధకబాధకాలు ఏమిటో.

ఎంత అందంగా ముద్దుగా ఉన్నారో అంత పేచీకోరు. పిల్లలు చెప్తేవినరు. అర్థంచేసుకోరు మొండితనం జాస్తి. "వీళ్లతో నేనెక్కడ వేగగలను మహాప్రభో" అని దణ్ణం పెట్టేసి ఇంటికి వచ్చేసింది

ఆ తరువాత పేపర్లో ఇటువంటి ప్రకటనలు నాలుగైదు చూశాక "బాబాయ్! మనం వాళ్లింటికెళ్ళి ఆ పాట్లు అన్నీ పడేకంటే తల్లిదండ్రులు ఆఫీసుకి వెళుతూ తమ పిల్లల్ని మనదగ్గర దింపి ఇంటికెళ్ళేటప్పుడు తీసికెళతారు. పిల్లలు మనదగ్గర ఉన్నంతసేపూ వారి ముచ్చట్లన్నీ మనం చూసుకుంటాం. అత్తయ్యా నేను పాపతోపాటు వాళ్ళందరినీ చూసుకోవచ్చుకదా," అంది


"బాగానే ఉంది నీ ఉద్దేశ్యం. కానీ, నలుగురికీ తెలిసేదాకా రాబడి ఏమీ ఉండదు ఏదైనా మంచి సెంటరుచూసి బోర్డు తగిలించు అయితే" అన్నారు

చిక్కడపల్లిలో బేబీకేర్ సెంటర్ బోర్డు తగిలించారు.

"బాబాయ్! [illegible] మరోలా భావించనంటే ఒకమాట"

"చెప్పమ్మా"

రెండు చోట్ల అద్దె ఇచ్చుకోవడం కష్టం. అక్కడే ఒకపక్కగదిలో ఉంటూ మిగి



లిన గదులు పిల్లలకోసం కేటాయిస్తాం"

"అలాగేనమ్మా దానిదేముంది వెళ్ళండి" అన్నారాయన.

రోజులుగడిచేకొద్దీ తమ పిల్లల్ని తీసుకొచ్చిదింపి వెళ్ళే తల్లిదండ్రుల సంఖ్య ఎక్కువ కాసాగింది. గదులు చాలక తమ నివాసం వేరేచోటకి మార్చవలసి వచ్చింది. సీతారామయ్యగారి కోసం చూస్తే ఆయన ఇల్లు అమ్మేసి కొడుకు దగ్గరకు వెళ్ళిపోయారని తెలిసింది. సెంటరుకి కొంచెం దగ్గరగా ఒక ఇల్లు అద్దెకి తీసుకుని మకాం అక్కడికి మార్చారు.

అతిగారాబంగా పెరుగుతున్నా చదువులో వెనుకబడకుండా మంచిమార్కులు తెచ్చుకుంటూ ఉపాధ్యాయుల మన్ననలను పొందుతూ మంచిపేరు సంపాదించుకుంది పాప సుశీల.

* * *

"ఆంటీ!"

అంతవరకూ నిద్రలో మాట్లాడుతున్నట్లుగా కళ్ళుమూసుకుని చెప్తున్న సుభద్ర ఆ పిలుపువిని చటుక్కున కళ్ళు తెరిచింది.

ఎన్నో సంవత్సరాల నుంచి మోస్తున్న పెనుభారాన్ని దింపుకున్నట్లు ఆమె ముఖం తేటగా, నిర్మలంగా అలసటగా ఉంది.

ఏమిటన్నట్లు రాంబాబు ముఖంలోకి చూసింది.

"ఆంటీ... అయితే మీరు... రాఘవయ్యగారి అమ్మాయా?"

కనుబొమలు ముడిచి "రాఘవయ్యగారు నీకు తెలుసా?" అడిగింది ఆత్రంగా.

"తెలుసు ఆంటీ... ఉహూ... అత్తయ్యా... నేను... నేను... మా నాన్న పేరు జగన్...జగన్మోహనరావు"

"రాంబాబూ!" సంతోషమో, దుఃఖమో తెలియని ఉద్వేగంతో గట్టిగా అరిచింది సుభద్ర

"బాబూ! నువ్వు- నువ్వు చెప్పేది నిజమేనా" నమ్మకం కుదరక మళ్ళీ అడిగింది.

"అవునత్తయ్యా. మీరు చెప్పిన సరోజ మా అమ్మ"

"బాబూ! నాకు చాలా సంతోషంగా ఉంది నాన్నా. అమ్మ ఇప్పుడెక్కడుంది?"

"కాకినాడలో తాతయ్యగారింట్లో ఉంది. తాతయ్యకి పెద్దవయస్సు మంచం మీద నుంచి లేవలేరు. ఇన్నాళ్ళు నన్ను చెల్లిని చదివించి దాని పెళ్ళిచేశారు తాతయ్య. చివరి దశలో ఆయన్ని వదిలేసి వస్తే బాగుండదని నేను రమ్మన్నా రానంటోంది"

"పోనీలే బాబూ ఎక్కడో ఒకచోట సుఖంగా ఉంటే అంతేచాలు" తన ఎదుట నున్న యువకుడు తన మేనల్లుడే అని తెలిశాక చెప్పలేనంత సంతోషంగా, తన అన్నగారిని స్వయంగా చూస్తున్నంత ఆనందంగా ఉంది.

"రాంబాబూ! అన్నీ విన్నాక. అంతా తెలిశాక నీకేమనిపిస్తోంది?"

నవ్వాడు రాంబాబు

సుశీల మా అత్తయ్య కూతురు. నాకు భార్య కావడానికే మా అత్త కడుపున పుట్టిందని నాకు ఇంక ఇందులో ఎవరూ ఏమీ అనే అవసరం లేదు" స్పష్టంగా చెప్పేశాడు

"మరి మీ అమ్మ... సందేహంగా చూసింది.

"అమ్మ చాలా సంతోషిస్తుందత్తయ్యా, మీకు అన్యాయం జరిగిందని నా దగ్గర ఎన్నోసార్లు కళ్ళనీళ్ళు పెట్టుకుని బాధపడింది. ఎక్కడున్నారో తెలిస్తే బాగుండును, పాపిష్టిదాన్ని తిరిగి రావద్దన్నాను అని తనని తానే తిట్టుకుంది కూడా"

"అమ్మ ఏదో అందని నేనెప్పుడూ బాధపడలేదు రాంబాబూ ఎక్కడున్నారో ఎలా ఉన్నారో నీ తరువాత పాపో బాబో తెలియక కన్నీరు కార్చేదాన్ని" గొంతు బొంగురుగా అయింది సుభద్రకి.

"పోనీలే అవన్నీ తలుచుకుని బాధపడకత్తయ్యా జరగాల్సిన వాటి గురించి ఆలోచించాలి"

"బాబూ! అన్నట్టు ఇవన్నీ సుశీలకి తెలియనివ్వకేం?"


"తెలిస్తేనేం అత్తయ్యా?"

"నవ్వీపాటికి గ్రహించే ఉంటావు దానిది చాలా సున్నిత హృదయం. తండ్రి ఎవరో తెలియని బిడ్డ అని దానికి తెలిస్తే తన పుట్టుకని తానే అసహ్యించుకుంటుంది. నను అసహ్యించుకుంటుంది అది నేను భరించలేను రాంబాబు"

"అలాగే అత్తయ్యా! ఈ విషయాలేవీ సుశీలకి తెలియనివ్వను. నువ్వు నిశ్చింతగా వుండు". సుభద్ర చేతిలో చెయ్యివేసి నొక్కాడు రాంబాబు.

సుభద్ర ఇంటికొచ్చేసరికి అసహనంగా ఇంట్లోనుంచి బయటికి, బయటినుంచి ఇంట్లోకి తిరుగుతోంది సుశీల

కంగారు వద్దు!



"ఈ పెట్టెను ఎలా తెరవాలి?" షాపులోని సేల్స్‌మేన్‌ను అడిగింది వీణ.

"దీన్ని తెరవడానికి... కావలసిన పరికరాలన్నీ ఆ పెట్టెలో ఉన్నాయి. మీరేం కంగారు పడకుండా... దీన్ని కొనుక్కోవచ్చు!" జవాబు చెప్పాడు సేల్స్‌మాన్.

— జూపిటర్

సుభద్రని చూడగానే ఎదురొచ్చి "ఏమిటక్కా ఇంతలేటు?" చిరుకోపంతో అంది.

"ఆలస్యంగా వచ్చినా అమృతంలాంటి వార్త మోసుకొచ్చానమ్మా" అంటున్నప్పుడు అక్క కళ్ళల్లో వింతగా మెరిసే కాంతిని చూసి "ఓహ్ తన తంను సుభద్ర తలను తాకించిం:

ప్రేమగా సుశీల తంమిని ముద్దుపెట్టుకుని "బయట కూర్చున్నావేందుకమ్మా లోపలికి పద" భుజాంచుట్టూ చెయ్యేసి లోపలికి తీసుకొచ్చింది

"అత్తయ్యా! సుశీ అదృష్టవంతురాలు అది కోరుకున్న వాడితోనే పెళ్ళి జరగబోతోంది"

"పోనీలే తల్లి. ఆలశ్యంగానైనా మంచి మొగుణ్ణి వెతుక్కుంది అందుకే అంటారు కళ్యాణం వచ్చినా కక్కువచ్చినా ఆగదని ఈవేళ లేచిన వేళావిశేషం మంచిది. మంచిమాట విన్నాను" అంది సుందరమ్మ

పెద్ద పెళ్ళిచూపులకి వెడుతున్నాను. అంటూ ఫోజులు కొట్టాడుగా. ఎలా ఒప్పుకున్నాడో? తన పెళ్ళంటే నేనెలా ఫీలవుతానో చూడాలనుకుని అలా సినిమా డైలాగులు వల్లించి ఉంటాడు ఒకవేళ అతను అక్కయ్యతో కూడా అలాగే చెప్పినా ఏలాగో నచ్చచెప్పి ఉంటుంది తన మనసు కష్టపెట్టటం ఇష్టంలేక. అక్కయ్య ఎంత మంచిది. అబ్బ! ఇప్పటికి ఎన్నిసార్లు అనుకున్నానో ఆ మాట తనివితీరడం లేదే

* * *

"హలో సుశీలాదేవిగారు సుప్రభాతం"

అతని గొంతులో తొంగిచూస్తున్న చిలిపితనం, అతిచనువు గ్రహించి, రాగరంజితాలైన చెక్కిళ్ళు అతని కంటపడకూడదని తలదించుకుంది సుశీల

ఓరగా అతనివైపు చూసింది. కొంటెగా నవ్వే అతని కళ్ళను చూసి చటుక్కున తలదించేసుకుంది

సుభద్ర అతనితో మాట్లాడి ఇంటికివచ్చి అతను పెళ్ళికి ఇష్టపడ్డానని చెప్పినప్పటి నుంచి ఆమె మనసు గాల్లో తేలిపోతూన్నట్లు ఉంది. రోజూ చూసే మనిషి అయినా ఈరోజు ఎందుకో అందంగా. మళ్ళీ మళ్ళీ చూడాలనిపించేలా అనిపించసాగాడు కానీ. చూడాలంటే సిగ్గు భయం

"అబ్బో! అదంతా సిగ్గే? ప్చ్! నా దగ్గర కూడానా?"

చివ్వున తలెత్తి "మీదగ్గర కూడానా అంటే?" మరొకరి దగ్గర సిగ్గుపడాల్సిన అవసరం నాకేమిటి? అంది కోపంగా

"ఆ! అవును ఆ అవసరం నీకేమిటి? కానీ, ప్లీజ్! మామూలుగా ఉండూ సుశీ! చిన్న రిక్వెస్టు" జాలిగొల్పేలా ముఖం పెట్టాడు

ఏమిటన్నట్లు కళ్ళెగరేసింది.

"ఈరోజు ఇద్దరం స్కూలు ఎగ్గొట్టేదాం. నీతో బోలెడు కబుర్లు చెప్పాలి



విపైరా కెళ్ళి మాట్లాడుకుందాం"

అదోలా చూసి "రోజూ చెప్పుకుంటూనే ఉన్నాం కదా?" అంది

"ప్చ్! మనం స్నేహితులుగా ఉన్నప్పుడు చెప్పుకున్నాం అవి కాక ఇప్పుడు చెప్పుకోవలసిన కబుర్లు వేరు"

సీరియస్ అయిపోయింది సుశీల

"రాంబాబు గారూ! నిన్నటి వరకు మనం స్నేహితులం. ఈరోజు నుంచి కాబోయే భార్యాభర్తల మన్నది నిజమే అయినా పెళ్ళయ్యేవరకూ ఈ అతిచనువు నాకు నచ్చదు. మీ హుందాతనం పెద్దలు పిలిచినట్లు ఉప్పు వరిలిగా నవ్వే మీ గంభీరత్వాన్ని చూసి ప్రేమించాను. నేను ఒంటరిగా ఉన్న సమయంలో కూడా హెంపోటుగా ఒక్కమాట కూడా మాట్లాడని మీ నిర్మల మనస్సుని చూసి ప్రేమించాను. మా అక్కయ్య మన పెళ్ళికి ఒప్పుకుంది కదాని మీ నాటకానికి తెరదించేశారా? నా నమ్మకాలన్నీ వమ్ము అయినట్లేనా?"

"ఊ! అయిందా నీ లెక్చరు. ఈరోజు నువ్వేమన్నా, ఎలా మాట్లాడినా నేను బాధపడను. ఎందుకు అని ప్రశ్నిస్తే మాత్రం కారణం చెప్పను. సుశీలా! నా మనస్సు సంతోషంతో గంతులేస్తుంటే నేను బయటికి వ్యక్తం చేశానంతే. నీకు ఇబ్బందికరంగా అనిపిస్తే వెరినరీ సారీ. పద స్కూలుకి వెళ్ళిపోదాం" అన్నాడు గంభీర స్వరంతో.

సుశీల మనస్సు చివుక్కుమంది.

అనవసరంగా అతని మనస్సు నొప్పించానా అని బాధపడుతూ అలసిపోయి యాంత్రికంగా నడిచింది స్కూలు వైపుకి.

క్లాసులకి ఎటెండ్ అయిందన్నమాటేగానీ, లెసన్ సరిగా ఎక్స్‌ప్లెయిన్ చెయ్యలేకపోయింది

లంచ్ టైములో అతని సీటు దగ్గరకు వెళ్ళింది అతను హాఫ్‌డే లీవ్ పెట్టి వెళ్ళిపోయాడని తెలిసి చాలా బాధపడింది

"ప్చ్! ఇప్పటినుంచీ మొదలా కలతలు? అనవసరంగా అతని మనసు నొప్పించాను. అతను తన సంతోషాన్ని బయటికి వ్యక్తం చేశాడు. నేను లోలోపల అనుకున్నాను సిగ్గువల్ల. అసలు నిన్నరాత్రి అతనితో మాట్లాడి వచ్చిన అక్క అతను పెళ్ళికి సంతోషంగా అంగీకరించాడు అని చెప్పినప్పుడు వెంటనే వెళ్ళి అతన్ని చూసెయ్యాలన్నంత ఆరాటం కలగలేదూ? ప్రేమ మైకం ఒళ్ళంతా పాకినట్లయి ఎక్కడెక్కడో విహరిస్తున్నట్లు అనిపించలేదూ? అతనికీ అలాగే అనిపించి ఉండవచ్చు. ఆడది కనక సిగ్గువల్ల తన ఆరాటాన్ని వ్యక్తం చెయ్యలేకపోయింది తను. అతను మగాడు. చాలా రోజులనుంచి ఉన్న పరిచయంతో, చనువుతో కొంచెం చొరవగా మాట్లాడాడే తప్ప కొంగు పట్టుకుని లాగలేదు చెయ్యి పట్టుకోలేదు ఏదో తప్పుచేసినట్లు బయలుదేరింది గాని అప్పటివరకూ తనకి స్కూలుకి వెళ్ళాలని లేదు ఛ! ఈ రోజు తనకేదో దెయ్యం పట్టి

నవ్వులో, ఎంతో సంతోషంగా గడపవలసిన సమయంలో అనవసరపు చికాకుల్ని తెచ్చి పెట్టే ఈ తలే! ఛ! తనో పెద్ద స్టుపిడ్ ఈడియట్" అనుకొని తానే నిందించుకోసాగింది. తలనొప్పి మొదలైంది కణతలు గట్టిగా ఒత్తుకోసాగింది.

"వాట్ హేపెన్డ్ మిస్ సుశీలా" మేథ్స్ టీచరు మాధవరావు అడిగేసరికి "తల నొప్పిగా ఉంది సార్" అంది.

"అబ్బ! ఆ తలనొప్పుంది చూశారూ మా చెడ్డజబ్బండీ. ఏ క్షణంలో వచ్చి ఏ మనిషిని ఆవహిస్తుందో చెప్పలేము. ఇదిగో! నా దగ్గరొక అనాసిన్ టాబ్లెట్ ఉంది వేసుకుంటారేమిటీ?" అంటూ జేబులోనుంచి తీసి ఆమె ముందు పెట్టాడు.

"థాంక్సండీ" అది తీసుకుని కొన్ని నీళ్ళు తాగింది.

మళ్ళీ క్లాసెస్ మొదలయ్యాయి. ఎలాగో టైము అయ్యేదాకా కాలక్షేపం చేసింది. మెల్లగా ఇంటికి బయలుదేరింది.

ఆ సాయంకాలపు తిరిగే సరికి రాంబాబు ఎదురయ్యాడు. జుట్టంతా చెదిరిపోయి, ముఖమంతా కందిపోయి, కళ్ళు ఎర్రబడి ఉన్నాయి. నడవలేక అడుగులు తడబడుతున్న సుశీలని చూసి కంగారుపడ్డాడు.

"సుశీ! ఏమిటిది?" ఆదుర్దాగా దగ్గరకు వచ్చి పట్టుకున్నాడు.


రిక్షాపిలిచి ఎక్కించి తనూ పక్కన కూర్చున్నాడు. ఒళ్ళంతా కాలిపోతోంది. తన భుజం మీద తలానించి పడుకున్న ఆమెను పొదివి పట్టుకున్నాడు.

"సుశీ! సుశీ!"

పిలిచినా పలికే స్థితిలో లేదు.

రిక్షాని ఇంటికి కాక హరికృష్ణ నర్సింగ్ హోమ్ వైపు మళ్ళించాడు.

కాలుష్యం పన్ను



చైనాలో ఇకనుండి 'కాలుష్య పన్ను' ఉంటుంది. అక్కడి ఫ్యాక్టరీలవారు ఒక నిర్ణీత ప్రమాణానికంటే... ఎక్కువ వ్యర్థ పదార్థాలను వదిలినా... వాతావరణాన్ని కాలుష్యం చేసినా ప్రభుత్వానికి పన్ను కట్టాలి! ఒకవేళ ఈ పన్ను ఆఖరితేదీలోపల కట్టకపోతే అధిక మొత్తంలో జుల్మానా చెల్లించాల్సి ఉంటుంది! ఇలా వసూలు చేసిన పన్నుల్ని, ఆ ప్రాంతంలో కాలుష్య నిర్మూలనకోసమే వాడ్తారట! మరి మన ప్రభుత్వం కూడా 'కాలుష్యం పన్నును' ప్రవేశపెడ్తే ఎలా ఉంటుంది?

—గురు

హరికృష్ణ సుశీలని పరీక్షించి ఇంజక్షను ఇచ్చాడు

"కంగారేమీ లేదండి ఈరాత్రికి భోజనం పెట్టకండి పాలు, బ్రెడ్ ఇవ్వండి తెల్లవారేసరికి అంతా సర్దుకుంటుంది"

"థాంక్సండి" ఫీజు చెల్లించి బయటికి వస్తూంటే బైదిబై "సుశీల పికు..." ఆగిపోయాడు హరికృష్ణ

ఉడ్‌బీ"

ఓ వెరీగుడ్. కంగ్రాట్యులేషన్స్ రేపు నేనే ఇంటికి వచ్చి చూస్తాను. అనవసరంగా శ్రమపడి ఇంతదూరం తీసుకురావద్దు"

"ఓ.కె సర్ థాంక్యూ వెరీమచ్" వచ్చి రిక్షా ఎక్కాడు

* *

డాక్టరు హరికృష్ణ నర్సింగ్ హోమ్‌కి సరిగా రావడం లేదని, పేషెంట్లు అందుకే మరో డాక్టరు దగ్గరకు వెడుతున్నారని తెలిసి చాలా బాధపడింది సుభద్ర. సుశీలతో చెప్పి "ఛ! నా మూలంగానే ఇదంతా" అని బాధపడింది ఆరోజు స్కూలుకి వెళ్ళడం మానేసి హరికృష్ణ ఇంటికి వెళ్ళింది.

అసలు గుర్తు పట్టలేకుండా తయారయ్యాడు హరికృష్ణ బాగా చిక్కిపోయాడు. కళ్ళు గుంటలు పడ్డాయి చెంపలు లోతుకుపోయాయి జుట్టు ఎర్రగా పీచులా ఉంది! నాలుగైదు రోజులుగా గడ్డం చేసుకోవడం లేదన్నట్లుగా పెరిగిఉంది. అందంగా, హుందా చలాకీగా ఉండే అతను ఇలా అయిపోయాడేమిటా అనిపించి కళ్ళలో నీళ్ళు తిరిగాయి సుశీలకి

"అరెరె! నాకోసం కళ్ళనీళ్ళు పెట్టుకుంటున్నావామ్మా"

"డాక్టరుగారూ! మాధవిగారి అడ్రసు ఇవ్వండి. నేను వెళ్ళి ప్రయత్నిస్తాను"

"లాభం లేదమ్మా నేను రెండుసార్లు వెళ్ళొచ్చాను. తను రాదట. పిల్లల్ని పంపదట ఆ పిల్లల్ని పుట్టినప్పటినుంచీ నా గుండెలమీద పెట్టుకుని పెంచాను. అసలు వాళ్ళ కోసమే తన మొండితనాన్ని. పెంకితనాన్ని భరించడానికి సిద్ధపడి వెళ్ళి బ్రతిమాలి వచ్చాను. పోనీయమ్మా. ఇంక నా మనసు విరిగిపోయింది"

"ప్లీజ్! నాకీ ఒక్క అవకాశం ఇవ్వండి లేకుంటే మీ సంసారం నా మూలంగానే విచ్ఛిన్నం అయిపోయిందన్న భావం నన్ను అనుక్షణం కాల్చేస్తూ ఉంటుంది. అసలు ఈపని నేనెప్పుడో చెయ్యాల్సింది నాకు తోచలేదు నాకూ నేడోరేపో పెళ్ళి కాబోతోంది మా వైవాహిక జీవితం గురించి ఆలోచించినప్పుడు తప్ప నాకు మీ గురించి ఆలోచన రానేలేదు"

"చాలా సంతోషం సుశీలా. రాంబాబు చెప్పాడు. మీరిద్దరూ కలకాలం సుఖంగా ఉండాలని ఒక అన్న కాని అన్నగా నా కోరికమ్మా" సుశీల తల నిమిరాడు.

"అన్నయ్యా! ఇంతమంచి మనసున్న మీకు ఎందుకిన్ని కష్టాలు?"

"విధివిలాసం! ఎవరు తప్పించగలరమ్మా. బాధపడకు వెళ్ళిరామ్మా"

"ప్లీజ్! అడ్రసు ఇచ్చితీరాలి" చెయ్యిపట్టుకుని బతిమాలుతూ ద్వారం వైపు చూసి రాంబాబు రెండు చేతులు జేబుల్లో దూర్చుకుని నిలబడి ఉన్నాడు

"హాయ్ రాంబాబూ! సుశీల ఇప్పుడే చెప్పింది ఈసారి దంపతులుగానే మా యింటికి రావాలి మీరిద్దరూను" అన్నాడు షేక్‌హాండ్ ఇవ్వబోతూ

"డాక్టరుగారూ: అత్తయ్యకి గుండెల్లో నెప్పివచ్చింది మీరు వెంటనే రావాలి. సుశీ! స్కూలుకి రాలేదు ఎక్కడికెళ్ళావో అనుకున్నాము. ఇక్కడ కూర్చున్నావా?"


అతను ముఖం గంటు పెట్టుకుని ఉండడం ఇట్టే గమనించింది సుశీల

"రాంబాబూ! ఈ మధ్య నేను ఏ కేసూ టేకప్ చేయడంలేదు ఈ పక్కనే రామచంద్రరావుగారని డాక్టరుగారున్నారు. చాలామంచివారు నేను పంపించానని చెప్పి తీసికెళ్ళు"

"అత్తయ్యకి గుండెల్లో నొప్పా?" అప్పటికే బయటికి పరుగెత్తింది సుశీల

ఆటో ఎక్కింది మేనత్తకూడా సెంటరు దగ్గరే ఉండడంతో అక్క ఇక్కడికి వచ్చాకే వచ్చిందన్న మాట అనుకుని ఆటో దిగేసింది.

ఆ వెనుకనే రాంబాబు డాక్టర్ని తీసుకొచ్చాడు రెండు ఇంజక్షన్లు ఇచ్చి విశ్రాంతి అవసరమని చెప్పి వెళ్ళిపోయాడు డాక్టరు



అంతకు ముందురోజు జరిగిన సంఘటన జ్ఞాపకం వచ్చింది రాంబాబుకి.

సుభద్ర ఒంటరిగా ఉన్న సమయం చూసి "అత్తయ్యా! నేను మా ఊరువెళ్ళి అమ్మకి ఈ విషయం చెప్పి తీసుకొస్తాను. నిన్ను చూస్తే చాలా సంతోషిస్తుంది" అన్నాడు

"అలాగే బాబూ! అమ్మని చూసి చాలా రోజులైంది"

* * *

అడ్రసు ప్రకారం ఇల్లు వెతుక్కుంటూ వెళ్ళింది సుశీల ఆమెను చూడగానే ముఖం పక్కకి తిప్పుకుంది మాధవి, మరు క్షణంలోనే లోపలికి వెళ్ళిపోయింది కాస్సేపటికి వాళ్ళమ్మ కాబోలు వయస్సు మళ్ళిన విధవ బయటికి వచ్చింది.

"ఏమ్మాయ్! ఎవరు కావాలి?" ఆ గద్దింపుకి అప్రయత్నంగానే లేచి నిలబడి పోయింది సుశీల

"మాధవిగారితో కొద్దిగా మాట్లాడే పనుందండి" భయపడుతూనే మెల్లగా అంది.

"దానితో నీకేం పని? చుట్టానివా? పక్కానివా?"

"పక్కాన్ని కాదుగానీ. అనుకుంటే చుట్టాన్నే"

"భలే మొండిఘటంలా ఉన్నావే అసలు ఏం పని మీద వచ్చావ్?"

"అదే వారి కాపురం ఇలా అయిపోవడం..."

"నువ్వే విసిరిన వల్లో పడ్డాడుగా మా అల్లుడు..."

"ఏమండీ! పెద్దవారు మీరు కూడా అలా అనడం బాగుండదు నాకేమిటి? అందం లేదా? చదువు లేదా? ఆలోచించే జ్ఞానం లేదా? నాకేం లోటని ఇద్దరు పిల్లల తండ్రిని వల్లో వేసుకోవాలి ఇదిగో ఈ అబ్బాయితో త్వరలో నా పెళ్ళి జరగబోతోంది. అతను హరికృష్ణగారికి కూడా బాగా తెలుసు. ఒకవేళ హరికృష్ణగారితో సంబంధం పెట్టుకున్నట్లు అయితే మళ్ళీ నాకు పెళ్ళెందుకు? పెళ్ళి చేసుకున్నా ఆ తరవాత తెలిస్తే నా మొగుడు నన్నింట్లో ఉండనిస్తాడా? అవసరార్థం అదీ- హరికృష్ణగారి బలవంతం మీద ఆయన స్కూటరు ఎక్కాను రెండు మూడు సార్లు, దైవ సాక్షిగా చెప్తున్నాను హరికృష్ణగారు నాకు సోదరతుల్యులు, మాధవిగారిని పిలవండి ఒక్కసారి ఆవిడగారితో మాట్లాడేసి వెళ్ళిపోతాను" అంది సుశీల.

గుమ్మం దగ్గర నిలబడి వీరి మాటలు వింటున్న మాధవి రెండడుగులు ముందుకి వేసి "నువ్వు పెళ్ళి చేసుకుని వెళ్ళిపోతే నీలాంటి వాళ్ళు సవాలక్షమంది. ఆయనకేం లోటు?" అంది ఉక్రోషంతో

"వదినగారూ! అలా మాట్లాడకండి. అన్నయ్యగారు మీరనుకున్నంత చపల చిత్తులు కారు మీమీద, పిల్లలమీద బెంగతో చిక్కి శల్యంలా తయారయ్యారు. ఎవరైనా పేషెంట్లు ఇంటికివస్తే పక్క డాక్టరుగారి దగ్గరకు వెళ్ళమని పంపిస్తున్నాడు. నర్సింగ్ హోమ్ పూర్తిగా మూతపడిపోయినట్లే, ఇల్లు విడిచి బయటికి రావడమే మానేశారు.

చూశావా ఎలా అయిపోయారో" అంటూ తన హేండ్‌బేగ్‌లో నుంచి హరికృష్ణ ఫోటో తీసి చూపించింది.

ఫోటోని చూసిన మాధవి కళ్ళు నీళ్ళతో నిండుకున్నాయి.

"వదినగారూ! మీకు చెప్ప తగినదాన్ని కాకపోయినా శ్రేయాభిలాషిగా దోసి లొగ్గి ప్రార్థిస్తున్నాను. హరికృష్ణగారు ఒక సోదరిగా నన్ను అభిమానించారు. మీకు తెలియదు కానీ, ఆయన అతి చనువుని మొదట్లో నేను కూడా అపార్థం చేసుకున్నాను. సోదర భావంతో ఆయన చూపే అభిమానానికి ముగ్ధురాలినయ్యాను." ఆమె తల్లి లోపలికి వెళ్ళిపోవడం గమనించి "వదినగారూ! పెళ్ళయ్యాక స్త్రీకి పుట్టింట్లో గౌరవం ఉండదంటారు. ప్లీజ్! నా మాట వినండి. అన్నయ్యగారు మీకోసం పిల్లలకోసం ఎంతో ఆశతో ఎదురు చూస్తూంటారు. నిజంగా ఆయనంత చపల చిత్తులే అయితే మీ కోసం చింతతో ఇంతగా చిక్కి శల్యం కావలసిన, విరక్తి చెందవలసిన అవసరం ఏమిటో! ఇంకా ఇద్దరాడాళ్ళతో సంతోషంగా హాయిగా కాలక్షేపం చేసేవారు" అంది అర్థిస్తున్నట్లుగా.

మాధవి లోపలికి వెళ్ళిపోవడం చూసి "ఛ! ఇంత చెప్పినా, బ్రతిమాలినా బుర్ర కెక్కలేదు. అనవసరంగా హరికృష్ణగారికి ఆశలు కల్పించాను" నిరాశగా బయటికి నడిచిన సుశీల "సుశీలా!" అన్న పిలుపువిని ఆగి వెనక్కి చూసింది.

సూట్‌కేసు పట్టుకుని మెట్లు దిగుతోంది మాధవి. పక్కనే ఇద్దరు పిల్లలు. రెండంగల్లో దగ్గరకువచ్చి మాధవి భుజాలు పట్టుకుని సంతోషంతో ఊపేసింది.

"చాలా సంతోషం వదినా! థాంక్ గాడ్! పాపా! రామ్మా డాడీ దగ్గరకు వెడదాం" అంటూ పాపని ఎత్తుకుని ముద్దుపెట్టుకుంది.

కళ్ళ నుంచి జారుతున్న నీటిని చీర కొంగుతో ఒత్తుకుంటూ "పద సుశీలా" ముందుకు అడుగేసింది మాధవి.

అభిప్రాయం



ఒక చిత్రకారుడు తాను గీసిన చిత్రాన్ని తన స్నేహితుడయిన షణ్ముగానికి చూపించి ఈ చిత్రంపై నీ అభిప్రాయం ఏమిటని అడిగాడు.

"ఈ చిత్రంలో నువ్వు గీసిన వ్యక్తి... న్యూమోనియాతో బాధపడుతున్నట్టుగా నాకు అనిపిస్తోంది..."

మామూలు ధోరణిలో అనేశాడు షణ్ముగం.

—జూపిటర్

రాంబాబు ఊరెళ్ళి ఇరవై రోజులు అయిపోయింది. శెలవు పొడిగించమని స్కూలుకి లెటరు వ్రాయడం తప్ప సుశీలకి వేరే లెటరు ఏమీ వ్రాయలేదు.

కారణం ఏమై ఉంటుందో తెలియక భావపడ సాగింది.

విషయం అంతా తెలిసి వాళ్ళమ్మ ఇష్టపడలేదేమో అందుకే నా ఎదుటికి రావడానికి ముఖం చెల్లక శెలవు పొడిగించాడేమో, అక్కడే ఏదైనా ఉద్యోగం చూసుకుని అక్కడే స్థిరపడిపోతాడేమో? వాళ్ళమ్మకి మొదటి నుంచీ నేనంటే అయిష్టతే. బాలుతో స్నేహం ఆ అయిష్టతను అసహ్యంగా మార్చింది. పెళ్ళి కాకుండా తల్లినయ్యానని తెలిస్తే తండ్రి ఎవరో తెలియని ఆ బిడ్డని కొడుకు పెళ్ళాడతానని అంటే ఏ తల్లి అయినా పెళ్ళికి ఒప్పుకుంటుందా? అందులో వదిన లాంటి మనిషి అసలు ఒప్పుకోదు అతని మీదే ఆశలన్నీ పెట్టుకున్న సుశీల బ్రతుకు ఏం కావాలి? ఇప్పుడు మరో సంబంధం కుదురుతుందా? అసలు అది ఒప్పుకుంటుందా? మరొకరు ఎవరైనా సరే తండ్రి ఎవరు అని అడుగుతారు తప్పదు. తనేం చెప్తుంది? కుటుంబ సాంప్రదాయం, మంచి చెడ్డలు చూసుకుని మరీ పెళ్ళి మాటలు మాటాడుతారు ఎవరైనా. పరాయి పిల్ల తమ యింటికి వస్తుందంటే. ఆ అమ్మాయి మీదనే తమ కుటుంబ గౌరవ మర్యాదలు, పరువు ప్రతిష్టలు ఆధారపడి వుంటాయి కాబట్టి వారావిధంగా ఆలోచించడం సహజం, అటువంటప్పుడు ఇక సుశీలకి పెళ్ళి ఎలా అవుతుంది? పరువు మర్యాదలు పోతాయనే కదా తను కన్న బిడ్డని కన్నబిడ్డగా లోకానికి చెప్పుకోలేకపోయింది? ఇప్పుడేం చెయ్యాలిని చెల్లెలు అని చెప్పుకుని పొరపాటు చేసింది తను. అది పుట్టగానే భర్త చనిపోయాడికీ చెప్పి ఉంటే ఏ గొడవా ఉండేదిగాదు. తండ్రి ఎవరో తెలియని పిల్ల అంటే అందరికీ చులకనే తండ్రిలేని పిల్లలంటే ఎక్కడ లేని సానుభూతి చూపిస్తారు.

నాలాగే నా బిడ్డ జీవితం కూడా ఎటూ కాకుండా అయిపోతోంది నేనేం చేయనత్తయ్యా" అంటూ సుందరమ్మ ఒడిలో వాలి వెక్కి వెక్కి ఏడవసాగింది సుభద.

"సుభా! ఊరుకోమ్మా. ఇటువంటి క్లిష్ట సమస్యలు వస్తాయనుకోలేదు పెళ్ళి కాకుండా తల్లి అయ్యావని తెలిస్తే చులకనగా చూస్తారనుకున్నానే గానీ, అది నీ బిడ్డ జీవితానికి గొడ్డలిపెట్టు అవుతుందనుకోలేదు అన్నింటికీ ఆ భగవంతుడే ఉన్నాడు. బాధపడి చేయగలిగి దేముంది?" సమాధాన పరిచింది సుదరమ్మ.

అన్నింటికి ఆ భగవంతుడే ఉన్నాడు. బాధపడి చేయగలిగిందేముంది అని సమాధానపడి ఊరుకోలేదు సుభదలోని తల్లి మనసు రాత్రి పగలు అదే ఆలోచన యాంత్రికంగా తన పనులు తాను చేసుకుంటోందే తప్ప ఏ పని మీదా శ్రద్ధ లేదు. ఉత్సాహం లేదు. సుశీల తనకు తాను సమాధాన పరుచుకుని అక్కకి ధైర్యం చెప్తోంది. రాంబాబు తన కోసం తిరిగి వస్తాడన్న ఆశ ఆమెలో అడుగంటిపోతోంది.

అసలు తనేం చేసిందని అతనికి తనమీద అయిష్టత కలిగింది? ఊహు! ఎంత ఆలోచించినా సమాధానం రాలేదు ఆ ప్రశ్నకి హరికృష్ణ నర్సింగ్‌హోమ్‌లో సంఘటన

కళ్ళముందు మెదులుగానే మూర్తం ఉలిక్కిపడింది. ఉక్కిరి బిక్కిరి అయింది.

*

భార్యాబిడ్డలు తనదగ్గరకు వచ్చేశాక నూతనోత్సాహంతో కోలుకున్న హరికృష్ణ ఇదివరకటికంటే ఎక్కువగా పిరికిటికి రాకపోకలు సాగిస్తున్నాడు. ఆశ్చర్యం ఏమిటంటే మాధవికూడా సాధారణంగా వస్తూనే ఉంటుంది అతనివెంట.

సుశీల, సుభద్ర నవ్వుతూ వారితో కబుర్లుచెప్పడమే తప్ప తమ మనసుల్లోని ఆవేదనను వారిదగ్గర వెళ్ళబోసుకోలేదెప్పుడు. కానీ, సుందరమ్మ మనసు ఆపులోలేక హరికృష్ణతో చెప్పింది.

"అరెరె! అతనేదో పనిమీద వెళ్ళాడేమో మీకు చెప్పేఉంటాడనుకుంటున్నాము ఇంతవరకూ. పోనీ వాళ్ళ చెల్లెల్ని అడగకపోయారా అతను ఎక్కడా ఉన్నాడో? అసలు ఎందుకు వెళ్ళాడో?" అన్నాడు.

"అవును నిజమే అతని చెల్లెల్ని అడిగితే అతను ఎందుకు వెళ్ళాడు, ఎక్కడే ఉండిపోయాడో తెలుస్తుందికదా! తనకింతవరకూ ఆ ఆలోచన రానేలేదేమిటో?" తనని తానే తిట్టుకుంది సుభద్ర.

"సుధా! నువ్వు అక్కయ్యగారిని తీసుకుని వాళ్ళింటికివెళ్ళి కనుక్కో" భార్యతో చెప్పాడు.

సాయంకాలమే ఇద్దరూ రాంబాబు చెల్లెలి ఇంటికి వెళ్ళారు.

రోజూ సెంటర్లో చూస్తున్న కారణంగా రాంబాబు చెల్లెలు సుభద్రని సాదరంగా లోపలికి ఆహ్వానించింది.

రోజూ చూస్తున్న మనిషే కావడంవల్ల వాళ్ళపాప సుభద్రని చూడగానే మీదకి

లండన్ పిల్లల ప్రతిభ



లండన్‌లో షుమారు మూడు లక్షల ఇరవై అయిదు వేలమంది విద్యార్థులు ఉన్నారు. అయితే అందులో 44.92 మంది మాట్లాడే భాషల విషయానికొస్తే మాత్రం... మనం గుండెలు బాదుకోవాల్సిందే! ఈరగడు గ్గాయిలు మొత్తంమీద నూట ముప్పై ఇక్క భాషల్ని మాటా... ! అందులో అతి ఎక్కువ మంది. అంటే 5 377 మంది మాట్లాడే విదేశీ భాష బెంగాలీనట! బెంగాలీ తర్వాత ప్రముఖస్థానం 'గ్రీక్' భాష వహిస్తోందట! ఏదేమైనా... లండన్ పిల్లల నోటిమీద 'బెంగాలీ' భాష ప్రముఖస్థానం వహించడం మనదేశానికి గర్వకారణమే మరి!

— గురు

ఉలికింది

"కూర్చోండి మీరు –" అంటూ మాధవిని సందేహంగా చూసింది.

"మా స్నేహితురాలు మాధవి డాక్టరు హరికృష్ణ భార్య" అంటూ పరిచయం చేసింది.

"అలాగా! చాలా సంతోషమండి. ఏమిటీరోజు ఇలా బయలుదేరారు?" అడిగింది రమ.

"నేను నీ మేనత్తనమ్మా" అని చెప్పుకోవాలని ఎగిసిన ఉబలాటాన్ని లోలోపలే అణుచుకుని "చిన్న పనిమీద వచ్చానమ్మా" అంది సుభద్ర.

"మాతో పనేమిటండి?" తెల్లబోయింది రమ.

"అదేనమ్మా మీ అన్నయ్య రాంబాబు మా చెల్లెల్ని పెళ్ళిచేసుకుంటానని మాట ఇచ్చాడు. దానితో కలిసి తిరిసి చనువుగా తిరిగాడు. అమ్మతో చెప్పి ఆమెను తీసుకొస్తానని వెళ్ళినవాడు ఇంతవరకూ జాడ జవాబు లేదు. అసలు వస్తాడో రాడో, తనని పెళ్ళి చేసుకుంటాడో లేదో తెలియక లోలోపలే కుమిలిపోతోంది మా చెల్లెలు. అతను ఎక్కడ ఉన్నది తెలిస్తే మీరొక ఉత్తరం ముక్క రాస్తారేమోనని వచ్చాను."

సుభద్ర మాటలు వినగానే రమ కోపంతో తారెత్తున ఎగిరింది.

"ఛలాంటే! కాస్త చనువుగా మాట్లాడినంతమాత్రాన మా అన్నయ్య మీ చెల్లెల్ని పెళ్ళాడాలా? ఇంకానయం. మా మామయ్యగారమ్మాయితో అన్నయ్య పెళ్ళి జరుగుతుందని దేశం అందరికీ తెలుసు. చిన్నతనంలోనే మానాన్న చనిపోతే మా తాతయ్య, మామయ్యలే నా చదువు, పెళ్ళి, మా అన్నయ్య చదువులకోసం ఎంతో సహాయం చేశారు. ఇప్పుడు మే మొకదారికి వచ్చేశాంకదా అని వారు చేసిన సహాయాన్ని మరచిపోతే ఎలా? మా మామయ్య, వాళ్ళమ్మాయి కూడా మా అన్నయ్యమీదే ఆశలుపెట్టుకున్నారు. అప్పుడు కాదని కృతఘ్నతగా ప్రవర్తిస్తే మమ్మల్ని భగవంతుడుకూడా క్షమించడు. చాల్చాలు మీరేవో పెద్దమనుషులనుకున్నాం. వెళ్ళండి" నిర్మొహమాటంగా చెప్పేసింది రమ.

ముఖం నేలకేసుకుని ఉన్న ఆశ కాస్తా అడుగంటిపోగా ఈడ్చుకుంటూ ఇంటికి తిరిగొచ్చారు.

తన కూతురి జీవితాన్ని ఎవరో దగ్ధం చేసేసినట్లు. ఆ లోపల సుశీల ఊపిరాడక గిలగిలా కొట్టుకుంటున్న దృశ్యాలు కళ్ళముందు మెదిలి గజగజా వణికిస్తున్నాయి సుభద్రని.

* * *

"పెళ్ళిచేసుకోకపోతే నేను బ్రతకలేనా? అతను లేకపోతే నా జీవితం గడవదా? ఊహూ! నా జీవితం నాది. నాకోసం–మీకోసం నేను బ్రతుకుతాను. నీమీదొట్టు ఈ విషయం గురించి అసలు బాధపడను. ఏడవను సరేనా?" బలవంతంగా నవ్వింది సుశీల.

"అదీ! అలా మనసుని స్వాధీనపరుచుకో లేం చేస్తాం? మనయోగంలో అంతే రాసిపెట్టినది అలా అనుకుంటూనే ఇంతకాలం గడుపుకుంటూ వచ్చాను"

"అక్కా! అయితే ..నువ్వు ఎవరినైనా ప్రేమించావా?" సుభద్ర ముఖంలోకి సూటిగా చూస్తూ అడిగింది


తడబడింది సుభద్ర తప్పించుకోవానికి వీల్లేక పట్టుబడిన దొంగలా తలదించుకుంది.

"అక్కా! చెప్పవూ? ఇంతకాలంగా నువ్వెందుకు పెళ్ళిచేసుకోలేదు? నాకోసమే నీ జీవితాన్ని త్యాగం చేశావని నేనెంత కుమిలిపోతున్నానో తెలుసా? చెప్పక్కా" బ్రతిమాలుతున్నట్లు అడిగింది.

ఒకొక్క పిచ్చి విషయాలు గుర్తుచెయ్యకు తల్లీ నీకోసం నా జీవితాన్ని త్యాగం చేశానన్నది నిజం కాదు నేనసలు బ్రతుకుతున్నది నీకోసమేనమ్మా. మనం వాళ్ళకోసం ప్రాకులాడతాం కాబట్టి వాళ్ళు మన జీవితాంతో ఆడుకుంటారు వెక్కిరించి నవ్వుకుంటారు మగవాడితోడు లేకపోయినా ఒంటరిగా బ్రతగ్గలం. మేము అబలలం దుర్బలం కాదని లోకానికి చాటిచెబ్దాం అమ్మా కాసేపు అలా ఎక్కడికైనా వెళ్దాం"

ఇంతలోగా సరుకులు తేవడానికెళ్ళిన సుందరమ్మ కూడా వచ్చేసింది

ముగ్గురూ కలిసి ఇంటికి తాళం పెట్టి బయలుదేరారు. బస్టాండులోకి వచ్చేసరికి 91 నెంబరు బస్సు సిద్ధంగా ఉంది ఎక్కికూర్చున్నారు బోట్ క్లబ్బుదగ్గరదిగి మెల్లగా నడుచుకుంటూ టాంక్ బండ్ చేరుకున్నా...



"అక్కయ్యా! నేను పి హెచ్ డి చేస్తాను" అంది బెంచీమీద కూర్చున్నాక.

"అలాగేనమ్మా నీయిష్టం నేనెప్పుడు కాదన్నాను కనుక" అంది సుభద్ర

"ఆ! అదీ అలా ఏవో వ్యాపకాలు పెట్టుకోవాలిగానీ ఏడుస్తూ కూర్చుంటే లాభం ఏమిటి" అంది సుందరమ్మ

సుశీల నవ్వుతూ "అక్కా! ఒక్కొక్క సంఘటన ఒక్కొక్క మనిషిని ఒకో విధంగా మార్చేస్తుందని ఎవరో అంటే నమ్మలేదు. అత్తయ్యని చూడు నిన్న మొన్నటిదాకా చదువుకుంటానంటే నన్ను, సరేనన్నందుకు నిన్ను కూడా తిట్టిపోసేది. ఇప్పుడు చూడు ప్లేటు ఫిరాయించింది"

"పరిస్థితుల్ని బట్టి మన అభిప్రాయాలు కూడా మార్చుకోవాలమ్మా ఎప్పుడూ తాము పట్టిన కుందేటికి మూడేకాళ్ళు అంటే ఎలా? ఎలా మారినా అవి మన జీవితాల్ని తీర్చిదిద్దే పూర్వులై ఉండాలి అంతేకాని, అప్పుడు అలా అనుకున్నాం ఇప్పుడు ఇలా అంటే బాగుండదేమో? ఎదుటివాళ్ళు ఏమైనా అనుకుంటారేమో? అనుకుని కష్టాలు కొని తెచ్చుకోకూడదు ఇప్పుడు నిన్ను ఇంకా—ఇంకా చదువుకోమనే చెప్తాను" అంది సుందరమ్మ మరి కాస్సేపు కూర్చుని ఇంటిదారిపట్టారు ముగ్గురూ

* *

మెలకువ వచ్చినా కళ్ళు మంటలుగా సూదులు గుచ్చుతున్నట్లుగా ఉంటే లేవ బుద్ధికాక అలాగే పడుకుని ఉంది సుభద్ర పక్కనే సుశీల ఆదమరచి నిద్రపోతోంది. కొద్దిగా చలిగా అనిపిస్తూంటే చెయ్యిచాపి ఫేను ఆపుచేసింది ఫేనుగాలికి చెదిరి సుశీల ముఖంమీద పడుతున్న జుట్టుని వెనక్కిసర్ది నుదుటిమీద ముద్దుపెట్టుకుని చెంపలు నిమిరింది. పక్కకు తొలగిన పైటను సరిచేసింది

"సుశీ! తెల్లవారిందిరా నాన్నా లే" మెల్లగా తట్టిపిలిచింది

"అప్పుడేనా లేస్తాన్లే అక్కా" సుభద్రని కూడా లేవనీయకుండా నడుము చుట్టూ చెయ్యేసి

"పిచ్చితల్లి!" తనలో తనే నవ్వుకుని కాస్సేపాగి లేద్దాంలే అనట్లు అలాగే పడుకుండిపోయింది సుభద్ర

సుందరమ్మలేచి పన్లు మొదలు పెట్టినట్లు గుర్తుగా వంటగదిలో నుండి గిన్నెల చప్పుళ్ళు వినిపిస్తున్నాయి పంపునీళ్ళు బకెట్ లో పడుతున్న శబ్దం లయబద్ధంగా వినిపిస్తోంది

"అత్తయ్యా! సుశీలా!" అన్న పిలుపుతోపాటు తలుపు టకటకా శబ్దం

మరోసారి పిలుపు వెనుక తలుపు టకటక చటుక్కున లేచింది సుభద్ర. సందేహం లేదు రాంబాబు ఎందుకొచ్చాడు? భార్యని చూపించడానికేమో? "సుశీ! లే రాంబాబు వచ్చాడు లే" తట్టిలేపి తను వచ్చి తలుపుతీసింది

"ఏమిటి ఇంకా లేవలేదా అత్తయ్యా" నవ్వుతూ లోపలకొచ్చాడు రాంబాబు



అతని వెనక మరొక వయసుమళ్ళిన వ్యక్తి

"ఆ! మెల్లిగా రండి" చెయ్యిపట్టుకున్నాడు రాంబాబు. అప్పుడు గమనించింది సుభద్ర ఆ వ్యక్తికి కాలులేదు శరీరం మాత్రం ఇంకా దృఢంగా బలంగా ఉంది. అక్కడొకటి ఇక్కడొకటి వెంట్రుకలు తెల్లబడ్డాయి కళ్ళకి జోడు రెండు చంకల్లోను కర్రలు.

"అలా కూర్చోండి" రాంబాబుమాటతో ఆ వ్యక్తి ముఖంలో ఏవో పోలికలు వెతుకుతున్న సుభద్ర ఉలిక్కిపడింది.

బయటికిరాబోయిన సుశీల కొత్త వ్యక్తినిచూసి గది గుమ్మంలోనే ఆగిపోయింది.

వంటగదిగుమ్మంలో సుందరమ్మ

"అదేమిటి సుశీ ఎవరో పరాయివాడిని చూస్తున్నట్లు అలా లోపలే నిలబడిపోయావ్?"

"పరాయివాడివికాక ఇంకా నావాడివి అనుకోమంటావా రాంబాబూ" ఏ భావమూ వ్యక్తంకాని గొంతుతో అంది

"అంటే?"

నిర్లిప్తంగా నవ్వింది సుశీల

"నువ్వు నీ మేనమామ కూతుర్ని పెళ్ళాడబోతున్నావు అని తెలిశాక కూడా నా వాడివే అనుకోమంటావా?"

"అలా అని నీకెవరు చెప్పారు?" అయోమయంగా ముగ్గుర్నీ మార్చి మార్చి చూడసాగాడు రాంబాబు

"ఎవరు చెప్పారన్నది అప్రస్తుతం. నిజమా కాదా అది కూడా వదిలేసి అడగను నీ ఇష్టంవచ్చినవారిని పెళ్ళిచేసుకునే హక్కు నీకుంది కాబట్టి. కానీ... నీకు భార్య కావాలని ఎదురుచూస్తున్న మరదలుందన్న మాట మరచిపోయి నాతో ఎందుకు స్నేహం చేశావ్? నాలో ప్రేమభావం మొలకెత్తించావెందుకు? నమ్మించి నను . నన్ను పూర్తిగా వంచించావెందుకు రాంబాబూ"

"షటప్ నాన్సెన్స్ యూ ఆర్ టాకింగ్" గట్టిగా అరిచాడు రాంబాబు

"అనవసరంగా ఆవేశపడకు రాంబాబు ముందు అలా కూర్చో వారం రోజుల్లో వస్తానన్నవాడివి ఇన్నాళ్ళు పట్టిందేమిటి?" ఇద్దరిలోనూ ఆవేశం అదుపుదాటుతోందని గ్రహించిమాటమార్చింది సుభద్ర

రాంబాబు కూర్చోలేదు సరికదా సుశీలదగ్గరగావెళ్ళి చెయ్యిపట్టిలాక్కొచ్చి "ఈయనెవరో తెలుసా? ఆ రోజుల్లో మీ అక్క, కాదు అమ్మ ప్రేమించి పెళ్ళిచేసుకోవాలనుకున్న వ్యక్తి" నూతన వ్యక్తిని వేలుపెట్టి చూపించాడు

"రాంబాబూ!" తనేం విందో, విన్నది నిజమో కాదో నమ్మలేక గ్రహించలేని అయోమయ స్థితిలో నూతిలోనుంచి వచ్చినట్లుగా ఉందిమాట

సుందరమ్మ రెండడుగులు ముందుకివేసి "బలరామ్!" పిలిచింది అప్రయత్నంగా.

సుభద్ర అక్కడ నిలబడలేక గదిలోకి పరుగెత్తింది.

"అవునమ్మా బలరామ్‌నే"

"ఇన్నాళ్ళూ ఎక్కడున్నావయ్యా? రాంబాబు నిన్నెక్కడ కనిపెట్టాడు?"

"మిలిటరీ ఆసుపత్రిలో ఉంటే రాంబాబే నన్ను వెతుక్కుంటూ వచ్చాడమ్మా. ఆ రోజుల్లో జగన్ ఎంత కఠినంగా ఉండేవాడో అతని కొడుకు అయిన ఈ రాంబాబు అంత మంచిమనస్సు కలవాడు నేను వచ్చేదాకా పట్టుపట్టి కూర్చున్నాడు"

"బాబూ! అత్తయ్యా! ఏమిటిదంతా? ఈయన ఎవరు? జగన్ ఎవరు? నా నుంచి ఎందుకిలా దాస్తున్నారు. అక్క ఈయన్ని ప్రేమించి ఎందుకు పెళ్ళిచేసుకోలేదు. ఆఖరికి అక్క... కాదు అమ్మ తనేనని ఎందుకు దాచిపెట్టింది? నువ్వైనా చెప్పు రాంబాబూ" పిచ్చిదానిలా రాంబాబు భుజాలు పట్టుకుని ఊపసాగింది సుశీల

"సుశీ! అలా ఆవేశపడకు అన్ని విషయాలు వివరంగా చెప్పాలనే వచ్చాను నేనిప్పుడు అలా స్థిమితంగా కూర్చో"

"మీ అమ్మ సరోజతో మాట్లాడివస్తానన్నవాడివి బలరామ్ దగ్గరకు ఎలా వెళ్ళావు?" అడిగింది సుందరమ్మ

"నేను అసలు వెళ్ళింది అమ్మతో మాట్లాడి ఇక్కడికి తీసుకురావడానికే. అక్కడ మాటల సందర్భంలో తెలిసింది బలరామ్‌గారు మిలిటరీలో చేరారని. వెతుక్కుంటూ వెళ్ళాను. యుద్ధ సమయంలో కాలికి బలమైన దెబ్బలు తగిలి ఆసుపత్రిలో చేర్చారని తెలిసింది. అక్కడ కలుసుకొని ఆయన్ని తీసుకొచ్చాను"

* * *

ఈయన్ని వెతికే ప్రయత్నంలోనే ఇంతకాలం గడిచిపోయింది. నేను అనుకున్న పని విజయవంతం అవుతుందో లేదో తెలియనిదే ఏమని ఉత్తరం వ్రాయను. ఏకంగా ఒక్కసారే ఆశ్చర్యంలో ముంచెత్తవచ్చని అనుకున్నాను. మీరు ఇంత బెంగపెట్టుకుని

ఎలా నమ్మాలి?



"నువ్వు టికెట్ కొన్నానంటున్నావు... అది పోయిందంటున్నావ్? నిన్నెలా నమ్మమంటావయ్యా" టికెట్ ఇన్‌స్పెక్టర్ నిలదీశాడు చిదానందాన్ని

"ప్రతిసంవత్సరం నష్టాలు వస్తున్నాయంటూ... బస్ టికెట్ రేట్లు పెంచుతుంటే... మేం నమ్మటం లేదూ...? గడుసుగా జవాబిచ్చాడు చిదానందం

—జూపిటర్

శవాకారాల్లా తయారౌతారని నేను ఊహించనైనాలేదు పైగా మేనమామ కూతురు వంతాయప్పుడి అటూ ఆదో ఒఖాండం మా మామయ్యగారి అమ్మాయిలందరూ నా కంటే పెద్దవాళ్ళే పెళ్ళిళ్ళు అయిపోయి పిల్లలు కూడా పుట్టారు వాళ్ళకి ఎవరో చెప్పిన మాటవిని గుమ్మంలోనే నిలదీసి అడుగుతోంద రాగానే ఎంతో ఆత్రంగా ఎదురవస్తుందని ఇన్నాళ్ళు ఎక్కడికి వెళ్ళావు అని చిరుకోపంతో బుంగమూతితో అడుగుతు దని ఎన్నో రకాలుగా ఆలోచించాను కానీ. ఈ రాణీగారు భద్రకాళి అవతారం ఎత్తి ప్రత్యక్షం అయింది

"రాంబాబూ! నాకేమిటో అంతా అయోమయంగా గజిబిజిగా ఉంది ఒక్క అమ్మ అయితే మరి నాన్న? ఈ బలరామ్ గారా? చెప్పు రాంబాబూ"

"సారీ సుశీ! ఆ విషయం నాకు తెలియదు" అన్నాడు అతిమెల్లగా

లోపలకు సుభద్ర దగరకు పరుగెత్తబోతూంటే చెయ్యిపట్టి ఆపి "సుశీ! ఆ ప్రశ్నవేసి అత్తయ్యని బాధపెట్టకు మంచిదికాదు ఎందుకంటే అత్తయ్యకే ఆ విషయం తెలియదు కనక" అన్నాడు

"అంటే... అంటే నేను తండ్రి ఎవరో తెలియని అనామకురాలినన్న మాట. కారు ప్రమాదంలో మరణించారు అమ్మా నాన్న అంటే నిజమేననుకున్నాను. కానీ... కానీ, అక్కయ్యనని చెప్పుకుంటున్న ఈ అమ్మ... ఊరు పేరు తెలియని ఒక వ్యక్తి ద్వారా తన ఆవేశాన్ని చల్లార్చుకుని నన్నుకంది అని నాకు... నేను ఏ తమాత్రమూ అనుకోలేదు అమ్మ... భారతీయ స్త్రీత్వానికే అపవిత్రతను ఆపాదించింది' చెంప ఛెళ్ళుమనడంతో సుశీల వాక్ప్రవాహం ఆగిపోయింది. కొట్టింది రాంబాబు కాదు బలరామ్. అతని ముఖం భీకరంగా చూడడానికే భయంగొల్పేలా ఉంది.

"సుభద్ర కూతురివైనందుకే నిన్ను చెంపదెబ్బతో వదిలిపెట్టాను ఎవరూలేని ఏకాంత ప్రదేశంలో తన ప్రియుని కోసం ఎదురుచూస్తూ ఒంటరిగా కూర్చునివున్న ఒక యువతిని వెనకపాటునవచ్చి బంధించి నోరునొక్కి బలవంతంగా అనుభవిస్తే అందుకు ఆమె బాధ్యురాలా? తన ప్రమేయం లేకుండా జరిగిన చర్యవల్ల ఆమె దోషి అవుతుందా? అందువల్ల ఆమె తన శరీరావేశం తీర్చుకున్నట్టే భావించి ఆమెను వేలెత్తి చూపడమేనా? దాని ఫలితంగా నిన్ను కనిపెంచి పెద్దచేసి వ్యక్తిత్వం గల మనిషిగా తీర్చిదిద్దడం ఆమెచేసిన నేరమా?"

ఈ రోజుల్లో ఎంతో మంది స్త్రీలు తమ అక్రమ సంతానాన్ని చెత్త కుండీల్లో, ఫుట్‌పాత్‌లమీద వదిలేస్తున్నారు ఆ పిల్లలు గాలికి ధూళికి పెరుగుతూ అనాథల్లా బతుకుతున్నారు కొందరు ముష్టి ఎత్తుకుంటూంటే కొందరు రౌడీలుగా, దొంగలుగా, దోపిడీదారులుగా తయారవుతున్నారు అలా వదిలెయ్యకపోవడం మీ అమ్మ చేసిన నేరమా? నీ కోసమే బ్రతుకుతున్న ఆ పవిత్రమూర్తిని దోషిగా తలపోస్తున్నావంటే నిన్ను భగవంతుడు కూడా క్షమించడు"

మొద్దుబారినట్లున్న సుశీల మెదడు పనిచేయడం ప్రారంభించింది.

"ఇవన్నీ తనకు తెలిసిన విషయాలే మరి ఇతనికి ఎలా తెలుసు అత్తయ్యే చెప్పిన మాదిరిగా తు.చ. తప్పక వర్ణిస్తున్నాడు ఆ గుర్తు తెలియని వ్యక్తి ఇతనేనా?" ఆ ప్రశ్న తన మనస్సులో ఉదయించగానే ఉలిక్కిపడ్డాడు రాంబాబు

రివ్వున బాణంలా గదిలోకి తీసికెళ్ళిన సుశీల కెవ్వున కేక పెట్టింది

మంచంమీద పడుకుని ఉన్న సుభద్ర గిలగిలా తన్నుకుంటోంది. కాళ్ళు చేతులు కొంకర్లుపోతున్నాయి చూపులు గమ్యం తెలియని బాటసారుల్లా ఒకచోట నిలవడంలేదు.

పరిస్థితిని అర్థం చేసుకున్న రాంబాబు ఆలస్యం చెయ్యలేదు

"సుశీ! బయటికివెళ్ళి ఏదైనా ఆటోని ఆపుచెయ్యి" అంటూనే సుభద్రని రెండు చేతులమీదా ఎత్తుకున్నాడు బయటికివచ్చి ఆటోలో పడుకోబెట్టి తను చేతులు తలనొక్కి పట్టుకుని "సుశీ! నువ్వు ఎక్కి కాళ్ళు గట్టిగాపట్టుకో" అన్నాడు


ఆటో స్పీడుగా బయలుదేరింది

హరికృష్ణ సుభద్రని థియేటర్‌లోకి తీసికెళ్ళి స్టమక్ వాష్ చేశాడు చేతులు తుడుచుకుంటూ బయటికివచ్చి "థాంక్ గాడ్! సమయానికి చూడడంవల్ల ప్రాణాపాయం తప్పింది నల్లుల్ని చంపడంకోసం తెచ్చిన 'టిక్ 20' తాగేసింది" అన్నాడు

"అన్నయ్యా! ప్రమాదం ఏమీలేదుగా" భయంగా అడిగింది సుశీల

"లేదమ్మా. అటువంటి ప్రమాదం ఏదైనా ఉంటే నేనిలా స్థిమితంగా మీతో కబుర్లు చెప్తూ కూర్చుంటానా?"

స్త్రీలకో సలహా



మామూలుగా బహిష్టు కావలసిన సమయంలో అవకపోతే తాను 'తల్లి' నవవచ్చుననే భావన ప్రతి స్త్రీలోనూ రావడం సహజం! బొంబాయిలోని హిందూస్థాన్ యాంటీ బయోటిక్ సంస్థకు చెందిన శాస్త్రవేత్తలు చెప్తున్నదాన్నిబట్టి... అయిదు రోజుల తర్వాత (బహిష్టు కావలసిన రోజునుండి) స్త్రీ గర్భిణి అవునోకాదో ఒక చిన్న పరీక్ష ద్వారా తెలుసుకోవచ్చునని తెలుస్తోంది! స్త్రీల మూత్రాన్ని నీలిరంగులో ఉండే రసాయన పదార్థానికి కలిపినపుడు నీలిరంగు మాయమయితే...ఆ స్త్రీలు గర్భం దాల్చినట్లు చెప్పెయ్యొచ్చు! ఈ అద్భుతమైన పరీక్ష అతి త్వరలోనే మనందరికీ అందుబాటులోకి రాబోతోంది కూడా!

—గురు

"అమ్మకి ఏమైనా జరిగితే నేనా... [illegible] రాంబాబూ" భోరున ఏడ్చింది.

"అమ్మ-అమ్మ తొందరపడ్డావు సుశీ" రాంబాబు కంఠం వణికింది.

అసలు నిజమంతా తెలిస్తే నువ్విలా అసహ్యించుకుంటావనే నీకు తెలియకుండా దాచి పెట్టింది అత్తయ్య. ఆ రోజు ఇందిరాపార్కులో ఈ విషయాలు అన్నీ చెప్పి నీకు చెప్పవద్దని మాట తీసుకుంది. నిన్ను నువ్వు అసహ్యించుకోవడమే కాక తనని కూడా అసహ్యించుకుంటావని అది తను భరించలేనని, అంతకంటే చావడమే నయమని ఏడ్చింది"

"రాంబాబూ! అమ్మ-అమ్మ బ్రతుకుతుంది కదూ? నాతో మళ్ళీ మాట్లాడుతుంది కదూ? నన్ను దగ్గరకు చేర్చుకుని ఆప్యాయంగా ముద్దాడుతుంది కదూ?"

"సుశీ ప్లీజ్! డోన్ట్ బీ ఎక్సైటెడ్ అత్తయ్యకి ఏమీ ప్రమాదంలేదని డాక్టరు గారు చెప్పారుగా" ఓదార్చాడు రాంబాబు

"సారీ రాంబాబూ! నువ్వు మీ మామయ్యగారి అమ్మాయిని పెళ్ళాడుతున్నావని మీ చెల్లెలు చెప్తే నిజమేననుకుని ఎంత బాధపడ్డానో తెలుసా? నా బాధ చూడలేనే మళ్ళీ నీ గురించి అడిగి మీ చెల్లిచేత మాటలుపడి వచ్చింది అమ్మ" వెక్కుతూ అంది.

"అలా అని మా రమ చెప్పిందా?" రాంబాబు భృకుటి ముడిపడింది.

"అవును మొన్న నేను, అమ్మ వెళ్ళాం" అంటూ ఆ రోజు జరిగిన విషయాలు చెప్పింది సుశీల

"అసలు! అత్తయ్య అని తెలియక ఏవేవో వాగేసి ఉంటుంది. పిచ్చిమొద్దు. ఒకదానికొకటి చేర్చి అత్తయ్యని బాగా క్లాస్ తీసేసింది" అన్నాడు

నర్సు వచ్చి స్పృహ వచ్చిందని చెప్పడంతో ఇద్దరూ లోపలికి వెళ్ళారు.

"అమ్మా!" కంఠం వణికింది సుశీలకి

అప్పుడే మాటలు నేర్చుకుంటున్నట్లుగా, కొత్తగా అనిపించిందా పిలుపు ఆమెకి. అక్కగా ఎంతో చనువున్నా అమ్మ అనేసరికి ఎంతో గౌరవభావం ఉట్టిపడుతోంది ఆ గొంతులో.

మెల్లగా కళ్ళు తెరిచింది సుభద్ర.

"అమ్మా! ఎలా ఉందమ్మా?"

"సుశీ! నన్నింకా బ్రతికించారెందుకమ్మా"

"అలా అనకమ్మా. నీకు కోపంవచ్చి ఒక పూట మాట్లాడకపోతేనే గిలగిల్లాడే నేను నువ్వు లేకుండా ఎలా బ్రతకగలనమ్మా. నేను చాలా పొరపాటుగా మాట్లాడాను. నన్ను క్షమించమ్మా" తన చేతులతో తల్లి చెంపలు, తల నిమురుతూ పశ్చాత్తాప పూర్వకంగా అంది.

"నీ మీద నాకేమీ కోపం లేదు తల్లీ. నా మీద నా జీవితం మీద. నన్నా పరిస్థితుల్లో ఇరికించిన విధి మీద నాకు చెప్పలేనంత కోపంగా ఉంది అంతే"

"అత్తయ్యా! ఎక్కువగా మాట్లాడేస్తున్నావు. నీకు శాంతి అవసరం. ఆ పరీక్షలన్నీ గాక చెప్తున్నారు కదా. అవే సర్దుకుంటాయి కొన్నాళ్ళకి. మా నాన్నగారు వస్తారు. నిన్ను తీసుకొని ఆ తరువాత మాట్లాడుకుందాం."

ఏమి మాట్లాడాలో తోచక అలాగే కళ్ళు మూసుకుని పడుకుండిపోయింది సుభద్ర.

ఆమె గుండెల్లో అగ్ని పర్వతాలు బ్రద్దలౌతున్నాయి. ఒళ్ళంతా లావాలా పొంగుతోంది. తన కళ్ళముందు, తన కడుపున పుట్టిన పిల్లల ముందు ఎటువంటి మాటలు మాటాడుకోవలసి వస్తోంది. ఇటువంటి దుర్గతి ఏ స్త్రీకీ రాకూడదు అని భగవంతుణ్ణి ప్రార్థిస్తోంది.


* * *

మరునాటికి పూర్తిగా కోలుకుంది సుభద్ర. ఇంటికి తీసుకొచ్చేశారు.

ఒకటి రెండు రోజులు [illegible] కళ్ళు తెరిచింది.

మధ్యాహ్నానికి దగ్గరగా వచ్చేశాడు బలరామ్.

ఏమిటో [illegible] శరీరం చెప్పినట్టు [illegible] చేతిని



నోటికి అడ్డుగా పెట్టుకుంది.

"సుభా!" మెత్తగా పిలిచాడు బలరామ్.

చిన్నప్పటి మనిషి ఆ పిలుపు మనసులో వేడలాయి సుభద్రకి.

భయం తగ్గి మనసు కుదుటపడింది.

మెల్లగా లేచి కూర్చుంది.

చంకల్లో ఉన్న కర్రలను తీసి పక్కన పెట్టి మంచాన్ని ఆనుకుని కూర్చున్నాడు.

"సుభా! ఇంతలావు ఇంత పొడుగు ఉన్న ఈ మిలటీ ఆకారాన్ని చూసి భయపడుతున్నావా? ఇప్పుడు నువ్వు చూసినప్పుడు చిన్న పిల్లాడిలా ఉండేవాడిని. నువ్వు మాత్రం లంగా ఓణీల్లో ఇంత పిల్లలా ఉండేదానివి. అయితేనేం నా కళ్ళకి అప్సరసలా గుండేదానివి. మనం తిరిగిన తోటలు, దొడ్లు, ఆడిన ఆటలు, పిచ్చికగూళ్ళు నా కళ్ళకి కట్టినట్లు కనిపిసునాయి."

మంత్ర ముగ్ధురాల్లా నట్లు వింటోంది సుభద్ర.

"సుభా! నువ్వు తిట్టినా ఛీదరించుకున్నా నేను చేసిన ఒక వెధవ పని గురించి నీతో చెప్పి క్షమార్పణ కోరుకోవాలనే వచ్చాను నేనిప్పుడు. అది విన్నాక నువ్వు ఏ శిక్ష విధిస్తే నా సంతోషంగా భరిస్తాను."

ఏం చెపాడోనని ఊపిరి బిగపట్టి వినసాగింది సుభద్ర.

"ఆ రోజు... నువ్వు నా కోసం చాలా చీకటిపడే వరకూ తోటలో కూర్చుని ఉన్నావు. అప్పుడే నేను పట్నం నుంచి వచ్చాను. నిన్ను దూరం నుంచి చూసి ముగ్ధుడనయ్యాను. ఆ వెన్నెల, చల్లగాలి పూల సువాసనలు నన్ను రెచ్చగొట్టాయి. పెద్దల సమక్షంలో పెళ్ళి అయితేగాని తొందరపడవదని హెచ్చరించేదానివి నువ్వు. ని మాటలు కాదని నీ మనసు నొప్పించగల కఠినత్వం నాలో లేదు. నువ్వు నన్ను చెడగా ఊహించుకోవడం భరించలేను. అలా అని నాలో చెలరేగే కోర్కెను అణుచుకోవడం నా వల్ల కాకపోయింది. నాలో రాక్షసత్వం ప్రజ్వరిల్లింది. రూపం మార్చి, చాటుగా వచ్చి బలవంతంగా నిన్ను అనుభవించాను. ఈలోగా మా నాన్న వస్తున్న అలికిడి అయింది. నిను ఎలా ఉన్నదాన్ని అలా వదిలేసి పరుగెత్తుకుంటూ వెళిపోయాను. మా నాన్న వెళ్ళాక నువ్వు బట్టలు సర్దుకుని ఏడుస్తూ కూర్చున్నావు. నేను వద్దామని అడుగు ముందుకు వేసి కూడా ఆగిపోయాను. ఏ ముఖం పెట్టుకుని నీ ఎదురుగా వచ్చి నిన్ను ఏమని ఓదార్చను? అడుగు ముందుకి పడలేదు. నాకు ఎంతో దుఃఖం వచ్చింది నీ ఏడుపు చూస్తే. మళ్ళీ మా నాన్న ఈసారి నేరుగా నీ దగ్గరకే వచ్చి ఇంటికి వెళ్ళమని హెచ్చరించాడు. సమాధానం చెప్పకుండా నువ్వు ఇంటిదారిపట్టావు. చాలా వెనుకగా నిన్ను అనుసరిస్తూ నువ్వు మీ ఇంట్లోకి వెళ్ళాక వెనక్కి వచ్చేశాను. మరి కాస్సేపటికే మీ అన్నయ్య వచ్చి మా కుటుంబం తెల్లవారేసరికి ఆ ఊళ్ళో ఇంకా ఉంటే కనుక పోలీసు రిపోర్టు ఇచ్చి జైల్లో పెట్టిస్తానని బెదిరించాడు. ఆ మాటలు నేను అంతగా

పట్టించుకోలేదు కానీ, అమ్మా నాన్నా గొప్పవాళ్ళు ఎంతకయినా తగినవాళ్ళు అనుకుని చాలా భయపడ్డాను. తెల్లవారేసరికి నేను కూడా అమ్మతో పాటు ఊరి పొలిమేరలు దాటి రాకపోతే వాగులోపడి ప్రాణాలు తీసుకుంటామని అమ్మా నాన్న బెదిరించారు. కొన్నాళ్ళు తప్పించుకోడానికి వీలులేక వారితోనే ఉన్నాను. ఆ తరువాత వచ్చి చూస్తే మీ నాన్నగారు అమ్మ అన్నయ్యా కారు ప్రమాదంలో మరణించారనీ మీ వదినగారు పిల్లవాడితో పుట్టింట చేరారనీ, నువ్వు మీ అత్తయ్యతో తీర్థయాత్రలకి వెళ్ళావని చెప్పారు చుట్టుపక్కల వాళ్ళు. నాకు అవకాశం ఉన్న చోటల్లా నీకోసం వెదికాను. ఆ రోజుల్లో యుద్ధం ప్రారంభమైంది. నువ్వు కనిపించలేదన్న నిరాశతో బ్రతుకుతున్న నేను చివరికి దేశ రక్షణకోసం అహర్నిశలూ పాటుపడే సైనిక బృందలో చేరాను. కొద్ది కాలానికే అమ్మా, నాన్న చనిపోయారు. నేనింకెవరికోసం తిరిగిరావాలి? అందుకే ఇంత కాలం తుపాకీ పట్టుకుని కనిపించిన శత్రువునల్లా కాల్చి చంపేసే కసాయివాడిలా బ్రతికాను. మొన్న ఆ మధ్య జరిగిన యుద్ధంలో కాలికి దెబ్బ కలిగింది. ఆసుపత్రిలో చేర్పించి కాలుతీసేశారు సుభా! రాంబాబువచ్చి చెప్పేవరకూ నాకీ విషయాలేవీ తెలియవు. నువ్వు ఇల్లొకి రానివ్వకపోయినా ఈ విషయం నీతో చెప్పి క్షమించమని అర్థించి వెళ్ళిపోదామని వచ్చాను. కాని సుభా! ఆ నాడు నా శారీరక మానసిక దౌర్బల్యానికి గుర్తుగా నీకొక పాప కలిగిందని కానీ ఆ పాపకోసం నువ్వు అష్టకష్టాలూ పడుతున్నావని గాని నాకు అణుమాత్రం కూడా తెలియదు. నేను చేసిన ఈ పనికి చింతించని ఘడియలేదు సుభా. నన్ను... నన్ను క్షమించు సుభా" చాపి ఉన్న ఆమె కాళ్ళ మీద తలానించాడు అలసిపోయిన వాడిలా

దోసిట్లో ముఖం దాచుకుని వెక్కి వెక్కి ఏడుస్తోంది సుభద్ర

అసలే బలహీనంగా ఉందేమో స్పృహతప్పి తోటకూర కాడలా అతని చేతుల్లో వాలిపోయింది.

డబ్బెందుకు ?



"అంత డబ్బు ఒకేసారి బాంక్ నుండి తీసికొంటున్నారెమిటీ?" కామేశాన్ని అడిగాడు... అతడి స్నేహితుడు

"ఇది బందిపోట్ల కాలం కదా! డబ్బు ఇంట్లో లేకపోతే...ఎందుకు లేదని... ప్రాణం తీస్తారు! అందుకే ఎదురైనా మంచిదని..." గొణిగాడు కామేశం

\- జూపిటర్

"సుభా! సుభా" ఆదుర్దాగా పిలుస్తూ పక్కనున్న చిన్న కూజా అందుకుని నీళ్ళు చేతిలోకి వంపుకుని ముఖంమీద చిలకరించాడు

కాస్సేపటికి కళ్ళు తెరిచి చూస్తూ "బావా! నన్ను వదిలిపెట్టి వెళ్ళిపోకమా! ఈ ఒంటరి జీవితం గడపడం ఇక నావల్ల కాదయ్యా. నేను చాలా చాల అలసిపోయాను" అంది బల్లిలా అతన్ని హత్తుకుపోతూ

"అలాగే సుభా! నిన్ను విడిచి నేనెక్కడికీ వెళ్ళను. వెళ్ళడానికి మాత్రం నా కసలు ఏమున్నారని? నేను చాలా అదృష్టవంతుడిని సుభా! ఇన్నాళ్ళు నీ స్మృతులతో గడిపాను. ఇక నీ సన్నిధిలో గడుపుతాను"

అడుగులు వస్తున్న అలికిడి వినిపించి "అదిగో అమ్మాయి వచ్చేస్తోంది దాని ముందు తలెత్తుకోడానికి నాకు ఏమిటో సిగ్గుగా అనిపిస్తోంది. వెళ్ళిపోండి. నేను నిద్ర పోతున్నట్లు పడుకుంటాను" అతని ఒడిలోనుంచి పక్కకు జరిగి నిద్రపోతున్నట్లు నటించసాగింది సుభద్ర.

బయటికి వచ్చి ముందుగదిలో కూర్చున్నాడు బలరామ్

రాంబాబు లోపలికొస్తూనే "ఏం మావయ్యా! అత్తయ్య మెలకువగా ఉందా!" అన్నాడు మామూలుగా అడిగినట్లు

"ఏమో, నేను చూడలేదు రాంబాబూ" తడబడ్డాడు బలరామ్ అతని ముఖంలోని తడబాటుని చూసి కంగారుని గమనించిన రాంబాబు సుశీలవైపు చూసి కన్ను గీటాడు ముసిముసిగా నవ్వింది సుశీల

* * *

రాంబాబు వెనుకవస్తున్న సరోజను చూసి ఎందుకో కొంచెం భయపడింది సుభద్ర గుండె దడదడలాడసాగింది

గబగబా వంటగదిలోకి వెళ్ళి సుందరమ్మ వెనక నిలబడింది.

"ఏమిటే?" తెల్లబోయిందావిడ

"వదిన వస్తోందత్తయా"

"అ వస్తే నీకెందుకే ఇంత భయం?" అయోమయంగా చూసింది.

"ఇన్నాళ్ళ తరువాత ఏదో తప్పు చేసినదానిలా ఆవిడ ముందు నిలబడాలంటే నాకేదోలా ఉందత్తయ్యా"

"నీ మొహంలా ఉంది అంతా చక్కబడిన తరువాత ఇంకా భయం దేనికి?" కొట్టి పారేసిందావిడ

"అత్తయ్యా! అమ్మమ్మగారూ!" పిలుస్తూ లోపలకు వచ్చాడు రాంబాబు

సుందరమ్మ చేతులు తుడుచుకుంటూ ముందుకువచ్చి "రా నాయనా! ఏమ్మా సరోజా బాగున్నావా?" పలకరించింది సరోజను

"బాగానే ఉన్నాను పిన్నిగారు ఎన్నాళ్ళకు మళ్ళీ మిమ్మల్ని చూడగలిగాను?"



దగ్గరకు వచ్చి సుందరమ్మని కౌగిలించుకుంది సరోజ

"అత్తయ్యా, సుశీల ఏరీ అమ్మమ్మగారూ ?"

"సుశీల సెంటరుకి వెళ్ళింది. సుభద్ర లోపలున్నట్లుంది"

"అత్తయ్యా ఏమిటి లోపల దాక్కున్నావు? ఆడపిల్ల తల్లిని బెట్టు చేయకూడదని వచ్చేయమ్మా"

"సుభద్రా ఎన్నాళ్ళయిందమ్మా నిన్ను చూసి"

"వదినా"

"సుభద్రా! పాపిష్టిదాన్ని. నా ఇంటికి నిన్ను రావద్దని శాసించాను కదూ? పుట్టెడు దిగులుతో ఒంటరిగా ఇన్నాళ్లు ఎలా ఉండగలిగావమ్మా. ముందు వెనుకలాలోచించకుండా నేను అసహ్యించుకున్నట్లు మీరు కూడా చెయ్యకుండా చివరిదాకా అంటిపెట్టుకొని సుభద్రకి తోడుగా ఉన్నారు పిన్నిగారూ! చాలా సంతోషం"

"అప్పటి పరిస్థితులు అలాంటివి నీ తప్పు ఏముందిలే వదినా"

"అప్పటి పరిస్థితులలో ఉన్న నీకు కావలసింది ధైర్యం కలిగించే రెండు మాటలు ఔదార్యం, సానుభూతి అంతే కానీ నిరాదరణ కావమ్మా"

"వదినా" సరోజమ్మ భుజమ్మీద తలానించింది.

"అవునమ్మా రాంబాబు నాకంతా చెప్పాడు. నీ ప్రమేయం లేకుండా జరిగిన దానికి నువ్వెలా బాధ్యురాలివౌతావమ్మా? అటువంటి విషమ పరిస్థితులనుంచి తప్పించుకుని ఆ పరిస్థితుల ప్రాబల్యం వల్ల నీకు సంక్రమించిన శిశువుని సక్రమ పద్ధతిలో పెంచి పెద్దచేసి వ్యక్తిత్వం గల యువతిగా, పరిపూర్ణ స్త్రీగా తీర్చిదిద్దావు. ఇంక నువ్వు దేని గురించి భయపడాలి? ఎవరికి భయపడాలి? నువ్వు అటువంటి పరిస్థితులన్నీ అధిగమించేశావమ్మా. నీ జీవిత గమనంలో నీకు ఎదురయిన క్లిష్ట పరిస్థితులన్నీ నీ ధైర్యంతో, చాకచక్యంతో ఎదుర్కొన్నావు ఇంకెందుకమ్మా నీకు భయం? ఇప్పుడు నీ బాలు నీకు తోడు అయ్యాడు. ఇంకెందుకు నీకు భయం?"

"వదినా!"

సుశీల లోపలికి రావడం చూసి "హమ్మయ్య వచ్చావా? ఇందాకటి నుంచీ ఆ వియ్యపురాళ్ళిద్దరూ అతి బరువైన సినిమా డైలాగులు వల్లించేస్తూ ఉంటే నాకేమిటో ఉక్కిరిబిక్కిరిగా ఉంది" అన్నాడు రాంబాబు

"అమ్మా సుశీ! అత్తమ్మా నమస్కారం చెయ్యి" సుభద్ర అనగానే వంగి సరోజ పాదాలకి నమస్కరించింది సుశీల

"అమ్మా! సింగిల్‌గా ఆవిడగారొక్కదానికి ఆశీర్వదించి నాకు పక్షపాతం చూపించకు ఎంతయినా కొడుకునికదా" అన్నాడు రాంబాబు

"నువ్వా బెంగేమీ పెట్టుకోకులేరా అందుకే దీర్ఘసుమంగళీభవ అని ఆశీర్వదించాను నువ్వు పదికాలాలపాటు చల్లగా, సుఖంగా ఉంటేనేకదా అది సుమంగళిగా ఉండేది" నవ్వింది సరోజ

సిగ్గుపడింది సుశీల

"అత్తయ్యా! మావయ్య ఏరి?"

"ఇంట్లో కూర్చుంటే విసుగ్గా ఉందట. కాసేపలా లైబ్రరీలో కూర్చుని వస్తానని వెళుతున్నారు రోజూను"

"మంచిదేకదా ఏదో కాలక్షేపం. కాని, రిక్షాలో వెళ్ళరమ్మను"

"నా! అలాంటి కబుర్లు నాన్నగారిదగ్గర చెప్పకు, మిలట్రీలో ఉండగా తనేమేమి ఘనకార్యాలు చేసిందీ, అధికారులు ఎలా మెచ్చుకునేదీ వివరించి చెప్తూ చివరగా ఈ కాస్త దూరం నడకా నాకు పెద్ద శ్రమ ఏమిటమ్మా" అంటారు నవ్వింది సుశీల

"మీకు తండ్రికదా. మొండితనంలోకూడా ఆ ఆధిక్యత ఉండద్దూ" కొంటెగా నవ్వాడు


"అంటే నేను మొండిదాన్నా?" రోషంగా అంది సుశీల ముక్కుపుటాలు ఎగరేస్తూ

"అబ్బ! ఉన్నమాట అంటే ఎంత ఉలుకొచ్చిందో అమ్మాయిగారికి" మరికాస్త ఉడికించాడు

"అదిగో ఆ మాటే వద్దన్నది" కోపంగా అతనిపైదకి రాబోతూ సరోజను చూసి చప్పున లోపలకు పరుగెత్తింది.

సుభద్రకి ఆరోజు చాలా చాలా సంతోషంగా ఉంది. సుశీల, రాంబాబు ఆమె

చెట్లకు స్నానం



ఆశ్చర్యంగా ఉంది కదూ! ఢిల్లీ మున్సిపల్ కమిటీ వారు ఇకముందు ఢిల్లీలోని చెట్లను స్నానం చేయిస్తారట! దాదాపు రెండు లక్షల రూపాయల విలువైన యంత్రాన్ని ఇటలీ నుండి దిగుమతి చేసుకొని ఈ స్నానానికి వినియోగిస్తారట! ప్రతిరోజూ ఉదయం చెట్లపైద పేరుకున్న దుమ్మును ఈ యంత్రాలు నీటితో దులిపేస్తాయట! బాగుంది... ఈ యంత్రాన్ని మనం కూడా స్నానం చెయ్యడానికి ఉపయోగిస్తే పోలా.

— గురు



కళ్ళకి రతీ మన్మథుల్లా, శివ పార్వతుల్లా, సీతరాముల్లా నిండుగా కనిపిస్తున్నారు. ఈ శుభ సమయం కోసం తనెంత ఆరాటపడింది. ఇన్నాళ్ళుగా తను పడిన కష్టాలన్నీ మరచి పోయింది.

తేలిక పడిన హృదయంతో తలెత్తి చూసిన సుభద్రకి గుసగుసగా మాట్లాడు కుంటూ ముసిముసిగా నవ్వుకుంటున్న రాంబాబు సుశీల కనువిందు కలిగించారు

చాలాకాలం తరవాత తొలిసారిగా సిగ్గుపడుతూ తలెత్తి ఓరగా బలరామ్ వైపు చూసి చిరునవ్వు నవ్వింది సుభద్ర.

సమాధానంగా గుబురుమీసాల చాటునుంచి నవ్వాడు బలరామ్.

వసంతం ఏడాదికి ఒకేసారి వస్తుంది. కాని మనిషి జీవితంలో ఆ వసంతం అనే జీవితకాలం మొత్తంలో ఒకేసారి వస్తుంది కొందరి జీవితాల్లోకి తొందరగా మరి కొందరి జీవితాల్లోకి ఆలస్యంగా.

(అయిపోయింది) *

ఏళ్ళ తర్వాత
ఎదురుపడిన ప్రేయసి
భయంకరమయిన
జబ్బుతో బాధపడే
భర్తకి భార్య అయితే
కర్తవ్యం ?



కనిపించని చీకటి

"డాక్టరుగారూ! ఇదేనండీ మా ఇల్లు!" కారుదిగి వెనకడోర్ తీస్తూ అన్నాడు భుజంగరావు

డాక్టర్ రమణమూర్తి కారు దిగి భుజంగరావు చెప్పిన ఇంటివేపు చూశాడు

రెండంతస్తుల మేడ

ఆ మేడ భుజంగరావు అంతస్తుని సూచిస్తున్నట్లుగా ఠీవిగా, ఉదయపు ఎండలో మెరిసిపోతోంది.

"రండి డాక్టర్!"

రమణమూర్తి భుజంగరావు వెంట లోపలికి నడిచాడు.

హాల్లో వున్న సోఫాని చూపిస్తూ-

"డాక్టరుగారూ ఇలా కూర్చోండి!" అన్నాడు భుజంగరావు

"పేషెంటు ఎక్కడ?" రమణమూర్తి ప్రశ్నించాడు

"మేడమీద వున్నాడు! ముందుకొద్దిగా కాఫీతీసుకోండి తర్వాత పైకి వెడదాం!"

"ఇప్పుడేం వద్దండి! ముందు నేను పేషెంట్ని చూడాలి!" అన్నాడు రమణమూర్తి!

"సరే మీ ఇష్టం!" అంటూ భుజంగరావు మేడమీదకి దారితీశాడు

రమణమూర్తి అతని వెనకాలే వెళ్లెన్నాడు!

మేడమీద వరసగా నాలుగు గదులున్నాయి భుజంగరావు మొదటి గదిముందు నిలిచి కర్టెన్ తొలగించాడు

"రండి డాక్టర్!" అన్నాడు

రమణమూర్తి లోపలికు అడుగుపెట్టి చుట్టూ చూశాడు

గది చాలా విశాలంగా వుంది. కిటికీలకు



సిల్కు కర్టెన్లు వేలాడుతున్నాయి. గది మధ్యలో ఆకుపచ్చని కార్పెట్! ఒక ప్రక్కగా పెద్ద సోఫా! మరొకవేపు మంచం ఆ మంచం మీద ఎవరో వున్నట్లుగా చిన్న కదలిక!

భుజంగరావు మంచం దగ్గరికి నడిచాడు దుప్పటి తొలగించి—

"బాబూ! రాజా!" అని పిలిచాడు మెల్లగా!

'ఊ' అని మూలిగి చిన్నగా కదిలాడు

"డాక్టరుగారు వచ్చారు బాబు!"

డాక్టరైన రమణమూర్తి కూడా ఆ పేషెంటుని చూసి వులిక్కిపడ్డాడు

"డాక్టరుగారూ! ఇతడేనండీ నా కొడుకు రాజా! ప్రస్తుతం మీ పేషెంటు" అన్నాడు భుజంగరావు!

రమణమూర్తి దగ్గరగా వెళ్ళాడు

రాజా అస్థిపంజరంలా వున్నాడు! శరీరమంతా నల్లని కప్పేసిపోయింది!

భుజంగరావు పక్కనున్న కుర్చీ మంచం దగ్గరగా జరిపాడు. రమణమూర్తి కుర్చీలో కూర్చుని పేషెంటుని పరీక్ష చేశాడు

భుజంగరావు డాక్టరు ముఖంలోకి ఆత్రంగా చూస్తున్నాడు

పదిహేను నిముషాలు గడిచాయి.

రమణమూర్తి కుర్చీలోంచి లేచాడు.

"ఎలా [illegible] డాక్టర్!"

పేషెంటు ముందు మాట్లాడటం రమణమూర్తికి ఇష్టంలేదు

"కిందికి నడవాం రండి!" అన్నాడు

ఇద్దరూ క్రిందికి వచ్చారు హాల్లోవున్న వాష్ బేసిన్ దగ్గర చేతులు కడుక్కుని రమణమూర్తి సోఫాలో కూర్చున్నాడు. భుజంగరావు అతనికెదురుగా కూర్చున్నాడు

"డాక్టరుగారూ! రాజా నా ఒక్కగానొక్క కొడుకండీ! వాడిమీదే నా ప్రాణాలన్నీ పెట్టుకుని బ్రతుకుతున్నాను మీరు వాడిని కాడాలి డాక్టర్!"

భుజంగరావు కంఠం వణికింది.

రమణమూర్తి ఆయనవేపు చూశాడు.

ఠీవిగా, హుందాగా వుండే ఆరడుగుల భారీవిగ్రహం ఆయనది. ఆ క్షణంలో ఆయన తుఫానుగాలికి వణికిపోతున్న మహావృక్షంలా కన్పించాడు

భుజంగరావు కంఠంతో ముఖం తుడుచుకుని మళ్ళా చెప్పసాగాడు "డాక్టర్ రాజాకి అయిదేళ్ళ వయస్సప్పుడు వాడి తల్లి చనిపోయిందండీ! నన్ను మళ్ళా పెళ్ళి చేసుకోమని బంధువులు ఎంతో ఒత్తిడి చేశారు కాని రాజా కోసం పెళ్ళి మానుకున్నాను. వ్యాపారం — రాజా ఇవే నా రెండు కళ్ళుగా బ్రతికాను! రాజా బి.ఎ. ఫస్టుక్లాసులో పాసయ్యాడు డాక్టర్! ఆ రోజు ఎంతో పొంగిపోయాను ఇక వాడికి పెళ్ళిచేసి ఈ వ్యాపారపు తా వాడి చేతిలో పెట్టి విశ్రాంతి తీసుకోవాలనుకున్నాను. కాని డాక్టర్! నా ఆశలన్నీ అడియాసలయ్యాయి! వాడికి కీమాయదారి రోగం వచ్చింది. ఎంతమంది డాక్టర్లకు చూపించినా ప్రయోజనం లేకపోయింది డాక్టరుగారూ! తల్లిదండ్రులు చేసిన పాపాలు పిల్లలపాలిట దురదృష్టమౌతుందట! నేను క్రిందటి జన్మలో ఏ పాపం చేశానో,"

భుజంగరావు ఇక ఆపై మాట్లాడలేక

పోయాడు కూడా ముఖంమీద నవ్వుకున్నాడు.

రమణమూర్తి జాలిగా చూశాడు. డాక్టరుగా ప్రాక్టీసు పెట్టినప్పటి నుండీ బాధలు, ఏడుపులు వినడం అలవాటే. అది కూడా తన డ్యూటీలో ఒక భాగంగా భావించాడు. కానీ ఎన్నడూ చలించలేదు. కానీ ఇవ్వాళ భుజంగరావు బాధ చూస్తోంటే అతని మనసు ఆర్ద్రమౌతోంది!

"డాక్టర్! చిన్నప్పట్నుంచీ వాడు తల నొప్పి కూడా ఎరగడు. పచ్చగా దబ్బపండు ఛాయలో వుండేవాడు! కాలేజీ ఛాంపియన్! అటువంటివాడు ఏమిటిలా ఈ మంచంలో వున్నాడు. డాక్టరుగారూ వాడి బాధ చూడలేకుండా వున్నానండీ. వాడి ప్రాణాలు, నా ప్రాణాలు కూడా మీ చేతుల్లో పెడుతున్నాను డాక్టర్. వాడిని మీరెలాగైనా మళ్ళా మామూలు మనిషిని చేయాలి! ఈ మధ్యనే మీరు పారిస్ నుండి వచ్చారని తెలిసింది. మీ హస్తవాసి మంచిదని అందరూ చెప్పుకుంటోంటే ఎంతో ఆశతో వచ్చాను! నా వంశం నిలబెట్టండి డాక్టర్!"

ఉద్వేగంగా చెప్పాడు భుజంగరావు.

రమణమూర్తి ఆయన భుజం మీద చెయ్యి వేశాడు.

"బాధపడకండి. నా శాయశక్తులా ప్రయత్నిస్తాను! తప్పక నయమవుతుంది"

భుజంగరావు కళ్ళు తుడుచుకున్నాడు.

"డాక్టరుగారూ! మీరా మాటన్నారు! ఇక నాకు నిశ్చింత!" అన్నాడు తృప్తిగా.

ఇంతలో లోపలి నుండి-

"మావయ్యా!" అంటూ సన్నగా గొంతు వినిపించింది.

"అదేమిటమ్మా! అక్కడే నిలబడి పోయావ్! వచ్చేయ్ రాత్రి!" భుజంగ

సంస్కృత గ్రామం!



సంస్కృత భాషకు పూర్వం ఎంతో ప్రాముఖ్యత ఉండేది. అయితే రాను...రాను...ఆ భాష ప్రాభవం తగ్గిపోతోంది. ఎడారిలో ఒయాసిస్సులాగా...సంస్కృత భాషకో శుభవార్త! కర్ణాటకా రాష్ట్రంలోని మట్టూరు గ్రామంలోని ప్రజలు సంస్కృత భాషను తమ గ్రామంలో వాడుక భాషగా చెయ్యాలనే నిశ్చయానికి వచ్చారు! ప్రస్తుతం ఆ గ్రామంలోని మూడు వందల కుటుంబాలలో సంస్కృత భాషే వాడుకభాష అయిపోయింది! మనదేశంలో...అంత ఎక్కువ సంఖ్యలో...సంస్కృతాన్ని మాట్లాడ గలిగిన వాళ్ళు ఆ గ్రామంలోనే ఉన్నారట కూడా! అలా ఆ గ్రామాన్ని సంస్కృత గ్రామంగా...రూపొందించడానికి అక్కడి వారంతా కృషి చేస్తున్నారు

—జూపిటర్

రావు అన్నాడు.

కర్టెను వెనక గాజులు గలగలలాడాయి

ఆ తర్వాత కాలిగజ్జెల చిరుమోత మెల్లమెల్లగా దగ్గరవసాగింది. రమణమూర్తి తలెత్తి చూశాడు

ఆ నడక... ఆ రూపం...

రమణమూర్తి వులిక్కిపడ్డాడు!

అతని మనస్సులో సముద్రపు కెరటం ఒక్కసారిగా వుప్పొంగినట్లయింది!

రెప్ప వెయ్యడం మర్చిపోయాడు

"మా కోడలు శారద డాక్టరుగారూ!"

శారద...

అవును శారదే!

గుండెల్లో కోటి జలపాతాల హోరు!

మనస్సులో శతకోటి పిడుగులు పడిన ధ్వని!

రమణమూర్తి అతికష్టం మీద నిలద్రొక్కుకున్నాడు.

శారద ట్రే టేబుల్ మీద పెట్టింది.

"శారదా! డాక్టర్ రమణమూర్తిగారు వీరే మనపాలిటి దేవుడు!"

శారదా తలెత్తింది.

రెండు చేతులూ జోడించి నమస్కరించబోయింది. కాని చేతులు కదల్లేదు. నోట్లోంచి మాటలు బయటికి రాలేదు రమణమూర్తి వేపు తెల్లబోయి చూడసాగింది.

"శారదా! డాక్టరుగారికి టిఫిను ప్లేటు ఇవ్వు!"

భుజంగరావు మాటతో ఇద్దరూ ఈ లోకంలోకి వచ్చారు

శారద ప్లేట్లు టేబిల్పై సర్దింది రమణమూర్తి ఆ ప్లేటువేపు చూశాడు.

ఇడ్లీ పూరీ, ఆప్లెట్లు - యాపిల్ ముక్కలు ఒక్కొక్క ప్లేట్లో వున్నాయి

"తీసుకోండి డాక్టర్" అన్నాడు భుజంగరావు.

"ఇవన్నీ నాకేనా?" ఆశ్చర్యంగా అడిగాడు రమణమూర్తి

"ఎక్కువేమీలేవు! నెమ్మదిగా తినండి డాక్టర్! నేనిప్పుడే వస్తాను! శారదా! డాక్టరుగారు అవన్నీ తినేలా చూడాల్సిన బాధ్యత నీదేనమ్మా" అని భుజంగరావు బయటికి వెళ్ళాడు

"తీసుకోండి" ప్లేట్లు రమణమూర్తి ముందుకు జరిపింది శారద

రమణమూర్తి ఆమెవేపు చూశాడు. శారద తలొంచుకుంది

రమణమూర్తి ఆమెనే చూస్తున్నాడు.

శారద ఎందుకింత నిర్లిప్తంగా వుంది? ఆమె తనను గుర్తించలేదా? లేక గుర్తించీ నటిస్తోందా?

"కొద్దిగా చట్నీ వెయ్యమంటారా?" శారద అడుగుతోంది!

రమణమూర్తి ఇక ఆపుకోలేక పోయాడు

"శారదా! నన్ను గుర్తుపట్టలేదా?" అన్నాడు! శారద చెయ్యి వణికింది! ఆమె చేతిలోని స్పూన్ క్రింద పడింది

"శారదా! మాటాడవేం?" మెల్లగా అడిగాడు

చల్లనిగాలి సోకిన జలంధరంలా వణికిపోయింది శారద!

"రమణా!" శారద కళ్ళల్లోంచి నీళ్ళు జారి చెక్కిళ్ళపై పడ్డాయి!

"శారదా" కంగారుపడ్డాడు రమణమూర్తి.

"రమణా! నిన్ను మళ్ళా చూస్తా ననుకోలేదు" అంది శారద కొంగుతో కళ్ళు తుడుచుకుంటూ

రమణమూర్తి నిట్టూర్చాడు

"అవును! శారదా! నిజంగా నాకివ్వాళ చాలా ఆనందంగా వుంది" అన్నాడు.

"నాకూ చాలా ఆనందంగానే వుంది రమణా! నువ్వు కోరినట్లుగానే గొప్ప డాక్టరువయ్యావు! పేరు ప్రతిష్ఠలు సంపాదించావు" శారద గొంతులో నిష్ఠూరం ధ్వనించింది

"శారదా! దెప్పిపొడుస్తున్నావా?" బాధగా అన్నాడు

"లేదు! ఆనాటి నీ మాటలు జ్ఞాపకం తెస్తున్నాను" అంది శారద

"రమణమూర్తి మాట్లాడలేదు"

"రమణా! మీవాళ్ళందరూ బాగున్నారా?"

"ఆ!"

ఆ తర్వాత ఇద్దరిమధ్యా మౌనం రాజ్యం చేసింది! ఇద్దరి మనస్సుల్లోనూ ఎన్నో ప్రశ్నలు—ఎన్నో సందేహాలు

అవన్నీ బయటికి చెప్పుకుని సమాధానం పొందాలనివుంది! కానీ ఒక్కరికీ నోరు పెగలటంలేదు! మాట రావటంలేదు.

ఒకరినొకరు చూసుకుంటూ వుండిపోయారు

"అరె! డాక్టరుగారూ! అదేమిటి! అలా కూర్చుండిపోయారు!"

భుజంగరావు మాటల్తో వులిక్కిపడి ఇద్దరూ ఈ లోకంలోకి వచ్చారు.

శారద చటుక్కున లేచి నిలబడింది!

"డాక్టరుగారు ఏం తిననేలేదు! శారదా నువ్వుండికూడా చూస్తూ వూరుకున్నావేమ్మా?"



రమణమూర్తి కూడా లేచి నిలబడ్డాడు

"అర్జంటు కేసొకటి వుంది! నేను వెళ్ళాలి. ఈసారి వచ్చినప్పుడు మీ ఆతిథ్యం తప్పక స్వీకరిస్తాను. నేను మందులు మా డ్రైవరు చేత పంపిస్తాను"

మరో మాటకు అవకాశం ఇవ్వకుండా గబగబా బయటికి నడిచి కార్లో కూర్చున్నాడు రమణమూర్తి!

* * *

రమణమూర్తి వారానికి రెండుసార్లు వచ్చి పేషెంటుని చూస్తున్నాడు ఇంజక్షను ఇస్తున్నాడు

ఒకరోజు రమణమూర్తి వెళ్ళేసరికి సుబ్బారావు పొలానికి వెళ్ళాడు రమణమూర్తి మామూలుగా పేషెంటుని చూసి వెళ్ళబోయాడు

"డాక్టర్ !"

రమణమూర్తి వెనుదిరిగాడు.

శారద చేతిలో ట్రేతో నిలబడింది.

"వెళ్ళిపోతున్నారే!"

"అర్జంటు కేసువుంది!" తడబడ్డాడు.

"కాఫీ తీసుకోండి" అంది ఆ మాటని కాదనలేకపోయాడు

తిరిగివచ్చి సోఫాలో కూర్చున్నాడు. శారద ట్రే టేబిల్ మీద పెట్టి అతనికెదురుగా కూర్చుంది.

"ఎందుచేత మీరు నన్ను తప్పించుకుని తిరుగుతున్నారు!" అంది శారద

"ఛ! అదేంకాదు!"

"మరి! ప్రతిరోజూ వస్తున్నా నన్ను పలకరించడంలేదే?"

రమణమూర్తి ఆ ప్రశ్నకు సమాధానం చెప్పలేకపోయాడు.

"రమణా! నువ్వు మొదటిసారి కన్పించిన రోజున నేనెంత ఆనందపడ్డానో తెలుసా! ఎడారిలోకి వసంతమొచ్చిందను కున్నాను. సముద్రంలో మునిగిపోతున్న నాకు ఆధారం దొరికిందనుకున్నాను. కాని... కాని... నువ్వు చాలా మారిపోయావు రమణా!"

రమణమూర్తి శారదవేపు ఆశ్చర్యంగా చూశాడు!

"శారదా! నువ్వేం మాట్లాడుతున్నావో నాకర్థం కావడంలేదు!"

"అవును రమణా! నీకర్థంకాదు అసలు నువ్వెప్పుడు నన్నర్థం చేసుకోడానికి ప్రయత్నించావు!" నిష్ఠూరంగా అంది

"శారదా! ప్లీజ్! నన్ను మాటలతో బాధపెట్టకు? ఇప్పటికే నా దురదృష్టానికి నేనెంతో కుంగిపోతున్నాను!" బాధగా అన్నాడు రమణమూర్తి!

శారద కళ్ళు అశ్రుపూర్ణాలయ్యాయి

ముఖం వికసించింది

"రమణా! ఒక్క విషయం అడుగు తాను! సూటిగా చెప్తావా?" అంది శారద!

"అడుగు!"

"రమణా! ఇప్పటికీ నువ్వు నన్ను ప్రేమిస్తున్నావా?"

"అదేం ప్రశ్న శారదా?"

"చెప్పు రమణా"

"ఇప్పుడు నా సమాధానం వల్ల ప్రయోజనం ఏముంది?" నిర్లిప్తంగా అన్నాడు.

"పోనీ! అదయినా చెప్పు! మా ఆయన నీ పేషెంటు కదా! ఆయన జబ్బు తగ్గదు! అవునా!" సూటిగా అడిగింది.

"కాఫీ! కాఫీ! తాగకు తీ" కంగారుగా అన్నాడు.

శారద నవ్వింది.

"నాకు తెలుసు రమణా అది తగ్గేది కాదు"

"కాదు! నిజం! తగ్గుతుంది!" నొక్కి చెప్పాడు.

"విను రమణా! బుకాయిస్తావేం! ఆ రోగం తగ్గేది కాదని నీకూ తెలుసు. మనిద్దరం ఇలా దూరదూరంగా, ప్రక్కప్రక్కనే ఉంటూ ... రమణా! నీ మనస్సాక్షిగా నాకు చెప్పు ... నేను ఏ రోజూ కూడా సుఖపడలేదు రోగాన్ని దాచిపెట్టి పెళ్ళి చేశారు! మా నాన్న ఇంత గొప్ప సంబంధం వచ్చిందని పొంగిపోయాడే కానీ అసలు విషయం తెల్సుకోలేక పోయాడు. జీతం, బత్తెం లేని ఒక దాసీదానిగా ఈ ఇంట్లో చేరాను రమణా! ఇకనైనా నాకీ ఇంటినుంచి విముక్తి కలిగించవా?" దీనంగా అడిగింది.

ఆమె చెంపలమీద నుండి కన్నీరు జారి ఒళ్ళో పడుతోంది.

శారద స్థితి చూసి కరిగిపోయాడు రమణమూర్తి.

"శారదా! నేనేం చెయ్యగలను?"

శారద లేచి రమణమూర్తి ప్రక్కనే వచ్చి కూర్చుంది.

అతని భుజం మీద చెయ్యివేసి—


"రమణా! నువ్వు డాక్టరువి! నీకు మెర్సీ కిల్లింగ్ అంటే... తెలుసు కదూ!" అంది

రమణమూర్తి నిర్ఘాంతపోతూ "అంటే..." అన్నాడు

"అదే కొంచెం అర్థమైతే...!" అర్థోక్తిలో ఆపింది!

"శారదా!" పిడుగుపడ్డట్టు ఎగిరి

గాయం



యుద్ధంలో గాయపడ్డాడు సైనికుడు సన్యాసిరావు. రోజూ డాక్టరు రావడం గాయంపై అటూ ఇటూ వేలితో వెదుకుతూ చేస్తున్నాడు ఆ బాధ భరించలేక ఒకరోజు...

"ప్రతిరోజూ గంటల తరబడి మీరిలా ఆ పుండుని గెలుకుతుంటే ఎలా. నొప్పితో ఛస్తున్నాను నేను" అరిచాడు సన్యాసిరావు

"తగిలిన బుల్లెట్ లోపలే ఉండిపోతే ప్రమాదమయ్యా! దానికోసమే ఇన్ని రోజులుగా వెతుకుతున్నా..." అన్నాడు డాక్టర్.

"అలా అని ముందే చెప్పొచ్చుగా. ఆగండి దాన్ని నా జేబులోనే పెట్టుకున్నాను" తాపీగా చెప్పాడు సన్యాసిరావు

—ఉప్పల వరదరాజా (పొన్నూరు)

పడ్డాడు.

"శారదా!" నువ్వేమంటున్నావో తెలుసా?" భయం భయంగా అడిగాడు

శారద నవ్వింది

"ఆ! తెలిసే మాట్లాడుతున్నాను!" అంటూ అతని దగ్గరగా జరిగింది.

"రమణా! మనం చదువుకునే రోజుల్ని ఒక్కసారి గుర్తు తెచ్చుకో! అప్పుడు నువ్వు నాకెన్ని ప్రేమలేఖలు వ్రాశావ్ నా అందాన్ని ఎంతో పొగిడేవాడివి మనిద్దరం కలిసి ఎన్నో సాయంత్రాలు కబుర్లు చెప్పుకుంటూ ఎంతో హాయిగా గడిపాం! మన భవిష్యత్తును గూర్చి ఎన్నో కలలు కన్నాం! అవన్నీ జ్ఞాపకం వున్నాయా? రమణా! నువ్వు, నేనూ ఒకటైతే మన కలలన్నీ నిజమవుతాయి!" అతని భుజంమీద మెల్లగా నొక్కింది.

మెత్తని శారద చేతిస్పర్శ! వెచ్చని ఆమె వూపిరి! చెవిలో గుసగుసలాడుతున్నట్లున్న ఆమె మాటలు అతడిని ఏవో లోకాలకు తీసుకెళ్ళింది

"ఎవఃలావ్ రమణా"

కళ్ళు విప్పి శారద వేపు చూసి ఏదో అనబోయాడు.

ఇంతలో—

"డ్రైవర్! డాక్టరుగారు లోపల వున్నారా?" బయట భుజంగరావు గొంతు విని, శారద చటుక్కున లేచి లోపలకు పరిగెట్టింది

రమణమూర్తి కంగారుగా లేచి నిలబడ్డాడు

భుజంగరావు లోపలికి వచ్చాడు

"డాక్టరుగారూ! టిఫిను తీసుకోకుండా వెళ్ళిపోతున్నారే?"

"అర్జంటు కేసు వుంది!"

రమణమూర్తి చకచకా బయటికి నడిచాడు

* * *

ఆ రాత్రి రమణమూర్తి చాలా సేపటి వరకూ నిద్రపోలేదు

ఏవేవో ఆలోచనలు అతని మనస్సులో సుడి తిరుగుతున్నాయి.

ఏవేవో దృశ్యాలు కళ్ళముందు కదిలిపోతున్నాయి

ఎన్నో ఏళ్ళ క్రితం—

కాలేజీలో శారద ఇంటర్ చదువుతోంది రమణమూర్తి అదే కాలేజీలో డిగ్రీ చదువుతున్నాడు!

ఒక వర్షపు రోజు సాయంత్రం—

శారద కాలేజీ ప్రక్కనున్న చెట్టు క్రింద చినుకుల్లో తడిసిపోతూ-చలిగాలికి వణికిపోతున్న సన్నజాజి మొగ్గలా నిలబడి వుంది.

అప్పుడే కాలేజీ నుండి బయటికొచ్చిన రమణమూర్తి ఆమెను చూసి "రండి! నా గొడుగులో వెడదాం! ఎంతసేపలా తడిసిపోతూ నిలబడ్తారు? రోడ్డుమీద ఒక్క రిక్షా కూడా లేదు!" అన్నాడు

శారద క్షణం ఆలోచించి ముందుకు వచ్చింది అదే వాళ్ళ పరిచయానికి నాంది. క్రమంగా ఆ పరిచయం స్నేహంగా- స్నేహం ప్రేమగా పరిణమించింది

బి.ఎస్సి అయ్యాక రమణమూర్తి మెడిసిన్ కని మద్రాసు కాలేజీలో చేరాడు!

అది విని శారదా కళ్ళనీళ్ళు పెట్టుకుంది.

"శారదా! నేను డాక్టరై పేరు ప్రతిష్ఠలు సంపాదించడం నీకిష్టం లేదా?"

శారద నొచ్చుకుంటూ! "ఎందుకిష్టం లేదు రమణా కానీ అంతకాలం నిన్ను విడిచి వుండాలంటే బాధగా వుంది" అంది.

రమణమూర్తి నవ్వేస్తూ "శారదా అయిదేళ్లూ, అయిదు క్షణాల్లా గడిచి పోతాయి ఆ తర్వాత మనం హాయిగా జీవితం గడపొచ్చు" వుత్సాహంగా అన్నాడు

శారద ఏం అనలేకపోయింది

"శారదా! వారానికొక వుత్తరం రాయాలి తెలిసిందా?" అన్నాడు

శారద తలూపింది.

రమణమూర్తి మద్రాసు వెళ్ళి పోయాడు

ఆ అయిదేళ్లూ చదువు, కాలేజీ తప్ప మరో ధ్యాస లేకుండా గడిపాడు రమణమూర్తి. చివరికి ఇంటికి రాగానే పిడుగు లాటి వార్త తెలిసింది.

'శారదకి పెళ్ళయింది!'

ఆ వార్త వినగానే అతని గుండె పగిలింది. పగిలిన తన గుండెని అతికించు కోలేక, ఎదుటివారి గుండెలనైనా సరి చెయ్యాలని హార్ట్ స్పెషలిస్టు అయ్యాడు. తన విధి నిర్వహణలో గతాన్ని కొంత మరిచిపోగలిగాడు.

మళ్లా ఉరుములేని పిడుగులా శారద ఇప్పుడు ప్రత్యక్షమైంది. రమణమూర్తి మనసులో సుడిగాలి రేపింది.

ఇంతలో గాలికి కిటికీ తలుపులు గట్టిగా కొట్టుకోగా. రమణమూర్తి వులిక్కిపడి లేచి కిటికీ దగ్గరగా వెళ్ళాడు.

ఎదురుగా శారద నిలబడి "రమణా! కొద్ది అశ్రద్ధ, కొద్ది అజాగ్రత్త చాలు నన్ను రక్షించడానికి ప్లీజ్! నన్ను రక్షించవా" అని అడుగుతున్నట్లనిపించింది.

రమణమూర్తి వులిక్కిపడ్డాడు.

అశ్రద్ధ-అజాగ్రత్త

ఊహు తనవల్ల కాదు.

తను డాక్టరు.

విధినిర్వహణ తన ప్రథమ కర్తవ్యం.

అప్పులో రికార్డు!



మనదేశం అతి ఎక్కువగా అప్పు చేస్తోందని మనం అనుకొంటూ ఉంటాం! అలా అనుకొంటున్న మన కళ్ళు తుడవడానికి ఈ మధ్య ఒక వార్త వెలువడింది. ప్రపంచంలో అతి ఎక్కువగా అప్పులు చేసే దేశం ఇజ్రాయిల్ అట! ప్రస్తుత అంచనాల ప్రకారం ఆ దేశం ఇరవై వేల కోట్ల రూపాయల అప్పులో మునిగి ఉందట! ఎలాగైతేనేం కనీసం ఈ విషయంలో మనదేశం కాస్త ఫర్వాలేదనిపిస్తోంది! చూద్దాం! ఇదెన్నాళ్ళ ముచ్చటో!

—జూపిటర్

ప్రాణాలి కాపాడే హక్కేగానీ, తీసే హక్కులేదు

వారం రోజుల క్రితం తన పేషెంటు రాజా తనతో అన్నమాటలు జ్ఞాపకం వచ్చాయి అతనికి.

"డాక్టరుగారూ! నాకు బ్రతకాలని వుందండీ! నన్ను బ్రతికించండి! నాకు జబ్బు తగ్గకపోయినా, నన్నిలా మంచంలోనైనా వుండేటట్లు చేయండి. నేనిక్కడ నుంచి కదలకపోతే మాత్రం ఏముందండి. ఈ మంచం మీద పడుకునే, ఈ కిటికీలో నుంచి సృష్టిలోని అందాల్ని తనివితీరా చూస్తాను. నా కిటికీ పక్కనున్న చెట్టు మీది పక్షుల కలకూజితాలు చిగురాకుల చిరుసవ్వడి వింటూ హాయిగా కాలం గడిపేస్తానండీ! ప్లీజ్! డాక్టర్! నన్ను చావనీకండి బ్రతికించండి."

రమణమూర్తి హృదయం ద్రవించిపోయింది.

"బాబూ! నిన్ను బ్రతికిస్తాను! చావనియ్యను" అనుకున్నాడు రమణమూర్తి

"రమణా నామాటేం చేశావు!" శారద ప్రశ్నిస్తోంది

రమణమూర్తి మనస్సులో సంచలనం ప్రారంభమైంది

శారద-రాజా.

తన ప్రియురాలు పేషెంటు

శారద తనకు దక్కితే ఆమెతో తను పొందబోయే సుఖం.

మరొకప్రక్క వృత్తిధర్మం

వీటితో-ఈ ఆలోచనల్తో అతని మనస్సు అలసిపోయింది

ఇక చివరగా అనుకున్నాడు.

"ఎంతో కాలం శ్రమించి శిల్పి చిరకాలం నిలిచేటట్లుగా సృష్టి-అందమూ దాన్ని పొందుపరుస్తాడు. ఆ కళాకారుడు ఎంతో ఆనందం పొందుతాడు. తన జీవితం ధన్యమైపోయిందనుకుంటాడు. అలాగే డాక్టరుగా తను శ్రమించి పేషెంటు కోసం నిద్రాహారాలు మాని, రోగంతో పోరాడి చివరకు గెలిస్తే అప్పుడు తను పొందేదే ఆనందమే నిజమైన ఆనందం...

అవును! తను డాక్టరుగా శ్రమిస్తాడు

"నిజమైన ఆనందాన్ని పొందుతాడు" మరోసారి దృఢంగా అనుకున్నాడు రమణమూర్తి

అతని ఆలోచనకు ఆకాశం పక్కున నవ్వింది. ఆ నక్షత్రాలు తారలు భయపడి మెరిసి మురిసి గోల చేస్తున్నాయి. చూస్తుండగానే మబ్బులు కమ్ముకొచ్చి కవిసిండి భూమికీ ఆకాశానికీ ఏకధాటిగా వర్షం ప్రారంభమైంది

* * *

అలా ప్రారంభమైన వర్షం రెండ్రోజులు సాగింది. మన్నూ మిన్నూ ఏకమైపోయాయి

రమణమూర్తి ఆ రెండ్రోజులు రాజాని చూడటానికి వెళ్ళలేకపోయాడు

రెండోరోజు సాయంత్రం డ్రాయింగ్ రూమ్‌లో కూర్చుని నాయర్ ఇచ్చిన టీ తాగుతూ మెడికల్ జర్నల్ తిరగేస్తున్నాడు

ఇంతలో తలుపు చప్పుడయింది.

రమణమూర్తి లేచివెళ్ళి తలుపుతీశాడు.

రివ్వున జల్లు వచ్చి ముఖాన కొట్టింది.

ఆ జల్లుతో పాటు ఒక స్త్రీ లోపలకు వచ్చింది.

తలుపువేసి వెనక్కి తిరిగిన రమణమూర్తి ఆ స్త్రీని చూసి ఆశ్చర్యపోయాడు

శారదా... జలకన్యలా వుంది.

"శారదా! ఏమిటింత వర్షంలో వచ్చావ్" అంటూ లోపలికెళ్ళి టవల్ తీసుకొచ్చి ఆమెకిచ్చాడు.

"తల తుడుచుకో" అన్నాడు.

బీరువాలోంచి తన తల్లిది చీర, జాకెట్టు తీసి ఇచ్చాడు.

"ముందు ఆ గదిలోకెళ్ళి బట్టలు మార్చుకో" అన్నాడు.

శారద లోపలికెళ్ళి బట్టలు మార్చుకుంది.

రమణమూర్తి వేడి వేడి 'టీ'తో ఎదురొచ్చాడు.

"తీసుకో శారదా"

శారద టీ కప్పు అందుకుంది. ఇద్దరూ సోఫాలో కూర్చున్నారు. రమణమూర్తి శారదవేపే చూస్తున్నాడు

"ఏమిటలా చూస్తున్నారు?"

"నువ్వే" చిలిపిగా నవ్వుతూ అన్నాడు. శారద సిగ్గుపడింది.

"నిజం శారదా! ఈరోజు అద్భుతంగా వుంది. శారదా! ఈ చల్లని వాతావరణంలో నీ ఎదురుగా ఇలా కూర్చుంటే... మనస్సు ఎక్కడెక్కడికో తేలిపోతోంది" పరవశంగా అంటున్నాడు.

"రమణా! ఈ ఆనందాన్ని శాశ్వతంగా అనుభవించాలనే వచ్చాను" అంది శారద!

"అంటే" అతని కనుబొమలు ముడిపడ్డాయి

"మరేం లేదు! మా ఆయన - అంటే నీ పేషెంటు ఈ వుదయం చనిపోయాడు రమణా" ఎంతో తాపీగా చెప్పింది శారద.

ఆకాశం వురిమింది. ఎక్కడో పిడుగు పడింది

రమణమూర్తి స్తంభించిపోయాడు.

"ఆయన పోయాక ఇక నాకు అక్కడేం స్థానమేముంది? రమణా! ఆయన సేవ కోసం వచ్చాను! ఆయన వెళ్ళిపోయాడు. ఇక నేను వచ్చేశాను" అంటూ శారద రమణమూర్తి పక్కన వచ్చి కూర్చుంది



"రమణా! ఇక మన కలల్ని నిజం చేసుకుందాం! జీవితాన్ని కలలాగా గడుపుదాం" శారద అతని చేతిని అందుకుని —

"రమణా! మాట్లాడవేం?" అంది

రమణమూర్తి ఆమెవేపు వెర్రిగా చూశాడు.

"రమణా! ఆనాడు మా అన్న మూర్ఖత్వం వలన నా చెల్లెళ్ళ పెళ్ళికి డబ్బుకోసం అలా బలైపోయాను. ఇక ఇప్పుడు ఆకాశంలోని పక్షుల్లా మనకు స్వేచ్ఛగా ఎగిరిపోయే అవకాశం లభించింది రమణా" ఆనందంగా చెప్తోంది.

రమణమూర్తి చైతన్యం లేని శిలలా-ప్రాణంలేని శవంలా కూర్చుండిపోయాడు.

అతని మనస్సులో కోటి తుఫానుల హోరు

"రాజా చచ్చిపోయాడు"

"డాక్టర్! నన్ను బ్రతికిస్తారు కదూ!" అంటూ తనని వేడుకున్న రాజా! "తప్పక నిన్ను కాపాడుతాను" అని తను మాటిచ్చిన రాజా చనిపోయాడు

ఎలా? రెండ్రోజుల కితం వరకు బాగా వున్న రాజా ఎలా చచ్చిపోయాడు

ఆకాశంలో మెరుపు మెరిసింది

మనసులో ఎవరో మెదిలారు

తనని ప్రశ్నిస్తున్నారు

"నువ్వే కదా రాజాని చంపింది"

"నేనా?"

"అవును నువ్వే! నిన్న రాజాకి ఇంజక్షన్ ఇవ్వాలి! ఇవ్వకపోతే ప్రమాదమని తెలుసు! తెలిసీ వెళ్ళలేదు"

"కాని వర్షం..."

"వర్షం కాదు! అది ఒక వంకమాత్రమే! అంతకంటే తుఫానులో వెళ్ళి పేషెంట్లను చూశావు అవునా! కాదా?"

"కాదు...కాదు...!"

"అరవకు నీకు శారద కావాలి! శారదతోడి జీవితం కావాలి! అందుకే! శారదని నీదాన్ని చేసుకోవాలని రాజాని చంపావు. నీ అశ్రద్ధ వలన, నీ అజాగ్రత్త వలన రాజా చనిపోయాడు. నువ్వే...నువ్వే... హంతకుడివి...నువ్వు డాక్టరువి కావు... హంతకుడివి..."

రమణమూర్తి తట్టుకోలేక పోయాడు.

చటుక్కున లేచి నిలబడ్డాడు

"అవును! నేను హంతకుడిని...డాక్టరుని కాదు ... హంతకుడిని" బిగ్గరగా అన్నాడు రమణమూర్తి

"రమణా"

శారద భయం భయంగా చూస్తూ అతని చేతిని పట్టుకుంది

రమణమూర్తి ఆ చేతిని విదిలించుకున్నాడు


రెండు చేతులతో జుట్టుపీక్కున్నాడు. తలలోని నరాలు చిట్లిపోతున్నట్లనిపించింది శరీరం వణికిపోతోంది నిప్పుల కొలిమిలో నిలబడినట్టుగా వుంది

ఆ వేదనని-ఆవేదనని తట్టుకోలేక పోయాడు


"నేను హంతకుడిని" పిచ్చిగా అరుస్తూ తలుపు తీసుకుని బయటికి వచ్చాడు

శారద కంగారుగా లేచి తలుపు దగ్గరగా వచ్చింది రమణమూర్తి పిచ్చిగా అరుస్తూ-చిక్కని చీకట్లోకి అగమ్య గమ్యంలోకి పరిగెట్టుకు పోసాగాడు.

ఆ పిచ్చివాడిని చూస్తూ పర్వపురాతి ఒక్కసారి ఫక్కుమని నవ్వి-ఆ తర్వాత జాలిగా కన్నీళ్ళు కార్చింది



ఫోటో కోసం
AVM
తెల్లారిందిరా నీకు ఉత్తరం రాస్తున్నావు ఎవరికి
పేపర్లో ప్రకటనకి
ఏమని ?!
నా మనవడికి వధువు కావాలి కులం గోత్రం అక్కర్లేదు అమ్మాయి నచ్చితే చాలు కావల్సినవాళ్ళు ఫోటో పంపండి అని పేపర్లో వేయిస్తానా
ఆహరా నీ సోది పూర్తి లోకేరి ఇదేమన్నా చూసే నిర్వాకం ఇంతకుముందో సారి కూడా ఇలానే ఇచ్చావుగా
ఇదిగోరా అల్లుడూ ఇప్పటికి 24 మంది వధువుల ఫోటోలు సేకరించాము ఇంకొక్కరు పంపితే సిల్వర్ జూబ్లీ చేసుకోవచ్చు
పాపం రా అది ఆడపిల్లల తల్లిదండ్రులు ఎంత ఆశగా వుంటారో నీకు తెలియదురా
దీనివల్ల ఎవ్వరికీ నష్టం లేదు నాకిదో హాబి.
ఆ తర్వాత ఐదు రోజులకు ఒక కవరు వస్తుంది
వురేయ్ నా అల్లుడుని అలంకరించటానికి 25వ ఫోటో వచ్చిందిరా
అరెరె ఫోటో చూస్తూనే అలా పడిపోయావేంటిరా
ఆ ఫోటో ఎవరిదో కాదు నా స్వంత చెల్లిది నాన్న పంపారు
END.



తరాలు అంతరాలు

జరిగిన కథ

సారథి, మంగమ్మ గార్లకు అరుణ ఒక్కతే కూతురు. పెళ్ళి కొడుకుని చూడ్డానికి తండ్రితో బాటు బయలు దేరుతుంది అరుణ. సినిమా తీద్దామనే ప్రయత్నంలో మోసపోతాడు ధార్.

3

కార్యానవతం పవిత్రమైనాయి అనుకున్నప్పటికీ డ్రైవర్‌పని తా రాజుప్పలాగ లేదే మాలతి ఇన్స్టిట్యూట్‌లో గంటకు ఇరవై వెయిట్ చెయ్యటం నేర్చుకుంది. స్త్రీలు ఉద్యోగాలు సంపాదించటానికి పడేపాట్లు. డబ్బు లేక పోవడం వల్ల కలిగే ఇబ్బందులూ. అవంటే ఏమిటో, ఇప్పుడిప్పుడే అర్థం చేసుకుంటుంది. తన క్లాస్‌మేట్సూ, ఫ్రెండ్సులో ఉద్యోగాలు చేసుకుంటున్న వాళ్ళనీ, పెళ్ళయి భర్తలతో కాపురాలు చేసుకుంటున్న వాళ్ళనీ, తను సినిమాలో నటిస్తున్నట్లు రాసిన వాళ్ళనీ కళ్ళబడకుండా ఎలా తప్పించుకోవాలో, తన అర్థిక దుస్థితిని కప్పిపుచ్చుకోటానికి ఎలాంటి అబద్ధాలాడాలో మొదలయిన కళలను కూడా అభ్యసిస్తుంది. తన అన్నలాగ పరిస్థితులతో రాజీపడి, తన ఓటమిని నిబ్బరంగా ఒప్పుకుని ధైర్యంగా కొత్తజీవితం ప్రారంభించే ప్రయత్నంలో మాలతికి నమ్మకం లేదు. ఏదో ఓ మిరకిల్ జరిగి తన స్వప్నాలు ఉయ్యాల్లో చేతికొస్తాయని చిన్న ఆశ నమనసాల్లోనూ జీర్ణించుకుపోయింది. చిన్న చిన్న ఉద్యోగాలమీద ఆమె మనస్సు పోవటం లేదు.

పడిపోతున్న దశలో ఈ పరిస్థితుల్లో టైం మీద తనకి సారథి ఎంటర్‌ప్రైజెస్‌లో అసిస్టెంట్ మేనేజర్ పోస్టు వొచ్చినట్లు ఆర్డర్ అందినరోజున కుబేరుడికి కోటి దొరికినంత సంతోషం కలిగింది. తన



కున్న క్వాలిఫికేషన్‌కి ఈ వుద్యోగం దొరకడంలో ఆశ్చర్యంలేదు. ఉద్యోగానికి వేచివుండే వ్యవధి లేని ఆర్థిక దుస్థితిలో. ఒంటరిగా చెల్లెల్ని విడిచిపెట్టి తను మద్రాసో. బొంబాయో వెళ్ళి ఉద్యోగ ప్రయత్నం చేసుకునే అవకాశంలేని తరుణంలో తనూ చెల్లెలూ తిండికీ గుడ్డకీ మొహంవాచే పరిస్థితినెదుర్కొనవలసి వచ్చే సమయంలో ఈ ఉద్యోగం కల్పవృక్షంలా భావించేను

ఒక పీడకలనుకుని కొత్త జీవితం ప్రారంభిదాం పొదుపుగా జీవించే ప్రణాళికను తయారు చేసుకుంటే మళీ మన పరిసరాలలోనూ తలెత్తుకునే రోజులొస్తాయి" అన్నాడు మురళి "వుద్యోగం వొచ్చింది నీకు. నువ్వు తలెత్తుకోగలవు" అంది మాలతి నిర్లిప్తంగా

* *

సారథిని యింట్లో కలుసుకుని "ఈ రోజునే పనిలో చేరబోతున్నాను మా యోగక్షేమాలు కోరేవారు. అందుచేత మీ ఆశీర్వచనం తీసుకోటానికొచ్చేను" అన్నాడు మురళీధర్

"తప్పకుండాను. నీ భవిష్యత్తు నీ చేతుల్లో వుంది. పిల్లలు ప్రయోజకులై పైకొస్తే తల్లిదండ్రులెంత ఆనందిస్తారో మీ నాన్న తిరిగొచ్చిన రోజున నీకే తెలుస్తుంది" అన్నారు సారథిగారు

"ఆయన నమ్మల్ని క్షమిస్తే అంతే చాలు! అంతకంటే ఆయన దగ్గర్నుంచి నేనేమీ కోరను"

"క్షమించరాని తప్పు నువ్వేమీ చెయ్యలేదు డబ్బు పోగొట్టుకున్నాననుకుంటున్నావు తండ్రికి దూరం అయ్యేననుకుంటున్నావు రెండూ తప్పే! డబ్బు విలువా తండ్రి ప్రేమ అర్థం చేసుకున్నావు పోగొట్టుకున్ననాడే పోయిన వస్తువు విలువ తెలుస్తుంది ఎలా జరగాలో అలాగే జరిగింది జరగకూడదేమీ జరగలేదు. వెళ్ళిన మీ నాన్న, పోయిన డబ్బు తిరిగి రావాలంటే నీ విశ్వాసాన్ని, నీ ప్రవర్తనని ఈ అనుభవంతో రూపుదిద్దుకోవాలి 'ప్యారబుల్ ఆఫ్ ది ప్రాడిగల్ సన్' కథ మరచిపోయావా?"

"మీ మాటలతో కొండంత ధైర్యమొచ్చింది. ఈ ఉద్యోగంలో నా శక్తి వంచన లేకుండా పనిచేసి మీ విశ్వాసానికి పాత్రుణ్ణయ్యే ప్రయత్నం చేస్తాను"

"నీ తెలివితేటలు, నీ పట్టుదలల్లో నాకు నమ్మకముండబట్టే నీ ఉద్యోగం విషయంలో కావాలనే నేను కలగజేసుకోలేదు ఆ ఉద్యోగం నీకు వొస్తుందని నాకు తెలుసు నీ సామర్థ్యాన్ని రుజువు చేసుకోడానికి ఇదో మంచి అవకాశం నువ్వు దీన్ని సద్వినియోగం చేసుకోగలవని నా నమ్మకం"

"నువ్వు చక్రధరరావుగారబ్బాయివా! ఎప్పుడో చిన్నప్పుడు చూశాను" అంటూ మంగమ్మగారు ట్రేలో తెచ్చిన కాఫీ కప్పుల్లో ఒకటి అతనికి అందించింది

"తండ్రి పేరు చెడగొట్టిన కొడుకని అసహ్యించుకుంటారేమోనని ఆ విషయం మీకు చెప్పలేదు" అన్నాడు మురళీధర్.

"పిల్లలు తొందరపడతారు. తప్పు చేస్తారు తప్పు తెలుసుకుని బాగుపడితే తల్లిదండ్రులు ఆ సంతోషంలో గతాన్ని మరిచిపోతారు" అంది ఆవిడ అతని

పరితాపానికి ఉపశమనం కలిగిస్తూ.

"మీ నోటి చలవవల్ల అలా జరుగుతే అంతకంటే కావల్సిందేముంది! వస్తానండి శలవు" అన్నాడు మురళీధర్

* * *

తనకి ఉద్యోగం వచ్చినందుకు కృతజ్ఞత చెబుతూ జాయినింగ్ రిపోర్ట్ యిచ్చినరోజున మురళీధర్ మొహంలో ప్రతిబింబించిన భావరేఖలను చూస్తూంటే అరుణ తన నయనాలు ఆర్ద్రమవ్వడం ఎంతో ప్రయత్నంమీదకాని దాచుకోలేకపోయింది. ఉద్యోగంలో చేరిన తర్వాత ముఖ్యమయిన ఆఫీసు విషయాలు చర్చించటానికి అతను తరచూ ఆమె దగ్గిరకు వొచ్చినప్పుడు 'మేడమ్ మేడమ్' అంటూ తననొక డైరెక్టర్‌గా గౌరవిస్తూ మాట్లాడేవాడు అంతేకాని ఏ విధమైన పూర్వ పరిచయం, కుటుంబ స్నేహం వున్నట్టు ప్రవర్తించేవాడు కాదు. అతని బుద్ధికుశలతా శ్రద్ధా సక్తుల్ని గురించి జనరల్ మేనేజర్ ప్రశంసించడం కూడా అరుణ వింది. అయినా తనే విధమయిన చనవూ అతనికి ఇవ్వలేదు, అతనూ ఆశించలేదు. తనకి కావల్సిందీ అదే. పెళ్ళికాని యువతీ యువకులమధ్య చనవు పెరిగితే కలిగే పరిణామాలూ, దానివల్ల అవకాశం కలిగే అపోహలు దృష్టిలో వుంచుకుని ఎప్పటికప్పుడు హద్దులు ఏర్పరచుకుంటూనే వుంది.

ఏదో ముఖ్యమయిన ఆఫీసు ఫైలు తీసుకుని మురళీధర్ అరుణతో చర్చించటానికొచ్చేడు. మురళీధర్ మాట్లాడే తీరు, అతని భావాలు సలహాలు వింటూంటే అతను ఉద్యోగ బాధ్యతా నిర్వహణలో ఎంత డీప్‌గా ఇన్వాల్వ్ అయ్యేడో అర్థం చేసుకున్న అరుణ అతన్ని మనస్సులోనే అభినందించింది. ఫైల్స్‌లో సంతకం పెట్టేసిన తర్వాత లేచి వెళ్ళిపోతుంటే, "మిస్టర్ మురళీధర్. వన్ మినిట్...మీతో కొంచెం మాట్లాడాలి" అనగానే తిరిగొచ్చి కుర్చీలో కూర్చుంటూ. "యస్ మేడమ్?" అన్నాడు ప్రశ్నార్థకంగా. అరుణ మౌనాన్ని చూసి ఏదో ముఖ్యమైన విషయం తనతో మాట్లాడటానికి తటపటాయిస్తోందన్న

లాభం



కంటి గురించి పాఠం చెబుతున్నాడు సైన్సు మాష్టారు పాఠం అయిపోయిన తర్వాత—

"ఇప్పుడు చెప్పు గోపీ! కన్ను వలన లాభమేమిటి?" అని అడిగాడు

"అందమయిన అమ్మాయిలను కన్ను కొట్టవచ్చు" ఠక్కున చెప్పి కూచున్నాడు గోపి

-తుమ్మలపల్లి శ్యామసుందరి (హైదరాబాద్)

ఉద్యోగం.

"మా కంపెనీలో మీరు చేరి మూడు నెలలయింది. మీ వ్యక్తిగతమైన సాధక బాధకాల్ని గురించి ఎప్పుడూ మీతో తీరుబడిగా మాట్లాడటం పడలేదు. ఆఫీసర్లూ, స్టాఫ్ మెంబర్లూ మీతో అన్ని విధాలా సహకరిస్తున్నారనుకుంటాను" అంది.

"ఓనర్ ముఖ్యంగా జనరల్ మేనేజర్ గారు మొదట్నుంచీ ఎంతో అభిమానంతో గైడిస్తూ పని నేర్పారు"

"ఆయన మీకు సెపరేట్ రూము, ఫర్నిచరూ ప్రొవైడ్ చెయ్యమన్నారు. ఈ వింగ్‌లోని చివరిగది ఖాళీచేసి, శుభ్రం చేసి, ఫర్నిష్ చెయ్యమన్నాను. ఓ వారం పదిరోజుల్లో తయారవుతుంది. ఆయనతో సంప్రదించి మీ అభిరుచికి తగ్గట్టుగా ఫర్నిచరూ డ్రేపరీ ఆర్డర్ చెయ్యండి"

"వెరీ థాంక్ఫుల్ యు మేడమ్. నిజానికి నాకిప్పుడే యిబ్బందీ లేదు. టెంపరరీ పార్టిషన్ పెట్టడంవల్ల, విజిటర్స్ వొచ్చినప్పుడు నాకిబ్బంది కలుగుతుందేమోనని ఆయన వుద్దేశం అయి వుంటుంది"

"నిజం చెప్పాలంటే, మీరొచ్చి చేరగానే నాకో ప్రత్యేకమైన గదిలేదు, ఫర్నిచర్‌లేదు, ఫోన్‌లేదు, అటెండర్ లేదు, స్టెనోలేదు అంటూ పేచీపెడతారేమోనను కున్నాను. నిజానికి యివన్నీ అవసరమే. త్వరగానే ఒకటి తర్వాత ఒకటి ఏర్పాటు చేసారు. ఏ కంప్లెయింటూ చెయ్యకుండా ఇంత పేషెన్స్‌తో ఎడ్జస్టయిపోవడంచూస్తే నాకే ఆశ్చర్యం కలిగింది"

"నేను పెరిగిన వాతావరణం మీకు తెలుసుకాబట్టి యిది నా నిస్సహాయతవల్ల వొచ్చిన సహనమని మీరనుకోవచ్చు. అది నిజంకాదు, అసమర్థతవల్లాకాదు. ఉద్యోగంలోంచి తీసేస్తారేమోనన్న భయంవల్లా కాదు. పరిస్థితులతో రాజీపడి నాపని నేను చేసుకుపోగల ఆత్మవిశ్వాసమే దీనికి కారణం. యం.కాం. అయిన తర్వాత నేను స్టేట్స్‌కి వెళ్ళడం మానాన్నకిష్టంలేదు. అయినా వెళ్ళేను. నేనెవరి సహాయమూ ఆశించి వెళ్ళలేదు. అక్కడ ఉద్యోగం దొరికేంతవరకూ తిండికీగుడ్డకీ మొహంవాచేను. ఉద్యోగం సంపాదించేను. రెండు కళ్ళూ తెరిచి ప్రపంచం చూసేను. కష్టపడి చదువు కూడా పూర్తిచేసుకున్నాను. హాలీవుడ్‌లో నాకో పకంలో వుద్యోగం దొరికింది. మానాన్నకి ఆ విషయం రాసేను. కారణమేమీ చెప్పకుండా అర్జెంటుగా తిరిగి రమ్మని కేబుల్ చేసేరు. తిరిగొచ్చేసేను. పదిరోజులు కంపెనీ వ్యవహారాలు చూసేను. చాలా అవకతవకలు కనబడ్డాయి. నేను కొన్ని మార్పులు చెయ్యాలన్నాను. ఆయనకిష్టం లేకపోయింది. పైగా కంపెనీ వ్యవహారాల్లో నన్ను జోక్యం చేసుకోకు అన్నారు. ఆ సమయంలోనే నాకు డైరెక్టర్ సురేంద్ర నాథ్‌తో పరిచయమయింది. ఆయనకి రేసెస్ పేకాట సరదా వుంది. ఆయనతో తిరుగుతూ ఫిల్మ్ ప్రొడక్షన్‌గురించి మాట్లాడేను. ఆయనా అన్ని విధాలా ప్రోత్సహించి సహకరిస్తానన్నాడు. ఆ విషయం మానాన్నతో చెబితే ఆయన మండిపడి రేసెస్ పేకాటతప్ప నాకు పనిలేదనీ సినిమా పిచ్చి కూడా దానికి సాయంపట్టింది కాబట్టి డబ్బు తగలబెట్టేస్తాననీ ఊరూవాడా టాంటాంచేసేరు. నేనింక గత్యంతరంలేక మొండి

కెత్తి తీగబడ్డాను పర్యవసానం. మీకు తెలుసు" అన్నాడు మురళీధర్.

"ప్రొఫెసర్‌గా పనిచేస్తున్నప్పుడు కేమీ అనుభవంలేకుండా మీరు సినిమా వ్యాపారంలో దిగడం ప్రమాదమని ఆయన వుద్దేశమై వుంటుంది. ఆయన వుద్దేశమే రైటని ఋజువైందికదా!"


"వ్యాపారానికి ఎంతో ముఖ్యమో అనుభవం అంత ముఖ్యమే. అయితే అనుభవం లేకపోయినా అనుభవమున్న సమర్థులైనవాళ్ళతో కలిసి వ్యాపారం చేద్దామనుకున్నాను. మనుష్యుల్ని నమ్మడంవిషయంలో కూడా అనుభవం వుండాలన్న విషయం ఇప్పుడు తెలుసుకున్నాను"

"మీ ఉద్యోగ బాధ్యతలు చాలా దక్షతతో నిర్వహిస్తున్నారన్న విషయం, మనస్తుతనకుంటారని నేను మీ దగ్గరకు లేదు మీకు సంతృప్తి మనశ్శాంతి కలిగా ఇన్ని పుస్తకాలతో మీ మనశ్శాంతి భంగం చేస్తున్నాను జరిగిపోయిందేదో జరిగిపోయింది. మీరు నిశ్చింతగా వుండండి. మీకొచ్చిన లోటేమీలేదు. మీ కథ ఎరుగున్నందుకాని దాని వెనకవున్న మంచివాళ్లు నేనూ ఇంతవరకూ అర్థం చేసుకోలేదనే చెప్పాలి."

"నన్నర్థం చేసుకున్నవాళ్లు నాకు చేసిన ఉపకారమేమీలేదు అర్థం చేసుకోలేకపోయినా మీరు నాకీవుద్యోగమిచ్చి నా కాళ్ళమీద నేను నిలబడే అవకాశం కల్పించారు"

"నాన్‌సెన్స్! అదేంమాటండీ! మా అవసరానికి తగ్గ క్వాలిఫికేషన్స్ వున్న అభ్యర్థిని సెలెక్ట్ చేసుకున్నాం. మీకు మేము చేసిన ఉపకారం ఏమీ లేదు. ఈ కంపెనీలో కాకపోతే మరో కంపెనీలో మీకుద్యోగం దొరుకుతుంది"

"నాకున్న పేరు ప్రతిష్ఠలదృష్ట్యా అంత సులభంకాదు. అయినా ఇటువంటి ఆదర్శమైన సంస్థలో పనిచేసే అవకాశం దొరకడం నా అదృష్టం"



కంగ్రాట్స్!

ప్రపంచ రికార్డుల్ని పొందుపరిచే గిన్నీస్ పుస్తకంలోకి పేరు ఎక్కడమంటే మాటలుకాదు! అటువంటి అదృష్టం చాలా కొద్దిమందికే కల్గుతుంది. ఈ సంవత్సరం ప్రచురింపబడిన గిన్నీస్ పుస్తకంలో మనదేశానికి చెందిన శ్రీమతి శకుంతలాదేవి, రాజన్ శ్రీనివాసన్ మహదేవన్‌లకు స్థానం లభించింది. శ్రీమతి శకుంతలాదేవి ఎంతో వేగంగా... ఎటువంటి లెక్కలైనా చేయడంలోనూ—మహదేవన్ తన జ్ఞాపకశక్తిలోనూ సాధించిన రికార్డులకు గుర్తింపుగా వారి పేర్లు గిన్నీస్ పుస్తకంలోకి ఎక్కాయి. సో... మనమంతా వారికి అభినందనలు తెలియజేద్దాం!

—జూపిటర్

"అదృష్టం మాదీను... అవసరే. మీ కింత ఆత్మవిశ్వాసం పట్టుదలా వున్నాయి ఎంతో పైకొచ్చే అవకాశాలున్నాయి మరి మీరెందుకూ అలా ఓగులుగా కినబడుతూంటారు! ఎంతో వుత్సాహంగా వుండొచ్చు కదా! చాలాసార్లు అడగాలనుకుని ఏమనుకుంటారో అని ఊరుకున్నాను"

"చూడండి మేడమ్..."

"మిస్టర్ మురళీధర్... ఇక్కడ వున్నది మనమిద్దమే నేనిప్పుడు డైరెక్టర్‌గా కాకుండా ఓ స్నేహితురాలిగా మీ అంతరంగిక విషయాలు మాట్లాడుకుంటున్నాం. మాటిమాటికి మేడమ్‌మేడమ్ అనడం అనవసరం"

"వెరినైస్ ఆఫ్ యు. నా భవిష్యత్తు గురించి నాకు చింతలేదు. నాకో చెల్లెలుంది మీకు తెలుసు"

"యస్ మాలతి నే నెన్నోసార్లు అడుగుదామనుకున్నాను. ఏంచేస్తుంది?"

"ఏమీ చెయ్యటం లేదు, బెంగెట్టుకోవడం తప్ప. నన్ను నమ్ముకుని నాకూడా వొచ్చేసింది. ఆమె కన్న కలలన్నీ చెదరిపోయాయి మా స్థితిగతుల్లో కలిగిన ఈ పరిణామానికి తట్టుకోలేక చెరువులోంచి గట్టునబడ్డ చేప పిల్లలాగా గిలగిల కొట్టుకుంటుంది. దాన్ని గురించే నా బెంగ. చిన్న చిన్న ఉద్యోగాలు చెయ్యడానికి ఇబ్బందిపడుతుంది"

"ఐకెన్ అండర్‌స్టాండ్ ఓ పని చెయ్యగలరా. ఆమెకి ఆఫీసులో పని చెయ్యడానికభ్యంతరం వుండదనుకుంటే..."

"షి విల్ బి కంపెటెంట్"

"దటీజ్ వండర్‌ఫుల్. మీకెలాగా ఓ స్టెనోను వేస్తారు నాదగ్గిర పనిచేస్తున్న గోపాల్‌ని మీదగ్గిరకి ట్రాన్స్‌ఫర్ చేసి మాలతిని నాదగ్గిర పెర్సనల్ సెక్రటరీగా వేసుకుంటాను. మాలతి నా స్నేహితురాలుగానే వుంటూ పనిచేస్తుంది. ఆ మాట మాలతికి చెప్పండి. ఏమంటారు?"

"మీరు వరాలిచ్చే దేవతంటాను. గుడ్ డే"

"జస్టే మినిట్. మీరివాళ నాతో భోంచేద్దురు గాని. లంచ్ అవర్‌లో రండి ప్లీజ్ డోంట్ హెజిటేట్ ప్రభాకరాన్ని కూడా రమ్మంటాను"

"విత్ ప్లెజర్"

మురళీధర్ వెళ్ళిపోయాక ప్రభాకరాన్ని రమ్మని కబురంపించింది. ప్రభాకరం సారథి కుటుంబ సభ్యుడిలాగే అరుణతో బుట్టువులాగా చనువుగా వుంటాడు ఆ విషయం అందరికీ తెలిసిందే ప్రభాకరం రాగానే మురళీధర్ చెప్పిన విషయాలు క్లుప్తంగా చెప్పి భోజనానికి తన గదికి అతన్ని కూడా తీసుకురమ్మంది.

"మరీ అంత జాలిపడి వరాలిచ్చేస్తే మీ నెత్తిమీదే చెయ్యిపెడతాడు."

"అంతవరకూ వస్తే నేనూ అతని మీద చెయ్యెట్టగలను"

"ఇంకనే! నాన్నగారితో చెప్పి ముహూర్తం పెట్టించేస్తాను"

"నీ వ్యాఖ్యానం కట్టిపెట్టి చెప్పిన పని చెయ్యి. నౌ గెట్ గోయింగ్"

"యస్ మేడం."

* * *

అరుణ చెప్పిన విషయంలో మురళీధర్ మాలతికి నచ్చచెప్పడానికి ప్రయత్నించేడు

"ఎవరు మన కంపెనీలో డైరెక్టర్‌గా పెత్తనం చెలాయిస్తున్నాడో ఆయన కంపెనీలో నేను నౌకరీ చెయ్యలేను. అది విషయం వేరు. నీ ఉద్యోగానికో క్వాలిఫికేషనుంది. ఓ హోదా వుంది" అంది మాలతి.

"చూడు ఈ పరిస్థితుల్లో ఎక్కడో ఓ చోట ఉద్యోగం చెయ్యడం కంటే తెలిసున్న వాళ్ళ దగ్గిర చేస్తే గౌరవంగా వుంటుంది పైగా ఆవిడ చాలా సానుభూతితో నిన్ను స్టెనోగా కాకుండా స్నేహితురాలిగా చూసుకుంటానని మరీమరీ నీకు చెప్పమంది"

"అది నా మీద ప్రేమకాదు. నన్ను వలలో వేసుకోటానికేమో! చావనైనా చస్తాను అక్కడ వుద్యోగం చెయ్యను"

"ఇష్టం లేకపోతే మానెయ్యి కాని వాళ్ళని మనం ద్వేషించడం సబబుకాదు"

"ఎందుక్కాదు! ఆయన నాన్నకి స్నేహితుడు. మనం తండ్రికి మూగమైన పిల్లలం. మనం ఆపే చేసు వచ్చు ఒక్కనాడు మనల్ని పిలిచి మన యోగక్షేమాలు కనుక్కున్నాడా! మన కంపెనీ వ్యవహారాలు చెప్పేడా! మన కంపెనీలోనే నీకో గౌరవమైన ఉద్యోగం ఇప్పించేడా! కాళీగా వున్న ఈ వుద్యోగమైనా పిలిచి నీకిచ్చేడా! ముష్టి పరిచయమున్న వాళ్ళకే చేతనయిన ఉపకారం చేస్తారే! మనం అంత శత్రువులమయ్యేమన్న మాట"

"ఆయనిప్పుడు మన కంపెనీకి డైరెక్టరూ, కూతురు తన కంపెనీకి డైరెక్టరూ. ఆవిడ కింద నువ్వు మేనేజరూ నేను టైపిస్టూ! ఇంతకంటే మనల్ని అవమానం చెయ్యడానికింకేం చెయ్యాలి. మరోచోట స్వీపర్‌గా అయినా చేస్తాను కాని అక్కడ పని చెయ్యను" అంది మాలతి.

"పోనీ వాద్దంటే నిన్ను పోషించ



తేనేమోనని, నువ్వుకూడా సంపాదించాలనీ నా ఉద్దేశం కాదు. ఉద్యోగం నీకో వ్యాపకం. మనిద్దరం ఒకేచోట పనిచేయటం, నైట్ కాలేజీలో నువ్వు చదువుకోవచ్చు అనే ఉద్దేశంతో ఒప్పుకున్నాను."

"ఒప్పుకున్నావన్నమాట! అవును నాకొక్క క్షణమైనా లేదు నిన్ను నమ్మకుని నీకూడా వాస్తవాన్ని సినిమాలో నటించాలనుకున్నాను. దాన్ని నేర్చుకున్నాను. ఇప్పుడు అన్నీ విడాలా నవ్వు అలవాటయ్యాను దీనికి సాయంకన్నా, స్పష్టంగా చేసుకుంటున్నావు నా భవిష్యత్తేమిటో నాకర్థమైంది"

"మాటలు! ఆవేశం అనర్థానికి దారి తీస్తుంది. నీ భవిష్యత్తు కంటే నాకు ముఖ్యమైందేమీ లేదు నాదారి నేను చూసుకుని నీదారి నిన్నొదిలేసేటంత స్వార్థం నాకులేదు పోనీ నీకేం కావాలో చెప్పు ఏం చెయ్యదల్చుకున్నావో చెప్పు"

"ఇప్పుడు నేనేమీ చెప్పలేను"

"సరే నిన్ను కాదని, నీకు కానిదేది నేకాన్న లేదు. దీన్ని నువ్వు గ్రహిగితే చాలు, లేకపోతే నా దురదృష్టం" అన్నాడు మురళీధర్.

* * *

మాలతి నిర్ణయం అరుణకి చెప్పలేక బాధపడుతుందని మురళీధర్ అరుణతో ముభావంగా వుంటున్నాడు. ఏదో జరిగిందని, మురళీధర్‌లో ఇదివరకటి ఉత్సాహం లేదని ప్రకాశరం కనిపెట్టేసి తనపనేదో తను చేసుకోటానికి మురళీధర్ యాంత్రికంగా ఆఫీసుకొస్తున్నాడని అరుణ గ్రహించకపోలేదు వారం రోజులైంది మురళీధర్ తన ఆఫీసురూంలోకొచ్చి ఇదివరకు ప్రతీ ముఖ్యమైన ఫైలూ స్వయంగా తీసుకొచ్చి చర్చించేవాడు. ఈ మధ్య ఫైల్సులోనే తన రిమార్కులు రాసి పంపిస్తున్నాడు. ఏదో బాధపడుతున్నాడని అనుమానం అరుణకి కలిగింది.

అరుణ రెండురోజుల ముందే మురళీధర్ ఆఫీసు రూంకి వెళ్ళింది. మురళీధర్ తన ఆఫీసురూంలో కూర్చుని కాగితాలు చూసుకుంటున్నాడు దెబ్బతిన్నట్టుగా అరుణ అతని గదిలో ప్రవేశించి "హా వెరీ కన్వీనియెంట్ అండ్ నైస్!" అంటూ కుర్చీలో కూర్చుంది

"గుడ్ మార్నింగ్. రమ్మంటే నేనే వచ్చేవాణ్ణి కదా" అంటూ కుర్చీలోనుంచి లేచాడు.

"కూర్చోండి మీ ఆఫీసు రూం ఎలా వుందో చూద్దామని వచ్చాను" అంది.

"అయామ్ ఆనర్డ్!" అని బెల్ నొక్కి అటెండర్‌తో కూల్‌డ్రింక్స్ తెమ్మని చెప్పి "మీరు స్వయంగా వస్తున్నారు కాబట్టి ఇంత త్వరగా రెడీ అయింది అయామ్ సో హ్యాపీ" అన్నాడు

"పోనీలెండి నోటితోనైనా ఆ మాటన్నారు" అంది అరుణ అతని మొహంలోకి చూస్తూ

"అంటే నాకు నిజంగా సంతోషంగా లేదా?"

"ఏమో మీకే తెలియాలి పోనీలెండి, ఓ విషయం అడుగుతాను నిజం చెప్పండి. నేనన్న మాటలు మాలతితో చెప్పారా?" అంది, ఏ ప్రశ్నకి జవాబు చెప్పడానికి ఇబ్బంది పడుతున్నాడో ఆ ప్రశ్నే అడుగుతూ.

"చెప్పేను"

"నేను తొందరపడ్డాను. మీరామెకి చెప్పకుండా వుండవల్సింది. తర్వాత కనబడితే మీతో దెబ్బలాడాలనుకున్నాను. మీరు కనబడనే లేదు. ఆమె చాలా బాధపడుతుంటుంది. తోటి స్నేహితురాలి దగ్గర చెపుతూ పని చెయ్యిస్తుంటే ఏ అమ్మాయైనా, అందులోనూ అంత పెద్దగా పెరిగిన మాలతి సంతోషిస్తుందా?" అంది చేతిలోకి తెచ్చిన హాల్ టికెట్ చూసుకుంటూ.

"మా దుస్థితిని గురించి సరిగ్గా అర్థం చేసుకున్నారు" అన్నాను.

"ఆ ఆవేశంలో ఆ ఆలోచన నాకు తట్టలేదు. మరి మీరైనా తొందరపడకుండా వుండవల్సింది."

"మిస్ అరుణా! ఉపకారం చెయ్యడానికి మీరు తొందరపడ్డారు కాని దాన్ని అందుకునే మనసు మా చెల్లెలు సిద్ధంగా లేదు.

ఎప్పటికీ... అలా జరిగిందంటు ఊహించుకున్నాను. లేకపోతే మీరు నన్ను కలుసుకోకుండా వుండరు. నేనెంత వుండబట్టలేక నా తెలివిగా రాను కృతజ్ఞుడనైపోతాను".

"ఇటీజ్ వెరీ కైండ్ ఆఫ్ యూ" అన్నాను తల దించుకుని.

"మనస్సులో బాధ స్నేహితులతో చెబితే కొంత రిలీఫ్ వుంటుంది. ఈ కంపెనీలో నేను మీకు డైరెక్టర్ని. తప్పకుండా కాదనకండి" అంటూ చేతిమీద చెయ్యి వేసి. అతను తలెత్తేటప్పటికి మొహం గిరుక్కున తిప్పుకుని బయటికి నడిచింది.

* * *

ఇంటికి రాగానే మాలతి అన్నకి చక్రధర్రావు రాసిన పత్రం ముకుందర్ కిచ్చింది. ముకుందర్ పేర ఆ పత్రం వచ్చింది. తను అద్దెపచ్చ లైట్ ఎంబోస్ పండు కవర్ మీద మాలతి ముందే పడి వేసింది.

మైడియర్ ముకుంద్, శ్రీనగర్

మీ యోగక్షేమాలు సారథి వల్ల ఎప్పటికప్పుడు తెలుస్తూనే వున్నాయి. సినిమా వ్యామోహంలో పడి, నేనెంత చెప్పినా వినకుండా చేతిలోవున్న డబ్బంతా బూడిదలో పోసిన పన్నీరు చేసుకున్నారని విన్న

బిచ్చం



"అదేమిటోయ్ గున్నాథం ఆ బిచ్చగాడు మీ ఇంటి ముందుకు రాగానే అలా పరుగు లంకించుకున్నాడు" అడిగాడు జగన్నాథం

"కూర మిగిలిపోయిందని మా ఆవిడ ఒకసారి వాడికి వేసిందిలే" చెప్పాడు గున్నాథం

—యం. రాధాకిషన్ (అశ్వారావుపేట)

ప్పుడు చాలా బాధపడ్డాను డబ్బుపోయినా ఆ అనుభవంతో దృక్పథం మారి యిప్పుడు బాధ్యతగల వ్యక్తిగా సారథి కంపెనీలో పని చేస్తూ మంచి పేరు తెచ్చుకున్నావని విని సంతోషించేను జరిగిపోయిందేదో జరిగిపోయింది నేను త్వరలోనే వస్తాను మీకే లోటూ రానివ్వను

అన్నట్టు వున్నా ఎలాగని మాలతి సినీమాల్లో చేరాలని పగటి కలలు కంటూ నీ మాట పట్టుకుని నీతోబాటే ఎండమావుల వెంటాడింది కాలేజి డ్రామాలు వేరు సినీమాలు వేరు అని యీ పాటికి గ్రహించి వుంటుంది మనశ్శాంతికోసం తీర్థయాత్రలు చేస్తున్నానన్న మాటే కాని నా మనస్సంతా మిమ్మల్ని గురించి ఆందోళనలతోనే నిండిపోయింది నాకు మీ యిద్దరిమీదా ఎటువంటి కోపం లేదు మీ బుద్ధి కుదుటబడటం కంటేనేకోరేదేమీ లేదు మీరే నా సర్వస్వం నా సర్వస్వం మీదే ఎంత త్వరలో వొచ్చి మిమ్మల్ని కలుద్దామా అని మనస్సు తహతహలాడుతుంది

మీ యిద్దరికీ ఆశీస్సులతో
చక్రధర్ రావు

"ఇప్పుడర్థమైందా అన్నయ్యా డబ్బు పోయింతర్వాత కారూ స్కూటరూ నగలూ చివరకు బట్టలూ అమ్ముకుంటున్నప్పుడుకూడా సారథిగారి కళ్లు మన వెనక నీడలాగ వెంటాడుతూనే వున్నాయన్నమాట. మన పతనం, పశ్చాత్తాపం, యిప్పటి బ్రతుకుతెరువు- అన్నీ ఎప్పటికప్పుడు నాన్నకి అంగాన తెలియబరుస్తూనే వున్నారట. ఆకలితో మనం చావకుండా యీ వుద్యోగం సికిచ్చి, నాన్న వొచ్చే టైముకి మనం లెంపలు వేసుకుని కాళ్ళమీద పడే స్థితికి తీసుకొచ్చేరు

"కాళ్ళమీద నిలబడే స్థితిలోనే వున్నాం నాన్న కాళ్ళమీద పడటానికి ఎప్పుడూ సిద్ధంగానే వున్నాను అయితే అసమర్థతవల్లకాదు, పెంచి పెద్దవాళ్ళని చేసినందుకు"

"అవును మనమనుకుంటే చాలదు మనం చేసిన తప్పుకు పశ్చాత్తాపంతో లెంపలేసుకుంటున్నామని లోకమంతా అనాడు కోడయి కూస్తుంది అది నేను భరించలేను. నా లక్ష్యం పగటి కల కాకూడదు" అంది మాలతి

మాలతీ! కాలం ప్రతికూలంగా వున్నప్పుడు సహనం అవసరం. కాలం కలిసొచ్చినప్పుడే కలలు పండుతాయి" అన్నాడు మురళీధర్.

"సహనం కాదు కావల్సింది సాహసం. నాన్నలాగే నీకూ నామీద నమ్మకం లేకపోతే చెప్పలేను"

ప్లీజ్ మాలతి, బీ సెన్సిబిల్. నువ్వు ఒక గొప్ప సినీమా నటివవుతావన్న విశ్వాసంతోనే దానికి నేను కృషి చెయ్యాలనే పట్టుదలతోనే నేను సినీమా రంగంలో ప్రవేశించేను. నిన్ను చెయ్యి పట్టుకుని నాతో లాక్కొచ్చేను కాలేజీ డ్రామాల్లో నువ్వు సంపాదించిన ప్రయిజులు సురేంద్రనాథ్ నీ ఫోటోలు తీయించి ఆడిషన్ టెస్ట్‌చేసి ఫిలిం ఫీల్డ్‌లో చేరమని నీకు యిచ్చిన ప్రోత్సాహం నేను మరిచిపోలేదు నా బాధ్యత నాకు గుర్తుంది గతం తల్చుకుంటే భయంగా వుంది ఈసారి ఆలోచించి జాగ్రత్తగా అడుగువేద్దాం"